ఆంధ్రజ్యోతి
ప్రచురణ
www.navyaweekly.com

నవ్య

వీక్లీ

22-6-2016
₹:20

MOHAN
PUBLICATIONS
Mohanpublication.com

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద,
మంత్రశాస్త్ర, స్మార్త గ్రంథములకు
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదురుగా,
రాజమహేంద్రవరం – 533101.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS
DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com
Granthanidhi.blogspot.in

నాకు కాబోయే భర్తను ఎంచుకున్నట్లే,
నా పెళ్ళి రోజును కూడా ఎంచుకున్నాను.

మీ కోసం, మా సొంత తయారీ కేంద్రాలలో రూపొందించబడిన ప్రత్యేక డిజైన్లు.

KHAZANA JEWELLERY

The bridal collection '16

హైదరాబాద్ - అబిడ్స్ రోడ్ | సోమాజిగూడ | కూకట్‌పల్లి | A.S. రావు నగర్ | దిల్‌సుఖ్‌నగర్ | చందానగర్ • కరీంనగర్ • వైజాగ్ - ద్వారకా నగర్ 1 | ద్వారకా నగర్ 2 • గాజువాక • విజయవాడ • గుంటూరు
కాకినాడ • రాజమండ్రి • భీమవరం • తిరుపతి • నెల్లూరు • వరంగల్ • శ్రీకాకుళం • ఒంగోలు • ఖమ్మం • అనంతపురం • విజయనగరం • కడప • చెన్నై - టీ. నగర్ | కథెడ్రల్ రోడ్ | అన్నానగర్ | పురసైవాక్కం | మైలాపూర్
వేలచేరి • కోయంబత్తూరు • సేలం • వెల్లూర్ • కాంచీపురం • పుదుచ్చేరి • తిరునెల్వేలి • కరూర్ • తిరుచి • మదురై • తూత్తుక్కుడి • నాగర్‌కోయిల్ • బెంగళూరు - డికన్‌సన్ రోడ్ | జయనగర్ | మారతహళ్ళి
కోరమంగల • మంగళూరు • బళ్ళారి • ఢిల్లీ - పితంపుర | రజౌరి గార్డెన్ | ప్రీత్ విహార్ • గుర్గావ్ • నోయిడా • దుబాయ్ - కరామా సెంటర్ | మీనా బజార్ | గోల్డ్ సూక్ | షార్జా | త్వరలో అబుదాబిలో ప్రారంభోత్సవం.
(అన్ని రోజులు షాపు తెరచి ఉండును.) www.khazanajewellery.com

సరదాగా

నేమ్ బోర్డు

రాజేష్ ఎం.ఏ. అనే బోర్డు తన ఇంటి ముందు తగిలించుకున్నాడతను. ఎదురింట్లో ఉండే ఆకాష్ ఆ బోర్డు చూసి ఆశ్చర్యపోయాడు. వెంటనే రాజేష్ దగ్గరకొచ్చి, అదేంటి నిన్నటిదాకా రాజేష్ బి.ఏ. అని బోర్డు ఉండేదిగా! ఒక్కరోజులోనే ఎం.ఏ ఎలా అయిపోయావ్? కొత్తగా ఇప్పుడు ఎం.ఏ. పట్టా ఏమన్నా పుచ్చుకున్నావా? అని అడిగాడు.

"అబ్బే, అదేంలేదు. పోయిన సంవత్సరం నా భార్య చనిపోయింది కదా! అందుకే బి.ఏ. (బ్యాచిలర్ ఎగైన్) అని రాసుకున్నాను. ఇప్పుడు మళ్లీ పెళ్ళయింది కాబట్టి ఎం.ఏ. (మేరేజ్ ఎగైన్) అని రాసుకున్నాను" చెప్పాడు సురేష్.

ఒక ప్రశ్న?

పగలంతా మండే ఎండలతో బయట కాలు పెట్టడానికి వీలులేక, ఏం ఊసుపోక ఇంట్లోనే గడిపిన పిల్లా పెద్దా సాయంత్రానికి పార్క్‌బాట పట్టారు. వేసవి సెలవులేమో, పిల్లలతో పార్క్ కళకళలాడుతోంది. అక్కడి ప్లేజోన్ పిల్లల అరుపులతో హోరెత్తు తోంది. పెద్దలు కొంతమంది వాకింగ్ చేస్తున్నారు. మరికొంతమంది పిచ్చాపాటి కబుర్లలో పడ్డారు. ఇంకొంతమంది ఆ పార్కు పక్కనే ఉన్న గ్రౌండ్‌లో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ చూడ్డానికి తయారయ్యారు. యువకులు కొంతమంది రెండు టీములుగా ఏర్పడి క్రికెట్ ఆడుతున్నారు ఆ మైదానంలో. బ్యాటింగ్ చేస్తున్న వాళ్ళని, ఆ టీం మెంబర్లు ఉత్సాహపరుస్తున్నారు. టీ 20 మ్యాచ్ కంటే రసవత్తరంగా సాగుతోంది మ్యాచ్. మ్యాచ్ ఎండింగ్‌కొచ్చింది. రాకేష్, నిశాంత్ ఇద్దరూ 94 పరుగుల వద్ద ఉన్నారు. మ్యాచ్ గెలవాలంటే ఇంకా ఏడు పరుగులు చేయాల్సి ఉంది. ఆఖరి ఓవర్. ఇంకా మూడు బంతులే మిగిలి ఉన్నాయి. ఆ మూడు బంతులతో చివరి ఓవర్ అయిపోయేసరికి రాకేష్, నిశాంత్ ఇద్దరూ సెంచరీ చేశారు అవుటవ్వకుండానే. అంతేకాదు, మ్యాచ్ గెలిచారుకూడా! మూడు బంతులు, ఏడు పరుగులు, అవుట్ కాకుండా ఇద్దరూ సెంచరీ చేశారు. ఎలా సాధ్యం? ఇదీ ప్రశ్న? క్రికెట్ ప్రేమికులూ ఛేదించండి మరి!

[illegible]

అడపా దడపా నవ్వబ్బా



32

నాన్నకు ప్రేమతో...

ఆధునిక సమాజంలో నాన్న అమ్మగా మారుతున్నాడు. ఒకప్పుడు తల్లిచాటు బిడ్డలు ఇప్పుడు నాన్నే సర్వస్వం అంటున్నారు. ఆ ప్రేమాభిమానాల జడిలో నాన్నలు తడిసి ముద్దవుతున్నారు. జూన్ 19వ తేదీ ఫాదర్స్ డే సందర్భంగా ప్రత్యేక వ్యాసం మీ కోసం....

8

సంగీత చికిత్స

సంగీత చికిత్సతో ఆరోగ్యం బాగుపడటమే కాదు, వాక్శుద్ధి లభిస్తుంది. మంచి భాషా జ్ఞానం కూడా అలవడుతుంది. జూన్ 21 వ తేదీ 'వరల్డ్ మ్యూజిక్ డే' సందర్భంగా ప్రత్యేక వ్యాసం...

72

ఇంటర్వ్యూ

యాభై యేళ్ళుగా తెలుగు తెరను అలరిస్తున్న సీనియర్ నటుడు తిలక్. ఇంగ్లీషు, హిందీ సహా 750 చిత్రాల్లో నటించిన ఆయన అక్కినేని చిత్రాల్లో కూడా ఉన్నారు.

సీరియల్స్

మదరిండియా	16
సమంత@లవ్	26
నిండు నూరేళ్లు	48

కథలు

ప్రేమా! నీ పేరే అమ్మ!	10
జ్ఞానోదయం	35
నోబెల్ కథలు	42
పెంకుటిల్లు	54
(నర)బలిపశువు	62

ఫీచర్స్

కంరుగాడి కాశీయాత్ర-14, సినీ నారాయణీయం-22
విజయ విలాసం-24, సురభి-34
ఖరీదైన పెంపుడు జంతువులు-40
మనమీదేనర్రోయ్-45, ఆరోగ్యమే మహాభాగ్యం-47
వంటలు-53, ఫాలో దిస్ ఐడియా-58
క్రైమ్-60, పుస్తక సమీక్ష-65
రామాయణం-66, సౌభాగ్యచక్రం-68
నవ్యసినిమా-69, ఆ క్షణం ఏడుపొచ్చేసింది-70
ఇవన్నీ నిజాలే!, పదగారడి-74

ముఖచిత్రం: రకుల్ ప్రీత్‌సింగ్
ఫొటో: గోపీకృష్ణ

రచనలు, కథలు పంపవలసిన చిరునామా
నవ్య వీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం.76, అశ్వనీ లేఅవుట్, హుడా హైట్స్, రోడ్ నెం.70, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33. email: navyaweekly@andhrajyothy.com

డ్రాకులా

మెడ మీద రెండు పంటిగాట్లు ఉండి, ఆ గాట్ల నుండి రక్తం చిప్పిల్లుతోంటే పరుగున డాక్టర్ దగ్గరకు వచ్చాడతను. చెప్పాడిలా.

"నా మీద డ్రాకులా దాడి చేసినట్టు అనుమానంగా ఉంది డాక్టర్! ఈ గాయం చూడండి, అలాగే ఉంది."

"ముందు ఈ మంచినీళ్ళు తాగండి." నీళ్ళిచ్చాడు డాక్టర్.

"నీళ్ళు తాగితే రక్తం కడుతుందా?" అడిగాడతను.

"రక్తం కట్టడం తర్వాతి సంగతి. ముందు మీరు నీళ్ళు తాగితే అవి మీ మెడలోంచి లీకైతే డ్రాకులా దాడి చేసిందని నేను కన్‌ఫర్మ్ చేసుకుంటాను." అన్నాడు డాక్టర్.

మిమ్మల్ని...

అర్ధరాత్రి పన్నెండు గంటలయింది. నిద్రపోతున్న భార్య మేలుకుంది. పక్కనే గుర్రుపెట్టి నిద్రపోతున్న భర్తని తట్టి లేపింది.

"ఎందుకే! ఎందుకు లేపావిప్పుడు?"

"రెండువేల మూడు వరల్డ్‌కప్‌లో పాకిస్తాన్‌తో మనవాళ్ళు ఆడినప్పుడు సచిన్ ఎన్ని పరుగులు చేశాడు?"

"అది తెలియకపోతే ఎలాగే! తొంభై ఎనిమిది పరుగులు చేశాడు."

"ఇది గుర్తుంది కాని, ఇవాళ నా పుట్టినరోజని మీకు గుర్తులేదేం? మిమ్మల్ని..."

నమ్మకం

భార్య: నేను మీతో మాట్లాడను.

భర్త: ఓకే

భార్య: ఎందుకు మాట్లాడనంటున్నానో కారణం తెలుసా?

భర్త: వద్దు! చెప్పొద్దు! నీ మీద నాకు చాలా గౌరవం ఉంది. నువ్వు మాట మీద నిలబడతావని నాకు గట్టి నమ్మకం. నా నమ్మకాన్ని నువ్వు వమ్ము చెయ్యకు.

గడిచిన కొద్దీ...

పెళ్ళయిన కొత్తలో భార్య ఫోన్ నెంబర్ని ప్రతి మగాడూ ముద్దుగా 'మై లైఫ్' అంటూ సేవ్ చేసుకుంటాడు. పెళ్ళయిన ఏడాదికి ఆ నెంబర్ని 'మై వైఫ్' అని సేవ్ చేసుకుంటాడు. రెండేళ్ళకి 'హోం' అని సేవ్ చేసుకుంటాడు. అయిదేళ్ళకి 'హిట్లర్' అని సేవ్ చేసుకుంటాడు. పదేళ్ళకి 'రాంగ్‌నెంబర్' అని సేవ్ చేసుకుంటాడు.

-వైనతేయ

w m w w

నవ్య

సంపుటి: 13 సంచిక: 16

22-6-2016

మేనేజింగ్ డైరెక్టర్
వేమూరి రాధాకృష్ణ

ఎడిటర్
ఎ.ఎస్.జగన్నాథశర్మ

మొదటి పేజి

అన్నపూర్ణ

వర్షం. తెరిపి లేకుండా పొద్దుటి నుంచీ కురుస్తోంది. ఆ వర్షంలో ఆమె రైల్వేస్టేషన్‌కి చేరుకుంది. రాత్రి పదకొండుగంటలు దాటిందప్పుడు. స్టేషన్లో ఎవరూ లేరు. అయినా భయపడలేదామె. ఒంటరిగా కూర్చుంది. ఏదో రైలు పట్టుకుని ఎలాగోలా ముందు విశాఖకు చేరుకుంటే అక్కణ్ణుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ చేరుకోవచ్చన్న ఆలోచనలో ఉందామె. ఆదిలాబాద్‌లో ఉంటున్న బాబాయ్, హార్టెటాక్‌తో పోయాడని తెలిసింది. ఆఖరిచూపుకోసం బయల్దేరింది. అది వర్షారాత్రనీ, తనకి ముప్పయి ఏళ్ళ వయసనీ, అలాంటి రాత్రివేళ, ఆ వయసు స్త్రీలు తిరగరాదనీ...ఇవేవీ ఆలోచించ లేదామె. ఇప్పుడు విశాఖకు బస్సులు లేవు. ఉంటే గింటే ఒకటో రెండో రైళ్ళున్నాయి. ఆ వివరాలు కూడా స్టేషన్‌కి వెళ్తేనే తెలిసేది అని కొలీగ్ చెప్పడంతో తెగించి స్టేషన్‌కి చేరుకుందామె. రైళ్ళున్నదీ లేనిదీ తెలుసుకోవాలి. తెలుసుకునేందుకు ఎవరూ కనిపించడం లేదు. అదే ఆందోళనగా ఉందామెకు.

ఏమ్మా! ఎక్కడికి వెళ్ళాలి? వణుకుతూ ఓ స్త్రీ గొంతు వినవచ్చింది. ఎవరది? అన్నట్టుగా అటు తిరిగి చూసిందామె. డెబ్బయి, ఎనభై ఏళ్ళుంటాయి. సన్నగా ఉంది. ముసలిది. నెత్తి మీద జుత్తు పెద్దగా లేదు. బట్టతల. నీరుకావి చీర కట్టుకుని ఉంది. నవ్వుతూ అడుగుతోంది. ఎక్కడికి వెళ్ళాలి తల్లీ? విశాఖ అని చెప్పిందామె. ఇప్పుడు రైలేదైనా ఉందా? అడిగింది. రెండున్నరకి ఓ పాసింజర్ బండి ఉందమ్మా! ఉదయం ఆరింటికైతే ఎక్స్‌ప్రెస్ ఉంది అన్నది ముసలిది. రెండున్నరకి పాసింజర్ బండి ఎక్కడమే బెటర్ అనుకుందామె. ముడుచుకు కూర్చొని, కళ్ళు మూసుకుంది. వేడివేడిగా టీ ఇవ్వనా? అలవాటు ఉందా? లేదంటే చెప్పు వేడివేడిగా పాలి

స్తాను అంది ముసలిది. ఎంత? అడిగిందామె. సమాధానం లేదు ముసలిదాని దగ్గర నుంచి. నవ్వుతూ చూడ సాగింది. టీ అయితే ఖరీదెంత? పాలయితే ఖరీదెంతని అడుగుతున్నాను అంది రెట్టిస్తూ ఆమె. డబ్బులివ్వక్కర్లేదమ్మా! ఫ్రీ అంది ముసలిది. ఫ్రీనా? ఇంతరాత్రి వేళ వేడివేడి టీ లేదంటే పాలిస్తూ ఫ్రీ అంటున్నదంటే...ఈ ముసలిదాన్ని అనుమానించాల్సిందే అనుకున్నదామె. సన్నగా భయపడింది. ఆకలిగా కూడా ఉంటే చెప్పు తల్లీ! రెండు బ్రెడ్ ముక్కలూ, ఇంత వేరుసెనగపప్పూ పెడతానంది ముసలిది. ఆకలిగా ఉంది. టీ తాగాలని ఉంది. అయినా ముసలిదాని దగ్గరేదీ ముట్టకోకూడదనుకుందామె. వద్దన్నట్టుగా తలూపి, కళ్ళు మూసుకుంది.

ఆమెను పరిశీలనగా చూసింది ముసలిది. ఆమె ఆలోచనలు గమనించింది. అన్నదిలా. అమ్మా! నా పేరు అన్నపూర్ణ. మాది ఈ ఊరే! నాకు ఇద్దరు పిల్లలు. పెళ్ళిళ్ళయిపోయాయి. ఇద్దరూ అమెరికాలో సెటిలైపోయారు. నా భర్త పోయాడు. పోయి మూడేళ్ళయింది. నాకు కేన్సర్! రెండేళ్ళ క్రితమే నేను చనిపోవాల్సింది. కాని చిత్రంగా బతికి ఉన్నాను. ఎందుకు బతికి ఉన్నానంటే...ఇదిగో ఇందుకే బతికి ఉన్నాననిపిస్తోంది. నీలాంటి పిల్లలూ పెద్దలూ అర్ధరాత్రీ అపరాత్రీ అని లేక ఏదో బాధతోనో, భయంతోనో ఈ స్టేషన్‌కి చేరుకుంటే, వారిని ఓదార్చడానికీ, అడిగితే ఇంత వేరుసెనగపప్పూ, ఓ కప్పు టీ ఇవ్వడానికే ఉన్నాను. నాకు డబ్బులక్కర్లేదు. పెన్షన్ వస్తుంది. అదే ఎక్కువ!

ఆశ్చర్యపోయి వినసాగిందామె. ఇప్పుడు విశాఖకు వెళ్ళే బళ్ళు రెండేగాని, విశాఖ నుంచి ఇటు వచ్చే బళ్ళు నాలుగైదు ఉన్నాయి. ఈ వేళప్పుడు ఆ బళ్ళల్లో చంటిపిల్లలకి పాలు కావాలంటే...మాత్ర వేసుకునేందుకో, మరో దానికో మరో దానికో టీ కావాలంటే...ఆకలేసి రెండు బ్రెడ్ ముక్కల కోసం వెర్రిచూపులు చూసే పిచ్చినాగన్నలకి నేనున్నానని ప్రతి పెట్టె ముందూ నిల్చుంటున్నాను. వేడివేడి పాలూ, టీ ఉన్న మేరకు అందిస్తున్నాను. ఇందులో ఎలాంటి మోసం లేదు తల్లీ! ఇందులో ఏ మత్తుపదార్థాలూ లేవు అన్నది ముసలిది. బ్యాగు తెరచి, రెండు పెద్ద పెద్ద ఫ్లాస్కులు చూపించింది. అలాగే వేరుసెనగపప్పు ప్యాకెట్టూ, రెండు మూడు బ్రెడ్లూ చూపించింది. చూసి ఆశ్చర్యపోయిందామె. ధైర్యం చేసింది. రెండు బ్రెడ్డు ముక్కలు తింది. ఓ కప్పు వేడివేడి టీ తాగింది. హాయిగా ఉంది. ముసలిదాన్ని నవ్వుతూ చూసిందామె. ఈ నవ్వులే తల్లీ! ఈ నవ్వులే నన్ను బతికిస్తున్నాయి. ఈ నవ్వుల కోసమే రాత్రనకా పగలనకా ఇక్కడ కాచుక్కూర్చుంటున్నాను అంది ముసలిది. ఆసరికి విశాఖ పాసింజర్ వచ్చి, స్టేషన్లో నిలిచింది. ఆమెను రైలెక్కించి, వచ్చి, యథాస్థానంలో కూర్చుంది ముసలిది.

నవ్య

అపురూపమైన 11వ ముద్రణ



- ఇందులోని ప్రతి కవితా నన్ను విపరీతంగా ఆకర్షించింది. ఇక ఈ కవిని నేనంటాను - 'జనాకర్షణ మహర్షి' అని.

  - వేటూరి సుందరరామ్మూర్తి

- ఈ పుస్తకం చదివిన కొంతకాలం తర్వాత, ప్రజలు రాసింది ఫలానా వాడా అని మరిచిపోతారు. రాతల్ని తమవే అనుకున్నంత సొంతం చేసుకుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ పుస్తకంలోని చాలా కవితలు సామెతలయ్యేంత యోగ్యత ఉంది.

  - సిరివెన్నెల సీతారామశాస్త్రి

- వేమన అంత సులభమైన శైలిలో వేదాంతం చెప్పిన కవి మరిలేడు. వెన్నముద్దల్లో వేదాంతం ఆ స్థాయిలో లేకపోయినా 'వేదన' మాత్రం ఉంది. కొన్నేమో గుండెమీద నెమలిఈకతో రాసినట్టుగా ఉంటే... కొన్ని పుండుమీద కారం రాసినట్టుంటాయ్. అంచేత ఇవి వొట్టి వెన్నముద్దలే కావు. కొన్ని తీపి ముద్దులు. కొన్ని పిడిగుద్దులు.

  - తనికెళ్ళ భరణి

- ప్రతి పేజీ చెక్కగా, అందులోని ప్రతి కవితా చాలా చిక్కగా, కొన్ని మరీ చక్కగా, మరికొన్ని మనసుని రక్కగా...

  - యండమూరి వీరేంద్రనాథ్

ప్రతులకు :

క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్

Ph: 9848065658, 9848506964, 8885446222.

మెయిల్ బాక్స్

కాశీలో ఇక్కట్లు కళ్ళకు కట్టారు

కంఠంగాడి కాశీయాత్రలో బుద్ధగయను వర్ణించిన శివసతీపురం శర్మగారి కథనం పాఠకులు స్వయంగా కాశీ, విష్ణుపాదాల్ని, మంగళగౌరి, బుద్ధగయ చూస్తున్న అనుభూతిని కలగజేసింది. కాశీలో, ప్రయాగలో పండిట్‌లు చేసే బీభత్సం కళ్ళకు కట్టినట్టు రచయిత రాశారు. ఈ పాట్లు ఆ పుణ్యక్షేత్రాలలో ఎవరికైనా తప్పవు. బుద్ధగయలో ప్రశాంతత ఎక్కడా దొరకదు. నవ్య వీక్లీలో హరనాథ్‌గారి ఇంటర్వ్యూలు, అరణిగారి రామాయణం ఆసక్తిదాయకంగా ఉన్నాయి.

-యం.వి.రమణకుమారి, హైదరాబాద్

భక్తిపారవశ్య కాశీయాత్ర

కంఠంగాడి కాశీయాత్ర సీరియల్ బాగుంది. వారణాసిలో విషయాలు తెలుసుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయాం. రాశీఖన్నా ముఖచిత్రం అలరించింది. విజయవిలాసంలో 'పనియే ప్రత్యక్షదైవం' ద్వారా పని విలువ తెలియజేశారు. ఊర్వశి శారద ఇంటర్వ్యూ మమ్మల్ని ఆనంద భరితుల్ని చేసింది. నవ్యకు ఈ ఇంటర్వ్యూ హైలైట్‌గా నిలిచింది. ఒకరికి ఒకరై కథలో చక్కటి ప్రేమను తెలియజేసిన ఆమని గారికి థాంక్స్. ప్రతివారం నవ్య వీక్లీని నవరసభరితంగా మలుస్తున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి థాంక్స్.

-కోలిపాక శ్రీనివాస్, బెల్లంపల్లి. ఆదిలాబాద్‌జిల్లా

అక్షర కుసుమాల ప్రతిరూపం

అక్షర కుసుమాల ప్రతిరూపం నవ్య వీక్లీ. సుప్రభాత ప్రసాద నైవేద్యం, విజ్ఞాన విషయాల ప్రసాదం. లక్ష్మీ ప్రసన్నతకు, జాతీయ సంప్రదాయాలకు నిదర్శనం. సందేశాలకు తార్కాణం. చల్లని కాంతి కిరణాలను వెదజల్లి సాహితీ సుధలను కురిపిస్తుంది. కల్పవృక్షమై భావజ్ఞాన సిరులు పంచుతూ, కొత్త పుంతలతో పాఠకులను ఆహ్లాదపరుస్తుంది. అందుకే అందమైన నవ్య వీక్లీ అంటే నాకెంతో ఇష్టం. వారం వారం దానికోసం నిరీక్షణ ఎంతెంతో కష్టం.

-పువ్వాడ హనుమాన్ ప్రసాద్, హైదరాబాద్

సత్తా చూపిన నోబెల్ కథ

నోబెల్ కథలు శీర్షికలో మొదటికథే నోబెల్ స్థాయి సత్తాను నిరూపించింది. పంజరం నుండి బయట పడిన చిలుక బయట బతకలేక మళ్ళీ పంజరానికే చేరినట్టు జాలితోనో, స్వార్థంతోనో లేక మళ్ళీ వచ్చేస్తాడన్న ధీమాతోనో బానిసకు యజమాని స్వేచ్ఛ ఇచ్చినా ఆ బానిస మళ్ళీ యజమాని వద్దకు రావడమే కాకుండా, తన భార్యా బిడ్డల్ని సైతం యజమాని సేవకు వినియోగించడమే అసలు విషాదం. ఆ విషాదాన్ని అద్భుతంగా చిత్రించారు రచయిత.

-కృష్ణ, కొండయ్యపాలెం. తూ.గో.జిల్లా

అరణి రామాయణం

అరణి రామాయణంలో వానరసేన సహకారంతో నలుడు సముద్రంపై వారధి నిర్మించిన విధానం చదువుతుంటే రాముడు ఏ ఇంజనీరింగ్ కాలేజీలో చదివాడోనని ఎద్దేవా చేసిన తమిళనేత జ్ఞాపకం వచ్చాడు.

విజయవిలాసంలో చెప్పినట్టు పనియే ప్రత్యక్ష దైవం. ఎప్పటిపని అప్పుడు పూర్తయితే ఎంతో ఉత్తేజం కలిగి మరోపనికి సిద్ధమైపోతాం. తనకు డాన్సులు రావని సమంత చెప్పడం ఆమె నిజాయితీకి నిదర్శనం. క్రైమ్ కథలో చెప్పినట్టు అబద్ధాలతో ఎవర్నీ దోషిగా నిరూపించలేం.

-డి.అభిలాష, సాంబమూర్తినగర్, తూ.గో.జిల్లా

అసలు రంగు తేల్చిన కథ

డాక్టర్ వి.రాజేంద్రప్రసాద్‌గారి 'కొత్త కమిషనర్' కథ హృద్యంగా ఉంది. సున్నితమైన హాస్యంతో వ్యంగ్యంగా చురకలేసింది. అధికారుల మనస్త త్వాన్ని చక్కగా విశ్లేషించింది. అధికారుల అసలు రంగు బైట పడింది. రచయితకు అభినందనలు.

-చెళ్ళపిళ్ళ సుందర హనుమాన్మూర్తి, సుభద్రాదేవి, బండ్లగూడ, హైదరాబాద్

కథలు సూపర్

రాశీఖన్నా సో బ్యూటీఫుల్. సంచిక అందాన్ని ఆమె రెట్టింపు చేసింది. కథలు నాలుగూ సూపర్. 'కరదీపికలు' కథలో రచయిత్రి దత్తతకు ఎంతో గొప్ప నిర్వచనం ఇచ్చారు. కష్టంలో ఉన్న నిరుపేద విద్యార్థికి ధైర్యం నూరిపోసి ధీమంతుణ్ణి చేసిన 'ఓ నేస్తమా' కథ మరో ఆణిముత్యం. లంచావతారి అంగట్లో చేదుగుళిక కొత్త కమీషనర్ కథ. అలనాటి బానిస బతుకుల్ని ఫోకస్ చేస్తూ మనసును ద్రవింపజేసింది నోబెల్ కథ 'లాస్ట్ ఫారెస్ట్'.

-తాళాబత్తుల సత్యనారాయణమూర్తి, విశాఖపట్నం-11

స్నేహబంధాన్ని బాగా చెప్పారు

సృష్టిలో తీయనైనదీ, అమృత తుల్యమైనదీ స్నేహం. అటువంటి స్నేహబంధ మాధుర్యాన్ని విజయవిలాసం ద్వారా చవిచూశాం. ఇద్దరూ ఒకటి కాగలిగినప్పుడే స్నేహితులవుతారని, అప్పుడే స్నేహానికి నమ్మకం, విశ్వాసం, పునాదీ అని తెలియజేశారు. సింగర్ సియాద్ కోసం అమెరికా నుండి వచ్చిన బాల్య స్నేహితుడే అందుకు చక్కని ఉదాహరణ. స్నేహం పేరిట స్వార్థపరులు వచ్చిపోతుంటారని తెలియజేశారు. ఒకే భావాలు కలిగి ఉండటమే కాదు, వాటితో స్నేహాన్ని కొనసాగించే వారే మిత్రులని తెలుసుకున్నాం.

-సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

ప్రైమ్ హాస్పిటల్స్
హైదరాబాద్, 040-4959 4959

డా॥ జి. సతీష్ రెడ్డి
MS. M.Ch. (Ortho) (UK)
Orthopedics & Joint Replacement Specialist
ప్రైమ్ హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్. 91777 00141

పడిపోకుండా ఉండేందుకు పెద్దలకు చిట్కాలు

జాగ్రత్తలు పాటిస్తూ స్వతంత్రంగా ఉండండి



వయసు పైబడుతున్న కొద్దీ అనేక రకాల ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతుంటాయి. వయసు మళ్లిన వారు అకస్మాత్తుగా పడిపోవడం చాలా సాధారణం. ఇంట్లో జీవిస్తున్న ప్రతి ముగ్గురు పెద్దవారిలో ఒకరు కనీసం ఏడాదికి ఒకసారైనా అకస్మాత్తుగా పడిపోతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా పడిపోవడం వల్ల గాయాలు అవుతుంటాయి. అందులో తుంటికి గాయం అవడం చాలా తీవ్రమైన సమస్యగా పరిగణించాలి. వయసు పైబడిన వారికి గాయాలైతే త్వరగా ఎముకలు విరిగే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ఎక్కువమందిలో ఆస్టియోపారోసిస్ (ఎముకలు పెళుసుగా మారడం) సమస్య ఎక్కువగా ఉంటుంది. పెద్దవాళ్లు అకస్మాత్తుగా పడిపోవడం కొన్నిసార్లు ప్రాణాంతకంగా మారే ప్రమాదం కూడా ఉంటుంది.

కారణాలు అనేకం

వయసు పైబడిన వారు అకస్మాత్తుగా పడిపోవడానికి అనేక కారణాలు ఉంటాయి. ప్రధానంగా పెద్దవయసు వారిలో పాదాల్లో స్పర్శ తగ్గుతుంది. చూపు మందగించడం క్రియాశీలత తగ్గిపోవడం, సమతుల్యత లోపించడం, వాడుతున్న మందుల ప్రభావంతో పార్కిన్సన్ వ్యాధితో పడుతుండటం, రక్తపోటు, గుండెదడ వంటి సమస్యలతో పెద్దవారు అకస్మాత్తుగా పడిపోయే అవకాశం ఉంటుంది.

పరిసరాలను గమనించండి

పరిసరాలు కూడా పెద్ద వయసువారు పడిపోవడానికి కారణాలుగా మారుతుంటాయి. ప్రధానంగా వయసు పైబడిన వారు నివాసం ఉంటున్న పరిసరాలను గమనిస్తూ కొన్ని జాగ్రత్తలు పాటించడం ఉత్తమం. పెద్ద వయసు వారు పడిపోవడానికి దారితీసే పరిసరాలు,

- సరైన వెలుతురు లేకపోవడం
- కార్పెట్లు, రగ్గుల మూలలు కాలు తట్టుకుని పడిపోయేలా ఉండటం
- ఇంటి ఫ్లోర్ జారేలా ఉండటం
- నడిచే దారిలో ఎలక్ట్రికల్ వైర్లు, ఎక్స్‌టెన్షన్ తీగలు ఉండటం
- నడిచేదారి ఎగుడుదిగుడుగా ఉండటం
- పరిసరాలు దూరంగా ఉండటం

పెద్ద వయసువారు ఎక్కువగా ఇంట్లోనే పడిపోతూ ఉంటారు. ఎక్కువగ పడక ఎక్కుతున్నప్పుడు, దిగుతున్నప్పుడు లేదా కుర్చీలో కూర్చుంటున్న సమయంలో లేదా కుర్చీలోంచి లేస్తున్న సమయంలో పడిపోతూ ఉంటారు. దాంతోపాటు టాయిలెట్‌కు వెళ్తున్న సమయంలో, మెట్లు ఎక్కుతున్నప్పుడు లేదా దిగుతున్నప్పుడు ఎక్కువగా పడిపోతూ ఉంటారు. ఇలాంటి సమయంలో వారు తడబడిపోయి సమతుల్యత కోల్పోయి పడిపోతుంటారు.

పెద్ద వయసు వారు కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా పడిపోకుండా నిర్భయంగా జీవిస్తూ వారి జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవచ్చు.

- వయసు పైబడిన వారు ఎముకల వైద్యుడిని సంప్రదించాలి. వైద్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పాలి. వారి జీవనశైలికి అనుగుణంగా పడిపోకుండా ఉండటానికి వైద్యులు తగిన జాగ్రత్తలు వివరిస్తారు. వైద్యులు మీ మందులను సమీక్షించి పడిపోకుండా ఉండే విధంగా తగిన సూచనలు ఇస్తారు.

- పెద్ద వయసు వారు పడిపోకుండా ఉండేందుకు శారీరక శ్రమ ఎంతో దోహదం చేస్తుంది. వైద్యుల సలహా మేరకు నడక, వ్యాయామం, వాటర్ ఎక్సర్‌సైజులు, యోగా వంటి ప్రక్రియల ద్వారా సమతుల్యతను కాపాడటంతో కాళ్లు బలంగా ఉండేందుకు దోహదపడతాయి.

- పెద్ద వారు పడిపోకుండా ఉండేందుకు మంచి షూస్ ధరించడం చాలా ముఖ్యం. ఎందుకంటే హై హీల్స్, లూస్ షూస్, అడుగు భాగం జారేలా ఉండే షూస్ ధరించడం వల్ల పడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మంచి ఫిట్టింగ్‌తో గట్టిగా ఉండే షూస్ ధరించడం ఉత్తమం.

- వయసు పైబడిన వారు నివాసం ఉండే ఇంటిని సురక్షితంగా ఉంచుకోవడం చాలా అవసరం. కాలు తట్టుకుని పడిపోయే విధంగా ఉన్న ప్రమాదపు పరిసరాలు లేకుండా చూసుకుంటూ మెట్లపై రేలింగ్ వేయించండి. బాత్‌రూంలో పడిపోకుండా పట్టుకుని ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. దాంతో పాటు పరిసరాలలో ముఖ్యంగా మెట్లపై మంచి వెలుతురు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

పెద్ద వయసు వారి శారీరక పరిస్థితిని బట్టి వారు పడిపోకుండా ఉండేందుకు కొన్ని సార్లు వాకర్ వంటి ఉపకరణాలు ఉపయోగించమని వైద్యులు సిఫార్సు చేస్తారు. ఒక వేళ పెద్ద వారు ఆకస్మికంగా పడిపోతే వెంటనే ఆర్థోపెడిషియన్ నిపుణులను సంప్రదించాలి. వారు తగిన వైద్య పరీక్షలు నిర్వహించి పడిపోవడానికి గల పరిస్థితులను విశ్లేషిస్తారు. గాయాలకు వైద్యం అందించిన తర్వాత రోగి త్వరగా కోలుకోవడానికి పడిపోకుండా ఉండేందుకు ఫిజికల్ థెరపిస్టు సహాయం అవసరమవుతారు. ఒక వేళ అవసరమైతే వైద్యుల సలహా మేరకు ఆక్యుపేషనల్ థెరపిస్టు సహాయం తీసుకోవచ్చు. వారు పడిపోకుండా ఉండేందుకు అవసరమైన సహాయం అందిస్తారు. నిపుణుల సహాయం కొరకు పెద్ద మొత్తం ఖర్చు చేయవలసి ఉంటుంది. అందుకనే పెద్దవారు ముందుగానే వైద్యులను సంప్రదించి పడిపోకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం అన్ని విధాలా ఉత్తమం.

జూన్ 21 ఇంటర్నేషనల్ మ్యూజిక్‌డే సందర్భంగా...

సంగీత చికిత్స

వినగలిగే చెవులుండాలే కానీ ప్రకృతిలో ప్రతి అణువులోనూ సంగీతం వినిపిస్తుంది. అది మన వెన్నంటే ఉంటుంది. మన మనసుని హత్తుకునే సంగీత స్పందన మనసునిండా ఉంటుంది. దాన్ని వ్యక్తం చేయడం కూడా కష్టమే! అసలు పాట లేకుంటే జీవితమే లేదేమో!

సందర్భం ఏదైనా సరే మనసును రీఫ్రెష్ చేసి మానసిక ఉల్లాసాన్ని కలిగించేది సంగీతం. ఓ మంచి నేస్తంలా మన బాధల్ని పోగొడుతుంది. అయితే సంతోషం కేవలం ఉల్లాసమే కాదు మనకు తెలియకుండానే మనలో దరిజేరుతున్న అనేక వ్యాధుల్ని కూడా తొలగిస్తుంది. ఓ మంచి వైద్యునిగా పనిచేస్తుంది. మరి అలాంటి సంగీతం వల్ల మనకు మేలు కలిగే ఆరోగ్యకర ప్రయోజనాలేంటో చదివేసేయండి!

సంగీతం వినికిడి శక్తిని, ఏకాగ్రతను పెంపొందిస్తుంది. ఓ అధ్యయనం ఇదే విషయాన్ని వెల్లడించింది. ఎంత కఠిన పదాలైనా సరే పలకడానికి త్వరగా వస్తాయి. రకరకాల పదాలను వాటి అర్థాలను గుర్తుపెట్టుకోవాలంటే, శృతి, లయ కుదరాలంటే ఏకాగ్రత అవసరం. సంగీతం ద్వారా ఈ ఏకాగ్రత పెరుగుతుంది. వాక్శుద్ధి కలిగి, భావవ్యక్తీకరణ, భాషమీద పట్టు, స్పష్టంగా మాట్లాడడం అలవడుతుంది.

రక్తపోటు తగ్గిస్తుంది

మన హృదయం కూడా సంగీతం పాడుతుంది. మీరేదైనా సంగీతం వింటున్నప్పుడు మీ హృదయ స్పందన శబ్దం కూడా అదే సంగీతాన్ని మిమిక్ చేస్తూ ఉంటుంది. శ్రావ్యమైన సంగీతం రక్తపోటును నియంత్రిస్తుంది. మిన్నియాపాలిస్‌లోని అబోట్ నార్త్ వెస్ట్రన్ హాస్పిటల్ డాక్టర్ల పరిశోధనల ప్రకారం, కార్డియాక్ శస్త్ర చికిత్స చేయించుకునేవారికి, ఆపరేషన్‌కి ముందు సంగీతం వినిపించడం వల్ల వారి రక్తపోటు స్థాయిలో మార్పులు వచ్చాయి. శస్త్రచికిత్స తర్వాత వారికి కలిగిన ఆందోళన చాలా వరకు తగ్గిందని పరిశోధనల్లో తేలింది. అలాగే మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లో, గుండె జబ్బులతో బాధపడే రోగులకు కొద్దిరోజుల పాటు శ్రావ్యమైన సంగీతం వినిపించారు. కొంతకాలం తర్వాత వారి గుండెకి సంబం ధించిన వ్యాధులు తగ్గుముఖం పట్టాయట. అలా రోజుకు రెండు గంటలపాటు మధురమైన సంగీతం వినడం ద్వారా గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గుతున్నట్లు ఫిన్ లాండ్ పరిశోధకుల బృందం వెల్లడించింది.

నిద్రలేమి మాయం!

చాలామందిని నేడు వేధిస్తున్న సమస్య నిద్రలేమి. దీన్నుంచి దూరం కావాలంటే సంగీతం వినండి. విషాదగీతాలు కాకుండా..మంచి హుషారెత్తించే సంగీతం వినాలి. దీనివల్ల సంతోషానికి సంబంధించిన సిరోటిన్ అనే రసాయనం శరీరంలో ఎక్కువ శాతం విడుదలవుతుందంటున్నారు వైద్యులు. సంగీతం వినడం వల్ల శరీరం ఉత్తేజం పొంది శరీరం ఒత్తిడిని వదిలించుకుంటుంది. దాంతో మంచి నిద్ర వస్తుంది.

మానసిక ఉల్లాసం తెస్తుంది

మానసిక స్థితిపై సంగీతం తీవ్ర ప్రభావం చూపిస్తుందట. ఒక అధ్యయనం ప్రకారం శ్రావ్యమైన సంగీతం వినడం ద్వారా మెదడు నుంచి డోపమైన్ విడుదలై రసాయన చర్య జరుగుతుంది. ఈ రసాయనిక చర్య



వల్ల శరీరం, మనసు మరింత ఉత్తేజంగా ఉండడానికి సహాయ పడతాయని తేలింది. దీనివల్ల శృంగార సామర్థ్యం కూడా పెరుగుతుందని పరిశోధనల్లో తేలింది. శాస్త్రీయ సంగీతం అంతా అలంకారం, రాగం, తాళం, స్వరం, శృతి అనే ఐదు అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఈ ఐదు అంశాలు మెదడుపై వివిధ రకాలుగా ప్రభావాన్ని చూపిస్తాయి. మానసికోత్సాహానికి దోహద పడతాయి.

డిప్రెషన్, యాంగ్జయిటీ ఉండవు

ఇప్పటికాలంలో ఒత్తిడి కామన్. సమస్య ఎలాంటిదైనా, ప్రతి ఒక్కరు ఒత్తిడికి గురవుతున్నారు. కానీ ఈ ఒత్తిడిని సంగీతంతో అధిగమించవచ్చు! సంగీతానికి మన మూడ్ మార్చేసే శక్తి ఉంది. మనల్ని అనవసర ఆలోచన నుంచి బయట పడేస్తుంది. సంగీతం మనలో ఉండే భయాల్ని ఆందోళనల్ని కరిగించేస్తుంది. నచ్చిన సంగీతం వినడం వల్ల మనసుకే కాదు శరీర అవయవాల పనితీరు కూడా బాగుంటుంది. స్ట్రెస్‌కి కారణమయ్యే హార్మోన్ల పనితీరు మందగించిపోతుంది. మన భావోద్వేగాలు అదుపులో ఉంటాయి. అమెరికన్ సంగీతంతో పాటు భారతీయ సంగీత పరికరాలతో వాయించే సంగీతం, డ్రమ్స్, ఫ్లూట్స్ వంటి వాటితో వెలువడే సంగీతం లైట్ జాజ్ మ్యూజిక్‌తో పాటు క్లాసికల్ సంగీతాన్ని వింటే స్ట్రెస్‌నుంచి బయటపడవచ్చునట.

బరువు తగ్గడానికి

సంగీతం వింటూ ఆహారం భుజించడం వల్ల తక్కువ తింటున్నారని దీనివల్ల బరువు తగ్గే అవకాశాలు ఉన్నాయని ఒక పరిశోధనలో తేలింది. అలా సంగీతం వింటున్నప్పుడు సంతోషం కలిగి మనసుకు కడుపునిండిన భావన కలుగుతుందట.

నిద్రలో హెడ్‌ఫోన్స్ వద్దు

రాత్రిపూట నిద్రలోకి జారుకునేందుకు చాలామంది చాలా రకాల పద్ధతులు పాటిస్తుంటారు. కొందరు పుస్తకాలు చదివితే మరి కొందరు టీవీ చూడడం పాటలు వినడం లాంటివి చేస్తారు. చెవులకు హెడ్‌ఫోన్స్ పెట్టుకుని ఇష్టమైన పాట, మ్యూజిక్ వింటూ నిద్రలోకి జారుకునేవారే ఎక్కువమంది. అయితే కేవలం కొద్దిమంది మాత్రమే నిద్రపట్టాక ఆ హెడ్‌ఫోన్స్ తీసి పడుకుంటారు. మిగిలిన వారిలో ఎక్కువగా అలాగే హెడ్ ఫోన్స్ చెవులకు పెట్టుకుని నిద్రలోకి జారుకుంటారు. ఉదయం వరకు ఆ హెడ్ ఫోన్స్ అలాగే ఉంటాయి. అయితే ఇలా రాత్రంతా చెవులకు హెడ్‌ఫోన్స్ తగిలించుకుని సంగీతం వినడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు వైద్యులు. రాత్రిపూట నిద్రించేటప్పుడు మెదడు పూర్తిస్థాయి విశ్రాంతి తీసుకుంటుంది. ఈ క్రమంలో రాత్రంతా హెడ్‌ఫోన్స్‌ను అలాగే ఉంచి నిద్రిస్తే శరీర కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుంది. ప్రధానంగా విశ్రాంతి దశలో ఉండే మెదడుపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. శరీరంలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. నిద్రలేమి, అలసట వంటి ఇతర సమస్యలు కూడా వస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అందుకే రాత్రంతా అలా హెడ్‌ఫోన్స్ పెట్టుకుని సంగీతం వింటూ అలాగే వాటిని తీయకుండా నిద్రించే అలవాటు ఉంటే వెంటనే మానేయండి.

పాపాయిలో మాట్లాడే సామర్థ్యం

పూర్వం పిల్లలకు జోలపాటలు, లాలి పాటలు పాడేవారు. ఇప్పుడున్న బిజీలైఫ్‌లో ఇలా పాటలు పాడేవారు చాలా తక్కువమందే. కానీ ఈ పాటలు పిల్లలపై మంచి ప్రభావం చూపిస్తాయంటున్నారు పరిశోధకులు. లయబద్ధమైన సంగీతం, సంభాషణల శబ్దాలు పిల్లల మెదడుపై చక్కగా పనిచేస్తాయనీ, వారు వేగంగా చురుకుగా స్పందించేలా చేస్తాయనీ చెబుతోంది ఓ తాజా అధ్యయనం. వాషింగ్టన్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు నిర్వహించిన ఓ అధ్యయనంలో ఈ విషయం తేలింది. ఇందుకోసం వారు ఎంపిక చేసుకున్న 39 మంది శిశువులను బృందాలుగా విడదీసి సుమారు నెలరోజుల పాటు ప్రయోగాత్మక అధ్యయనం నిర్వహించారు. కేవలం ఆటబొమ్మలతో ఆడకుంటున్న శిశువు మెదడు స్పందించిన పనితీరునూ, సంగీతం వినిపించిన శిశువు మెదడు పనితీరునూ సరిపోల్చి చూశారు. ఈ ప్రయోగాత్మక కార్యక్రమంలో పిల్లల్లో కాగ్నెటివ్ స్కిల్స్ దశల వారీగా వృద్ధి చెందినట్లు వారు వెల్లడించారు. సంగీతం, భాష ఈ రెంటిలో ఓ శక్తిమంతమైన లయ ఉంటుంది. దీనివల్ల పలికే పదాలను పిల్లలు సులభంగా గ్రహించగలుగుతారు. ఇది పాపాయి మాట్లాడే సామర్థ్యాన్ని పెంచుతుందన్న విషయాన్ని పరిశోధకులు వెల్లడించారు.

మ్యూజిక్ థెరపీ

నేడు కొన్ని అనారోగ్యాలకు మ్యూజిక్ థెరపి ద్వారా ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. అందుకోసం కొన్ని ఆసుపత్రులు మ్యూజిక్ థెరపిస్టుల ద్వారా ట్రీట్‌మెంట్ అందిస్తున్నాయి. గుండె నొప్పి వచ్చిన కొంతమంది పేషెంట్స్‌లో ఎడమ వైపు బ్రెయిన్ భాగం సరిగ్గా పనిచేయదు. ఎడమ చేతి వైపు ఉండే బ్రెయిన్ సరిగా పనిచేయక పోతే వారు సరిగా మాట్లాడలేక పోతారు. అలాంటి వారికి మ్యూజిక్ థెరపీ ఎంతగానో పని చేస్తుందట. ప్రపంచవ్యాప్తంగా ఇంజనీర్లు, ఐటీ ప్రొఫెషనల్స్, కాల్‌సెంటర్‌లలో పనిచేసే ఉద్యోగులతోపాటు మీడియాకు చెందిన ఉద్యోగులు మ్యూజిక్ థెరపీని ఉపయోగిస్తున్నారని ఓ సర్వేలో తేలింది.

చూశారా! సంగీతానికి రాళ్ళు కూడా కరిగిపోతాయని విన్నాం. కానీ కేవలం రాళ్లను కరిగించే శక్తి మాత్రమే కాదు అనారోగ్యాల బారి నుంచి బయటపడేసే ఔషధంలా కూడా పని చేస్తోంది. అందుకే రోజూ మీకు నచ్చిన సంగీతం కాసేపు వినడం అలవాటు చేసుకోండి!

- విజేత

కంటి చికిత్సకు ముందు...

ముఖ్యంగా కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఎనస్థీషియా తీసుకునే ముందు కొద్దిసేపు మ్యూజిక్ వినడం వల్ల వారిలో ఆందోళన తగ్గుతుందని అంటున్నారు ఫ్రాన్స్‌లోని కొచిన్ యూనివర్సిటీ ఆస్పత్రికి చెందిన గిల్లెస్ గ్యూరియర్. ముఖ్యంగా శస్త్ర చికిత్స సమయంలో మెలకువతో ఉండడం రోగులకు ఆందోళనను, ఒత్తిడిని కలగజేస్తుంది. అదే నేపథ్యంలో కాసేపు సంగీతం విన్నవారు, వినకుండా సర్జరీకి వెళ్లిన వారిపై అధ్యయనాలు జరిపిన పరిశోధకులు వీరి మధ్య గణనీయమైన తేడా కనిపించినట్లు కనుగొన్నారు. కాటరాక్ట్ సర్జరీ చేయించుకునే ముందు పేషంట్లు దాదాపు 15 నిమిషాల పాటు జాజ్, ఫ్లామెన్కో, క్యూబన్, క్లాసికల్, పియానో వంటి విభిన్న శైలుల్లోని సంగీతం వినడం వల్ల నొప్పి తట్టుకుని ఆందోళన చెందకుండా ఆతృత పడకుండా ఆపరేషన్ సమయంలో చక్కగా వ్యవహరించగలిగినట్లు పరిశోధనల్లో తేలింది. సంగీతం విన్నవారికంటే వినకుండా వెళ్లినవారికి మత్తుమందుల అవసరం ఎక్కువగా ఉన్నట్లు చెప్తున్నారు.

ప్రేమా! నీ పేరే అమ్మ!

మన్నెం శారద

బట్టలు సర్దుతున్నానే గాని మనసు మనసులో లేదు.

ఒక్కసారిగా ఉప్పొంగుతున్న సముద్రంలో అంతులేని అగాధం ఏర్పడినట్లు మనసంతా ఒక శూన్యత ఆవరించింది.

మాటిమాటికి కళ్ళలో నీళ్ళు ఉబికి ఉబికి వస్తున్నాయి.

ఎక్కడ వాటిని ఆయన చూస్తారో అని తుడుచుకుంటూ సర్దుతున్నానే గాని అసలేం సర్దుతున్నానో ఏవిటో నాకే అంతు బట్టడం లేదు.

అసలీ ప్రయాణం తలపెట్టింది నేనే! గిరిజని చూడాలని, గీతకి గిరిజని చూపించాలనుకున్నదీ నేనే! గిరిజ మీద నాకు అంతులేని సానుభూతి, ప్రేమ ఉన్నది వాస్తవమే. అసలీ ఇరవైరెండేళ్ళ కాలంలో నేను గిరిజ బాగోగులు చూడకుండా ఎన్నడూ ఉండలేదు. గిరిజకి ప్రతి నెలా డబ్బు పంపుతూనే ఉన్నాను. ఇంకా చెప్పాలంటే గిరిజని ఒకటి రెండు సార్లు వచ్చి గీతని చూడమని కూడా అడిగాను.

కాని... ఎందుకో.. నిన్న గీత మాటలు నా హృదయాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి.

నిన్నటి రోజున గిరిజ నుండి ఉత్తరం వచ్చింది.

గిరిజకి చాలా సీరియస్‌గా ఉందని, ఇక ఎక్కువ రోజులు ఉండక పోవచ్చని! అందులో కూడా గిరిజ ఆఖరి చూపుగా గీతని తీసుకొచ్చి చూపించమని అడగలేదు.

"గిరిజ ఉత్తరం రాయించింది" అన్నానాయనతో విషయం చెబుతూ.

"అలాగా! మరి ఏం చేద్దామనుకుంటున్నావు" అన్నారాయన భోంచేస్తూ.

"ఒకసారి గీతని చూపించాలని అనుకుంటున్నాను".

"అసలు గీతకి గిరిజ గుర్తుందంటావా?" అన్నారాయన నాకేసి చూస్తూ.

తెలియదు. ఈ ఇరవై రెండేళ్ళలో ఎప్పుడూ తల్లి ప్రస్తావన ఎత్తలేదు మరి!"

"అంటే గుర్తులేనట్లే. అలాంటప్పుడు మళ్ళీ ఇదంతా చెప్పడమెందుకు! కావాలంటే నువ్వెళ్ళిరా!" అన్నారాయన.

నేనాయన వైపు కాస్త నిష్ఠూరంగా చూశాను.

"అదేంటి అలా అంటారు! ఎంతయినా కన్నతల్లి! గీతకి లేకపోయినా, కన్నతల్లికి కన్నబిడ్డని చూడాలని ఉండదా! మీకు బొత్తిగా సెంటిమెంట్సు లేవు అన్నాను.

"నా ఉద్దేశం అది కాదు వసంతా. గీత మనల్నే తల్లిదండ్రులనుకుంటున్నది. ఇప్పుడా వాతావరణం, తన పుట్టుక అన్నీ తెలిసి మనసు చిన్నబుచ్చుకుంటుందని నా బాధ. నీది చాలా సున్నిత హృదయం. అందులో గిరిజంటే నీకు చాలా ఇష్టమని నాకు తెలుసు. గీతతో నువ్వే డీల్ చెయ్యి మరి" అంటూ చెయ్యి కడుక్కోవడానికి వాష్ బేసిన్ దగ్గిర కెళ్ళారాయన".

నేను చిన్నగా నిట్టూర్చి అన్నీసర్దుతూ గీతకి ఎలా చెప్పాలా అని ఆలోచిస్తూ హాల్లో కొచ్చాను.

గీత హాస్పిటల్ నుండి ఎప్పుడొచ్చిందో తెలియదు కాని బయట లాన్‌లో కూర్చుని కనిపించింది.

నేను అలా నిశ్శబ్దంగా కూర్చున్న గీతని ఆశ్చర్యంగా గమనించి టీ కలుపుకుని గీత దగ్గరికి వెళ్ళాను.

టీ ఇస్తూ "ఎంతసేపయింది వచ్చి. అలా కూర్చున్నావే, వంట్లో గాని బాగోలేదా" అంటూ నుదుటి మీద చెయ్యేసి చూశాను.

"లేదు మమ్మీ, బాగానే ఉన్నాను" అంది గీత టీ తాగుతూ. నేను ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాను.

గిరిజ గురించి ఎలా చెప్పాలా అని ఆలోచిస్తుండగానే "నన్ను మీరు పెంచుకున్నారా మమ్మీ. నేను మీ బిడ్డని కానా!" అంది గీత ఉరుము లేని పిడుగులా.

నేను ఉలిక్కిపడ్డాను.

మేం మాట్లాడుకున్న మాటలు గిరిజ వినేసిందని అర్థమయింది.

"నాకు వెంటనే ఏం చెప్పాలో తోచలేదు. అంటే.. నీకెలా చెప్పాలో అర్థం కావడం లేదు. పేరుకు నువ్వు గిరిజకి పుట్టావు కాని, పూర్తిగా పెంచింది మేమే. ఇలా చెప్పడానికి నాకు ప్రాణం పోతున్నది" అన్నాను ఒక్కో అక్షరం కూడ బలుక్కుని.

గీత కాసేపు మాట్లాడలేదు. ఆమె ఏడుపు బలవంతంగా ఆపుకుంటున్నది. ఈ విషయాన్ని జీర్ణించుకోవడానికి చాలా అవస్థ పడుతున్నదని నాకర్థమవుతోంది.

"అమ్మ ఇప్పుడెక్కడుంది?" గీత ప్రశ్నకి నా మనస్సు చివుక్కు మంది.

ఒకరోజు కాదు ఒక సంవత్సరం కాదు. ఇరవై రెండేళ్ళు. కన్నబిడ్డగా లాలించి పెంచాను. నా ఒక్కగానొక్క కొడుకు మహేష్‌కి అప్పటికి పదకొండు సంవత్సరాలు. ఆ తర్వాత పిల్లలు లేరు. గీత నా ఇంట్లో ప్రవేశించింది మొదలు, నా ప్రేమనంతా తనకే పంచాను. నా దృష్టంతా తన బాగోగులకే వెచ్చించాను. ఎప్పుడూ పెంపుడు పిల్ల అన్న భావనే లేదు. మరో నాలుగేళ్ళలో మహేష్ చదువుల నెపంతో, ఆ తర్వాత పెళ్ళి నెపంతో మాకు దూరంగానే ఉన్నాడు. గీతే నాకు ప్రపంచమయింది. నా కోరిక మేరకు మెడిసిన్ చదివింది. మంచి డాక్టరుగా సెటిలయింది. ఇక పెళ్ళి చేయాలనుకుంటుండగా గిరిజకి ఇప్పుడు సీరియస్ అని తెలిసింది. నేనే అంతా చెప్పి తీసుకెళ్దామనుకుంటుండగా గీత తనే తెలుసుకుని 'అమ్మ ఇప్పుడెక్కడుంది?' అనడిగింది. ఒక్కక్షణంలో



నవ్యవీక్లి- నాటా సంయుక్త నిర్వహణలో బహుమతి పొందిన కథ

నా ఇరవై రెండేళ్ళ కాలం తుడిచి పెట్టుకుపోయిందా? ఒక్కసారిగా నేను స్థానభ్రంశమైపోయానా? తల తిరిగి పోతోంది. హృదయం బద్దలయిపోతోంది. అయినా నా సంస్కారం అడ్డొచ్చి ఏమీ అనలేని వేదనతో "నాగార్జునసాగర్‌లో" అని చెప్పాను.

గీత నా వంక వేదనగా చూసింది.

"ముందే తెలిస్తే ఇక్కడికి తీసుకొచ్చి ట్రీట్‌మెంట్ చేసేదాన్ని కదా!" అంది బాధగా.

నన్నెవరో కొరడాతో కొట్టినట్లుగా ఫీలయ్యాను.

అంటే... చెప్పకపోవడం నా తప్పుగా పరిణమించిందా!

"మీ అమ్మ చెప్పొద్దని ఒట్టేయించుకుంది" అన్నాను.

గీత కాసేపు ఏం మాట్లాడలేదు.

"సరే, రేపు టికెట్లు బుక్ చేస్తాను. తీసుకొచ్చే కండీషన్‌లో ఉంటే తీసుకొద్దాం" అంటూ లోనికెళ్ళిపోయింది.

నా కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి.

మనసు వేదనతో అతలాకుతలమై పోతోంది.

చాలాసేపు అలాగే కూర్చున్నాను.

చీకటి అన్ని వేపులా ముసురుకుంటోంది.

ఆయన బయటనుండి వస్తూనే "అలా చీకట్లో కూర్చున్నావేంటి, లోపలికి పద!" అని హెచ్చరించే దాకా నిశ్శబ్దంగా ఏడుస్తూనే ఉన్నాను.

ఆయన్ని చూసి కళ్ళు తుడుచుకుని పైకి లేచాను.

"అలా ఉన్నావేంటి, గీతకి చెప్పావా గిరిజ సంగతి!" అనడిగారాయన.



"ఊ" అన్నాను నీరసంగా.

లోపలి కెళ్ళగానే నా బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి పడుకున్నాను.

గీత, ఆయన వచ్చి భోజనానికి పిలిచినా తలనొప్పిగా ఉందని అలాగే పడుకున్నాను.

వాళ్ళిద్దరూ వెళ్ళాక తలుపులు మూసి దీపం ఆర్పి ఆలోచిస్తూనే ఉన్నాను.

నా ఆస్తిని, నా ప్రాణాన్ని, నా సర్వాన్ని ఎవరో దోచుకుపోతున్న బాధ

నన్ను మెలిపెడుతోంది.

'గీత నీ కూతురు కాదు - గీత నీకేం కాదు' అని లోకమంతా ఎలుగెత్తి అరుస్తున్న భ్రాంతి! ఏడుపు ఆగడం లేదు.

ఇరవై రెండు సంవత్సరాల క్రితం-

ఆయన సాగర్‌లో ఇంజనీరుగా పని చేస్తున్నారు.

ఒక మంచి పనమ్మాయి కావాలంటే సైదులు ఒకమ్మాయిని తీసుకొచ్చాడు. సైదులు ఆయన ఆఫీసులో అటెండరు.

నేనా పిల్ల వంక చూశాను.

అదే టైములో సైదులు వెనుక నుండి ఆ పిల్ల భయంగా నా వైపు పెద్దపెద్ద కళ్ళతో చూసింది.

ఒంటి రంగు నలుపే. కాని ఆ కళ్ళు ఎంతో అమాయకంగా, ఆకర్షణీయంగా ఉన్నాయి. నొక్కుల జుత్తు, సూది ముక్కు, ముద్దుగా ముడుచుకున్న మూతి - చెప్పలేని అందమేదో దాని నిలువెల్లా ఉంది.

"ఏం పేరు?" అన్నాను పలుకరించాలని.

"గిరిజ" అంది మెల్లిగా.

వెంటనే ఇంకేం అడక్కుండా పనికి కుదుర్చుకున్నాను.

"ఇదిగో అమ్మగారు చెప్పినట్లు సరిగ్గా చేసుకోవాలా! గుడిసె కాడ ఏషాలు కాదు" అంటూ హెచ్చరించాడు సైదులు.

గిరిజ బుద్ధిగా తలూపింది.

గిరిజ ఎప్పుడూ ఎక్కువ మాట్లాడేది కాదు, నేను చెప్పింది చెప్పినట్లుగా చేయడం తప్ప. వయసు పదహారుంటుందేమో! మెడలో నల్లపూసలు, తాడు దానికి పెళ్ళయిన సంగతి చెబుతున్నాయి. నాకు చెప్పలేని జాలేసింది. అదే మనిళ్ళలో అయితే పసిపాపల్లా ఆడుతుంటారా వయసులో.

నాల్రోజుల తర్వాత ఒక చిన్నపాపని ఎత్తుకొచ్చింది గిరిజ.

నేనింకా ఏవీ అడక్కముందే "అమ్మా, మీరేవీ అనుకోకపోతే దీన్ని వరండాలో కూసోబెట్టి పన్జేసుకుంటా. ఇంటి కాడెవ్వరూ లేరు సూడ్డానికి" అంది.

నేను సరేనంటూ "నీ కూతురా?" అనడిగాను.

ఔనన్నట్లుగా తలాడించింది.

లంకంత బంగళా. చుట్టు తిరిగి ఆడుతుండేది.

నేను తోచక దాన్నే గమనిస్తుండేదాన్ని.

నవ్వు మొహం. బొద్దుగా ఉండేది. కాకపోతే ఆలనా పాలనా లేక మురికిగా ఉండేది.

నేను వెంటనే బజారుకెళ్ళి కొన్ని గౌన్లు, ఆట వస్తువులు, తెచ్చి గిరిజకిచ్చి శుభ్రంగా తీసుకురా దాన్ని" అని చెప్పాను.

నెల రోజుల్లో నేను పెట్టే తిండికి అది రంగు తేలింది.

గీత అన్న పేరు కూడా నేనే పెట్టాను.

ఇకది నేనెటు వెళ్తే అటే నా వెంట తిరగడం మొదలెట్టింది. నాకే వచ్చీరాని మాటలు చెప్పడం మొదలెట్టింది.

ఒకసారి గిరిజ మూడు రోజులు పనికి రాలేదు. ముఖ్యంగా గీత అలవాటయి, నాకు పిచ్చెత్తినట్లనిపించింది.

వెళ్ళి కనుక్కురమ్మని సైదుల్ని పంపాను.

సైదులు వెనకాల వచ్చింది గిరిజ.

నెలరోజులు జబ్బు పడిన మనిషిలా, మొహమంతా పీక్కుపోయి ఉంది.

"ఏవయింది?" అనడిగాను.

"మాయరోగం" అన్నాడు బదులుగా సైదులు.

"ఊరుకో సైదులూ! అదేం మాట! ఏవయిందే, జ్వరమా?" అన్నాను కంగారుగా.

గిరిజ ఏం జవాబు చెప్పకుండా చీపురు తీసుకుని గదులూడవడానికి వెళ్ళింది.

"ఏం చెప్పదమ్మా. ఇయ్యన్నీ దొంగముండలు. ఈజీమనీ కలవాటు పడి ఎదవ్వేషాలేస్తుంటారు" అన్నాడు సైదులు ఛీత్కారంగా చూస్తూ.

నాకు కొద్దిగా అర్థమయింది. కాని గిరిజని అలా అనుకుని నిలవెయ్యబుద్ధి కాలేదు.

దాని అమాయకపు మొహం చూస్తుంటే అదలాంటి పనులు చెయ్యలేదని నా గట్టి నమ్మకం.

'అయినా ఆర్థిక పరిస్థితులలా దిగజార్చుతున్నాయో?' అని సందేహ పడ్డాను.

అందుకే అది అడక్కపోయినా జీతం పెంచాను. కొన్ని వెచ్చాలు కొనిపెట్టాను.

కాని ప్రయోజనం లేకపోయింది.

గిరిజ తరచూ పని ఎగ్గొట్టడం మొదలెట్టింది.

వారంలో రెండు రోజులన్నా నాగా పెడుతూనే ఉంది.

దాని తలలో వాడినపూలు, నలిగిన చమ్కీ చీరలూ నాకు కొంత అర్థం చెబుతున్నాయి. ఆవలిస్తూ నీరసంగా అది పనిచేసే తీరు అది సైదులు చెప్పినట్లే దారి తప్పిందని రూఢి చేస్తున్నది.

ఇక కోపం పట్టలేక పోయాను.



పగలూ రాత్రీ అతనికి తాగుడే. పని చెయ్యడు. దగ్గరుండి మనుషుల్ని ఇంటికి తెస్తాడు. కాదంటే భార్యను చావగొడతాడు. పసిపిల్ల మెడమీద కత్తిపెట్టి ఆ తల్లిని బెదిరిస్తాడు. ఆ పిల్ల జీవితాన్ని కూడా వాడు నాశనం చేయడానికి వెనుకాడలేదు. ఎవరికో అమ్మకానికి పెట్టాడు. అలాంటి పరిస్థితుల్లో ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంది? ఆ నిర్ణయం ఆ పసికందుకు మేలు చేసిందా?

ఒకరోజు ఆలస్యంగా పనికొచ్చిన దాన్ని నిలేశాను.

బదులుగా అది నా కాళ్ళకు చుట్టుకుపోయి గొల్లున ఏడ్చేసింది.

"ఛీ! కాళ్ళు వదులు. వెధవపనులు చేసింది కాకుండా కాళ్ళు పట్టుకోవడం!" అన్నాను విదిలించి కొడుతూ.

గిరిజ గోడకి జేరబడి కూర్చుంది.

కొద్ది క్షణాలు అలానే ఏడ్చింది.

"తిట్టండమ్మా! కొట్టండి కూడ. తల్లిలాంటోల్లు. నాలాంటి ఎదవ జనమెత్తినందుకు నన్ను సంపినా పాపం లేదు. ఏంజెయ్యమంటారు. ఆడుత్త జులాయి ఎదవ. దగ్గరుండి మడుసుల్ని తెత్తాడు. ఎల్లకపోతే సావగొడతాడు. ఆడు పని సెయ్యడు. పగలూ రేత్రి రనకుండా తాగుతాడు. లేకపోతే పిల్ల నెత్తుకుని దాని మెడమీద కత్తి పెట్టి బెదిరిస్తాడు. అందుకే నా బతుకిట్టా తెల్లార్చుకుంటున్నా! మీ ఇంటి పని కెల్లటం కూడా ఆడికి కిట్టం లేదు. ఆ టైము పోతుందని ఆడి బాద. అందుకే పిల్లనేసుకుని ఎలాగోలా వస్తున్నా!" అంది మళ్ళీ ఏడుస్తూ.

దాని కథ విని నిర్ఘాంతపోయాను.

"నిజమేనా, ఇదంతా?" అన్నాను సూటిగా దాని కళ్ళలోకి చూస్తూ.

"నా బిడ్డ మీద ఒట్టు".

"మరి నీకు తల్లిదండ్రుల్లేరా? వాళ్ళ దగ్గర కెళ్ళిపోవచ్చు కదా!" అన్నాను.

గిరిజ విరక్తిగా నవ్వింది.

"ఏడయినా అంతే! మా బాబు తక్కువోడు కాదు. ఆడూ ఈ పనే సెయ్యమంటాడు. మా అమ్మ నాడు నంజుకు తింటాడు" అంది.

నాకు మతిపోయింది.

పెళ్ళి ముసుగులో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయి!

ఇంకేమనడానికి నా దగ్గర మాటలు లేవు.

"పోనీ వచ్చేయ్! మా ఇంట్లోనే ఉంచుకుంటాను" అన్నాను చివరికి.

"వద్దమ్మా. నా బతుకెలానూ తెల్లారిపోయింది. నా బిడ్డ గురించే దిగులంతా. మీరున్నన్ని దినాలు పర్వాలేదు. ఆనక ఆ దేవుడే దిక్కు!" అంది పైకి చేతులెత్తి.

నిండా పదహారేళ్ళు లేని ఓ పిల్ల జీవితం అంత అధ్వాన్నం కావడం నాకు చెప్పలేని బాధ కలిగించింది.

ఇక గిరిజని అనడం మానేశాను.

అలానే పని చేయించుకుంటున్నాను.

•••

ఆ రోజు గోలగోలగా ఏడుస్తూ వచ్చింది గిరిజ.

నేను కంగారు పడ్డాను.

చేతిలో గీత లేదు. మనసేదో కీడుని శంకిస్తున్నది.

"ఏం జరిగింది. ఏడుపు ఆపి చెప్పు. గీతేది?" అన్నాను కంగారుగా.

"గిరిజ నేలమీద కూలబడి" దాన్నాడమ్మేశాడమ్మా. ఎక్కడా కనపడటం లేదు" అంది మళ్ళీ బావురుమంటూ.

నేను నిలువెల్లా వణికి పోయాను.

"నిజమేనా నువ్వు చెబుతున్నది?" అన్నాను ఆందోళనగా.

"నిజమే, ఆడు పూటుగా తాగి ఎంత బతిమిలాడినా చెప్పడం లేదు" అంది.

"ఉండు. అయ్యగారికి చెప్పి పోలీస్ రిపోర్టు ఇప్పిస్తాను. ఇరవై నాలుగ్గంటల్లో గీత దొరికిపోతుంది, కంగారు పడకు" అన్నాను ధైర్యం చెబుతూ.

గిరిజ ఏడుపు ఆపింది.

"వద్దులేమ్మా. పోలీసులకి చెప్పొద్దు" అంది తిరిగి.

"అదేంటి?" అన్నాను ఆశ్చర్యపోతూ.

"పోనీలేమ్మా, ఎక్కడున్నా అది సుకంగుండాలి. నా ఇంటి కన్నా ఇంకెక్కడున్నా అది బాగానే ఉంటదేమో! ఆ ఎదవ దాన్నేం జేస్తాడో అని రోజూ బయమే!" అంది బాధగా.

"చాల్లే, అందుకని బంగారంలాంటి పిల్లని వదులు కుంటావా. ఉండు" అని ఆయన గదిలో కెళ్ళాను. ఆయన పడుకుని ఉన్నారు.

"గిరిజ కూతుర్ని వాడమ్మేశాడంటండీ. కొంచెం పోలీసు రిపోర్టిచ్చి ఎలాగైనా గీతని కాపాడండి" అన్నాను ప్రాధేయ పడుతూ.

ఆయన కొంచెం చిరాగ్గా నా వైపు చూశారు.

"ఇదంతా మనకెందుకు వసంతా! పెద్ద న్యూసెన్సు! అన్నారు."

"అదేంటండీ, గీత మీకు కూడా అలవాటే కదా! దాన్నే వ్యభిచార కూపానికమ్మేశాడో! చూస్తూ ఎలా ఊరుకుంటాం! ఆ ఎస్.పి. గారు మీకు కూడా తెలుసు కదా! ప్లీజ్!" అన్నాను బ్రతిమిలాడుతూ.

ఆయన తప్పదన్నట్లుగా పైకి లేచారు.

ఇంతలో ఫోను రింగయింది.

ఆయన ఫోనెత్తారు.

ఫోను ఎక్కణ్ణుంచో, ఏం మాట్లాడారో తెలియదు కాని ఆయన నా వైపు చూస్తూ "మా ఆఫీసర్ వేణుగోపాల్ గారు వస్తున్నారు" అన్నారు.

"అయ్యో, ఆయనిప్పుడెందుకు వస్తున్నారు. ఆయన వస్తే రానివ్వండి. ముందు మీరు గీతని పట్టించుకోండి" అన్నాను అసహనంగా.

"ఆ సంగతి చెప్పడానికే ఆయన వస్తున్నారు. పోలీస్ రిపోర్టు ఇవ్వొద్దన్నారు" అన్నారు మా వారు.

నేను తెల్లబోయాను.

పది నిమిషాల్లో జీప్ మా ఇంటి ముందాగింది. ఆయన జీప్ దిగారు. ఆయన వెంట గీత ఉంది.

ఆయన లోనికొస్తూనే "సారీ మిస్టర్ శ్యాం సుందర్. ఈ పాపని వాళ్ళమ్మే మాకిచ్చింది. పిల్లల్ని పెంచుకోవాలనుకుంటున్నామని, ఎవరైనా ఉంటే చూడమని మా అటెండర్‌కి చెప్పాను. వాళ్ళమ్మ స్వయంగా తీసుకొచ్చి ఇచ్చింది".

ఆయన మాట విని మేము ఇంకా తెల్లబోయాం.

"ఆవిడ పేరు".

"గిరిజ... సరే, ఇదంతా న్యూసెన్సవుతున్నదని అర్థమైంది. మీరు పోలీస్ రిపోర్టివ్వబోతున్నారని ఆవిడే పరిగెత్తుకొచ్చి నాకు చెప్పింది.

ఆయన గీతని అప్పజెప్పి వెళ్ళిపోయారు.

మా ఇద్దరికీ గిరిజ మీద చెప్పలేని కోపం వచ్చింది.

"రానివ్వు దాన్ని, చంపేస్తాను" అన్నాను కోపంగా.

"ఈ చంపడాలు, నరకడాలు ఏం వద్దు. ముందు దాన్ని పని మానిపించు. నువ్వు గిరిజ విషయంలో ఎక్కువగా ఇన్వాల్వ్ అవుతున్నావు" అంటూ ఆయన తయారయి ఆఫీసు కెళ్ళిపోయారు.

గిరిజ మెల్లిగా జంకుతూ జంకుతూ వచ్చింది.

నేను ఆవేశంగా దాన్ని లాగి ఒకటి కొట్టాను.

అది ఏడుస్తూ "అమ్మా తప్పే చేశాను. దాన్ని ఏం చేస్తాడో అని రోజురోజుకి భయం ఎక్కువై పోయింది. నేను ఆ సారు కిచ్చాను. మీరు పోలీసోళ్ళకి చెబితే ఆ సారు పరువు పోతుందని పరిగెత్తుకెళ్ళి చెప్పాను. సమించడమ్మా" అని కాళ్ళమీద పడింది.

నా కోపం తగ్గింది. పరిస్థితులు, తల్లిగా గిరిజ పడుతున్న వేదన అర్థమయ్యాయి.

ఆ తర్వాత మూడు నెలలకి మాకు గుంటూరు ట్రాన్స్‌ఫర్ అయింది.

రైలు బయల్దేరుతుండగా జరిగిందా సంఘటన! గిరిజ పరుగున వచ్చి గీతని మా కంపార్టుమెంటులో వదిలి చేతులు జోడించింది. విషయం అర్థమైంది.

గీతని దగ్గరకి తీసుకున్నాను - అలా ఇరవై రెండేళ్ళు!

•••

నేను కళ్ళు తెరిచేసరికి హాస్పిటల్ బెడ్‌మీద ఉన్నాను. చాలా సేపు ఏమీ అర్థం కాలేదు నాకు.

బయట మాటలు వినబడుతున్నాయి.

"ఫర్వాలేదు డాడీ, మమ్మీకేం కాదు. రిపోర్టులన్నీ వచ్చాయి. షి ఈజ్ ఆల్‌రైట్! కొద్దిగా ఎంగ్జయిటయింది" గీత మాటలు.

"థాంక్‌గాడ్!" ఆయన గొణిగినట్లున్నారు.

"మమ్మీని ఈ రోజు డిశ్చార్జి చేస్తారు. డోంట్ వర్రీ!"

"కాని..."

"ఏంటి డాడీ!"

"అక్కడ మీ అమ్మ కెలా ఉందో? తను సిక్ అవ్వడం వల్ల మీ అమ్మని చూడ్డానికెళ్ళలేక పోయాం. నీకు దిగులుగా ఉందా." ఆయన ప్రశ్న!

"లేదు డాడీ! నాకు అమ్మెవరన్నా ఉంటే.. మమ్మీయే! నాకు జన్మనిచ్చిన తల్లిని కాదనను. కాని నాకు బ్రతుకునిచ్చిన మీ ఇద్దరి కన్నా నాకెవరూ ముఖ్యం కాదు. నాకు అమ్మంటూ ఉంటే.. అది ముమ్మాటికీ మమ్మీయే!"

గీత మాటలు వింటూనే నా కళ్ళు ధారాపాతంగా వర్షించాయి. నా మనసు పడిన వేదన క్షణాల్లో మటుమాయమైంది. గీత హృదయంలో నా స్థానం పదిలంగా ఉందని, నేను దూరం కాలేదని తెలిసి పొంగిపోయాను.

వాళ్ళిద్దరూ నా బెడ్ దగ్గర కొచ్చారు.

నేను మౌనంగా గీత బుగ్గలు నిమిరాను.

బదులుగా గీత కళ్ళు వర్షించాయి.

"మమ్మీ, యూ ఆర్ ఆల్‌రైట్!" అంది నా చేతిని తన బుగ్గల కానించుకుంటూ.

"మనం రేపే సాగర్ వెళ్దాం" అన్నాను గొణుగుతున్నట్లుగా.

గీత నవ్వింది. తనతో పాటు ఆయన కూడా!

సెల్: 96189 51250

ఫ్లాపులకు ఈవిడే కారణమట!

'ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టు' ఇప్పుడు ఇద్దరు స్టార్ హీరోల అభిమానులు కాజల్ మీద పడుతున్నారు. 'సర్దార్ గబ్బర్‌సింగ్', 'బ్రహ్మోత్సవం'లలో కాజల్ హీరోయిన్! ఈ రెండు సినిమాలు దారుణంగా దెబ్బతిన్నాయి. కాజల్‌ని హీరోయిన్‌గా తీసుకోవడం వలనే తమ అభిమాన హీరోల సినిమాలు బొక్కబోర్లా పడ్డాయంటూ పవన్, మహేష్ అభిమానులు కాజల్ మీద నిప్పులు చెరుగుతున్నారు. తమ సినిమాల ఫ్లాపులకు తామే బాధ్యులమని ఓ పక్క హీరోలు సంజాయిషీలు ఇచ్చుకుంటూంటే మరో పక్క అభిమానులు మాత్రం హీరోయిన్‌ని టార్గెట్ చేయడం ఎంత వరకు కరెక్టు అంటున్నారు టాలీవుడ్ జనాలు.

కంతుగాడి కాశీయాత్ర

- శివసతీపురం శర్మ

16

ఆ రాత్రి డిన్నర్ వద్దన్నారంతా. పళ్ళు తిని పడుకుందాం అన్నారు. పళ్ళు కొని తెచ్చేందుకు కంతూ, వాణీ బయల్దేరారు. గంటలు గంటలు కార్లో కూర్చుని ప్రయాణించారేమో! కాశీ వీధుల్లో నడుస్తోంటే...ఏదో తెలియని హాయనిపించింది ఇద్దరికీ. రోడ్డు పక్కన వేడివేడిగా దోసెలు వేస్తున్నారు. తిందామా? అడిగింది వాణి. తినాలని ఉంటే తినేయడమే! పర్మిషన్లు ఎందుకు అని నవ్వాడు కంతు. పళ్ళు తిని పడుకుందాం అనుకున్నాం. దోసెలు అవసరమా? అన్నాడు అంతలోనే! క్షణక్షణానికీ ఆడవారి మనసులు ఛేంజవుతుంటాయోయ్, తెలుసుకో! పద్యం కూడా ఎవరో రాశారు కదా, క్షణక్షణముల్ జవరాండ్రచిత్తముల్...అంటూ నవ్వింది వాణి. రెండు దోసెలు ఆర్డర్ చేసింది.

మోహన్ ఫోన్ చేశాడంతలో. రేపు పెందలాడే రెడీ అయి ఉంటే కాశీలో చూడాల్సిన ప్రదేశాల్నీ, ఆలయాల్నీ చూపిస్తానన్నాడు. సరేనన్నాడు కంతు. మిత్రబృందానికి ఆ మాట చెబుతానన్నాడు. ఫోనిలా ముగిసిందో లేదో అలా దోసెలు వచ్చాయి. మసాలాదోసెలు! పర్వాలేదు. బాగున్నాయి. తిన్నారిద్దరూ. మిగిలిన వారికి కూడా దోసెలు పార్శిల్ చేయించుకుని బయల్దేరారు. పళ్ళ దుకాణంలో ఆపిల్స్, అరటిపళ్ళూ తీసుకున్నారు. లాడ్జికి చేరుకునేందుకు మలుపు తీసుకుంటుంటే... భూతాల పంతులూ, వాళ్ళావిడా కనిపించారు. పంతులు భుజమ్మీద పాప ఉంది. పలకరించాడు కంతు.

"పంతులుగారూ"

ఆగాడు పంతులు. చెప్పండి అన్నట్టుగా చూశాడు. ఆ చూపుల్లో కొంచెం కోపం కనిపించింది.

"మా మీద మీకు బాగా కోపం ఉన్నట్టుగా ఉంది." అన్నాడు కంతు.

"కోపం దేనికి బాబూ! ఉంటే గింటే కృతజ్ఞత ఉండాలి కాని." అంది పంతులుగారి భార్య.

"బంధాలూ, అనుబంధాలూ తెంచుకుని చచ్చిపోదామనే కాశీకి వచ్చాం. మీ దయవల్ల ఆ పాపానికి ఒడిగట్టలేకపోయాం. ఇదిగో! ఈ పాప రూపంలో కూడా ఆ దేవుడు మా చావును అడ్డుకున్నాడు." అన్నది భార్య. పంతులు భుజమ్మీది పాపను అందుకుంది.

"ఆ రోజు, మమ్మల్ని ఒంటరి చేసి మీరు వెళ్ళిపోయినా రైల్వే పోలీసులకి పాపని అప్పజెప్పాలనే అనుకున్నాం. తర్వాత భయపడ్డాం. వాళ్ళ ఆరాలను తట్టుకోలేం బాబూ! అంతకన్నా పాపని పెంచడమే మేలనిపించింది. అయ్యర్‌హోటలని ఒకటి ఉందిక్కడ. ఆ హోటల్లో నేనూ, పంతులుగారూ ఇద్దరమూ పనికి కుదురుకున్నాం. తినడానికి తిండీ, ఉండడానికి నీడా దొరికాయి. పదో పరకో జీతం ముట్టచెబుతానన్నాడు అయ్యర్. ఆ డబ్బులు ఈ పాప ఆలనా పాలనకి సరిపోతాయి. ఈ జీవితానికి ఇది చాలు." అన్నది మళ్ళీ.

"దయచేసి మేమిక్కడ ఈ కాశీలో ఉన్నట్టుగా ఎవరికీ చెప్పకండి బాబూ" చేతులు జోడించి నమస్కరించాడు పంతులు.

"బలేవారే" అన్నాడు కంతు. జోడించిన పంతులు చేతుల్ని పట్టుకుని గట్టిగా నొక్కాడు.

"ఇటెక్కడికి వెళ్ళి వస్తున్నారు?" అడిగింది వాణి.

"పాపని ఓసారి డాక్టర్‌కి చూపించడం మంచిదనుకున్నాం. చూపించాం. ఎలాంటి అనారోగ్యాలూ లేవన్నాడు డాక్టర్." అన్నది పంతులు భార్య.

"వస్తాం బాబూ" అని భార్యసహా వెళ్ళిపోయాడు పంతులు. వెళ్ళిన వాళ్ళ వంకే చూస్తున్న కంతుతో అన్నదిలా వాణి.

"నేను ఆనాడే చెప్పానా, పంతులూ వాళ్ళు చనిపోరని. నా మాటే నిజం అయింది."

"నీ మాటే నిజమైందని ఒప్పుకుంటానుగాని, పంతులుగారి భార్య ఎందుకంత కన్‌ఫెషనిచ్చింది?"

"పరిచయం ఉంది కదా, కష్టం సుఖం వెళ్ళబోసుకుంది. అంతే." అన్నది వాణి.

ఇద్దరూ లాడ్జికి చేరుకున్నారు. తెచ్చిన పళ్ళూ, దోసెలూ పెడితే మిగిలిన ముగ్గురూ తిన్నారు. మోహన్ చెప్పిన సంగతి చెప్పాడు కంతు. పెందలాడే తయారై ఉంటే కాశీలో చూడాల్సిన ప్రదేశాలు చూపిస్తాట్ట అన్నాడు.

"మళ్ళీ మళ్ళీ వస్తావాఁ పాడా? చూపించాలే గాని, చూడడానికి మనకేఁ? ఎంచక్కా అన్నీ చూసే రేపు ట్రైన్ ఎక్కుదాం." అంది నిర్మల.

పడుకున్నారంతా.

ఆ రాత్రి గడచి తెల్లారింది.

చెప్పినట్టుగానే పెందలాడే వచ్చేశాడు మోహన్. ఆసరికే అంతా తయారై ఉన్నారు.

"మరోసారి విశ్వనాథుణ్ణి దర్శించుకోండి." అన్నాడు మోహన్. పదండి అంటే పదండన్నారు. వెళ్ళి విశ్వనాథుణ్ణి అభిషేకించి వచ్చారు. తర్వాత సంకటమోచన్ హనుమాన్ మందిరానికి వెళ్ళారంతా. పెద్ద క్యూ ఉందక్కడ. భక్తులు వందల్లో ఉన్నారు. అలాగే కోతులు కూడా బాగానే ఉన్నాయి. అల్లరి చేస్తున్నాయి.

పండిట్ మదన్‌మోహన్ మాలవ్యా ఆ ఆలయాన్ని నిర్మించారని మోహన్ చెప్పాడు. బెనారస్ హిందూ యూనివర్సిటీకి కూడా ఆయనే మూలం అన్నాడు. తులసీదాస్ ఎక్కడైతే హనుమంతుణ్ణి దర్శించాడో ఆ ప్రాంతంలోనే సంకటమోచన్ హనుమాన్ ఆలయ నిర్మాణం జరిగిందన్నాడు. రాముణ్ణి దర్శిస్తున్న హనుమను చూసి ఆనందించారంతా. ప్రసాదంగా అక్కడి ప్రత్యేకమైన లడ్డూను కొనుగోలు చేశారు. అక్కణ్ణుంచి దుర్గా మందిరానికి వెళ్ళారు. అమ్మని చూశారక్కడ. అక్కణ్ణుంచి యూనివర్సిటీని చూసేందుకు బయల్దేరారు. యూనివర్సిటీ ప్రాంగణం అంతా కలయ తిరిగేందుకు మూడు రిక్షాలు మాట్లాడుకున్నారు. రిక్షాలో ఇద్దరు చొప్పున ఆరుగురూ రిక్షాల్లో కూర్చుని యూనివర్సిటీ చూశారు. అక్కడి బిర్లా మందిరాన్ని సందర్శించారు. హడావుడీ, హంగామా లేకుండా ఉన్నాడు అక్కడి విశ్వనాథుడు. ఆలయం బయట ఉత్తరప్రదేశ్ హస్తకళా వస్తు విక్రయశాల ఉంటే అంతా అందులోనికి ప్రవేశించారు. ఓ హనుమబొమ్మ కంతుని బాగా ఆకర్షించింది. కొనుక్కున్నాడు దానిని. కాసేపటికి లాడ్జికి చేరుకున్నారు.

"ఇంకా చూడాల్సినవి చాలా ఉన్నాయి సార్! కాని, మీరంతా అలసిపోయినట్టుగా కనిపిస్తే తీసుకొచ్చేశాను. సారీ! ఏమనుకోకండి." అన్నాడు మోహన్.

"ఏంటీం అనుకోవట్లేదు. దగ్గరుండి అన్నీ చూపించావు, ఆనందంగా ఉంది. అందుకు ఈ రెండు వేలూ తీసుకో! ఏదైనా కొని ఇంటికి, పిల్లలకి పట్టుకెళ్ళు." అన్నాడు సుబ్బారావు. మోహన్ చేతిలో డబ్బు పెట్టాడు. తిట్టేటప్పుడు తిడతాడు. పెట్టేటప్పుడు పెడతాడు. సుబ్బారావంతా అదో టైపు అనుకున్నారంతా.

"అన్నట్టు కాశీకి వచ్చి అన్నపూర్ణమ్మ ప్రసాదం తినకపోతే యాత్రాఫలం దక్కదంటారు పెద్దలు. అందుకని మీరు మరోలా అనుకోకపోతే ట్రైన్‌కింకా టైముంది కాబట్టి, వెళ్ళి ప్రసాదం స్వీకరించి రండి." అన్నాడు మోహన్.

"ప్రసాదం ఎక్కడ పెడతారో?" అడిగాడు డాక్టర్ బాబు.

"గుడికి దగ్గరలోనే అన్నపూర్ణ ఉచిత భోజనశాల అని ఉంటుంది. అక్కడికి వెళ్ళి తిని రావడమే! పొద్దున పదకొండు నుంచీ పెడతారు. వెళ్ళి రండి." అన్నాడు మోహన్. ధన్యవాదాలు చెప్పి వెళ్ళిపోయాడు.

అన్నపూర్ణ ఉచిత భోజనశాలను వెదికే ప్రయత్నంలో పడింది మిత్రబృందం. గల్లీగల్లీ తిరగసాగింది. ఎక్కడా కనిపించడం లేదు.

"ఇంక నడవలేంగాని, పదండి, అయ్యర్ హోటల్లో భోంచేసి వెళ్ళిపోదాం." అంది వాణి.

సాయంత్రమే మిత్రబృందం తిరుగు ప్రయాణం. అన్నపూర్ణాదేవి ప్రసాదం తినందే యాత్రాఫలం దక్కదని మోహన్ చెప్పడంతో అంతా బయల్దేరారు. దారి తెలియక సతమతమయ్యారు. బైరాగి కనిపించి దారి చూపిస్తానన్నాడు. కానీ మనసులోనే బైరాగిని కంతు అనుమానించాడు. కంతుకి వెంటనే అనూహ్యమైన ప్రతిఘటన ఎదురైంది! అదేమిటి? ఇంతకీ మిత్రబృందానికి కాశీ యాత్రలో భక్తిపారవశ్యం కలిగిందా? లేదా?

"ఇప్పుడు అయ్యర్ హోటల్‌కైనా దారి తెలియాలి కదా? ఎక్కడకి వచ్చామో, ఎటు వెళ్తున్నామో తెలియకుండా ఉంది." అన్నాడు కంతు. అయోమయంగా అటూ ఇటూ చూడసాగాడు. అప్పుడు కనిపించాడు బైరాగి.

"అమ్మ ప్రసాదం కోసమా?" అడిగాడు.

"అవునండీ" అంది వాణి.

"రండి" అని ముందుకు నడిచాడు బైరాగి. అతన్ని అనుసరించారంతా. సందులూ గొందులూ తిప్పసాగాడతను. ఎటు తీసుకుని వెళ్తున్నాడో తెలియడం లేదు. బైరాగి, మిత్రబృందం తప్ప, మరో మనిషి కనిపించడం లేదు. అనుమానం కలిగింది బైరాగి మీద. అడ్డంగా దొరికిపోయాం అనుకున్నాడు కంతు.

మూడురోజులుగా ఫాలో అయ్యాడు. ఆనుపానులు తెలుసుకున్నాడు. పట్టుకున్నాడు. ఇప్పుడెక్కడో ఏ మూలో, మరో ఇద్దరిని కలుపుకుని, త్రిశూలాలూ, కత్తులూ చూపించి, బెదిరించి దోచేస్తాడు బైరాగి. తప్పదనుకున్నాడు కంతు. తన ఆలోచన బాబుకి చెప్పేందుకు, అతన్ని దగ్గరగా రమ్మన్నాడు కంతు. ఏంటంటూ వచ్చిన బాబుతో తన మనసులోని మాట చెప్పేందుకు కంతు నోరిప్పాడో లేదో...

"పిచ్చిపిచ్చి ఆలోచనలు చెయ్యడం పెద్ద తప్పు! ఆ ఆలోచనల్ని ఇతరులకి పంచడం ఇంకా పెద్ద తప్పు." అన్నాడు బైరాగి. మాట్లాడకు అన్నట్టుగా కంతుని చూశాడు. భయపడ్డాడు కంతు.

"ఏంట్రా? ఏదో చెప్పాలని పిలిచి, మాట్లాడవేంటి?" కంతుని అడిగాడు బాబు.

"ఏం లేదురా! ఏం లేదు" అన్నాడు కంతు. తన ఆలోచనని బాబుతో పంచుకునేందుకు బెదరిపోయాడు.

"నేను దోచిపెట్టే రకంకాని, దోచుకునేవాణ్ణి కాదయ్యా" అన్నాడు బైరాగి. దగ్గరగా రమ్మని, కంతు భుజమ్మీద ఆప్యాయంగా చెయ్యి వేశాడు.

"అదిగో! అదే అన్నపూర్ణ ఉచిత భోజనశాల" అని చూపించాడు.

"వెళ్ళి కడుపు నిండా ప్రసాదం స్వీకరించండి." అన్నాడు.

"నేనిక్కడే ఉంటాను. మీరు భోజనం చేసి వస్తే, మీ లాడ్జికి దారి చూపించి మరీ వెళ్ళిపోతాను." అన్నాడు బైరాగి. అక్కడి గోడకి కళ్ళు మూసుకుని చేరబడ్డాడు.

మిత్రబృందం భోజనశాలలోకి ప్రవేశించింది. స్టీలు కుర్చీల్లో కూర్చుని, స్టీలు టేబుల్స్ మీద విస్తరాకుల్లో భోం చేస్తున్నారందరూ. మిత్రబృందం ఓ టేబుల్ దగ్గరగా కూర్చుంది. విస్తరాకులు వేసి వడ్డించారు వారికి. స్వీటు, అప్పడం, కూర, వేడి వేడి అన్నం, సాంబారు. రుచిగా ఉన్నాయన్నీ. చిక్కటి మజ్జిగ పోశారు ఆఖర్లో. తాగడానికి కావాలంటే గ్లాసుల్లో కూడా పోశారు. సుష్టుగా భోంచేసి బయటపడ్డారంతా. బయటికి వచ్చిన మిత్రబృందాన్ని రండంటూ, వెంట నడిపించుకుని ముందుకు నడిచాడు బైరాగి. కాసేపటికి తెలిసిన దారిలోకి వచ్చారు. అక్కణ్ణుంచి లాడ్జికి ఎలా వెళ్ళాలో కొండ గుర్తులు తెలుసందరికీ. ఊపిరి పీల్చుకున్నారు.

"ఓ పదో పన్నెండో చిన్నపాటి శివలింగాలు కొనాలి. ఎక్కడ దొరుకుతాయో?" అంది నిర్మల.

"ఇప్పుడు అవెందుకూ?" అడిగాడు సుబ్బారావు.

"ఎందుకంటే...అడిగిన వాళ్ళకి ఓ లింగం ఇచ్చి పూజ చేసుకోమందాం. కాశీకి వచ్చి ఉత్త చేతుల్తో తిరిగి వెళ్ళడం ఏం బావుంటుంది?" అంది నిర్మల. అవునవును అన్నాడు సుబ్బారావు. అందరికీ లింగాలు కొనాలనిపించింది. వాళ్ళ మాటలు వింటూ సన్నగా నవ్వుకున్నాడు బైరాగి.

మలుపు తిరిగారంతా. అదిగో! అక్కడ కోరుకున్న సైజులో శివలింగాలు అమ్మజూపుతూ ఓ దుకాణం కనిపించింది. పదో పన్నెండో అన్నవారంతా పాతిక చొప్పున లింగాలు తీసుకున్నారు. ఒకొక్క లింగం పదిహేను రూపాయలకు కొనుగోలు చేశారు. లింగాలను జాగ్రత్తగా ప్యాక్ చేసుకుని లాడ్జి దారి పట్టారు. బైరాగికి థాంక్స్ చెప్పాడు కంతు. సరేనన్నట్టుగా తలూపి, వెనక్కి తిరిగి వెళ్ళబోతూ అన్నాడిలా బైరాగి.

"స్టేషన్లో కలుద్దాం"

"స్టేషన్‌కి మీరొస్తారా?" అడిగాడు కంతు.

"ఎందుకు రానూ! కాశీప్రసాదం మీకివ్వాలి కదా?" అన్నాడు బైరాగి. వెళ్ళిపోయాడక్కణ్ణుంచి.

ఆసరికి రెండైంది. లాడ్జికి చేరుకుని బ్యాగులు సర్దుకోవడంలో పడ్డారంతా. అన్నీ జాగ్రత్తగా సర్దుకుని, లాడ్జిబిల్లు చెల్లించి, టాక్సీల్లో రైల్వేస్టేషన్‌కి చేరుకునే సరికి నాలుగైంది. ట్రైన్ నాలుగున్నరకి. ప్లాట్‌ఫారం మీద తిష్టవేశారంతా.

"ఇంకెక్కడా తినడానికి ఏమీ దొరకవు. ఏదన్నా కావాలంటే చెప్పండి, ఇక్కడే కొని పట్టుకుపోదాం." అన్నాడు కంతు.

"డిన్నర్‌కి చపాతీలు బెటర్" అన్నాడు సుబ్బారావు.

"అలాగే మంచి మంచి జామకాయలు కూడా దొరికితే కొని తీసుకు రండి." అంది నిర్మల.

బాబూ, కంతూ వెళ్ళి చపాతీలూ, జామకాయలూ కొని తీసుకు వచ్చారు. వాటర్ బాటిల్స్ కూడా ఓ పది కొని పెట్టారు. మాట్లాడుకుంటుండగానే ట్రైనొచ్చేసింది. ఎక్కి కూర్చున్నారంతా. ట్రైన్ కదలబోతుంటే... వచ్చాడు బైరాగి. దోసిలి పట్టండన్నాడు. దోసిలిపడితే అందరి చేతుల్లోనూ విబూది పెట్టాడు.

"సుఖీభవ" అని దీవించాడు.

ట్రైన్ కదిలింది. పరుగు అందుకుంది. కనిపించేంత వరకూ బైరాగిని చూస్తూ టాటా చెబుతూనే ఉన్నారంతా. అతను కనుమరుగవ్వడంతో తలలు తిప్పుకున్నారు. ఏదో తెలియని హాయి! కళ్ళు మూసుకున్నారంతా. మూసుకున్న వారి కళ్ళకి ప్రవహిస్తున్న గంగ కనిపించింది. గంగలో ఆకాశాన్ని అంటి ఉన్న లింగం కనిపించింది. అంతా ఒక్కసారిగా ఓం నమశ్శివాయ అన్నారు.

(అయిపోయింది)

మదరిండియా

-వక్కంతం సూర్యనారాయణరావ్, సెల్:98662 67287

(కొత్త సీరియల్ ప్రారంభం)

"శ్రీమతి నిగమ!"

"శ్రీమతి నిగమ!"

"శ్రీమతి నిగమ!"

కోర్టు గదిలో, వసారాలో నిగమ పేరు ప్రతి ధ్వనించింది. జడ్జి గౌతమ్ తలకొద్దిగా పైకెత్తి, కళ్ళద్దాల గుండా గుమ్మం వైపు చూస్తున్నాడు. ఆయన ముఖంలో ఆసక్తి కనిపిస్తోంది...

గుర్రం నాడా ఆకారంలో అమర్చిన కుర్చీల్లో కూర్చున్న లాయర్లందరి తలలూ గుమ్మం వైపు తిరిగి ఉన్నాయి. మెత్తటి అడుగుల చప్పుడు ఎవరి రాకనో తెలియజేస్తోంది. అరవై ఏళ్ళు దాటిన స్త్రీ గుమ్మం దాటి కోర్టులోకి ప్రవేశించింది. నిమ్మపండులాంటి శరీర ఛాయ. వెడల్పాటి నుదురు. పెద్దపెద్ద కళ్ళను అంటి పెట్టుకుని ఉన్న రిమ్ లెస్ కళ్ళద్దాలు. ఆమె వయసుని కొలత వేస్తున్న గీతల్లా అక్కడక్కడా తెల్లవెంట్రుకల పాయలు.



"మీరేనా శ్రీమతి నిగమ?" జడ్జి గౌతమ్ ప్రశ్నించారు.

"ఔను, యువరానర్" నిగమ చేతులు జోడించి నమస్కరిస్తూ అంది. ఆమె కంఠంలో వయసును అంటిపెట్టుకుని ఉండే వణుకులేదు. వినడానికి ఇంపుగా, స్పష్టంగా ధ్వనించిందామె కంఠస్వరం.

"మీ కేసు... పార్టీ యిన్ పర్సన్.. అంటే... మీ కేసు మీరే వాదించుకుంటారా?"

"ఔను యువరానర్. నా కేసు నేనే చూసుకుంటాను..."

జడ్జి గౌతమ్ నిదానించి నిగమ ముఖంలోకి చూశాడు. "లాయర్ని భరించే శక్తి లేకపోతే, కోర్టే మీకో లాయర్ని నియమిస్తుంది... ఉచితంగా.."

"క్షమించండి. నాకు లాయరు అవసరం లేదు. నేను కోర్టుకి చెప్పదలుచుకున్న దాన్ని ఒక లాయరుకి చెప్పి, ఆయన చేత కోర్టుకి చెప్పించడం కన్నా, నాలో సంకల్పరూపంలో పుట్టే 'మౌనవాక్కు'ని మాటగా ఎదిగించి, ఏ మార్పు లేకుండా స్వచ్ఛమైన సత్యాన్ని విన్నవించుకోవడమే నాకు ఇష్టం..."

"మిసెస్ నిగమా, కోర్టుకి కొన్ని పద్ధతులూ, పరిధులూ, కొన్ని విధులూ విధానాలూ ఉంటాయి. వాటితో మీకు పరిచయం ఉందో లేదో తెలియాలి. మీరు లా చదివారా?"

"లేదు, యువరానర్. సత్యం చెప్పడానికీ, సహకారం అడగడానికీ ఏ చదువూ అవసరంలేదు. నేను సత్యం చెప్పడానికే, కోర్టు సహకారం కోరడానికే వచ్చాను. నాకున్న అర్హత ఒక్కటే! ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్: భారత రాజ్యాంగం ప్రసాదించిన వాక్ స్వాతంత్ర్యం!"

జడ్జి ముఖం మీద చిరునవ్వు మెరిసింది. లాయర్లూ, ఇతరులూ నిగమ వైపు ఆశ్చర్యంగా చూస్తున్నారు.

"మీ ఇష్టం! వాక్ స్వాతంత్ర్యం అర్హత మాత్రమే కాదు; అధికారం కూడా. దాన్నిమీరు ఉపయోగించుకోవచ్చు!" జడ్జి అన్నాడు.

"థాంక్స్ యువరానర్. నేను ప్రమాణం చేసి కొన్ని విషయాలు కోర్టుకి నివేదించాలనుకుంటున్నాను..." నిగమ వినయంగా అంది.

"అలాగే..." అంటూ జడ్జి గుమస్తా వైపు చూశారు.

గుమస్తా నిగమ చేత ప్రమాణం చేయించాడు.

"మీరు చెప్పదలచుకున్నది చెప్పొచ్చు" జడ్జి నిగమవైపు చూస్తూ అన్నారు.

"నా భర్త సుగుణాకర్ గారు ప్రభుత్వ సంస్థలో ఉన్నతాధికారిగా పని చేశారు. నిజాయితీకి, నిబద్ధతకూ ఆయన పెట్టింది పేరు. ఆదర్శాలకు కట్టుబడి, అవినీతి నాటకానికి పట్టుబడి జైలు పాలయ్యారు! 'కాకుల గుంపులో చిలక బతకడం కష్టం' అనే వారాయన నాతో. అదే నిజమైంది. జైలు నుంచి ఆయన సజీవంగా బయటకు రాలేదు. ఆయన నిర్జీవ శరీరం వచ్చింది.

"ఆ సమయానికి మాకు నలుగురు

సంతానం. ముగ్గురబ్బాయిలు, ఒక అమ్మాయి. నలుగురు పిల్లలతో నా జీవితం నడివీధి పాలైంది. అయితే నా భర్త ఆదర్శాలూ, ఆశయాలూ నాకు ధైర్యం ఇచ్చాయి. ట్యూషన్లు చెప్పడాన్ని స్వయం ఉపాధిగా స్వీకరించాను. ఆ వృత్తితో నలుగురు పిల్లల ఆకలి తీర్చడం, చదివించడం ఎంత కష్టమో అందరికీ తెలుసు. ఆ వివరాల జోలికి వెళ్ళను. తన పిల్లలు ఎవరెవరు ఏయే చదువులు చదవాలో నా భర్త నిర్ణయించారు, జీవించి ఉన్నప్పుడు. శక్తికి మించిన కార్యమైనా పట్టుదలతో సాధించాను. పెద్దకొడుకు ఐ.ఏ.యస్. రెండో కొడుకు ఎం.టెక్. మూడో కొడుకు ఎం.బి.బి.యస్. కూతురు పీ.జీ.

"చదువుతో బాటు ముఖ్యంగా తండ్రిగారి ఆదర్శాలూ, ఆశలూ, ఆశయాలూ, నీతినియమాలూ పిల్లలకి నూరిపోశాను. క్రమశిక్షణను వాళ్ళకు దుస్తులుగా తొడిగాను. అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడకుండా, చట్టాన్నీ న్యాయాన్నీ గౌరవిస్తూ, స్వార్థరహితంగా, ఆశ్రితపక్షపాత రహితంగా ఉద్యోగ విధులు నిర్వర్తిస్తూ సమాజానికి సేవ చేయమని ఆజ్ఞాపించి, ఆశీర్వదించి ముగ్గురు కొడుకుల్నీ లోకంలోకి పంపించాను..."

"మిసెస్ నిగమా, కోర్టుకి చెప్పాల్సిన అసలు విషయం చెప్పండి" జడ్జి చిరునవ్వుతో అన్నారు.

"అదే చెప్పబోతున్నాను, యువరానర్," నిగమ నెమ్మదిగా అంది. "ఇప్పుడు నేను విన్నవించబోయే అసలు విషయానికి ఇందాక చెప్పింది పునాది యువరానర్. ధర్మంగా, న్యాయంగా, నీతిగా, నిబద్ధతగా, నిస్వార్థంగా విధి నిర్వహణ చేస్తూ జీవించమన్న ప్రబోధంతో నేను నా కొడుకుల్ని సమాజంలోకి పంపాను. అయితే, వాళ్ళు ముగ్గురు సమాజం మీదికి విరుచుకుపడ్డారు.

"తేలికగా, తేరగా డబ్బు సంపాదించే కక్కుర్తితో అక్రమాలు చేశారు. ఐఏయస్ అధికారి వేషంలో ఒకడూ, ఇంజనీరుగా ఇంకొకడూ, వైద్యుడుగా మరొకడూ అన్యాయాలు చేశారు. అక్రమాలు చేశారు. ధర్మాన్ని దగా చేశారు. చట్టాన్ని అపహాస్యం చేశారు. వాళ్ళు చేసిన అక్రమాలు..."

"ఒక్కక్షణం...." జడ్జి ఆమెను వారిస్తూ అన్నాడు. "మీరు కరప్షన్ ఛార్జెస్‌తో కేసు పెడుతున్నారా? ఆ నేరాలకు మీ కొడుకులకు శిక్ష పడాలనుకుంటున్నారా?"

"అది నా పని కాదు, యువరానర్. నా కొడుకుల అక్రమాలకు బలైపోయిన వ్యక్తులదీ, సంస్థలదీ, సమాజానిదీ. నేను కోర్టును ఆశ్రయిస్తోంది నా కొడుకులకు శిక్ష వేయించడానికి కాదు. నాకు శిక్ష వేయించుకోడానికి..."

"మిసెస్ నిగమా...!" జడ్జి గౌతమ్ కంఠంలో ధ్వనించిన ఆశ్చర్యం ఆయన ముఖం మీద ప్రత్యక్షమైంది.

క్షణం సేపు కోర్టు హాల్లో అందరూ ఆశ్చర్యప్రతిమల్లా అయిపోయారు.

"నా పిల్లల్ని ఆదర్శ పౌరులుగా పెంచలేక పోయానని ఆలస్యంగా తెలుసుకున్నాను యువరానర్. చదువుల్లో మెరికలైన నా పిల్లలు, నేను విధించిన క్రమశిక్షణకు లోబడినట్టు నటిస్తూ లోపల్లోపలే ఎదిగిపోయారు. ప్రయోజకులు కావాల్సిన కొడుకులు భ్రష్టులైపోయారు. ధర్మభ్రష్టులయ్యారు. నీతిబాహ్యులయ్యారు. సంఘ విద్రోహులయ్యారు. నేను జీవించి ఉన్నంత కాలమూ, నేను మరణించిన తరువాత నా ముగ్గురు కొడుకులతో ఏ విధమైన సంబంధమూ ఉండకూడదని నేను నిశ్చయించుకున్నాను.."

"అంటే... మీ ఉద్దేశం..." జడ్జి అనుమానంగా చూస్తూ అన్నాడు.

"వృద్ధాప్యంలో కన్నతల్లినీ, తండ్రినీ పోషించడం, వాళ్ళ ఆరోగ్యాలను రక్షించడం, చనిపోయాక దహన సంస్కారాలూ, కర్మక్రియలూ, సాంవత్సరీక తద్దినాలూ, పిండ ప్రదానాలూ, తిల తర్పణాలూ - నిర్వర్తించడం కొడుకులకు సహజంగా సంక్రమించిన బాధ్యతలు. నేను జీవించి ఉన్నపుడు నన్ను పోషించడం, అనారోగ్యం పాలైనపుడు వైద్యం చేయించడం, నేను చనిపోయాక ఉత్తరక్రియలు చేయడం, తద్దినాలూ తర్పణాలు ఆచరించడం అనేవి నా కొడుకులు ముగ్గురూ చేయకూడదు. ఆ విధంగా వాళ్ళను నియంత్రిస్తూ ఆదేశాలు ఇవ్వమని న్యాయస్థానాన్ని ప్రార్థిస్తున్నాను యువరానర్".

ఏ విధమైన భావోద్వేగానికీ లోనుకాకుండా, నిబ్బరంగా వివరించిన నిగమను జడ్జి గౌతమ్ ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయాడు. నిగమ అభ్యర్ధన అందర్నీ ఆశ్చర్యంలో ముంచి, కోర్టులో నిశ్శబ్దాన్ని సృష్టించింది.

తన ముందున్న బల్లమీదికి చేతులు ఆన్చి జడ్జి గౌతమ్ కొద్దిగా ముందుకు వాలాడు. నిగమ వైపు సానుభూతితో చూశాడు. "మిసెస్ నిగమా, భార్యాభర్తలకు విడాకులిచ్చి, వాళ్ళ సంబంధాన్ని తెగతెంపులు చేసే వీలు శిక్షాస్మృతిలో ఉంది. తల్లినీ కొడుకులనూ వేరుచేస్తూ ఆదేశించడం అనేది... ఆలోచనలు రేకెత్తించే అంశం. మీ ఉద్దేశాలన్నింటినీ మీరు వీలునామా రాసి, మీ కొడుకులను కట్టడి చేయొచ్చు. ఆ విధంగా ఆలోచించారా?".

"వీలునామా వల్ల నా లక్ష్యం నెరవేరదు, యువరానర్" నిగమ జడ్జి ముఖంలోకి చూస్తూ అంది. "అది నా ఆశయానికి చాలదు.."

"ఏమిటి మీ ఆశయం?" జడ్జి ప్రశ్నించాడు.

"ఏకాంత్, సాకేత్, సంకేత్ అనే శ్రీమతి నిగమ కొడుకులు ఎలాంటి హీనులో, స్వార్థపరులో, ధర్మభ్రష్టులో సమాజానికి తెలియచేయడం నా ఆశయం. అందుకు నేను ఎంచుకున్న సమర్థవంతమైన వేదిక ఈ న్యాయస్థానం; యువరానర్!" నిగమ నిబ్బరంగా అంది. "నా పుత్రులు ఎలాంటి వాళ్ళో, వాళ్ళతో సర్వబంధాలను, సకల సంబంధాలను నేను ఎందుకు తెంచుకున్నానో నా నోటితో నేను చాటింపు వేయాలి!"

జడ్జి గౌతమ్ నెమ్మదిగా తలపంకించాడు. "ఒక వ్యక్తిగా, మనిషిగా మీ నిర్ణయాన్ని మెచ్చుకుంటున్నాను. న్యాయాధికారిగా ఏం చేయగలనో చూడాలి. ఒక తల్లిగా, ఒక భారత స్త్రీగా మీ స్పందనను మీరు తెలియజేశారు. ప్రతివాదులుగా మీరు పేర్కొన్న మీ కుమారుల ప్రతిస్పందనను తెలుసుకోవాల్సిన విధి ఈ న్యాయస్థానానికి ఉంది. వాళ్ళకి నోటీసులు జారీ చేస్తాం. స్పందించడానికీ, వాళ్ళ వాదనను వినిపించడానికీ రెండు వారాల గడువు విధిస్తున్నా. మీరు వెళ్ళొచ్చు!"

"థాంక్స్ యువరానర్!"

నిగమ బోనులోంచీ దిగి, గుమ్మం వైపు నడవసాగింది. అందరి చూపులూ ఆమె మీదే ఉన్నాయి. ఆమె నడకలో హుందాతనం ఉంది. గర్వం లేదు. తడబాటులేని అడుగు లామెవి.

•••

ఎయిర్‌పోర్ట్ నుంచీ తిన్నగా ఆఫీసుకు చేరుకున్న ఐ.ఏ.యస్. అధికారి ఏకాంత్ తన చాంబర్లో కుర్చీలో కూర్చున్నాడు. తన ఆమోదం కోసం టేబుల్‌మీద వేచి చూస్తున్న ఫైల్స్‌ని అప్రయత్నంగా చూశాడు. వార్తాపత్రికల కటింగ్స్ - తను ప్రత్యేకంగా చూడాల్సిన వార్తలు అతని దృష్టిని ఆకర్షించాయి. పైన ఉన్న పేపర్ కటింగ్‌లోని ఒక ఫోటో అతని చూపుల్ని అయస్కాంతంలా లాగింది. ఆ ఫోటో.... తన తల్లిది!

అసంకల్పితంగా పేపర్ని అందుకున్నాడు ఏకాంత్. 'కన్నబిడ్డల పేగుబంధాన్ని ఖండించబోతున్న మాతృమూర్తి!' శీర్షిక చదివిన ఏకాంత్ గుండె దడదడ కొట్టుకుంది. అతని చూపులు అక్షరాల పంక్తులమీద పరుగులు తీశాయి. నిగమ



తన నలుగురు సంతానాన్నీ నీతీ నిజాయితీలు రంగరించి పెద్దచేసింది నిగమ. ఆమె కొడుకులు ముగ్గురూ గొప్ప చదువులు చదివి కూడా అక్రమార్కులయ్యారు. తండ్రి ఆశయాలకు తూట్లు పొడిచారు. దాంతో ఆ తల్లి కోర్టుకెక్కింది. తనను శిక్షించుకోవడానికే కోర్టుకు వచ్చానని చెప్పిందా తల్లి. న్యాయమూర్తి సహా అంతా ఆశ్చర్యపోయారు. అసలాతల్లి కోరికేమిటి? ఆమెకేం కావాలి?

అనే అరవైయేళ్ళ మహిళ కన్నబిడ్డల సంబంధాన్ని ఖండించమని కోరుతూ కోర్టును ఆశ్రయించింది. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఒడిగట్టి ధర్మభ్రష్టులైన కొడుకుల గురించి ఆమె నిర్భయంగా, నిబ్బరంగా వివరిస్తూ అందర్నీ అబ్బురపరిచింది. ఆమె పెద్దకొడుకు ఏకాంత్ ఒక ఐఏయస్ అధికారి కావడం గమనార్హం. ఇంజనీరైన రెండవ కొడుకు సాకేత్, వైద్యవృత్తిలో ఉన్న మూడవ కొడుకు సంకేత్ కూడా విధి నిర్వహణలో అక్రమాలు చేశారంటూ స్వయంగా కోర్టుకు తెలిపారామె. తల్లిచేత అభిశంసించబడుతున్న కొడుకులు ముగ్గురికీ కోర్టు నోటీసులు జారీ చేసింది..."

ఏకాంత్ చేతిలోంచీ పేపర్‌కటింగ్ జారిపడింది. టేబుల్ మీద ఉన్న మరో పేపరు అదే వార్తతో అతని కళ్ళని పొడుస్తోంది. దాని కిందున్న మరొక పేపరు - మరొక పేపర్లో... అదే వార్త... అక్షరాలు వేరు. అర్థం ఒక్కటే. రెండు ఆంగ్లపత్రికలు కూడా. భాష వేరు కాని భావం ఒక్కటే. ఉన్నట్టుండి తన శరీరం వణుకుతున్నట్టు గ్రహించాడు ఏకాంత్. వణుకుతున్న చేత్తో టేబుల్‌మీదున్న బాటిల్ అందుకుని, నీళ్ళు గడగడా తాగేశాడు.

అతని జేబులోని మొబైల్‌కి ప్రాణం వచ్చింది. వణికే చేత్తో మొబైల్ తీసి చూశాడు. సాకేత్... "హలో సాకేత్..." అన్నాడు బొంగురుగా.

"అన్నయ్యా... పేపరు చూశావా?" వణుకుతున్న సాకేత్ కంఠం అడిగింది.

"చూశాను. ఢిల్లీ నుంచీ ఇప్పుడే వచ్చాను. ఇంటికెళ్తున్నాను. తరువాత మాట్లాడుతాను.." మొబైల్ కట్ చేస్తూ కుర్చీలోంచి లేచాడు. చాంబర్ లోంచీ బైటికి నడిచాడు. లేచి నిలుచుని తనవైపే అదో రకంగా చూస్తున్న సిబ్బందిని పట్టించుకోకుండా ఆఫీసు బైటికి సాగిపోయాడు ఏకాంత్.

•••

కారు దిగి, గుమ్మంలో అడుగుపెట్టగానే, రంజన - అతని భార్య ఏకాంత్ వైపు దూసుకొచ్చింది. ఆమె చేతిలో న్యూస్‌పేపర్. "డార్లింగ్... ఏమిటిది?"

"అత్తయ్యకి ఏమైంది?"

ఏకాంత్ ఆమె ముఖంలోకి చూడకుండా అన్నాడు. "అమ్మకు ఏమైందో తెలీదు. నాకు ఏమవుతుందో తెలుసుకోవాలి.."

"డార్లింగ్..."

“రంజనా నేను ఆలోచించుకోవాలి. నన్ను డిస్టర్బ్ చేయొద్దు! ప్లీజ్...”

“అదికాదు డార్లింగ్, నువ్వు ఏం చేశావని ఆవిడ అన్ని నిందలేశారు?”

ఏకాంత్ మాట్లాడకుండా తన గదిలోకెళ్ళి తలుపు మూసి గొళ్ళెం పెట్టేసుకున్నాడు. ఎందుకో తన శరీరం మీద చర్మం బిగుసుకుపోయినట్లు అనిపిస్తోందతనికి. నోరెండి పోతూ నాలుక పిడచ కట్టుకుపోతోంది. నీరసంగా ఈజీ చెయిర్లో వాలిపోయి కళ్ళు మూసుకున్నాడు. రంజన ప్రశ్న అతని చెవుల్లో గింగురుమంటోంది. “నువ్వు ఏం చేశావని ఆవిడ అన్ని నిందలేశారు?”

ఔను... తను ఏం చేశాడు?

ఏకాంత్ తన ప్రశ్నకు సమాధానం వెదుకుతూ కళ్ళు మూసుకున్నాడు. సమాధానం దృశ్య రూపంలో అతని మూసిన కళ్ళముందు ప్రత్యక్షమవుతోంది.

●●●

నిగమ భర్త ఫోటో ముందు నిలుచుని, తదేకంగా చూస్తోంది. ఏకాంత్ దగ్గరగా నడిచి, ఆమె వెనక నిలుచున్నాడు.

“అమ్మా...”

నిగమ వెనక్కి తిరిగి కొడుకు వైపు చిరునవ్వుతో చూసింది. ఏకాంత్ ఎత్తుగా, హుందాగా ఉంటాడు. అంతా నాన్న పోలికే. అందం, ఆకర్షణా ఆయన్నుంచే అంది పుచ్చుకున్నాడు. శ్రద్ధతో, పట్టుదలతో చదివాడు; సాధించాడు. తండ్రి కలల్ని నిజం చేస్తూ ఐ.ఎ.ఎస్. అయ్యాడు.

“ఏమిటి, నాయనా?”

“.... నీతో ... ఒక విషయం చెప్పాలి”.

“చెప్పు!” నిగమ చిరునవ్వుతో అంది. ఏదైనా చెప్పడంలో కూడా ఏకాంత్ తన తండ్రి పోలికే. ఉపోద్ఘాతం లేకుండా విషయానికి రారు!

“నేను... రంజనను... ప్రేమించాను..”

“ఏ రంజన?” నిగమ వెంటనే అడిగింది.

“రంజన కూడా నన్ను ప్రాణంలా ప్రేమిస్తోంది. ఎమ్మెస్సీ చేసింది...”

“ఏ రంజన, ఏకాంత్?” నిగమ నవ్వింది.

“రంజన... రాజ... రాజవర్మగారి ఒక్కగానొక్క కూతురు...”

“రాజ... వర్మ...” నిగమ నుదురు మీద ఆలోచన గీతలు గీసింది. ఏ రాజవర్మ? ఏ ఊరు?”

“ఈ ఊరే.. వర్మగ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధిపతి. నగరంలో చాలా ప్రముఖుడు..”

“ఓ... ఆ వర్మ! అతను నాకు తెలుసు...”

“అది నాకు తెలుసమ్మా...”

“అతని వల్ల మీ అమ్మ ఏం కోల్పోయిందో తెలుసా?” నిగమ ఏకాంత్ ముఖంలోకే చూస్తూ అడిగింది.

“ఏమిటి?” ఏకాంత్ మెల్లగా అడిగాడు.

“పసుపు కుంకుమలు. మంగళ సూత్రాలు... కాలిమెట్టెలు.. వీటన్నింటికీ ఆధారమైన నా పతి దేవుడు ఏకాంత్!”

“నేన్నమ్మను. ఆయన అలాంటి హంతకుడు కాడు...!”

“హత్య చేస్తేనో, ఆయుధంతోనో ప్రత్యక్షంగా చేయాల్సిన పని లేదు. పరోక్షంగా మరణానికి కారకుడైన వ్యక్తి హంతకుడే! తన మాట విని, కాంట్రాక్ట్ ఆమోదించలేదన్న అక్కసుతో మీ నాన్నను అతను లంచం పుచ్చుకున్నట్టు నాటకం ఆడించి, ఉద్యోగం ఊడగొట్టించి జైల్లో పడేయించాడు. మీ నాన్నది వెన్నమనసు. సున్నిత హృదయం. జైల్లో ఆయన కన్నుమూశారు. మనం అనాథలమయ్యాం. మీ అమ్మ రకరకాల కష్టాలు పడి మిమ్మల్ని చదివించి, ప్రయోజకుల్ని చేసింది. అది నా బాధ్యత అనుకో.. నా భర్తను నాశనం చేసిన వ్యక్తి కూతురికి నా కొడుకుని భర్తగా చేయగలనా?”

“ఆ రోజుల్లో ఏం జరిగిందో ఎవరికీ తెలీదు. నీకు రాజవర్మగారి మీద అనుమానం కలిగి ఉండొచ్చు...”

“అది అనుమానం కాదు, ఏకాంత్! అక్షర సత్యం!”

“సారీ అమ్మా... నేను నమ్మలేను...”

“ఏకాంత్, ఇలా చూడు: గోడ మీద ఫోటో ఎవరిది?” భర్త ఫోటో చూపుతూ ప్రశ్నించింది నిగమ.

ఏకాంత్ అర్థం కానట్టు చూశాడు. “... నాన్నది”.

“ఆయన మీ నాన్న అని ఈ భూమ్మీద పడగానే నీకు తెలుసా?”

“భలే దానివమ్మా! ఎలా తెలుస్తుంది? కొంత వయసొచ్చాక తెలుస్తుంది!” ఏకాంత్ చిరునవ్వు ఆపుకుంటూ అన్నాడు.

“కొంతవయసు వచ్చాక - ఆయనను చూపించి - ‘ఆయన మీ నాన్నగారు!’ అని నీకు ఎవరు చెప్పారు?”

“ఎవరు చెప్పారు! నువ్వే!”

“కరెక్ట్! లోకంలో సంతానానికి తండ్రి ఎవరో మొట్టమొదటి సారిగా చెప్పే బాధ్యత తల్లిది! తల్లి మాట నమ్మే విధి సంతానానిది. తండ్రి ఎవరు అన్న విషయంలో సమస్త మానవ జాతీ నమ్మాల్సింది అమ్మనే! మాతృస్థానం స్త్రీకి ఆ గౌరవాన్ని, అధికారాన్ని ప్రసాదించింది. సంతానానికి, తల్లి కేవలం ‘కనిపెంచే’ దేవతకాదు ‘కనిపించే’ దేవత అన్నాయి ధర్మశాస్త్రాలు. అందుకే అమ్మవాక్కు ‘ఆప్తవాక్యం’ అయింది. సృష్టిలో అమ్మను మించిన ఆప్తశక్తి మనిషికి మరొకటి లేదు. అందుకే మీ నాన్న విషయంలో నువ్వు అమ్మ పలికిన ఆప్త వాక్యాన్ని విశ్వసించావు..”

“నాన్నగారి విషయంలోనే కాదు; అన్ని విషయాలలోనూ నేను నీ మాటను నమ్మానమ్మా...” ఏకాంత్ సంజాయిషీ ఇస్తున్నట్టు అన్నాడు.

“అయితే రాజవర్మ విషయంలో అమ్మ మాటని నువ్వు ఎందుకు నమ్మడం లేదు?”

“ఆయన్ని చూస్తే, ఆయన మాటలు వింటే అలాంటి వ్యక్తి అని అనిపించలేదమ్మా!”

నిగమ చిన్నగా నవ్వింది. “నీ మాటను సరిదిద్దు ఏకాంత్. అతని కూతుర్ని చూస్తే, ఆమె

కల నిజమాయెగా.. కోరిక తీరెగా...

అని పాడుకుంటుందేమో రకుల్ అంటున్నారు సినీ జనాలు. ఇంతకీ అసలు సంగతేమిటంటే... పవన్ కల్యాణ్, ఎస్.జె సూర్యల కాంబినేషన్లో వస్తున్న సినిమాలో రకుల్ నటించబోతోందట! ఈ సినిమాకి మొదట శ్రుతిహాసన్ని అనుకున్నా, శ్రుతి వీరు అడిగినన్ని డేట్లు అడ్జస్ట్ చేయలేక ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకుంది. శ్రుతికి ఆప్షన్గా రకుల్ని సంప్రదిస్తే మరో ఆలోచన లేకుండా 60 రోజులు ఇవ్వడానికి ఆనందంగా అంగీకరించిందట! అంతే కాకుండా అవసరమైతే మరికొన్ని రోజులు కూడా అడ్జస్ట్ చేస్తానని మాట ఇచ్చిందని అంటున్నారు. రకుల్ సినిమాల్లోకి వచ్చిన కొత్తల్లోనే పవన్కల్యాణ్ సార్ పక్కన చేయాలని ఉందని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. అనుకోకుండా ఇప్పుడు అవకాశం రావడంతో ఎగిరి గంతేసి మరీ ఒప్పుకుందట! అలాగే రకుల్కి మరో డ్రీమ్ కూడా ఉంది. అదే మహేష్ బాబుతో చేయడం. ఆ అవకాశం కూడా వస్తే రకుల్ కలలన్నీ నెరవేరినట్టే అంటున్నారు టాలీవుడ్ జనాలు.

మాటలు వింటే - అతను అలాంటి వ్యక్తి కాడని నీకు అనిపిస్తోందేమో!" ఆ నిజాన్ని ఒప్పుకో!"

"అమ్మా..."

"భర్తను బలితీసుకున్న వ్యక్తితో బాంధవ్యం స్త్రీకి ఆనందాన్నీ, గౌరవాన్నీ ఇవ్వదు ఏకాంత్!" నిగమ గంభీరంగా అంది. "నేనొక పొరపాటు చేశానని ఇప్పుడు అనిపిస్తోంది.."

ఏకాంత్ మౌనంగా చూశాడు. అతని కళ్ళు ప్రశ్నార్థకాన్ని చూపిస్తున్నాయి.

"బాల్యం నుంచీ మీకు నేను రాజవర్మ చేసిన అపకారం గురించి చెప్పలేదు. అతని పట్ల ద్వేషాన్నీ, పగనూ, శత్రుత్వాన్నీ రంగరించి పోయ లేదు. ఎందుకో తెలుసా?" నిగమ ప్రశ్నించింది.

ఏకాంత్ మౌనంగా చూశాడు.

"నా బిడ్డల్ని పగలూ, ప్రతీకారవాంఛలూ కలి గిన సగటు మనుషుల్లా కాకుండా వాళ్ళ నాన్న గారిలాగా ఆదర్శ పౌరుల్లా తీర్చిదిద్దాలనుకున్నాను. నన్నూ, నా పిల్లల్నీ నడివీధి పాలు చేసిన వ్యక్తితో వియ్యం నన్ను నగుబాటు పాలు చేస్తుంది..."

"అమ్మా... ఆవు చేలో మేస్తే దూడను దండి స్తామా?" ఏకాంత్ ప్రశ్నించాడు.

"దండించాలన్న సంకల్పం నాలో ఉండి ఉంటే, ఆనాడే నేను రాజవర్మను దండించే ప్రయత్నం చేసేదాన్ని. నా జీవిత లక్ష్యం అది కాదు. నా పిల్లలు, వాళ్ళ భవిష్యత్తు!"

"నిజంగా నీ ఆశయం, నీ వ్యకిత్త్వం ఆ విష యంలో గొప్పవమ్మా! ఆ వ్యక్తిత్వాన్ని మరికొంచెం విస్తరించి, రాజవర్మగారిని క్షమించలేవా అమ్మా!" ఏకాంత్ అమ్మ ముఖంలోకి చూస్తూ అడిగాడు.

"నా క్షమాపణతో నీకు అవసరం లేదు. నీకు తెలుసు. నువ్వూ, ఆ పిల్ల రంజనా - ఇద్దరూ మేజర్లు. మీ పెళ్ళి ఆపేశక్తి నీ తల్లికే లేదు; ఆమె తల్లిదండ్రులకూ లేదు!" నిగమ సీరియస్‌గా అంది.

"అది చట్టం. నాకు అమ్మ మాట ముందు; చట్టం మాట తర్వాత!" ఏకాంత్ నవ్వుతూ అన్నాడు.

"ఏకాంత్! మీకందరికీ వయసొచ్చినప్పటి నుంచీ - ఏ విషయమైనా అమ్మా, ముగ్గురు కొడు కులూ, కూతురూ - అయిదుగురం కూర్చుని, చర్చిం చుకుని నిర్ణయాలు తీసుకుంటున్నాం... గుర్తుం దిగా?"

"ఉంది".

"ఇప్పుడు నీ సమస్యను కూడా అదే విధా నంతో పరిష్కరించుకుందాం" నిగమ నిష్కర్షగా అంది.

ఏకాంత్ బరువుగా నిట్టూర్చాడు. ఆ నిట్టూర్పు అతని అసహనాన్ని వ్యక్తం చేసింది. మౌనంగా వెనుదిరిగి వెళ్ళిపోయాడు. తల వాల్చుకుని వెళ్తున్న కొడుకుని కన్నార్పకుండా చూస్తూ ఉండిపోయింది నిగమ.

"ఏకాంత్!"

గుమ్మం దాటబోతున్న ఏకాంత్‌ని అమ్మ పిలుపు అదృశ్య హస్తంలా పట్టి ఆపింది. ఏకాంత్ తిరిగి చూశాడు. అతని ముఖంలో నిరుత్సాహం, నీరసం రెండు రంగుల్లా అగుపిస్తున్నాయి. నిగమ మౌనంగా నడుస్తూ వెళ్ళి, అతని ముందు నిలబ డింది. తనకన్నా ఎత్తుగా ఉన్న కొడుకు ముఖం లోకి తల ఎత్తి చూసింది.

"ఏకాంత్, రాజవర్మ కూతురిని నువ్వు చేసు కునే విషయంలో నేను వెంటనే అభిప్రాయం చెప్పలేను. నాలో ఇద్దరున్నారు; రెండు అభిప్రా యాలున్నాయి...."

ఏకాంత్ అర్థం కానట్టు చూశాడు.

"ఒకరు అమ్మ. మరొకరు ఆడది" నిగమ కొడు కునే చూస్తూ అంది.

"మనసుపడిన పిల్లను మనువు చేసుకుని సుఖసంతోషాలతో జీవించమంటూ కొడుకును దీవించమంటోంది అమ్మ. అన్యాయాన్ని అందలం ఎక్కించని నా భర్తను అకాల మరణం వైపు తరిమి, నా మాంగల్యాన్ని మసి చేసిన వ్యక్తి కూతురి మెడలో మాంగల్యం కట్టి, ఇంటికి తీసుకు రమ్మని, ఆ పిల్లతో వారసుల్ని కనమని కొడుకును దీవిస్తావా అంటోంది ఆడది. ఒకటి కుసుమ కోమల మైన మాతృత్వం. ఒకటి శిలాసదృశ్యమైన స్త్రీత్వం..."

"అమ్మా..."

"ఇద్దర్లో ఎవరు గెలుస్తారో చూద్దాం, ఏకాంత్!"

•••

కారాగింది. డోర్ తెరుచుకుని, రంజన ఠీవిగా దిగింది. నీలం రంగు జీన్స్. క్రీమ్ కలర్ టీ షర్ట్. ఎక్కడ ఏ కొలతల్లో ఉండాలో, అక్కడ ఆ కొల తల్లో ఆకర్షణీయంగా అవుపిస్తోన్న శరీరం. ధరిం చిన దుస్తులు ఆమె శరీరాన్ని ప్రేమగా అంటి పెట్టుకుని ఉన్నాయి. లాంజ్‌లోంచీ రంజనను తృప్తిగా చూస్తున్న ఏకాంత్ లేచి ఆమె వైపు నడి చాడు. దగ్గరగా వెళ్ళి, ఆమె చేతిని పట్టుకున్నాడు. రంజన పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి. ఎర్రటి పెదవుల సందులో తెల్లటి పళ్ళు ముత్యాల్లా మెరిశాయి. రంజన రిస్టువాచీ చూసుకుంది.

"ఏకాంత్, అనుకున్న టైం కన్నా ముందుగానే వచ్చినట్టున్నావ్?" రంజన నవ్వుతూ అంది.

ఏకాంత్ నవ్వాడు. "ముందుగా వచ్చి, నీ కోసం ఆశగా ఎదురు చూడ్డం నాకిష్టం! నీ ప్రియుడు ముందుగా సంకేత స్థలం చేరుకుని, నీ కోసం ఎదురు చూస్తూ ఉండడం నీకు ఇష్టం!"

"కరెక్ట్! మనిద్దరి ఇష్టాలూ ఒక్కటే!" రంజన నవ్వుతూ అంది.

ఇద్దరూ పక్కపక్కనే నడుస్తూ రెస్టారెంట్‌లోకి వెళ్ళారు. ముందస్తుగానే ఖాళీగా పెట్టించిన కార్నర్ టేబుల్ వద్దకు రంజనను తీసుకెళ్ళాడు ఏకాంత్. ఇద్దరూ కూర్చున్నారు. ఆమెకు ఇష్టమైన వాటిని ఇద్దరికీ ఆర్డరిచ్చాడు.

"మీ అమ్మగారితో మాట్లాడావా? కాయా? పండా?" రంజన ఉపోద్ఘాతం లేకుండా అడిగింది.

ఏకాంత్ బరువుగా నిట్టూర్చాడు. తగ్గు స్వరంలో జరిగిందంతా వినిపించాడు. మౌనంగా అంతా విన్న రంజన మొహం బిగుసుకుపోయింది.

"తండ్రి మీద కోపాన్ని కూతురి మీద చూపిం చడం ధర్మమనుకుంటున్నారా, మీ అమ్మగారు?"

"తనలో ఒక అమ్మ ఉంది; ఒక ఆడది ఉంది. అమ్మ సరే అనుకుంటోంది. ఆడది అడ్డు చెప్తోంది' అంది అమ్మ. ఆమెను చూస్తే నాకు జాలేస్తోంది రంజనా".

"మీ నాన్నగారికి జరిగిన దానికి పూర్తి బాధ్యత తనది కాదంటున్నాడు నాన్న..." రంజన అంది. "తనని శత్రువుగా భావిస్తున్న ఒక మహి ళతో వియ్యం అందడం నాన్నకూ అంతగా ఇష్టం లేదు ఏకాంత్. కేవలం నా కోసం, నా ప్రేమ కోసం... మెత్తబడ్డాడు. ఇవాళ నాన్న ఏమన్నాడో తెలుసా?"

"ఏమన్నారు?"

"మనమ్మాయి మేజరు. ఏకాంత్ మేజరు. ఇద్దరూ ఇష్టపడి పెళ్ళి చేసుకోవాలనుకుంటే ఆపే శక్తి ఎవ్వరికీ ఉండదు!" అన్నాడు అమ్మతో.

ఏకాంత్ చిన్నగా నవ్వాడు. "మా అమ్మ కూడా అలాగే అంది. కానీ రంజనా, నాకు చట్టంతో, మన అధికారాలతో పని లేదు. నాకు మా అమ్మ ఆమోదం కావాలి. అనుమతి కావాలి. ఆశీస్సులు కావాలి!"

రంజన మాట్లాడకుండా చూసింది. ఏకాంత్‌ని చూస్తుంటే ఆమెకి జాలేస్తోంది.

(ఇంకా వుంది)

అలర్జీని పారదోలుదాం!

డా. మురళి అంకిరెడ్డి
M. D (Homeo)
స్టార్ హోమియోపతి

అలర్జీ అనే పదం మనం సర్వసాధారణంగా ప్రతి రోజూ వింటూనేఉంటాం. మన జీవన శైలికి ఇది ప్రతి రోజూ ఒక సవాలును విసురుతుంది. మనిషి శారీరక తత్వం, వాతావరణం, వంశానుగత చరిత్ర. గాలి, నీరు, ఆహారం వీటిలో కలిగే మార్పులు, కాలుష్యాలు మన రక్తంలో కలిగే మార్పుల వల్ల ఈ అలర్జీ సమస్య మొదలవుతుంది. కొందరికి, కొన్ని ఆహార పదార్థాలు, లేదా కొన్ని వస్తువులు అలర్జీని కలిగిస్తుంటాయి. కొందరికి జన్యుపరమైన కారణాలతో కూడా ఈ సమస్య రావచ్చు. వాటిలో ముఖ్యంగా భౌతికంగా ఉన్న కవలల్లో అలర్జీ ఉంటే 70 శాతం వరకు ఒకే రకంగా కాకుండా 30 శాతం వరకు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. మన ఆధునిక జీవనం, పారిశ్రామిక ప్రాంతాలు, పెద్ద పట్టణాల్లోని వాతావరణ కాలుష్యాలు అలర్జీలకుప్రధాన కారణంగా ఉంటాయి. సుమారు 20శాతం మంది అమెరికన్లు ప్రస్తుతం ఈ అలర్జీల కారణంగా సతమతమవుతు న్నారు. మన శరీరంలో అలర్జీకి సంబంధించి చర్మం, ఊపిరితిత్తులు,జీర్ణకోశభాగాల్లో ఎక్కువగా ప్రభావం చూపుతుంటాయి.ఒకసారిఅలర్జీ ఉందనితెలిసి పోయాకదాన్ని నివారించేందుకు మన జీవన విధానాల్లో మార్పులు చేసుకుంటే కొంత మేరకు అలర్జీ బారినుంచి తమనుతాము కాపుడుకోవచ్చు. **అలర్జీమూలం:**అలర్జీ అంటే శరీరరోగనియంత్రణా శక్తి యొక్క అసందర్భ ప్రతిచర్య ఇది ఇతరుల మీద ఏ విధమైన దుష్ప్రభావాన్ని చూపదు. అలర్జీని ఉత్పన్నం చేసే పదార్థాలను 'అలర్జెన్స్' అంటారు వాటికి సంబంధించిన వాటిలో పోలెన్ మొక్కల్లో ఉండే పుప్పొడి పదార్థం మోల్డ్(ఫంగస్) జంతువులకు సంబంధించిన ఉన్ని, పాలు, గుడ్లు, ఇతర ఆహార పదార్థాలు, రసాయనాలు, మందులు దూళివంటివి ప్రధానమైనవి. **అలర్జీ సమస్యలు:** అలర్జీ రాగానే శరీరంలో ఐజిఇ అనే ప్రత్యేక యాంటీబాడీలు విడుదలై అలర్జెన్ పదార్థాన్ని చుట్టి వేస్తాయి. ఈ యాంటీబాడీలను రక్తంలోఉండే మాస్ట్‌సెల్స్ పట్టి వేస్తాయి. ఈ సెల్స్ శ్వాస కోశాల్లో, అన్నవాహికలో జి.ఐ.ట్రాక్ట్, ఇతర చోట్లలో ఉంటాయి. అందువల్ల శ్వాసకోశాల్లో, జీర్ణకోశాల్లో అలర్జీకి సంబంధించిన పలుబాధలు మొదలవుతాయి. అలర్జీలవల్ల యాంటీ బాడీలు తయారయినపుడు మాస్ట్‌సెల్స్ ద్వారా హిస్టామిన్ అనేపదార్థం విడుదల అవుతుంది. అలర్జీ బాధలకు ఈ హిస్టామిన్ రసాయనమే మూలకారణం. అలర్జెన్స్ గాలిలో ఉన్నప్పుడు కళ్లలో, ముక్కుల్లో దురద, ఊపిరితిత్తుల్లో బాధలు కలుగుతాయి. **అలర్జీ తీవ్రతను బట్టి మూడు రకాలున్నాయి:** మామూలు, ఎక్కువ, అతిఎక్కువ అలర్జీలున్నాయి. **1.మామూలు రకం:** ఏభాగానికి చెందిన అలర్జీ అయినా అక్కడ ఉండే బాధలు. ఉదా॥ కళ్లు, దురద, ఎర్రవగుట, నీరు కారటం. **2. ఎక్కువ:** కొంచెం ఎక్కువగా ఉంటుంది. ఇతర శరీర భాగాలకు వ్యాపిస్తుంది. ఆయాసం, ఒళ్లంతా దురద ఉండవచ్చు. **3.అతిఎక్కువ:**ఇదిచాలా తక్కువ కేసుల్లోచూడవచ్చు, కాని తీవ్ర పరిణామం ఉంటుంది. శీఘ్రంగా స్పృహకోల్పోవటం, కళ్లదురద, ఒళ్లు దురద, కడుపునొప్పి వాంతులు, విరేచనాలు, కొంకర్లు పోవటం, వాపు,శ్వాసలోఇబ్బందులు, తల తిరగటం, బ్లడ్‌ప్రెషర్, నాడీ వేగంతగ్గటం, ఒక్కో సారి ప్రాణం కూడా పోవచ్చు. **అలర్జీ అందరికీ ఉంటుందా?** తల్లిదండ్రుల నుంచి పిల్లలకు వంశపారంపర్య ఆస్తిగా పరిగణించవచ్చు. తల్లిదండ్రులకు ఇద్దరికిఉంటే 75 శాతం మందిపిల్లలకు అలర్జీ రావచ్చు. ఒక్కరికే ఉంటే 50 శాతం వరకు వ్యాధివచ్చే అవకాశముంది. వ్యాధి లక్షణాలు: తుమ్ములు, ఆయాసం, శ్వాస లో ఇబ్బందులు, కొంకర్లు పోవటం, వాంతులు కావటం, వ్యాధితీవ్రతను బట్టి లక్షణాలుమారవచ్చు.

హోమియో చికిత్స:హోమియోపతిలో అలర్జీకి అద్భుతమైన చికిత్సఉంది. అలర్జీ ఏకారణం వల్ల వస్తుంది. ఎంత తీవ్రంగా ఉంది. తీవ్రతనుబట్టి మందులు ఇవ్వడం జరుగుతుంది. ఆర్సెనిక్ ఆల్బ్, అక్వాయురిన్స్,రస్టాక్స్,ఆరమ్‌డైపిలమ్,అలియంసెవ, ఇప్రిసియ, బెల్లడొన, నెట్రమ్‌మ్యుర్ మందులు అలర్జీ నివారణకు ఉపకరిస్తాయి. వ్యాధి కారణాలు, లక్షణాలను బట్టి హోమియోలో ఇంకా చాలా మందులు ఇస్తాం.

www.starhomeo.com
సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । వరంగల్ । గచ్చిబౌలి
విజయవాడ । తిరుపతి । వైజాగ్ । రాజమండ్రి । కర్నాటక
© 90300 64224

నడుంనొప్పికి ఆయుర్వేద చికిత్స

ప్రస్తుత పరిస్థితుల్లో మానవుని జీవనం ప్రకృతి సహజ విధానాలకు విరుద్ధంగా ఉంటోంది. పెరిగి పోతున్న పని ఒత్తిడి, పోషకాహారం సరిగా తీసుకోక పోవడం వల్ల ఈ రోజుల్లో 40 ఏళ్లకే నడుంనడప్పి వస్తోంది. శారీరకంగా, మానసికంగా సమస్యలు కలిగించే నడుంనొప్పిని దూరం చేయాలంటే ఆయుర్వేద చికిత్సే ఉత్తమమైన మార్గం అంటున్నారు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ మనోహర్.

నేటి జీవనవిధానంలో ఆహారలోపాలు, అస్తవ్యస్తమైన దిన చర్యలు, స్వప్న విపర్యం అంటే రాత్రివేళ నిద్రపోక పోవడం, పగటిపూటనిద్రపోవడం వంటి అలవాట్లు శరీర వ్యవస్థను బాగా దెబ్బ తీస్తున్నాయి. ఆందోళన, మానసిక ఒత్తిడి కూడా అనేక అనారోగ్యలకు కారణ మవుతున్నాయి. వీటిలో అతిముఖ్యమైనది నడుంనొప్పి. ఆయుర్వేదశాస్త్రం నడుం నొప్పికి 'గృధ్రసీవాతం' గా నామకరణం చేసింది. తొంభైశాతం మంది తమ జీవిత కాలంలో ఎప్పుడో ఒక్క సారి నడుంనొప్పి బారినపడతారని కొన్నిఅధ్యయనాల్లో స్పష్టమయింది. **కారణాలు:** ఎక్కువసమయం ఒకే భంగిమలో కూర్చోవటం, స్థూలకాయం, ఎక్కువగంటలు విపరీతంగా శ్రమించడం, అతిగా బరువులు మోయడం, ద్విచక్ర వాహనం మీద ఎక్కువ దూర ప్రయాణం చేయడం, రోడ్డు ప్రమాదాలు,దీర్ఘకాలికరుగ్మతలు, వంశ పారంపర్య వ్యాధులు ఇవన్నీ నడుంనొప్పికి కారణాలు. ఈ కారణాల వల్ల వాత ప్రకోపం జరుగుతుంది. ఫలితంగా ముందుగా పిరుదుల పైభాగాన స్తబ్ధతను, నొప్పిని కలిగించి ఆ తరువాత నడుం భాగం, ప్రత్యేకించి ఎల్-4, ఎల్-5 వెన్నుపూసల మధ్య ఉండే సయాటికా నరం మీద ఒత్తిడి పడటంవల్ల నడుంనొప్పి వస్తుంది. డిస్కులో వచ్చే మార్పులు. వెన్నుపూసల మధ్య ఉండే డిస్కుల్లో కొన్ని మార్పులు జరిగినప్పుడు డిస్కుల మీద ఒత్తిడి పెరుగు తుంది. వాపు రావడం, డిస్కుకి రక్త ప్రసరణ సరిగా లేక పోవడం, డిస్కు అరిగి పోవడం వంటి సమస్యల వల్ల ఈ నొప్పి వస్తుంది. డిస్కులలో వాపువస్తే అందులోనుంచి ద్రవం బయటకు వచ్చి మేరుదండం నుంచి వచ్చే నరాల పైన ఒత్తిడి పెరుగు తుంది. దీనివల్ల వెన్ను నొప్పి వస్తుంది. **లక్షణాలు:**నడుంనొప్పి, వాపు, కాస్త శ్రమించినా సూదుల తో గుచ్చినట్లుగా నొప్పి తీవ్రంకావడం, కాళ్ళలో తిమ్మిర్లు, మంటలు ఉంటాయి. సకాలంలో చికిత్స అందకపోతే స్పర్శజ్ఞానం కోల్పోతారు.సమస్య తీవ్రమైతే మలమూత్రాల మీద నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంది. పెయిన్ కిల్లర్స్ వాడకూడదు. పెయిన్‌కిల్లర్స్‌తో మలబద్ధకం, జీర్ణా శయ సమస్యలు వస్తాయి. వెన్నుసంబంధిత సమస్యలను వెంటనే గుర్తించి చికిత్స తీసుకుంటే ఈ వ్యాధిరాకుండా ఉంటుంది.

ఆయుర్వేదచికిత్స: నడుంనొప్పిసమస్యకు ఆయుర్వేద శాస్త్రం సూచించిన సమగ్రమైన చికిత్సా పద్ధతుల్లో నిదాన పరి వర్జనము, శమన చికిత్స శోధనచికిత్స అని మూడు ప్రధానమైనవి ఉన్నాయి. **నిదానపరివర్జనము:** వ్యాధికి కారణమయిన విషయాలను పాటించక పోవడం. ఉదా॥ విరుద్ధ ఆహార, విహార సేవన (రాత్రి మేల్కోవటం, పగలు నిద్రపోవటం).**శమనచికిత్సలు:** వ్యాధితాలూకు దోషాలను శమింప చేయటానికి తెచ్చే ఔషదాలు. ఇందులో రోగ బలాన్నిబట్టి, రోగిబలాన్నిబట్టి చూర్ణాలు, గటికలు, కషాయాలు, లేహ్యాలు, తైలాలు వంటి ఔషదాలు రోగికి ఇవ్వడం జరుగుతుంది. కానీఈ శమన చికిత్సవల్ల ఒక్కో సారి ప్రకోపించిన దోషాలుమళ్ళీ తిరగబడవచ్చు. అందుకే వ్యాధితీవ్రతను బట్టి శమన చికిత్సలతో పాటు కొందరికి పంచకర్మ (శోధన చికిత్స) కూడా అవసరం. ప్రకోపించిన దోషాలను(వాత, పిత్త, కఫ) దీని ద్వారా సమంగా చేసి శరీర శుద్ధిని, అగ్ని బలాన్ని పొందవచ్చు. ఆయుర్వేదంలోని స్వేద కర్మ ద్వారా వెన్నుపూసల మధ్య స్నిగ్ధత్వాన్ని పెంపొందించి కీళ్లకదలికలను సులభతరం చేయవచ్చు. బిగుసుకుపోయిన కీళ్లను స్వేదకర్మ ద్వారా వదులుగా, మృదువుగా మార్చవచ్చు. **కటివస్తి:** ఇది ఆయుర్వేదంలోని ఒక విశిష్టప్రక్రియ. అరిగిపోయిన మృదలాస్థి (కార్టిలేజ్)కి రక్తప్రసరణ పెంచినొప్పి తీవ్రతను తగ్గించడంలో ఈ ప్రక్రియఎంతగానో ఉపయోగపడు తుంది. ఇదే క్రమంలో సర్వాంగధార చికిత్స కూడా వీటికి బాగా ఉపయోగపడుతుంది. వస్తికర్మ ఆయుర్వేద శాస్త్రం లో వస్తికర్మచికిత్స అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించు కుంది. ఈ వస్తికర్మచిన్నపేగులు, పెద్దపేగులలోని ఎంటరిక్ నర్వస్ సిస్టమ్‌పై ప్రభావం చూపుతుంది. తద్వారా నాడీ కణాలలో ఏర్పడిన లోపాలను సరిచేసి బలం చేకూర్చ వచ్చు. అలాగే పక్వాశయ వాతస్థానంకాబట్టి ప్రకోపించిన వాతాన్నికూడా సహజస్థితికి తీసుకురావచ్చు.

జాగ్రత్తలు: అవసరమైన పోషకాహారం తీసుకుంటూ వైద్యులు సూచించిన విధానా లను అనుసరించడం చాలా ముఖ్యం. ఔషదచికిత్సల తరువాత క్రమం తప్పకుండా వ్యాయామం కూడా చేస్తే నడుం నొప్పి సమస్యనుంచి శాశ్వతంగా విముక్తి కలుగుతుంది.

డా.మనోహర్. M. D (Ayurveda)
స్టార్ ఆయుర్వేద

ADVT
© 90300 85456
సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । వరంగల్ । గచ్చిబౌలి
విజయవాడ । తిరుపతి । వైజాగ్ । రాజమండ్రి । కర్నాటక
www.starayurveda.com

సినీ నారాయణీయం

(ఎమ్మెస్ నారాయణ జీవితచిత్రం) 22

ఎదుటివాడు గౌరవించకపోయినా హర్టవ్వను

"ప్రయత్నిస్తూ మరణిస్తే గెలిచినట్లే. ప్రయత్నం విరమిస్తే మరణించినట్లే" అనేది నేను రాసుకున్న స్లోగనే. కొటేషన్స్ గొప్ప వాళ్ళే రాస్తారని అనుకోనక్కర్లేదు. నాకు కనిపించిన జీవితంలో నేను రాసుకున్న వాక్యం అది. దాన్ని డైరీలో రాసుకుని అక్కడ వర్క్ స్టార్ట్ చేశాను.

నాకు పుస్తకాలలో అనేక ఇన్‌స్పిరేషన్స్ దొరికేవి. ఉదాహరణకు ఫౌంటెన్ హెడ్, గాడ్ ఫాదర్ అనేవి గొప్ప పుస్తకాలు. ఈ గాడ్ ఫాదర్ అనే దాంట్లో ఒక మోడరన్ నీతి ఉంది. అది నాకు బైహార్ట్. గాడ్ ఫాదర్‌ని నేను చదివినట్టు, అవగాహన చేసుకున్నట్టు, నేను స్టడీ చేసినట్లు రామ్ గోపాలవర్మ కూడా స్టడీ చేసి ఉండడు.

సూట్‌కేసు పట్టుకుని బాత్ రూమ్‌లో దాక్కున్నా

రాజావన్నెంరెడ్డి గారు నన్ను రమేష్ యాదవ్ అనే కో డైరెక్టర్‌కి పరిచయం చేశారు. ఇతను మంచి రచయిత అన్చెప్పారు. అతను నన్ను డైరెక్టర్ సత్యారెడ్డికి పరిచయం చేశారు. అప్పుడు సత్యారెడ్డిగారు తన దగ్గర పనిచేస్తున్న తోటపల్లి మధు అనే అతనికి పరిచయం చేశాడు. నీ అనుభవం ఏమిటి? అని సత్యారెడ్డిగారు అడిగారు. ఇంగ్లీషు నవలలు చదివానండి, నాటికలు రాశానండి అని చెప్పాను. అప్పుడు భానుచందర్, అర్జున్ హీరోలుగా ఓ సినిమా కథ రాయండి అని చెప్పారు. ఆయనెప్పుడూ "యాదోంకీ బారాత్" తరహాలో సినిమాలు తీసేవాడు. అంటే చిన్నప్పుడు ఫ్యామిలీ చెదిరిపోవడం, తిరిగి క్లైమాక్స్‌లో కలవడం. ఇదే లైను రేపు వింటాను. మీరిద్దరూ మీ పద్ధతిలో రాసుకురండి అన్నాడాయన. ఆ రాత్రంతా ఆలోచించుకుని ఓ లైన్ తయారు చేశాను. తరువాత రోజు ఆయన విన్నారు. ముందు నా లైన్ చెప్పాను. అది బాగా నచ్చింది. తరువాత తోటపల్లి మధుని చెప్పమన్నారు. 'నా లైన్ అక్కర్లేదు నారాయణగారిదే బాగా వచ్చింది. ఆ కథకు నేను డైలాగ్స్ రాస్తాను అన్నాడు. సత్యారెడ్డిగారు వెంటనే, నా దగ్గరున్న మొత్తం మీకు అడ్వాన్స్‌గా ఇస్తాను అని చెప్పి జేబులో డబ్బు బయటకు తీశాడు. 1500 ఉంది. మీరిద్దరూ చెరిసగం తీసుకోండి అన్నాడు. నాకు 750 రూపాయలు వచ్చాయి. అంటే ఇది నా మొదటి సంపాదన. మేం హాలులో కూర్చుని ఉండగా మెస్‌బిల్ కట్టాలని ఒకతను వచ్చాడు. ఆయన రూంలో గొడవపడుతున్నాడు. అప్పుడు ఆయన అన్నాడు "అక్కడ బయట ఎం.ఎస్. నారాయణ గారుంటారు. ఆయన దగ్గర తీసుకుని ఇచ్చెయ్యి, ఎమ్మెస్‌కి మనం రేపు ఇవ్వొచ్చు అంటున్నాడు. ఈ మాటలన్నీ నాకు వినబడ్డాయి. వెంటనే నేను నా సూట్‌కేసు పట్టుకుని బాత్‌రూంలో దాక్కున్నాను. బాయ్ వచ్చి హాలులో చూసి, ఆయన వెళ్ళిపోయినట్టున్నాడు అని చెప్పాడు. సరే సాయంత్రం ఇస్తానులే అని చెప్పి ఆయన లంచ్‌కి వెళ్ళిపోయాడు. తరువాత బాయ్ కూడా క్యారేజీ కోసం వెళ్ళిపోయాడు. అప్పుడు నేను బయటకు వచ్చి అడ్డదిడ్డంగా వెళ్ళి బస్టాండ్ చేరుకుని అక్కడ నుండి రైల్వే స్టేషన్‌కు చేరి సాయంత్రం 6 గంటల వరకూ అక్కడే ఉండి సర్కార్‌కి భీమవరం వచ్చేశాను. 600 రూపాయలు మా ఆవిడ చేతిలో పెట్టాను. అప్పుడు నాకు ఎంతో సంతోషం వేసింది కూడా. మళ్ళీ మద్రాసు చేరుకున్న తర్వాత ఆయన 'ఏమైనా రాశావా?' అని అడిగాడు. మొన్న మీకు చెప్పిందే అన్నాను. 'అందులో నువ్వు చెప్పిందే ముందయ్యా, అంతా నే చెప్పిందే కదా! అందులో నీ శ్రమ ఏం ఉంది? అని అడిగాడు. నేను ఆ డైలాగ్‌కి బిత్తరపోయాను. ఆయన లైనయితే చెప్పాడుకానీ దాన్ని డెవలప్ చేసి కథగా రాసింది నేనే కదా! అప్పుడర్థమైంది సినిమాల గురించి, రచయిత స్థానం గురించి.

చిరంజీవిగారి పిలుపు

చిత్రపరిశ్రమలోకి వచ్చాక చిరంజీవిగారు నన్ను బాగా లైక్ చేశారు. ఒకసారి ఆయన దగ్గర నుండి ఫోన్ వచ్చింది. అప్పటికే రోజుకి రెండు మూడు షిఫ్టులు పని చేస్తున్నా. నీలం ప్రసాద్ అని నా ఫ్రెండ్ అప్పుడు నా పక్కనే ఉన్నాడు. ఫోనెత్తా. మందు తాగుతున్నాం. మాంచి స్వింగ్‌లో ఉన్నా. అప్పుడు టైమ్ ఐదు గంటలైంది. హలో అన్నారు చిరంజీవిగారు. హలో అన్నాను. ఎవరూ అన్నా. నేను చిరంజీవి మాట్లాడుతున్నా అన్నారు. ఏ చిరంజీవి అన్నా. ఆర్టిస్ట్ చిరంజీవి అన్నారు. వెధవ జోకు వద్దూ కరెక్టుగా చెప్పు, టైం వేస్ట్ చెయ్యద్దు అన్నాను. ఎమ్మెస్... నేనూ...చిరంజీవినీ...ఆర్టిస్ట్‌నీ, హీరోనీ...మనమిద్దరం కలిసి 'చూడాలని ఉంది' లో యాక్ట్ చేశామూ... అదే నేనూ...అన్నారు. సార్ అన్నా. అక్కడినించి జంపు, మంచం మీద నుంచి ఊ... షాక్ అవ్వకు. కారుందా అన్నారు. ఉందండి అన్నా. అర్జంటుగా ఇంటికొచ్చెయ్ అన్నారు. వస్తున్నాను సార్ అన్నా. కారూ లేదూ ఏం లేదూ. కట్ చేస్తే నీలం ప్రసాద్ అన్నాడు. ఒక పనేయండి సార్. ఆటో పిలిచి, ఇంటి దగ్గర దిగి కారులోంచి వచ్చానని చెప్పండి అని అక్కడికి తీసుకెళ్ళాడు. మీ పని పూర్తయిపోయిన తరువాత నాకు ఫోన్ చేయండి అని చెప్పి వెళ్ళిపోయాడు. వెళ్ళా.

ఆయన ఒక్కడే ఉన్నాడు. 'చూడాలని ఉంది' సినిమా విజయోత్సవం తాజ్ కోరమాండల్‌లో. దానికి నన్ను కూడా తీసుకొస్తానని అశ్వనీదత్‌కి చెప్పాడట ఈయన.

చిరంజీవిగారి ఫోన్ నెంబరు ఈనాటికీ నా దగ్గర లేదు

సినిమా విజయోత్సవం విషయం చెప్పి, 'ఏమయ్యా నా ఫోన్ నెంబర్ ఉండదా నీ దగ్గరా?' అన్నాడు. లేదన్నాను. 'బలుపు నీకు' అన్నారు. నేను అన్నా అలా కాదండి. మీ ఫోన్ నెంబర్ నా దగ్గర ఉండ కూడదు సార్ అన్నా. రకరకాల చెత్తనా కొడుకులుంటారు. ఒక్కోసారి నేనుకూడా వాళ్ళతో కలిసిపోయి వాళ్ళలాగానే ఉంటాను. ఎవడో ఒకడంటాడు. చిరంజీవి తెలుసా నీకు అంటాడు. తెలుసూ అంటాను. ఆయన ఫోన్ నెంబరు ఉందా అంటాడు. నేను ఇస్తాను. వాడు మీకు ఫోన్ చేస్తాడు. ఆ... ఎమ్మెస్ పక్కనున్నాను రా, చిరంజీవీ... ఏంటీ అంటాడు. దాంతో 'నా ఫిలిం కాలిపోద్ది...' అందుకని మీ నెంబరు నాకొద్దు, నాకేదన్నా పనుంటే నేనే మీ దగ్గరకు వస్తాను అన్నాను.

అలా అన్నట్టుగానే ఇవాళ వరకూ చిరంజీవి గారి నెంబరు నా దగ్గర లేదు. అందుకే మీ ఫోన్ నెంబరు నాకొద్దు సార్ అన్నాను. 'ఒరేయ్...' అంటూ నన్ను కౌగిలించుకుని నన్ను తన కూడా తీసుకెళ్ళారు. అక్కడ విజయోత్సవానికి వెళ్ళిన తరువాత ఫోటోలు అన్నీ తీసుకున్నాం. ఆయన నన్ను బాగా లైక్ చేస్తారు. ఆయనే కాదు, అందరు హీరోలూ నన్ను లైక్ చేస్తారు. కారణం నేను ఎక్స్ట్రా చెయ్యను.

చనువు ఇచ్చారు కదా అని గోకడం, గిల్లడం అవేమీ చెయ్యను. ఆయన గౌరవించకపోయినా హర్ట్ అవ్వను. దానికి కారణం ఒకే ఒక్క పాయింట్. నేను ఎప్పుడూ ఎదుటివాడు గురించి థింక్ చెయ్యను. నా గురించే ఆలోచిస్తా. నేను తప్పా రైటా అనేదాని గురించి ఆలోచిస్తాను తప్ప, ఎదుటివాడు తప్పా రైటా, వాడు గొప్పా-తక్కువా అని ఆలోచించను. అలాంటిది నా దగ్గర ఉండదు. నా క్యారెక్టర్ అది. ఎదుటివాడు రాష్ట్రపతి కావచ్చు. కానీ అంత మాత్రాన నేను మాట్లాడింది తప్పు అయిపోతుందా? లేకపోతే ఎదుటివాడు రాష్ట్రపతి కాకపోతే నేను గొప్పోణ్ణి అయిపోతానా? నేనేంటో నాకు తెలవాలి అంతే తప్ప, ఎదుటివాడి కేడర్ బట్టి నేను ఎందుకు సింక్ చేసుకుంటాను. నాకది చేతకాదు. మా నాన్న పేరు మైలవరపు బాపిరాజు. మా అమ్మ వెంకట సుబ్బమ్మ. వాళ్ళిద్దరికి నేను పుట్టాను. నా పేరు ఎమ్మెస్ నారాయణ. నేనేంటి. నువ్వు రాష్ట్రపతివి కాబట్టి నేను కింద కూర్చోను. నువ్వు చిన్నవాడివి కాబట్టి నేను నీ నెత్తిమీద ఎక్కి డ్యాన్స్ చేయను. నాకు నువ్వు అనవసరం. నేను ఇప్పటి వరకూ అలాగే బతికా. చిన్నవాణ్ణి నెత్తిమీద పెట్టుకోలేదు. ఒక హీరోనో, మరొకర్నో...మరొకర్నో... నేను ఎప్పుడూ హర్ట్ చేయలేదు. వాడు తక్కువైతే నేను ఎక్కువ చేయలేదు. వాళ్ళు ఎక్కువైతే నేను తక్కువ చేయలేదు. నేనేంటో అదే చేశాను. అదే నా క్యారెక్టర్.

బతికినంతకాలం ఎమ్మెస్‌గారు నిఖార్సైన మనిషిగా బతికారు. తప్పు చేసినప్పుడు తప్పుచేశానని ఒప్పుకున్నారు. పశ్చాత్తాపడ్డారు. కాళ్ళు పట్టుకుని బతిమిలాడారు. తాను ఒప్పు చేసిన చోట తానేంటో అందరికీ తెలిసేట్టు తన క్యారెక్టర్ ఋజువు చేసుకున్నారు. ఎదుటివాడు గొప్పవాడైనంత మాత్రాన దిగజారిపోలేదు. తక్కువ వాడైనంతమాత్రాన వాడి నెత్తెక్కి కూర్చోలేదు. తానేంటో అలాగే బతికారు. ఎలా ఉండాలో అలాగే ఉన్నారు.

ఇంతవరకూ నేనంతే. నేను తప్పు చేసిన చోటులో నేను ఫీలయ్యాను. పశ్చాత్తాప పడ్డాను. కాళ్ళు పట్టుకున్నాను. బతిమిలాడానూ, నేను ఒప్పు చేసిన చోట్లో నేను ఏంటో చెప్పాను. నేనేంటో కరెక్ట్‌గా చెప్పాను.

పార్టీలో ఇన్సల్ట్ ఫీలయ్యా!

ఇక్కడ ఒక చిన్న సీక్వెన్స్ చెప్తాను. చిరంజీవి గారూ, అరవింద్‌గారూ వాళ్ళందరూ కలిసి ఒక సినిమా సక్సెస్ గురించి నన్నో పార్టీకి పిలిచారు. అందరూ వెళ్ళారు. మూడు డివిజన్స్ ఉన్నాయి అక్కడ,. స్కాచ్ ఒకళ్ళకి. ఇండియన్ ప్రైమ్ ఒకళ్ళకి, మామూల్ది ఒకళ్ళకి, ఓ మూడు కేటగిరీస్ కింద టేబుల్స్ డివైడ్ చేశారు. నేను వెళ్ళాను. వెళితే ఈయన్ని తీసుకెళ్ళి అక్కడ కూర్చోబెట్టండి అని చెప్పారు. నేను అక్కడికి వెళ్ళాను. వెళ్ళి వాళ్ళందరూ తాగుతుంటే, నేను ఇంటికెళ్ళిపోయి థర్డ్ గ్రేడ్ ఇండియన్ ప్రీమియం తెచ్చుకుని తాగాను. ఎందుకంటే అరవింద్‌గారు నా క్యాడర్‌ని మిస్ అండర్‌స్టాండ్ చేసుకుని సెకండ్ క్యాడర్ ఇచ్చారు. అయితే తక్కువ అంచనా వేయలేదు. అక్కడ మూడు క్యాడర్స్ కింద మనుషులను డివైడ్ చేశారు. ఫస్ట్ స్కాచ్, సెకండ్ ఇండియన్ ప్రీమియం, థర్డ్ రెగ్యులర్ మనం తాగేది. నన్ను ఆ రెగ్యులర్‌లో కూర్చోబెట్టకుండా నేను అంతకంటే విశిష్టమైనవాడినని అనుకుని సెకండ్ గ్రేడ్‌లో కూర్చోబెట్టారు. అదే నేను ఇన్సల్ట్ ఫీలయ్యా. ఇప్పుడు నన్ను నువ్వు స్కాచ్‌లో కూర్చోబెట్టలేదు. అంటే ఈయనకి ఇది వర్క్ అవుట్ అవ్వదులే అనుకున్నావు. అనుకుని సెకండ్ గ్రేడ్ బ్లెండర్ స్ప్రెడ్‌లో కూర్చోబెట్టావు. బట్ నాకు బ్లెండర్ స్ప్రెడ్ వర్క్ అవుట్ అవ్వదు. నెక్స్ట్ ఉంది మెక్‌డోవెల్ విస్కీ అది నాకిష్టం. నువ్వు దాంట్లో కూర్చోబెట్టలేదు అనే బాధ తోటి ఇక్కడికి వెళ్ళాలి. కానీ ఇక్కడికి వెళ్తే మరీ థర్డ్‌గ్రేడ్ అయిపోయాడేంటి వీడు అని నువ్వు అనుకుంటావేమో అని బాధపడి ఇంటికెళ్ళిపోయి మెక్‌డోవెల్ బ్రాందీ తెచ్చుకుని శుభ్రంగా తాగి పడుకున్నా. దటీజ్ మై క్యారెక్టర్. వాళ్ళు ఏమనుకుంటారో. ఈగో వీడికి. స్కాచ్‌లో కూర్చోబెట్టలేదని వెళ్ళిపోయాడని వాళ్ళు అనుకుంటారు. అది వాళ్ళ మిస్టేక్. వాళ్ళు చేసిన మిస్టేక్‌కి నేను ఎందుకు బాధపడాలి. ఇక్కడ వాడి గురించి మనకు తెలుస్తుంది. మన గురించి మనకు తెలుస్తుంది.

(ఇంకావుంది)

-కూనపరాజు కుమార్

సెల్: **99899 99599**

దివ్యాంగులే స్ఫూర్తి ప్రదాతలు

“ఆశయం ముందు ఆటంకం ఎంత? ‘సంకల్పం’ ముందు వైకల్యం ఎంత? ‘దృఢచిత్తం’ ముందు దురదృష్టం ఎంత? ‘ఎదురీత’ ముందు విధిరాత ఎంత?”

ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్ పాటలో మాటలివి. దేన్నైనా సాధించగలను. జయించ గలను. అవరోధాల్ని అధిగమించగలను... వంటి దృఢ సంకల్పం ఉన్న వారి ముందు.. ఎటువంటి ఆటంక మైనా అడ్డు తప్పుకుంటుంది. మనిషి సంకల్పం ముందు శారీరక వైకల్యం అవరోధం కానేకాదని, మనోధైర్యమే విజయానికి అసలైన విలాసమని ఎంతోమంది, ఎన్నోరకాల వైకల్యాలను అధిగమించి నిరూపించారు.

ఏది అసలైన వైకల్యం?

- అవకాశాలు మన చుట్టూ ఉంటాయి. వాటిని గుర్తించి, ఎంపిక చేసుకోవటంలోనే మనశక్తి యుక్తులు తెలుస్తాయి. దానికి వైకల్యం అవరోధం కాదు.
- మనోవైకల్యాన్ని మించిన వైకల్యం మరొకటి లేదు.
- వైకల్యాన్ని జయించాలంటే... ముందు నిన్ను నువ్వు ప్రేమించుకోవాలి.
- ఆత్మవిశ్వాసం ఉన్నవారికి ‘విజయం’ ఎర్ర తివాచీతో స్వాగతం పలుకుతుంది. ఆత్మ విశ్వాసానికి అంగవైకల్యంతో పన్లేదు.
- ఎంతకాలం జీవించామనేది కాదు ముఖ్యం. ఏమి సాధించామనేది ముఖ్యం.
- తనని తాను జయించుకోగల మనిషి.. ఏ అవరోధాన్నైనా అధిగమించి విజయం సాధించగలడు.
- పశ్చాత్తాపపడే వారి కన్నా... ప్రయత్నం చేసే వారినే విజయం దరిచేరుతుంది.

“వెయ్యిసార్లు విఫలమైనా మరోసారి యత్నించు. ప్రయత్నం ఎలాంటి వైకల్యాన్నైనా అధిగమించేలా చేసి విజేతల్ని చేస్తుంది”

-స్వామి వివేకానంద

ఎవరి ఆసరా లేకుండా తమ పన్లు తామే చేసుకుంటూ ట్రాఫిక్ రోడ్లను సునాయాసంగా దాటేసే అంధుల్ని...

చేతులు లేకపోయినా కాళ్ళతో పరీక్షలు రాస్తూ, కాళ్ళతోనే కంప్యూటరు ఆపరేట్ చేస్తూ, ఆటల్లో, స్విమ్మింగ్‌లో పాల్గొనే దివ్యాంగుల్ని..

కాలు లేకపోయినా ఆత్మవిశ్వాసంతో నాట్యం చేసి వైకల్యంపై విజయం సాధించిన నాట్యమయూరుల్ని..

రెండు కాళ్ళూ లేక పోయినా సినిమాల్లో అద్భుతంగా డ్యాన్సులు చేస్తున్న కళాకారుల్ని...

పెన్సిళ్ళు, పెన్నులు అమ్ముకుని గౌరవంగా జీవించే ఆత్మవిశ్వాస మున్న అంధుల్ని..

ఇలా ఒకటేమిటి? చదువుల్లో. ఆటల్లో, పాటల్లో, సంగీతంలో, సాహిత్యంలో, నాట్యంలో, పరుగు పందాల్లో... పరిశోధనల్లో ‘మేము సైతం’ అంటూ శారీరక వైకల్యంపై విజయం సాధిస్తున్న వారెందరో తారస పడుతుంటారు. వీరంతా స్ఫూర్తిదాయకంగా ఉంటున్నప్పుడు... అన్ని అంగాలూ ఉండి అందమైన జీవితాన్ని భయం, సోమరితనం, మనోవైకల్యాలతో, ఆత్మహత్యలతో అంతం చేసుకుంటున్న నేటి యువతకి ఎలా చెప్పాలి? ఏమని చెప్పాలి?

జీవితమనే పరుగు పందెంలో వైకల్యంపై విజయం సాధించి జీవితాన్ని ఎంత అందంగా ఆస్వాదించవచ్చో దివ్యాంగులు ఎలా నిరూపించి చూపిస్తున్నారో చదవండి.

దృఢచిత్తం

ఉన్న స్థితి నుండి ఉత్తమమైన స్థితికి ఎదగాలంటే ప్రయత్నం వైపు మనసు మళ్ళించడానికి దృఢచిత్తం అలవర్చుకోవాలి. అలాంటి దృఢచిత్తులకే మార్గాన్వేషణ సులభం. దేన్నైనా సాధించగలమనే ఆత్మ విశ్వాసమే సృజనాత్మకతను వెలికి తీస్తుంది. ఎటువంటి వైకల్యమైనా దృఢచిత్తుల ముందు దాసోహమే.

నిక్ వ్యూజెసిన్... చికెన్‌డ్రమ్‌స్టిక్...

కాళ్ళూ చేతులూ లేకుండానే పుట్టాడు నిక్ వ్యూజెసిన్. తల్లిదండ్రులు దాన్ని జీర్ణించుకోలేకపోయారు. తల్లి ఆస్పత్రిలో నర్సు. గర్భిణీగా ఆమె ఎన్నో జాగ్రత్తలు పాటించినా ఫలితం లేకపోయింది.

నిక్‌కి నడుంమీద ఎడమవైపు చిన్నపాదం ఉంది. తనని తాను బ్యాలెన్సు చేసుకోవడానికి, దేన్నైనా ముందుకు నెట్టడానికి అది అతనికి ఉపకరిస్తుంది. ఆ పాదానికి అతడు పెట్టుకున్న ముద్దుపేరు “చికెన్ డ్రమ్‌స్టిక్”.

బాల్యం:

నెలల వయసు నుండే నిక్‌లో ఆత్మ స్థైర్యం

విజయ విలాసం

స్టెప్స్ టు సక్సెస్ 25

-ఎం. వెంకటేశ్వరరావు, సెల్: 90307 07037

నింపే ప్రయత్నాలు చేశాడు తండ్రి. ఈత నేర్పేందుకు రోజూ నీళ్ళలో వదిలేసేవాడు. అలా నిక్ ఫుట్ బాల్, స్కేట్ బోర్డింగ్, సర్ఫింగ్ వంటి ఆటల్లో ప్రావీణ్యం సంపాదించాడు. నిక్ తండ్రి కంప్యూటర్ ప్రోగ్రామర్. ఆరేళ్ళ వయసులో అతనికున్న చికెన్ డ్రమ్‌స్టిక్ సాయంతో కీ బోర్డు మీద టైపింగ్ నేర్పించాడు. ఆ పాదంతో రాయడం నేర్పించింది తల్లి. కేర్ టేకర్స్ సాయంతో స్కూల్‌కి వెళ్ళేవాడు.

అందరిలా లేనని మనోవేదనకు గురయ్యేవాడు నిక్. చనిపోవాలనుందని తల్లికి చెప్పేవాడు. తనని పుట్టించిన దేవుణ్ణి దూషించేవాడు.

పదమూడేళ్ళ వయసులో న్యూస్‌పేపర్లో చదివిన ఓ ఆర్టికల్ అతని అభిప్రాయాన్ని మార్చేసింది. 'ఇతర దివ్యాంగులకు సాయపడుతూ తన గమ్యాన్ని ఎలా చేరుకోవాలి?" అనే పేపర్‌లోని ఆ అంశం అతని జీవితానికి టర్నింగ్ పాయింటైంది. ఇక దేవుణ్ణి ద్వేషించడం మానేశాడు. ఎవరికీ లేని ప్రత్యేక ఆకారం తనకిచ్చినందుకు దేవునికి కృతజ్ఞతలు చెప్పాడు.

చదువు, ఆటలు

అకౌంటెన్సీ, ఫైనాన్షియల్ ప్లానింగ్‌లో డిగ్రీ చేశాడు నిక్. డ్రమ్స్ వాయించేవాడు. కంప్యూటర్, స్విమ్మింగ్, ఫుట్‌బాల్, గోల్ఫ్, సర్ఫింగ్ వంటి వాటిల్లో ప్రావీణ్యం సంపాదించాడు. పాకశాస్త్రమూ నేర్చాడు.

ప్రేమ, పెళ్ళి

'కానే మియాహరా' అనే అమ్మాయి తొలి చూపులోనే నిక్‌కి నచ్చేసింది. క్రమంగా అది ప్రేమగా మారి జీవిత భాగస్వాములయ్యారు. వీరికి ఇద్దరు పిల్లలు.

మోటివేషనల్ స్పీకర్: నిక్ ఒక మోటివేటర్‌గా మారాడు. స్పీకర్‌గా తన కథనే ఉదహరిస్తూ, ఎంతో మందిని ఉత్తేజపరుస్తున్నాడు. ఇప్పటికే 57 దేశాల్లో మూడువేల వరకు క్లాసులు చెప్పాడు. "లూఫ్ వితౌట్ వాచ్స్" వంటి బుక్స్ రాసి బెస్ట్ సెల్లింగ్ ఆథర్‌గా గుర్తింపు పొందాడు. ఇవేంజలిస్టుగా ప్రపంచంలోని ప్రజలందరిలో తన ప్రసంగాల ద్వారా ఆశలు రేకెత్తిస్తున్నాడు.

మెసేజ్....

"ఒకసారి విఫలమైతే మళ్ళీ, మళ్ళీ ప్రయత్నిస్తూనే ఉంటాను. మీరూ నాలాగే చేస్తారా?" అంటూ నిక్ తన ప్రసంగం మొదలు పెట్టేవాడు. నా స్పీచ్ వల్ల ఒక్క వ్యక్తి ప్రేరణ పొందినా చాలు. జీవితం ధన్యంగా భావిస్తా" అంటాడు.

నిక్ సాధించిన అద్భుతాలు "ఔరా!" అనిపిస్తాయి. ప్రపంచమంతా అతడి ఉపన్యాసం కోసం ఎదురు చూస్తోందంటే, విజయానికి ఇంతకంటే మరో విలాసం ఉంటుందా?

స్టీఫెన్ హాకింగ్

భౌతికశాస్త్రంలో రీసెర్చి స్కాలర్‌గా జీవితాన్ని ప్రారంభించి... బ్లాక్‌హోల్స్ (కృష్ణబిలాలు) మీద పరిశోధన చేసేవారు స్టీఫెన్ హాకింగ్. "ఎమైయో ట్రాఫిక్ లేట్రల్ స్క్లీరోసిస్" అనే అరుదైన వ్యాధి వల్ల శరీర కండరాలు చచ్చుబడి, మెదడుతప్ప మరే అవయవం పని చేయకుండా పోయింది. వీల్‌చైర్‌కే పరిమితమైనప్పటికీ, ఆయన రీసెర్చ్ ఆగలేదు. 'హాకింగ్ రేడియేషన్' కనుగొన్నారు. అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు.

హెలెన్ కెల్లర్

సామాజిక కార్యకర్త... "మిరకిల్ వర్కర్" హెలెన్ కెల్లర్. బాల్యంలోనే మాట, చూపు, వినికిడి శక్తి కోల్పోయింది ఆమె. అయినా కూడా చదువు ఆపలేదు. తన గమ్యం గుర్తించింది. అంధులకోసం తన జీవితాన్ని త్యాగం చేసి అత్యుత్తమ సేవలందించారామె.

సుధాచంద్రన్

కారులో వెళ్తూ రోడ్డు ప్రమాదంలో కుడి కాలు కోల్పోయిన భరతనాట్య కళాకారిణి సుధాచంద్రన్. దృఢచిత్తంతో జైపూరు కాలు (కృత్రిమ) అమర్చుకుంది. సినిమాల్లో టి.వి. సీరియల్స్‌లో నటిస్తూ నాట్య మయూరిగా విశిష్ట స్థానం పొందింది.

బేథనీ హేమిల్టన్

సర్ఫింగ్ క్రీడాకారిణి. 13వ ఏట సర్ఫింగ్ చేస్తుండగా షార్క్‌చేప కరవడంతో శాశ్వతంగా ఎడమ చేయి కోల్పోయింది. తిరిగి కోలుకుని 'సర్ఫింగ్ 2005' నేషనల్ టైటిల్ దక్కించుకుందామె.

మంచాల జగన్నాథరావు

చిన్నవయసులో వచ్చిన అంధత్వ అవరోధాన్ని అధిగమించి వీణా వాద్యం నేర్చుకున్నాడు. అన్నమయ్య, త్యాగయ్య కృతులకు సంగీతం సమకూర్చి, ఆకాశవాణి నిలయ విద్వాంసులుగా పనిచేశారు. సినిమాలకి సంగీతం సమకూర్చిన ఈ మేస్త్రో, డాక్టరేట్ పురస్కారం పొందారు.

రవీంద్రజైన్

'గీత్ గాతాచల్ ఓ సాధీ గున్‌గునతా చల్' అంటూ తన సంగీత సాహిత్యాలతో హిందీ, తెలుగు, మలయాళం, పంజాబీ, గుజరాతీ, భోజ్‌పురి భాషలలో అలరించిన సినీ సంగీత దర్శకులు రవీంద్ర జైన్. పుట్టుకతో వచ్చిన అంధత్వాన్ని జయించి చిరకాలం గుర్తుండే భజన్స్, గజల్స్, పాటలకు సంగీతం, సాహిత్యం అందించిన మేధావి.

బ్రెయిలీ

ఫ్రాన్స్ దేశస్థుడు లూయిస్ బ్రెయిలీ. మూడేళ్ళ వయసులో వచ్చిన అంధత్వాన్ని అధిగమించి, అంధులు చదువుకునేందుకు, రాసేందుకు బ్రెయిలీ లిపి కనుగొన్నారు.

అన్నీ ఉండి సోమరులుగా, పరాన్న జీవులుగా, బిచ్చగాళ్ళుగా బ్రతికే వారికి ఈ దివ్యాంగులే నిజమైన స్ఫూర్తి ప్రదాతలు.

(ముగింపు వచ్చేవారమే)

హేట్సాఫ్

కల్కి సుబ్రహ్మణియం... హిజ్రా మహిళ. మగ రూపం నుండి స్త్రీ రూపానికి మారిందామె. సంఘ సేవిక, రచయిత, నటి మాత్రమేకాదు ఎంటర్‌ప్రెన్యూర్. హిజ్రాల సామాజిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ హక్కుల కోసం పని చేసే 'సహోదరి' సంస్థ స్థాపకురాలు.

జర్నలిజం మాస్‌కమ్యూనికేషన్, ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీలు పొందారు కల్కి. పాండిచ్చేరి సమీపం ఆరోవిల్లేకి చెందిన కల్కి అందరి హిజ్రాల్లాగే స్కూలు, కాలేజీల్లో వివక్షకు గురైంది. ఆ అవమానాలే ఆమెను దృఢచిత్తురాల్ని చేశాయి.

హిజ్రాల హక్కుల కోసం దేశవ్యాప్త ప్రచారం, ఉద్యమాలు చేస్తుంది కల్కి. చెన్నై, ఐఐటి, జిందాల్ గ్లోబల్ లా స్కూలు, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ, సి.ఇ.టి. త్రివేండ్రం, గౌహతీ యూనివర్సిటీ వంటి విద్యాసంస్థల్లోనే కాకుండా భారత్ తరఫున అంతర్జాతీయ సెమినార్స్‌లో పాల్గొంటుంది.

ఆమె రచించిన 'కురి అరిందేన్' సంకలనం వెలువడింది. ఇంగ్లీషులో, తమిళ్‌లో పుస్తకాలు రాస్తోందామె.

హిజ్రా కమ్యూనిటీకి అందిస్తున్న సేవలకుగాను చెన్నై లయన్స్ క్లబ్ ఆమెను 2009 లైఫ్ టైం ఎచీవ్‌మెంట్‌తో సత్కరించింది.

సుప్రీంకోర్టు హిజ్రా కమ్యూనిటీకి సాధికారత కల్పించడంలో కల్కి అపార కృషి ఉంది.

2012లో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ప్రమాణ స్వీకారోత్సవానికి కల్కిని రాష్ట్రపతి భవన్‌కి ఆహ్వానించారు. 2010లో అమెరికా ప్రభుత్వ ఆహ్వానంతో మూడు నగరాల్లో 16 రోజులు నిర్వహించిన ఇంటర్నేషనల్ లీడర్‌షిప్ ప్రోగ్రాంలో పాల్గొంది కల్కి.

భారత చలన చిత్ర చరిత్రలో తొట్ట తొలి హిజ్రా మహిళ ప్రధాన పాత్రలో కల్కి నటించిన 'నర్తకి' సినిమా సంచలనం సృష్టించింది.

స్ఫూర్తి ప్రదాతలైన ప్రపంచ మహిళలు-2015 జాబితాలోని 12 మందిలో ఒకరుగా ఫేస్‌బుక్‌వారు, ఉమెన్ ఆఫ్ వర్త్‌గా ఈ ఏడాది ఎన్‌డి టివి, ఎల్ రీల్ పారిస్ వారు కల్కిని ఎంపిక చేయడం విశేషం.

కాదే వైకల్యమూ విజయ విలాసానికి అనర్హమని నిరూపించారు కల్కి.

పక్కరోజు భర్త, బిడ్డతో సహా వచ్చి చెల్లెలు కాళ్ళపై పడింది. "నువ్వు నాకు చెల్లివి కావే...తల్లివి" అంది కన్నీళ్ళ పర్యంతమవుతూ.

"అక్కా ఏమిటిది చిన్న పిల్లలా" అని పొదివి పట్టుకొని పైకి లేపి కావలించుకుంది. అక్క కన్నీళ్ళతో సునంద జాకెట్ తడిచిపోయింది. సునందకు కూడా కన్నీళ్ళు ఆగలేదు. పదినిమిషాలు అక్కా చెల్లెళ్ళు ఏడుస్తూ కూర్చున్నారు.

రాజారావుకూ ఏడుపు ఆగలేదు.

"నిజంగా ఇది మన అమ్మేనే! చూశావా, మీరెంత అవమానించినా, వేధించినా మిమ్మల్ని ప్రేమిస్తూనే ఉంది" అన్నాడు.

"నిజమేరా రాజా" అంది సులోచన.

ఇది జరిగిన ఏడునెలల తర్వాత,

సువర్చల భర్తకి బైపాస్ సర్జరీ చేయవలసి వస్తే సునందే ఆదుకుంది. సువర్చల మంగళ సూత్రాల్ని కళ్ళకద్దుకుని అక్క కాళ్ళపై పడి "నా భర్తను కాపాడావు అక్కా, నీ ఋణం ఏ జన్మకీ కూడా తీర్చుకోలేను" అనడంతో సునంద సిగ్గుపడి... "ఏం మాటలే అవి. నా చెల్లికి వైధవ్యం ప్రాప్తిస్తే నాకు సంతోషమా?" అంది.

సువర్చల భర్త వినాయకరావు చేతులెత్తి దండం పెట్టి, "అమ్మా...నాకు ప్రాణభిక్ష పెట్టావమ్మా. మేమే నీకు ఏం చేయలేకపోయాం" అన్నాడు.

"అదేంటయ్యా, నా చెల్లెలు పసుపు కుంకుమలు కాపాడుకోవడం నా బాధ్యత కాదా?" అంది.

ఇదంతా జరిగిన తర్వాత ఒకరోజు సమంతతో ఫోన్‌లో మాట్లాడుతూ, "సారీనే...నీ పెళ్ళికి దాచాల్సిన డబ్బు, మా అక్కాచెల్లెళ్ళ అవసరాలకు ఇవ్వాల్సి వచ్చింది. ఇక నుండి దాస్తాలే.." అంది. సమంతకు ముందు కోపం వచ్చినా, అలా ఇవ్వడం అమ్మకి సంతోషం అన్పించి ఉంటుందిలే అని సమాధాన పడింది. ఎలాగూ తాను పెళ్ళే చేసుకోనప్పుడు ఖర్చుకు దాచాల్సిన అవసరం ఏముందిలే అనుకొని "ఆ డబ్బులు పంపేది నీకేనమ్మా. నీకు ఎలా సంతోషమనిపిస్తే అలా చెయ్యి" అంది.

ఆ తర్వాత సువర్చల, సులోచనల రాకపోకలు యథాతథంగా సాగుతున్నప్పటికీ కూతురికి తెలియకుండా సునంద జాగ్రత్త పడింది. తన మనసు గాయపడుతుందేమోనని కప్పెట్టుకుంది. అయితే రాజారావు మేనకోడలికి ఎప్పటికప్పుడు సమాచారం చేరవేసేవాడు.

"సమూ...ఇంకా స్నానం కాలేదా?" తల్లి అరుపుతో స్పృహలోకి వచ్చింది సమంత. జ్ఞాపకాలు చెదిరాయి. 'అయిపోయిందమ్మా...' అంటూ నైటీ వేసుకొని బయటకు వచ్చింది.

•••

సమంత తిరుగు ప్రయాణమైంది. ఈసారి ఆమె పెద్దమ్మ సులోచన, చిన్నమ్మ సువర్చల సమంతను కావలించుకున్నారు. సమంత వచ్చిందని తెలిసి యూనివర్సిటీ నుండి పెద్దమ్మ కొడుకు కేశవులు వచ్చాడు. "అక్కా నీ పుణ్యాన నేను పీజీలో చేరాను" అన్నాడు కృతజ్ఞతగా.

కాస్త సంతోషమూ, కాస్త సిగ్గూ అనిపించింది సమంతకు.

"అదేం ఉంది లేరా, నువ్వు బాగా చదివి పెద్దమ్మను సంతోషపెట్టు" అంది.

"నువ్వొక ఇంటిదానివైతేనే మేము సంతోషిస్తామమ్మా..." అంది సులోచన.

"అవున్రా..." వంత పాడింది సువర్చల. తల్లి అభ్యర్థిస్తున్నట్టు దీనంగా చూడడంతో,

"సరేలేమ్మా, ఈ ట్రాజెడీ సీనెందుకు? నవ్వుతూ పంపవచ్చు కదా నన్ను" అంది.

"నువ్వొక ఇంటిదానివైన రోజే మాకు పండుగవుతుందే..." అన్నాడు రాజారావు.

"మావయ్యా, నువ్వు కూడా తోడయ్యావా? వీళ్ళకు. ఇక అగ్నికి ఆజ్యం తోడైనట్టే" అంది నవ్వుతూ.

"మా అందరి సంతోషం నీలోనే ఉందమ్మా..." అన్నాడు సువర్చల భర్త వినాయకరావు.

అతడు కూడా ఆ సాయంత్రమే తన ప్రాణదాతను చూడాలని వచ్చాడు.

"సరే బాబాయ్! మీరందరూ సంతోషంగా ఉండడమే కదా నాకు కావాలి" అంది తనలో ఆలోచనలు ఒక కొలిక్కి వస్తుండగా.

అందరి ముఖాలు ఆనందంతో గుప్పుమన్నాయి.

అందరూ గుంటూరు స్టేషన్ వరకూ వచ్చి దిగబెట్టారు.

ఈసారి రాజధాని ఎక్స్‌ప్రెస్ ఎక్కిందామె.

బరువైన గుండెతో అందరికీ వీడ్కోలు పలికింది. రైలు వేగం అందుకుంటుంటే ఆమె మళ్ళీ జ్ఞాపకాల్లోకి జారుకుంది.

"మీ తాతయ్య బ్రతికుంటే నిన్నీ స్థితిలో చూసి సంతోషపడేవాడు..." అన్న తల్లి మాటలే ఆమె చెవుల్లో మార్మోగుతూ విన్పించాయి.

తాతయ్య బ్రతికి ఉంటే అని మాత్రమే అంది కానీ మీ నాన్న బ్రతికి ఉంటే అన్న మాటలు మాత్రం తల్లి వాడకపోవడం ఆమె గమనించకపోలేదు.

ఇంజనీరింగ్ మూడవ సంవత్సరంలో ఉన్నప్పుడు తండ్రి మరణ వార్త తెలిసింది సమంతకు.

ఆమె మామయ్య రాజారావే చెప్పాడు, ఆమెకు కాలేజీకి ఫోన్ చేసి. "రావాలా మావయ్యా" అడిగింది.

"ఎత్తుబడి కూడా అయిపోయిందమ్మా. గుర్తు తెలియని శవమని రైల్వే పోలీసులే ఖననం చేశారు..." చెప్పాడాయన.

"నాన్న ఎలా చనిపోయాడు" అడగాలనుకుంది.

జరిగిన కథ

సమంత, శ్రీకర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు. అతని ప్రపోజల్‌ను ఆమె తిరస్కరిస్తుంది. తనకోసం మరో కంపెనీలో పెద్ద ఆఫర్‌ను శ్రీకర్ వదులుకోవడాన్ని జీర్ణించుకోలేక స్నేహం చేయడానికి మాత్రం అంగీకరిస్తుంది. ప్రేమ పెళ్ళి అనే భావనమీద సమంత వ్యతిరేకతకు కారణం బాల్యంలో ఆమె తండ్రి ప్రవర్తన, తల్లి పడిన కష్టాలే. అవన్నీ గుర్తుతెచ్చుకుంటూ ఊరు చేరుకుంటుంది. ఊళ్ళో తనకు పెళ్ళి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోతుంది. ఆ తర్వాత......

ఆమె అడిగే లోపు రాజారావు చెప్పాడు.

"రైలు పట్టాలు దాటుతూ మీ నాన్న చనిపోయాడటమ్మా. అతడి కోసం ఎవరూ రాకపోవడంతో పోలీసులే ఖననం చేశారు. పేపర్లో ఫోటో చూసి తెలుసుకున్నాం" చెప్పాడాయన.

చప్పున వెళ్ళి అమ్మని ఓదార్చాలనిపించింది. పక్కరోజు ఊరికి వెళ్ళింది. తల్లి మెడలో మంగళ సూత్రం లేదు.

బోసిగా అనిపించింది. కూతుర్ని దగ్గరకు తీసుకొని రుద్ధమైన కంఠంతో అంది సునంద. "మీ నాన్న బాహ్యంగా మాత్రమే ఇప్పుడు దూరమయ్యారు. మానసికంగా మనందరికీ దూరమై చాలా సంవత్సరాలు అవుతోంది తల్లీ..." అంది.

తల్లిని దగ్గరకు తీసుకొని పొగిలి, పొగిలి ఏడ్చింది.

అప్పుడే ఒక నిర్ణయానికి వచ్చింది సమంత. పెళ్ళికీ, మగవాడి దౌష్ట్యానికి, దుర్మార్గానికి శాశ్వతంగా దూరంగా ఉండాలని, పురుషాధిక్య సమాజంలో పురుషుడికి దూరంగా ఉండి గౌరవంగా ఆత్మవిశ్వాసంతో జీవించాలని అనుకుంది.

తల్లికి ఏ మాత్రం సంతోషాన్ని ఇవ్వక పోయినా తన రూపంలో తల్లికి భారాన్ని, బాధ్యతని వదిలి నిర్దాక్షిణ్యంగా వెళ్ళిపోయిన తండ్రిపై ఆమెలో ద్వేషం పేరుకు పోయింది.

అది మగవాడిపై తిరస్కారంగా మారింది.

ఆ తర్వాత క్యాంపస్‌లో ప్రేమ పేరుతో వెంటపడ్డ చంద్రకాంత్‌కి చెప్పు చూపించింది. "నువ్వు లేకుంటే బ్రతకలేను" అన్న సుబ్బరాజుకి "నా పై చచ్చేంత ప్రేమ ఉంటే ఇదిగో ఈ సైనేడ్ కాప్స్యూల్ మింగు అని బీకాంప్లెక్స్ ట్యాబ్లెట్ ఇస్తే అతడు పరుగు పరుగున వెళ్ళిపోయిన దృశ్యాలు ఆమె కళ్ళ ముందు నిత్యం కన్పిస్తూ ఉంటాయి. క్యాంపస్‌లో లేడీ ఫైర్‌బ్రాండ్‌గా మారిపోయింది. అందానికి మించిన కరుకుతనంతో కన్పించే సమంతను చూసి జడుసుకునే వాళ్ళకు కొదవ లేకుండా పోయింది. 'ఐ.టీ. కంపెనీలో'లో చేరిన తర్వాత ఆమె హృదయాన్ని తట్టింది శ్రీకర్ మాత్రమే. ఆ కంపెనీలో చేరిన తొలిరోజుల్లో ఇండో అమెరికన్ ప్రాజెక్టుకి చెందిన డేటా ఎంట్రీ ఆపరేషన్ ఆమెకు అప్పగించారు. ఆ టీమ్‌కి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌గా శ్రీకర్ ఉండేవాడు.

ప్రాజెక్టు సభ్యులుగా అవినాష్, ఆదిత్య ఉండేవాళ్ళు. అవినాష్, ఆదిత్య తనని ఇంప్రెస్ చేయడానికి తరచూ ప్రయత్నించే వాళ్ళు. శ్రీకర్ మాత్రం రిజర్వ్‌డ్‌గా ఉండేవాడు. అటువంటిది, ఒక రోజు తన మెయిల్స్ చెక్ చేసుకుంటుంటే శ్రీకర్ నుండి వచ్చిన మెయిల్ ఆమెని ఆశ్చర్య చకితురాలిని చేసింది.

శ్రీకర్ ప్రపోజ్ చేయలేదు. నేరుగా పెళ్ళి ప్రస్తావించాడు. కొద్ది రోజులు తను పంపిన మెయిల్ గురించి అతడు ప్రస్తావించలేదు. ఆఫీసులో క్యాజువల్‌గా ఉండేవాడు. ఇద్దరి చూపులు కలిసినప్పుడు అతడి కళ్ళు ఏదో అన్వేషణ జరుపుతుండేవి. 'రిప్లయ్ ఇవ్వలేదేం' అన్నట్టు చూసేవాడు తప్పా, నోరు తెరిచి అడిగేవాడు కాదు.

ఆ తర్వాత "మీ మెయిల్ కోసం ఎదురు చూస్తున్నానని..." వెంటపడ్డాడు.

శ్రీకర్ గురించి సమీరాతో మొదట ప్రస్తావించింది. ఒక మగవాడి గురించి సమంత అడగడం అదే మొదటిసారి. ఆశ్చర్యంగా సమంత కళ్ళల్లోకి చూసింది సమీర.

"శ్రీకర్ మంచివాడే. కంపెనీలో మనకన్నా రెండేళ్ళ సీనియర్ కదా.." అంది ఒకరోజు సమీర.

"సీనియరా? జూనియరా అని కాదు. మంచి

వాడా? చెడ్డవాడా?" అడిగింది.

ఒక నిమిషం సమంతను తేరిపార చూసి...

"ఏది మంచి? ఏది చెడు..." అడిగింది సమీర.

"కన్ఫ్యూజ్ చేయకే" అంది సమంత.

"కన్ఫ్యూజ్ కాదు. రియాలిటీ గురించి చెబుతున్నా. మొన్నటి వరకూ నీ వెంట పడుతున్న మగవాళ్ళలో ఆదిత్యకు మందుకొట్టే అలవాటు ఉంది. వీకెండ్ పార్టీలకు మన కొలీగ్స్ రాగిణి, లావణ్యలు అతడితో వెళ్తుంటారు. అవినాష్‌కి అటువంటి అలవాట్లు తక్కువే కాని అబద్ధాలు ఆడుతుంటాడు" సమీర మాటలకు అడ్డుగా వచ్చి...

"తల్లీ, వాళ్ళిద్దరి గురించి నాకూ తెలుసు. శ్రీకర్‌పై నీ ఒపీనియన్ ఏంటి?" అంది.

"శ్రీకర్ చాలా మంచివాడు..." అంది సమీర నవ్వుతూ.

"అందుకని ఐ లవ్ యూ అని చెప్పనా" అంది నవ్వుతూ సమంత.

"అయినా ప్రేమకు, వివాహ వ్యవస్థకు నువ్వు వ్యతిరేకివి కదా..." అంది సమీర.

"నా రియాక్షన్ తెలిపితే అతడు డిజప్పాయింట్ అవుతాడేమో అనిపిస్తోంది" అంది.

"ఈ జాలి పేరే ప్రేమ..." అంది సమీర.

"ప్రేమ జాలితో మొదలు కాకూడదు.." అంది సమంత.

"అసలు ప్రేమా దోమా నిన్ను కుట్టవు కదా.." అంది వ్యంగ్యంగా.

"కుట్టవు. కానీ స్నేహం అనే సీతాకోకచిలుకలా వాలాలని అనుకుంటున్నా..." అంది సమంత.

"వావ్..." కేకేసినంత పన్చేసింది సమీర.

"ఎంత కాలానికి ఒక మంచి డెసిషన్ తీసుకున్నావే..." అంది సమీర.

"డెసిషనా బొందా? వెంట పడేవాళ్ళ జాబితా తప్పుతుందని నా ఉద్దేశం..." అంది సమంత.

"ఎనీహౌ కంగ్రాట్స్! మన స్నేహ సామ్రాజ్యంలోకి శ్రీకర్ వస్తున్నాడు..." అంది.

"నీ సామ్రాజ్యంలోకి కాదు. పిచ్చి పిచ్చి వేషాలు వేయకు. పని చూసుకో..." అంది సమంత నవ్వుతూ.

"అబ్బో.." అంది దీర్ఘం తీస్తూ సమీర.

ఆ తర్వాత కొద్ది రోజులకు శ్రీకర్‌ని వ్యూహాత్మకంగా మరో ప్రముఖ కంపెనీలోకి పంపింది సమంత.

"కీ.. కీ" మెసేజ్ రావడంలో లోకంలోకి వచ్చింది.

మెసేజ్ శ్రీకర్‌ది. "వస్తున్నావా? ఏ ట్రైన్" అడిగాడు.

"వస్తున్నాను. రాజధాని" మెసేజ్ పెట్టింది సమంత.

సరిగ్గా అదే సమయానికి రమణ కంపెనీ కోసం కూర్చున్న శ్రీకర్ 'కోక్' సిప్ చేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ఇచ్చాడు.

రమణ కాక్‌టైల్ 'సిప్' చేస్తున్నాడు.

ఎదురుగా టి.విలో ఏదో ప్రోగ్రాం వస్తుంది.

"సమంత రేపు వస్తోంది. తనతో అమీ తుమీ తేల్చుకోవాలనుకుంటున్నాను" చెప్పాడు శ్రీకర్.

"ఆ గాండ్రింపులన్నీ నా దగ్గరే బాసూ నీకు. రేపు ఆమె కన్పించగానే పిల్లిలా 'మ్యావ్...మ్యావ్' అంటావ్" ఎద్దేవా చేశాడు రమణ.

"ఎగతాళి చేయకురా..." అన్నాడు గోముగా

కుటుంబ వాతావరణం ఆమెను వివాహ ద్వేషిగా మార్చింది. కానీ తననో ఇంటిదాన్ని చేయాలని తల్లిపడుతున్న ఆరాటాన్ని గుర్తించి ఒక నిర్ణయానికి వచ్చింది. అసలు ప్రేమా దోమా అంటేనే ఆమెకు గిట్టవు శ్రీకర్ విషయంలో మాత్రం ఆమె పట్టు సడలింది. ఇంతకీ ఆమె ఏం ఆలోచిస్తోంది? శ్రీకర్ పట్ల ఆమె భావాలు ఎలా ఉన్నాయి?

శ్రీకర్, టీవిలో ఛానల్ మారుస్తూ.

"ఎగతాళి కాదు బాసూ, తను చాలా క్లియర్‌గా ఉంది. పెళ్ళి ఇష్టం లేదని మాత్రమే అంది. రొమాన్స్‌కి 'నో' చెప్పలేదు కదా? ఎంజాయ్ చెయ్. నువ్వు పిలిస్తే ఎక్కడికైనా వస్తుంది కదా?" అన్నాడు రమణ.

కోపం వచ్చింది శ్రీకర్‌కి.

"రేయ్, నువ్వు మామూలుగా ఉంటే ఉప్పు పాతర వేసుండేవాణ్ణి. సమంత గురించి అలా మాట్లాడడం తప్పు కదా? లాగి ఒక్కటిచ్చిందంటే నేను వెళ్ళి గోదావరిలో పడ్తాను" అన్నాడు శ్రీకర్.

"నీ ఖర్మ బాసూ! అయినా కంపెనీలో అంత మంది అమ్మాయిలుండగా, ఆమె వెంటే పడడమెందుకు?" అడిగాడు రమణ.

"కొన్ని ఫీలింగ్స్‌కు లాజిక్ ఉండదు"

"కొన్ని ఫీలింగ్స్‌కు బుద్ధి కూడా ఉండదు" ఎద్దేవా చేశాడు రమణ.

"సర్లే అఘోరించావ్ గానీ అలారం పెట్టు, రేపు మార్నింగ్ లేవాలి..." అంటూ తన గదిలోకి వెళ్ళాడు శ్రీకర్.

ఇదే సమయానికి సమంత శ్రీకర్ గురించి సీరియస్‌గానే ఆలోచిస్తోంది.

శ్రీకర్ స్థానంలో మరో మగవాడు ఉంటే... ఏదో ఒక నెపంతో తన చేతివేళ్ళనైనా తాకేవాడు. శ్రీకర్ ఎప్పుడూ అటువంటి సాహసం చేయలేదు. ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరంలో తన రూమ్మేట్స్ చేసిన కామెంట్స్ ఆమెకు గుర్తుకు వచ్చాయి.

"నీకు ఫీమేల్ హార్మోన్స్ తక్కువ ఉన్నట్టున్నాయ్. మగాళ్ళని నువ్వెందుకు ఎంజాయ్ చేయవు? 'కమిట్' కావాల్సిన అవసరం ఏముంది?" అనేది ఊర్మిళ.

"ఇది దద్దోజనం.." ఎగతాళి చేసేది చంద్రకళ.

"పెళ్ళికి ముందు వర్జిన్‌గా ఉండాలని తొంభై శాతం మగవాళ్ళు అనుకోరు. మరి మనకి మాత్రం ఎందుకు ఆంక్షలు...లెటజ్ ఎంజాయ్ విత్ జంట్స్.." అనేది జయంతి.

"మీకు పైత్యం ఎక్కువైంది.." అనేది

శ్రుతి తెలుగు సినిమాలు చేయదా?

అవును అంటున్నారు సినీ జనాలు. శ్రుతిహాసన్‌కి మొదటి నుంచీ తెలుగు సినిమాల మీద పెద్దగా ఆసక్తి లేదనీ, తన చూపంతా ఎప్పుడూ బాలీవుడ్ పైనే ఉండేదనీ చెబుతున్నారు. టాలీవుడ్ ఆమెకి బ్రహ్మరథం పట్టినా, స్టార్ హీరోయిన్ స్టేటస్ కట్టబెట్టినా శ్రుతి మనసు దోచుకోలేకపోయింది టాలీవుడ్. ఇటీవలి కాలంలో శ్రుతి తెలుగులో దాదాపు సినిమాలే ఒప్పుకోవడం లేదు. కారణం తండ్రితో చేస్తున్న సినిమాతో బిజీగా ఉన్నానంటూ దర్శకనిర్మాతలను తిప్పి పంపేస్తోంది. అదే సమయంలో బాలీవుడ్ నుంచి ఆఫర్లు వస్తే మాత్రం క్షణం కూడా ఆలోచించకుండా ఓకే చెప్పేస్తోందట! బాలీవుడ్ ఆదరించకపోయినా, ఫ్లాప్ హీరోయిన్ అని ముద్రవేసినా శ్రుతి బాలీవుడ్డే ముద్దు అంటూ అటే మొగ్గుచూపుతోందనీ, బహుశా శ్రుతి తెలుగు సినిమాలు చేయకపోవచ్చన్న పుకార్లు ఫిలింనగర్‌లో బాగానే షికారు చేస్తున్నాయి. నటనలో తండ్రే తనకు ఆదర్శం అని చెప్పుకునే శ్రుతికి తండ్రికి టాలీవుడ్ అంటే ఎంత ఇష్టమో తెలియదా? అని కూడా ప్రశ్నిస్తున్నారు.

సమంత.

"మాది పైత్యమో కాదో తెలీదు. నీది మాత్రం అమాయకత్వం..." కంక్లూడ్ చేసేది అమరావతి.

"దీనికి చెప్పడం కంటే ఒక బండరాయికి చెప్పడం మేలే" అనేది ఊర్మిళ.

"సర్లేవే...నన్ను రాయనే అనుకొని వదిలి పెట్టండి" అని దుప్పటి కప్పుకొని పడుకునేది.

ల్యాప్‌టాప్‌లో పోర్న్ మూవీస్ చూస్తూ ఎంజాయ్ చేసేవాళ్ళు రూమ్మేట్స్.

"నాకు ఒక్క మగాడు కాదు. ఏక కాలంలో ఐదుగురు కావాలి" అనేది ఊర్మిళ.

"చచ్చి ఊరుకుంటావ్. ఆ ఫిల్మ్ షూటింగ్ వారం రోజులు తీసి ఉంటారు. అతగాడు ఏకధాటిగా తన ప్రతాపం చూపాడనుకుంటున్నావా?" వివరణ ఇచ్చింది జయంతి.

"నేను నా అనుభవాలన్నింటినీ మా హజ్బెండ్‌కి కానుకగా ఇస్తా...అతడ్ని రంజింప చేస్తా" అనేది అమరావతి.

"పంచుకోవాల్సిన వాళ్ళతో పంచుకోకుండా, అందరితో పంచుకొని మీరు మిగుల్చుకునే అనుభూతులేంటి?" అనుకునేది దుప్పట్లోనే సమంత.

"ఏయ్ మావాడు, వాడి ఫ్రెండ్‌తో కలిసి షేర్ చేసుకుందామనుకుంటున్నాడు. ఒప్పుకోనా.." అడిగింది చంద్రకళ.

చప్పున దుప్పటి తీసి "ఏయ్ కామ పిశాచుల్లారా, పడుకోండి..." అనేది లైటార్పి సమంత.

రైలు కుదుపుతో ఆగింది. మళ్ళీ జ్ఞాపకాలు చెదిరాయి.

"ఎందుకన్నట్టు" చూసింది.

"మళ్ళీ లెవల్ క్రాసింగ్‌కి పెట్టినట్టు ఉన్నారు" ఎవరో అంటున్నారు.

"ఎక్స్‌ప్రెస్‌లకన్నా, గూడ్స్‌లకే రైల్వేలో ప్రయారిటీ బాగుంది" ఎవరో అంటున్నారు.

టీ కుర్రాడు గుర్తొచ్చాడు సమంతకి. 'వాడు ఈ ట్రైన్‌లో రాడేమో' అనుకుంది.

"ఛాయ్...ఛాయ్" అంటూ వచ్చాడు ముప్ఫై ఏళ్ళ వ్యక్తి.

అతడికి ఐదు రూపాయల బిళ్ళ ఇచ్చి టీ తీసుకుంది. అవి టీలా లేవు. మరగబెట్టిన మంచి నీళ్ళలా ఉన్నాయి. తాగ బుద్ధి కాలేదు. కాస్త సిప్ చేసి కిటికీలోంచి పారబోసింది.

వాడు చూసీ చూడనట్టు తన పాటికి తాను టీ అమ్ముకుంటున్నాడు. అక్కడి నుంచి కాస్త దాటిపోతూ 'ఇంట్లోలాగా ఎలా ఉంటుంది' అంటున్నాడు సమంత ఎదురుగా ఉన్న నడి వయస్సు వ్యక్తితో.

సమంతకి కోపం వచ్చింది.

"తీసుకునేది డబ్బులు కాదా? చిల్లపెంకులా?" అంది కాస్త పెద్దదిగానే.

చప్పున శ్రీకర్ గుర్తొచ్చాడామెకు. ఒకసారి మియాపూర్ వస్తూ, టోలిచౌకి ముందున్న ఒక చిన్న దాబా దగ్గర ఆపి 'ఫ్రెష్‌గా రెండు ఛాయ్' తెమ్మన్నాడు. వాడు వెంటనే తెచ్చాడు. అవి

మానవత్వానికి మరో చిరునామా
ప్రేమానురాగాలకు పుట్టినిల్లు
మొండితనానికి పెట్టింది పేరు
గుండె ధైర్యానికి గుడి గోపురం
రాక్షసత్వానికి రణరంగ వైభవం

నవరసభరితం నవనవోన్మేషం
మధుబాబు సీరియల్
వెట్టి
(ది వారియర్)
త్వరలో...

చాలా సేపటి క్రితం మరగ బెట్టినట్టు ఉన్నాయి. తాగితే వాంతి వచ్చినట్టయింది. దాబా వాడితో చాలా గొడవపడ్డాడు శ్రీకర్.

"ఫ్రెష్‌గా టీ ఇవ్వమన్నాను. అవకాశం ఉంటే ఇవ్వండి. లేకపోతే లేదని చెప్పండి. ఎప్పుడో మరగబెట్టినవి ఇస్తే ఎలా?" కేకలేశాడు. దాబా వాడు కాస్త సిగ్గుపడి,

"ఇప్పుడే పెట్టిస్తా సార్" అని వంట గదిలోకి వెళ్ళి కేకవేశాడు. సమంత అభినందనగా చూసింది. "అబ్బో మీలో అపరిచితుడు ఉన్నాడు" అంది.

"ప్రతి ఒక్కరిలో ఉంటాడు. కానీ మనమే బుజ్జగిస్తూ ఉంటాం. రాజీ పడతాం. మనక్కావలసిన దాన్ని దక్కించుకునేంత ఓపిక ఉండదు. రాజీ పడిపోతుంటాం." అన్నాడు. టాపిక్ ఎక్కడికో వెళ్తుందని డైవర్ట్ చేసింది.

దాబా వాడికి అంతకు ముందు ఇచ్చిన టీకి కూడా డబ్బులు పే చేసి బయటపడ్డారు.

"ఇంతకు ముందు ఇచ్చిన టీకి కూడా ఇచ్చావా?" అడిగింది.

"పాపం వాడిది చిన్న హోటల్. ఏదో కక్కుర్తి పడ్డాడు..." సముదాయించుకున్నాడు శ్రీకర్.

'జంటిల్మన్' అనుకుంటూ శ్రీకర్ కళ్ళల్లోకి చూసింది.

లెవెల్ క్రాసింగ్ కోసం ఆపిన ట్రైన్ పెద్ద కుదుపుతో మళ్ళీ బయలుదేరింది.

'ఇప్పుడు ఈ ట్రైన్‌లో శ్రీకర్ ఉంటే వీడి భరతం పట్టేవాడేమో' అనుకుంది వెళ్తున్న టీ వాణ్ణి చూస్తూ.

"రైల్వే క్యాంటిన్‌లో ఇచ్చే టీని యాజ్ ఇటీజ్‌గా వీళ్ళు ఇవ్వరు. మధ్యలో వేడి నీళ్ళు కలుపుతారు. అందుకే టేస్ట్ తేడా వస్తుంది..." తనకి ఎదురుగా ఉన్న వ్యక్తి ఎవరో తనలోని సందేహాలకి వివరణ ఇస్తున్నాడు.

"ఇండియన్ రైల్వేస్ బోగస్; బోగస్ వాటర్, బోగస్ ఫుడ్" మరెవరో కామెంట్ చేస్తున్నారు. ఆలోచనల్లో ఉండగానే సమంత నిద్రలోకి జారుకుంది.

రైలు సికింద్రాబాద్ స్టేషన్‌లో ఆగేసరికి శ్రీకర్ వచ్చాడు.

సమంత ముఖంలో చిరునవ్వు విరిసింది.

"నే వచ్చేసే దాన్ని కదా! ఇంత ఉదయాన్నే ఈ చలిలో మీరెందుకు?" అంది కాస్త నొచ్చుకున్నట్టుగా.

"చలిదేముంది...స్వెట్టర్ వేసుకున్నా కదా?" అంటూ సమంత చేతిలో నుంచి బ్యాగ్ తీసుకున్నాడు.

"పర్వాలేదులెండి. బరువేం లేదు" అంది.

"అందుకే ఇవ్వండి" అన్నాడు నవ్వుతూ.

హమాలీ ఎదురొచ్చి "సార్" అన్నాడు.

ఆ బ్యాగ్ వాడికిచ్చి "పద" అన్నాడు.

"బరువేం లేదు కదా" అంది. కూలీ వాడికి డబ్బులు వృథా కదా అన్న ఉద్దేశంతో.

"వాడు బ్రతకాలి కదా? ఎవరి లగేజి వాడు తీసుకెళితే వీడు ప్లాట్‌ఫామ్‌పై ఉండి ఏం చేస్తాడు?" అన్నాడు నవ్వుతూ.

రైల్లో టీ వాడి సంగతి చెప్పాలనుకుంది. ఇది సమయం కాదులే అని మౌనం వహించింది.

"అమ్మ బావుందా?" అడిగాడు శ్రీకర్.

"బావుంది. తన హెల్త్ ప్రాబ్లమ్ కోసం పిలవలేదు. వేరే విషయం కోసం పిలిచారు" అంది.

"అదేమిటని?" అడగాలనిపించింది శ్రీకర్‌కి. చెప్పేదే అయితే తనే చెప్పేది కదా అని ఊరుకున్నాడు.



కారు డిక్కీలో హమాలీ సమంత బ్యాగ్ పెట్టాడు. సమంత ముందు సీట్లో కూర్చుంది. కారు తనే స్వయంగా డ్రైవ్ చేస్తుంటే హైదరాబాద్ రోడ్లపై అతడి స్విఫ్ట్ డిజైర్ పరుగులు తీసింది.

"మీరు బాగా డ్రైవ్ చేస్తారు" అంది.

"అవును. రెసిషన్‌లో ఒకవేళ జాబ్ పోతే హైదరాబాద్‌లో డ్రైవర్‌గా కూడా బ్రతకొచ్చు" అన్నాడు నవ్వుతూ.

"మీ మీద మీరు బాగానే జోకులేసుకుంటారు" అంది.

"మీ మీద వేస్తే తంతారు కదా" అన్నాడు చొరవగా.

నవ్వుతూ శ్రీకర్ వైపు చూసింది.

"రేపు వీకెండ్ కదా మనం కలవొచ్చా" అడిగాడు శ్రీకర్.

"వారంరోజులు సెలవు కదా? చాలా పనులు పెండింగ్‌లో పడి ఉంటాయ్. ప్రయాణంలో కొంత అలసిపోయాను. ప్రయత్నిస్తాను" అంది.

"నో ప్రాబ్లమ్! టేక్ యువర్ ఓన్ టైమ్. టేక్ రెస్ట్" అన్నాడు మర్యాద కోసం.

కృతజ్ఞతా పూర్వకంగా చూసి "థాంక్స్" అంది. అలా అన్నదే కానీ అతడితో కూర్చుని చాలా కబుర్లు చెప్పాలని ఉందామెకు. ముఖ్యంగా తన పిన్ని, పెద్దమ్మల గురించి చెప్పాలనిపించింది. 'చెప్పవచ్చా లేదా?' అని నిమిషం ఆగింది. "ఇంకా అంత దగ్గర కాలేదులే" తనని తాను సంభాళించుకుంది.

వసంత అపార్ట్‌మెంటు దగ్గరకి వచ్చేసరికి కిందకు వచ్చి సమీర ఎదురు చూస్తోంది. విష్ చేశాడు శ్రీకర్.

ప్రతిగా చిరునవ్వుతో విష్ చేసింది సమీర. బై చెప్పి వెళ్తుంటే "పైకి వచ్చి కాఫీ తాగి వెళ్ళండి" అభ్యర్థించింది. సమంత కూడా కళ్ళతో అభ్యర్థించినప్పటికీ "నో థాంక్స్....మరోసారి వస్తాను" చెప్పాడు శ్రీకర్.

●●●

"వాట్ సమంతా జీ, మీ అమ్మగారికి ఎలా ఉంది?" స్వచ్ఛమైన హిందీలో అడిగాడు కర్కరే.

ఒక నిమిషం అదిరిపడింది సమంత. "మీకెవరు చెప్పారన్నట్టు" చూసింది.

"మీ కొలీగ్ సమీర చెప్పారు. మీరు రెండ్రోజులే కదా లీవు పెట్టారు. తను మీ లీవ్ ఎక్స్‌టెన్షన్ చేసేటప్పుడు విషయం చెప్పింది. తర్వాత శ్రీకర్‌గారు కూడా ఫోన్ చేసి లీవ్ రిక్వెస్ట్ చేశారు" చెప్పాడు కర్కరే.

కర్కరే పంజాబీ. ఆంధ్రప్రదేశ్‌లో సెటిల్ అయ్యాడు. ఫార్టీప్లస్ క్రాసవుతున్నా ముప్పై లాగే ఉంటాడు. కనీసం అలా ఉన్నానన్న ఫీలింగ్‌లో బ్రతుకుతూ ఉంటాడు. అక్కలకీ, చెల్లెళ్ళకీ పెళ్ళిళ్ళు చేసేలోపు అతడికి అరగుండు మిగిలింది. దాన్ని కవర్ చేసేందుకు తంటాలుపడుతుంటాడు. అందర్నీ కేకలేస్తాడు గానీ సమంత విషయంలో కాస్త కూల్‌గానే ఉంటాడు. కానీ ఆ రోజు మాత్రం కాస్త కటువుగానే చెప్పాడు. "కమింగ్ టెన్ డేస్‌లో మీరు లీవు లేకుండా చూసుకోండి" చెప్పాడు.

ఒక నిమిషం కోపం వచ్చింది సమంతకు. తనకు ఆజ్ఞలన్నా, సలహాలన్నా గిట్టవు. ఏదో అనబోయి నోరు తెరిచింది. కానీ అంతలో సమీర రావడంతో పెదవి విప్పలేదు. "సర్ సమంత వర్క్ కొంత నేను పూర్తి చేశాను. దాని తాలూకు సీడీ ఇది..." చెప్పింది. కర్కరే కాస్త ప్రసన్నమయ్యాడు.

"గుడ్ ఫ్రెండ్‌షిప్" అన్నాడు అభినందిస్తూ.

"థాంక్స్ సమీరా.." చెప్పింది సమంత.

"మార్నింగ్ చెబుదామనుకున్నాను సర్. ఏదో పనిలో పడి మర్చిపోయాను. సమూ, డేటా ఒకసారి చెక్ చేసుకో..." చెప్పి తన క్యాబిన్ వైపు నడిచింది సమీర. "థాంక్స్" చెప్పింది సమంత.

తన క్యాబిన్ వైపు మళ్ళిన కర్కరే మళ్ళీ వెనక్కి వచ్చి, "సమంతా మీ అమ్మగారికెలా ఉందో చెప్పలేదు" అడిగాడు.

(ఇంకా ఉంది)

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో డయాబెటిస్ సమస్యకు సరైన పరిష్కారం

డా. శ్రీకాంత్ మోర్లావర్
CMD
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్

నేడు ప్రతి ఇంట్లో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తులుగా ఉన్నారనడంలో అతిశయోక్తి లేదు. ఒక అధ్యయనం మేరకు '2015' లో ప్రపంచ వ్యాప్తంగా '382' మిలియన్ల ప్రజలు మధుమేహంతో బాధపడుతున్నారని తేలింది. మారుతున్న ఆహారపు అలవాట్లు, అధిక ఒత్తిడి, జీవనశైలిలో మార్పులు ఇందుకు కారణం అవుతున్నాయి. మధుమేహం లేదా డయాబెటిస్ రక్తంలోని చక్కెర స్థాయిలు అధికం అవడం వలన వస్తుంది. ఇది జీవక్రియకు సంబంధించిన వ్యాధి. మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవం 'ప్యాంక్రియాస్'. ఇది శరీరానికి సరిపడా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయకపోవడం వలన గాని, లేదా ఇన్సులిన్‌ను శరీర కణాలు సహజంగా గ్రహించే ప్రక్రియ దెబ్బ తినడం వలన గాని మధుమేహం సంభవిస్తుంది.

డయాబెటిస్-రకాలు:- **Type-1 (ఇన్సులిన్ డిపెండెంట్ డయాబెటిస్):** మధుమేహ వ్యాధిగ్రస్థులలో 10 శాతం ఈ రకానికి చెందిన వారు. ముఖ్యంగా పిల్లలు లేదా చిన్న వయస్సు అనగా 20 సం॥ లోపు టీనేజర్స్ ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉంది. దీనినే 'జువెనైల్ డయాబెటిస్' అని కూడా అంటారు. ఇది శరీరంలో క్లోమ గ్రంధి (ప్యాంక్రియాస్) నుండి వచ్చే ఇన్సులిన్ ఉత్పత్తి పూర్తిగా ఆగిపోవడం వలన సంభవిస్తుంది. **Type-2 (నాన్-ఇన్సులిన్ డిపెండెంట్ డయాబెటిస్):** మధుమేహ వ్యాధిగ్రస్థులలో 90 శాతం వరకూ ఈ రకానికి చెందిన వారే ఉంటారు. ఇది ఎక్కువగా 30 సం॥లు దాటిన వారిలో వస్తుంది. దీనికి 2 కారణాలు. (1) అవసరమైన మోతాదులో ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవడం. (2) శరీరంలోని కణజాలం ఇన్సులిన్‌ను వినియోగించలేకపోవడం.

కారణాలు: శారీరక శ్రమ తక్కువగా ఉండి, మానసిక ఒత్తిడి అధికంగా ఉండటం, శరీరంలో తక్కువ మోతాదులో ఇన్సులిన్ ఉత్పత్తి అవడం, ఉత్పత్తి కాబడిన 'ఇన్సులిన్'ను శరీర కణజాలం సంపూర్ణంగా ఉపయోగించటంలో విఫలం కావటం. దీనినే 'ఇన్సులిన్ రెసిస్టెన్సీ' అని అంటారు. వంశపారంపర్య కారణాల వలన, BMI 30 కంటే ఎక్కువగా ఉన్నవారికి డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంటుంది. ఆటో ఇమ్యూన్ డిసీస్ వలన Type-1 డయాబెటిస్ వస్తుంది. క్లోమగ్రంథికి సిస్టిక్ ఫైబ్రోసిస్ ఏర్పడటం, క్రానిక్ ప్యాంక్రియాటైటిస్, పార్షియల్ ప్యాంక్రియాటెక్టమి మొదలైన కారణాల వలన కూడా డయాబెటిస్ సంభవిస్తుంది. కొందరిలో ఎలాంటి కారణం లేకుండా కూడా డయాబెటిస్ వస్తుంది. దీనినే ఇడియోపతిక్ అని అంటారు.

లక్షణాలు: అధిక దాహం, అధిక ఆకలి, అధిక మూత్ర విసర్జన, బరువు తగ్గడం, త్వరగా నీరసం రావడం, పిక్కల్లో నొప్పి, ఒళ్ళు నొప్పులు, గాయాలు నయం కాకపోవడం, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధులు, సెక్స్ కోరికలు తగ్గిపోవడం, కాళ్ళు, చేతులలో తిమ్మిర్లు రావడం మొదలైన లక్షణాలు గమనించవచ్చు.

నిర్ధారణ పరీక్షలు: FBS (ఫాస్టింగ్ బ్లడ్ షుగర్), PPBS (పోస్ట్ ప్రాండియల్ బ్లడ్ షుగర్), GTT (గ్లూకోజ్ టాలరెన్స్ టెస్ట్), RBS (ర్యాండమ్ బ్లడ్ షుగర్) మరియు వీటితో పాటే బ్లడ్ యూరియా, సీరం క్రియేటినైన్, బ్లడ్ కొలెస్ట్రాల్ మొదలగు పరీక్షలు చేయించటం వలన డయాబెటిస్ సమస్యకు ఖచ్చితమైన చికిత్స అందించేందుకు వీలవుతుంది.

దుష్ఫలితాలు: డయాబెటిస్ వలన అనేక దుష్ఫలితాలు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. అందులో ముఖ్యమైనవి డయాబెటిక్ ఫుట్, డయాబెటిక్ నెఫ్రోపతి, డయాబెటిక్ న్యూరోపతి, డయాబెటిక్ రెటినోపతి, అధిక రక్తపోటు, శరీరంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పెరగటం, ఛాతి నొప్పి, గుండె పోటు, పక్షవాతం, క్యాటరాక్ట్, గ్యాస్ట్రిక్ సమస్యలు.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స: డయాబెటిస్ సమస్య పరిష్కారానికి జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ వైద్యప్రక్రియలో సమర్థవంతమైన చికిత్స లభిస్తుంది. 'హోమియోకేర్'లో మాత్రమే లభించే ఈ విధానంలో వ్యక్తిని విసిగించే డయాబెటిస్ సమస్య నివారణతో పాటు సదరు వ్యక్తికి సంపూర్ణ చికిత్సను అందించటం ద్వారా డయాబెటిక్ కాంప్లికేషన్లను పూర్తిగా నివారించవచ్చు. డయాబెటిస్‌ను గుర్తించిన వెంటనే హోమియో చికిత్స ప్రారంభిస్తే సంపూర్ణంగా నయం చేసే అవకాశం ఉంది. ఇంతే కాకుండా చిన్న వయస్సులో అధిక ఒత్తిడి వలన సంభవించే 'స్ట్రెస్ డయాబెటిస్'ను కూడా సంపూర్ణంగా నయం చేయవచ్చు.

నా పేరు రామచంద్రన్ (Patient ID. CITBD72). నేను గతంలో 27 సం॥ పాటు డయాబెటిస్‌తో విపరీతమైన బాధలు అనుభవించాను. నా డయాబెటిస్ నివారణకు ఏళ్ళ తరబడి మందులు వాడినా ఆశించిన మేరకు రక్తంలోని చక్కెర స్థాయిలు నియంత్రణకు రాలేదు. అరికాళ్ళ మంటలు, ఎక్కువ సార్లు మూత్ర విసర్జనకు వెళ్ళాల్సి రావడం, విపరీతంగా దాహం వేయటం వంటి సమస్యలు కూడా తీవ్రంగా నన్ను వేధించేవి. మలబద్ధకం కారణంగా ప్రతిరోజూ మందులు వాడితే గాని, మల విసర్జన కాని పరిస్థితి. ఒకసారి అదృష్టవశాత్తు TV ప్రకటన చూసి 'హోమియోకేర్'ను సంప్రదించాను. అక్కడి డాక్టర్లు నా సమస్యను పరిశీలించి నాకు చికిత్స ప్రారంభించారు. మొదట కొన్ని నెలలు హోమియో మందులతో పాటు అల్లోపతి మందులు కూడా వాడాను. అరికాళ్ళలో మంటలు, ఎక్కువసార్లు మూత్ర విసర్జనకు వెళ్ళడం, మలబద్ధకం వంటి లక్షణాలు క్రమంగా తగ్గిపోయాయి. డాక్టర్ల సూచనతో 1 1/2 సం॥లు కాన్‌స్టిట్యూషనల్ మందులు శ్రద్ధగా కొనసాగించటం వలన డయాబెటిస్ నియంత్రణలో ఉండటమే కాకుండా ఇతర డయాబెటిక్ కాంప్లికేషన్స్ మళ్ళీ నాకు ఎదురు కాలేదు. ప్రస్తుతం నేను ఎంతో సంతోషంగా ఉంటున్నాను. థ్యాంక్స్ టు హోమియోకేర్ ఇంటర్‌నేషనల్.

ఉచిత కన్సల్టేషన్ **955 000 1188 / 99**

www.homeocare.in

నాన్నకు ప్రేమతో...

ఆధునిక సమాజంలో నాన్న డ్యూటీ మారిపోయింది. చిన్న కుటుంబంలో అమ్మ కూడా సంపాదనా బాధ్యత తీసుకోవడంతో నాన్న కూడా అమ్మ బాధ్యతలు చేపట్టాడు. ఒకప్పుడు తల్లిచాటు పిల్లలు ఇప్పుడు నాన్నకే ఎక్కువ మాలిమి అవుతున్నారు. నాన్న దగ్గరే ఎక్కువ గారాలు పోతున్నారు. నాన్నే వారికి సర్వస్వంగా మారుతున్నాడు. ఎదుగుతున్న మన సమాజంలో సరికొత్త అనుభవాలివి. బాహ్య ప్రపంచంలో అమ్మల టాలెంట్‌ను గుర్తించే స్వర్గతుల్యమైన మార్పు ఇది. అమ్మలా మారుతున్న నాన్నను ప్రేమాభిమానాల జడిలో తడిపి ముద్దచేసే మార్పు.

బిడ్డలను ప్రయోజకులను చేయడంలో తల్లికి ఎంత బాధ్యత ఉందో తండ్రికీ అంతే ఉంది. అందుకే చరిత్ర పుటల్లో నాన్నలకు గుర్తుగా, వారిని గౌరవించే విధంగా ఒక ప్రత్యేక రోజు కేటాయించారు.

నాన్నంటే... అడుగడుగునా రక్షణగా నిలిచి..అక్షరాలు పలికించి, కంటికి రెప్పలా కాపాడే దేవుడు. అలాంటి నాన్న సమాజంలో మార్పులకు అనుగుణంగా ఎంతో మారిపోయాడు. నిన్నమొన్నటి వరకూ నాన్న ఒక గంభీరం. ఒకప్పుడు తల్లిచాటు బిడ్డలు నిన్నటి దాకా నాన్న ముందు నిలబడేందుకే భయపడేవారు.

కానీ ఇప్పుడు నాన్నంటే నిలువెత్తు ఆదర్శం. అమ్మ నిలువెత్తు ప్రేమ అయితే నాన్న నిండైన బాధ్యత. పిల్లలకి మంచి నేస్తం. డాడీ అంటే ఇప్పుడు పిల్లల కూచి. .డాడీ అంటే పిల్లలకు అన్నీ.

జూన్ 19న
'ఇంటర్నేషనల్ ఫాదర్స్ డే'
సందర్భంగా

మరింతగా మారిన నాన్న

అప్పట్లో సంపాదనే ధ్యేయంగా కుటుంబానికి ఏలోటూ రాకుండా చూడటమే ముఖ్యమైన కార్యంగా జీవనం సాగించడం తప్ప పిల్లల ఆలనాపాలనా చూడటం లాంటి నిత్యకృత్యాలకు నాన్న ఆమడ దూరంలో ఉండేవాడు. కుటుంబంలో పిల్లలకు తండ్రికి ఎంతో దూరం ఉండేది. వాళ్ళకు అన్నీ అమ్మే. లేచిన దగ్గర నుంచి పడుకునే వరకు పిల్లలకు కావల్సినవన్నీ చూసేది తల్లే. పిల్లల్ని అదుపాజ్ఞల్లో ఉంచేందుకు 'నాన్నతో చెబుతా' అనే పదమే తల్లికి పెద్ద ఆయుధం. ఆ పదంతో పిల్లల్ని కంట్రోల్‌లో ఉంచి పెంచి పెద్ద చేసేది.

కానీ ఇప్పుడు జీవన వేగం పెరిగింది. అన్ని రంగాల్లో కాలంతో పోటీ పడి నెగ్గుకురావాల్సిన పరిస్థితి పిల్లలకు ఏర్పడింది. ఆమేరకు పిల్లలను సిద్ధం చేయాల్సిన బాధ్యత తల్లితండ్రులపై పడింది. దాంతో నాన్న కాస్త మరింతగా మారాల్సి వచ్చింది. పిల్లల స్నానాలు, ముస్తాబుల దగ్గర నుంచి స్కూలు సంగతులూ.... అన్నింటినీ తనే చూస్తున్నాడు. సగటు తండ్రికి ఇప్పుడు సంపాదనే కాదు పిల్లల ఆలనా పాలనా కూడా ముఖ్యమే. మరి నాన్న ఇలా మారి పోవడానికి గల కారణం అడిగితే దొరికే సమాధానం దంపతులు ఇద్దరూ ఉద్యోగాలు చేయడమే. భర్తే సంపాదించాలి, భార్యే ఇల్లు చూసుకోవాలి అనే రోజులు కాదివి. ఇద్దరూ సంపాదిస్తేగానీ రోజు గడవని పరిస్థితి వచ్చింది. ఉరుకులు పరుగుల జీవితాల్లో పని పంచుకోక తప్పదు. అందుకే నాన్న మరింత మారాల్సి వచ్చింది.

నాన్నే ఓ మంచి స్నేహితుడు

ఉమ్మడి కుటుంబవ్యవస్థ నడిచే రోజుల్లో తండ్రి అంటే అత్యంత భయభక్తులుండేవి. ఏది

కావాలన్నా ముందు తల్లినే అడగాలి. తల్లి నాన్నకు సిఫార్సు చేయాలి. ఇప్పుడు ఉమ్మడి కుటుంబాలు చెదిరిపోయాక తండ్రి పిల్లలకు స్నేహితుడై పోయాడు. పిల్లలకు మార్గదర్శిగా ఉంటూ స్నేహితుడిలా నడిపిస్తున్నాడు. 'ఎంత సీరియస్ విషయమైనా సరే నాన్నకే చెపుతాం' అనే పరిస్థితి వచ్చింది. ఈ తరం పిల్లలకు నాన్నంటే తమ వెన్నంటే నీడలాంటి వాడన్న భావనే.

అమ్మాయిలకు తండ్రే హీరో

సైకాలజీ ప్రకారం ఆడపిల్లలు తన తల్లినే పోటీగా భావిస్తూ తండ్రి నుంచి ఎక్కువ స్థాయిలో ప్రేమానురాగాలు పొందడానికి, తండ్రికి మరింత చేరువ కావడానికి ప్రయత్నిస్తుంటారట. దీన్ని ఎలక్ట్రా కాంప్లెక్స్ అంటారు. అదే మగపిల్లలు తండ్రిని తమకు పోటీగా భావిస్తూ తల్లి నుంచి ప్రేమానురాగాలను అధికస్థాయిలో కోరుకుంటారు. దీన్ని ఎడిపస్ కాంప్లెక్స్ అంటారు. అందుకే అంటారు అమ్మాయి నాన్న కూచి అనీ, అబ్బాయి తల్లి కూచీ అని. విజ్ఞాన శాస్త్రం ప్రకారం పుట్టిన పాపాయి కళ్లు తెరిచినప్పటి నుంచి తల్లితో మమేకమై పోతూనే తండ్రికోసం వెతుకుతారట. ఎలక్ట్రా కాంప్లెక్స్ ప్రకారం చూస్తే నాన్నే కూతురికి తొలి హీరో. తాను వేసే ప్రతి అడుగులో నాన్న ఇచ్చే ధైర్యం ఆమెను ధీరవనితగా మారుస్తుంది. నాన్న తన వెనుక ఉన్నాడనే ధైర్యంతోనే ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటుంది. అందుకే ప్రతి ఆడపిల్లా తండ్రిలాంటి భర్త రావాలని కోరుకుంటుంది. బాల్యం నుండీ మంచి చెడలను బేరీజు వేసి నడిపించే తండ్రి కంటే బెస్ట్ ఫ్రెండ్ ఇంకెవరుంటారు? అందుకే ప్రపంచంలో కూతుళ్లు తండ్రినే ఎక్కువ ఆరాధిస్తారు.

పెంచుతున్న అవగాహన

అమెరికాలోని నేషనల్ సెంటర్ ఫర్ ఫాదరింగ్ సంస్థ తండ్రీ బిడ్డల మధ్య అనుబంధంపై పలు పరిశోధనలు, సర్వేలు నిర్వహించింది. తండ్రులు తమతో ఎంతగా మమేకం అయితే అంతగా పిల్లలు ఆనందిస్తున్నారనేది ఈ సర్వేలో వెల్లడైన విషయం. తండ్రుల ప్రేమాభిమానాలను పిల్లలు ఎక్కువ ఆస్వాదిస్తున్నారట. అంతేకాదు 'ఫాదర్స్ డాట్ కామ్' అనే వెబ్‌సైట్‌ను కూడా ఈ సంస్థ రూపొందించింది. ఈ వెబ్‌సైట్ ద్వారా పిల్లల్ని పెంచడానికి, పిల్లలు తండ్రులను అర్థం చేసుకోవడానికి సంబంధించిన విషయాలను పొందుపరుస్తుంది. అంతేకాక పిల్లలు, తండ్రుల నడుమ అవగాహన పెంపొందించడం కోసం అమెరికాలో తరచు వివిధ అంశాలపై సెమినార్లు నిర్వహిస్తోంది. అలాగే పిల్లలకు తండ్రుల పట్ల అవగాహన పెంచేందుకు డాడ్స్ ఆఫ్ గ్రేట్ స్టూడెంట్స్ అనే పేరుతో అమెరికాలో 36 రాష్ట్రాల్లోని వివిధ పాఠశాలల్లో నేషనల్ సెంటర్ కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అలాగే పుస్తకాల ద్వారా కూడా తండ్రీ బిడ్డల మధ్య అనుబంధాల గురించి వివిధ రకాలుగా ప్రచారం నిర్వహిస్తోంది. ఇతర దేశాలతో పోలిస్తే మనదేశంలో మాత్రం ఇలాంటి ప్రయత్నాలు జరగడంలేదనేది వాస్తవం.

- సంతోషి దహగాం

ఫాదర్స్‌డే నేపథ్యం ఇదీ..!

తండ్రి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడానికి ఏర్పడిన ఫాదర్స్‌డే వెనుక ఆసక్తికరమైన కథ ఉంది. పిల్లల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లితో పాటు తండ్రికి కూడా ప్రధాన పాత్ర ఉందని అయినప్పటికీ తల్లికి లభించిన గుర్తింపు తండ్రికి లభించడంలేదనే ఉద్దేశంతో తండ్రి పాత్రకు గుర్తింపునివ్వడం కోసం ఓ కూతురు పడిన తపన నుంచి పుట్టిందే ఈ ఫాదర్స్ డే. తల్లులకోసం ఒకరోజు కేటాయించినప్పుడు తండ్రుల కోసం కూడా ఒకరోజు ఎందుకు కేటాయించకూదని పోరాటం చేసిందామె. ఈ ఫలితంగా 1910 జూన్ 19న ప్రపంచంలో తొలిసారి అమెరికాలో ఫాదర్స్ డే నిర్వహించారు. నిజానికి జూన్ 5న ఈ వేడుకలు నిర్వహించాలనుకున్నారుగానీ, జూన్ మూడో ఆదివారాన్ని ఫాదర్స్ డేగా నిశ్చయించారు. 1916 లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ ఫాదర్స్ డేకి అధికారిక ముద్ర వేశారు. అప్పటి నుంచి యేటా జూన్ మూడో ఆదివారం నాడు ఫాదర్స్‌డే సెలబ్రేట్ చేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ (1972) ఫాదర్స్‌డేను జాతీయ పండుగగా ప్రకటించాడు. తర్వాత అది ప్రపంచ వ్యాప్తమైంది.

ఇబ్బంది పడుతున్న నాన్న!

మారిన జీవన శైలి నాన్నని అమ్మ పాత్రలోకి తెచ్చింది. అమ్మా, నాన్న పాత్రల సమన్వయంలో నాన్న కొంచెం ఇబ్బంది పడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకు కారణం అమ్మలే అని కూడా ఘోషిస్తున్నాయి. తను లేని సమయంలో పిల్లల ఆలనా పాలనకు సంబంధించిన పనులన్నీ తను కోరుకున్నట్టు, తన ముద్రతో, తన శైలిలోనే చేయాలని అమ్మలు కోరుకుంటున్నారట! తమదైన శైలిలో తండ్రులు చేసే పనుల్లో తల్లులకు సంపూర్ణత్వం కనిపించడం లేదట. వారికి నచ్చడం లేదట. ఈ క్రమంలో అమ్మలను ఒప్పించలేక నాన్నలు ఒత్తిడికి గురవుతున్నారట. అందుకే అమ్మలకు ఓ సూచన కూడా చేస్తున్నారు. తండ్రులకు అప్పజెప్పిన పిల్లల బాధ్యతల్ని తమదైన శైలిలోనే వారిని చెయ్యనివ్వాలని, అప్పుడే వారు ఆందోళనకు గురికాకుండా ఎంజాయ్ చేస్తూ పనులు చేస్తారని వారు వెల్లడించారు.

చలువల పందిరి నాన్న...

(అంతర్జాతీయ ఫాదర్స్ డే సందర్భంగా)

నువ్వేదడిగినా లేదనకుండా
క్షణాల్లో సమకూర్చే బోళాశంకరుడు నాన్న
విషం తాను దాచుకుని అమృతం నీకు పంచే శివుడు నాన్న
తన భుజాన్ని గజంలా చేసి నిన్ను ఊరేగించే వేడుక నాన్న
అందరికన్నా గొప్పవాడిగా నిను చూడాలని
తపించే చల్లని మనసు నాన్న
తన సంకల్పంతో నీ రాతను మార్చే అపర విధాత నాన్న
నీ బతుకు పోరాటంలో ఆయుధం నాన్న
నీ జీవన శిఖరారోహణంలో సాధనం నాన్న
నీ ఎదుగుదల కోసం ఎదురీదేవాడు నాన్న
నీ పెరుగుదల కోసం అరిగిపోయేవాడు నాన్న
నువ్వేదైనా చేస్తే దండించే బెత్తం నాన్న
నీకేదైనా అయితే రోదించే మెత్తని చిత్తం నాన్న
నీకు లోకం పోకడ తెలిపే పరమార్థం నాన్న
నీవే లోకంగా బతికే నిస్వార్థం నాన్న
తన శ్రమజలంతో నీకు అన్నీ అమర్చే అమరపుష్పం నాన్న
నీకు చలువ పందిరయ్యే చెమట చుక్క నాన్న

-చిరమన వెంకట రమణయ్య
సెల్:94413 80336

సురభి

పెంపుడు ఎలుగుబంటి

ఎలుగుబంటి అంటే చాలు అమ్మో అని పరుగెత్తుతారు ఎవరైనా! అడవుల్లో ఉండాల్సిన అలాంటి క్రూరమృగాన్ని, కొడుకులాగా అపురూపంగా చూసుకుంటోందో జంట. ఆ ఇంట్లో అది కూడా ఓ ఫ్యామిలీ మెంబరే.

రష్యా రాజధాని మాస్కోకు చెందిన యూరీ పాంటలీన్‌కో జంట ఓ ఎలుగుబంటిని పెంచుకుంటోంది. దాని పేరు స్టీఫెన్. దానికి మూడునెలల వయసున్నప్పుడు తల్లికి దూరమైంది. తిండిలేక అల్లాడుతున్న ఆ ఎలుగుబంటిని ఈ జంట దత్తత తీసుకుని ఇంటికి తెచ్చుకుంది. దానిపై చెప్పలేనంత ప్రేమ పెంచుకున్నారు వాళ్ళు. అది కూడా వాళ్ళతో ఆటలు ఆడుతుంది. పిక్నిక్‌లకు వెళుతుంది. వాళ్ళతో కలిసి ఒకే డైనింగ్ టేబుల్ మీద భోజనమూ కానిచ్చేస్తుంది. అంతే కాదండోయ్... పిల్లలు గారాలు పోయినట్టుగానే స్టీఫెన్ కూడా గారాలు పోగలదు. నిద్ర వచ్చిందంటే వాళ్ళ ఒళ్ళో పడుకుంటుంది. వాళ్ళతో పాటు టీవీ చూస్తుంది. స్టీఫెన్ అంతలా ఆ కుటుంబంతో మమేకమైంది. స్టీఫెన్‌తో ఆ జంట తీయించుకున్న ఫోటో షూట్ అంతర్జాలంలో వైరల్‌గా మారింది.

పడవల ఊరు

ఆ గ్రామానికి వెళితే రణగొణధ్వనులు ఉండవు. కాలుష్యం మాటే వినపడదు. ఎటు చూసినా ప్రకృతి సోయగాలు మైమరపిస్తాయి. పూల పరిమళాలతో ఆ గ్రామం అంతా సుగంధ భరితం. కాలువలకు ఆనుకుని ఉన్న గట్లపై అందంగా తీర్చిదిద్దినట్లుండే ఇళ్ళు. అక్కడ పడవలే ప్రయాణ సాధనాలు. ఇతర రవాణా కనిపించదు. మరి ఇంత అందమైన గ్రామాన్ని చూడాలని ఎవరికి ఉండదు!

నెదర్లాండ్స్‌లోని ఆ గ్రామం పేరు గెయితూర్న్. 'వెనిస్ ఆఫ్ నెదర్లాండ్స్' గా ప్రసిద్ధి పొందింది. ఆ గ్రామంలో వీధులుంటాయి కానీ, రోడ్లుండవు. వీధుల్లో తిరగాలంటే పడవ ఎక్కాల్సిందే! ఎలాంటి రవాణా సౌకర్యాలు లేకుండా కేవలం కాలువల ద్వారానే అక్కడి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అటు ఇళ్ళ నుంచి ఇటు ఇళ్ళకు చేరుకోడానికి ఆ కాలువలపై 176 వంతెనలు కూడా ఉన్నాయి. దీంతో అక్కడ ఒకచోట నుంచి ఇంకో చోటుకు వెళ్ళాలంటే బోట్లను ఉపయోగించాలి లేదా కాలినడకన వెళ్ళాలి. ఈ గ్రామాన్ని ఎవరైనా సందర్శించాలనుకుంటే వెంట తెచ్చుకున్న కారు ఊరిబయటే వదిలేయాలి. ఆఖరుకి ఆ కాలువల్లో ఉపయోగించే బోట్లు కూడా పర్యావరణ మిత్రులే. వాటినుంచి ఎటువంటి శబ్దమూ రాదు. అందుకే వాటిని విస్పర్ బోట్లని పిలుస్తారు. అక్కడ అతి పెద్దగా వినిపించే అరుపు బాతు కూతే! దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు అక్కడి ప్రశాంతత ఏ స్థాయిలో ఉందో. బాగుంది కదూ పడవల ఊరు!

సెల్‌ఫోన్ గోడ

వినియోగదారులను ఆకర్షించేందుకు ఒక్కొక్కరూ ఒక్కో దారి ఎంచుకుంటారు. జపాన్‌లోని ఓ సెల్‌ఫోన్ దుకాణం యజమాని కూడా తన షాపుకి కస్టమర్లు క్యూ కట్టాలనుకున్నాడో ఏమో కానీ, వినూత్న విధానం అనుసరించాడు. ఏకంగా సెల్‌ఫోన్లతో ఓ గోడ కట్టేశాడు! ఏంటి, సెల్‌ఫోన్లతో గోడ ఎలా కట్టాడా? అని ఆశ్చర్యపోతున్నారా! అయితే చదవండి.

జపాన్ రాజధాని టోక్యోలో ఎలక్ట్రానిక్ స్టోర్స్ నడుపుతున్న మసనావో దాదాపు పదివేల ఫోన్లను గోడకు అతికించేశాడు. పది సంవత్సరాల నాటి సెల్‌ఫోన్లు అన్నీ ఇలా ఓ గోడకు అమర్చి ప్రదర్శనకు ఉంచాడు. అతడి షాపు మీదుగా వెళ్ళేవారి దృష్టి ఆకర్షించేందుకు ఇలా వినూత్న ప్రయోగం చేశాడు. సేల్స్ పెరిగాయో లేదో కానీ సెల్‌ఫోను గోడ మాత్రం ముచ్చటగా ఉంది.

రోబో కెఫె

క్లీనింగ్, సర్వింగ్, వర్కింగ్ అన్నింటికీ రోబోలను వాడేస్తున్నారు. ఇంతకుముందు హోటళ్ళలో సర్వర్లుగా రోబోలను వినియోగించారు. అయితే ఇప్పటి దాకా ఫుడ్ డెలివరీ కోసమే పనిచేసిన రోబోలు ఇప్పుడు సరికొత్తగా కస్టమర్లకు కంపెనీ కూడా ఇస్తున్నాయి. ఎక్కడ అన్న ప్రశ్న వచ్చిందంటే చైనా వెళ్ళాల్సిందే!

చైనాలోని షాంఘై ప్రావిన్స్‌లో ఉన్న 'ఏ రోబోట్ కెఫె' ను పూర్తిగా రోబోట్ సర్వీస్ థీమ్‌తో ప్రారంభించారు. ఇక్కడ అనేక రకాల రోబోలు కస్టమర్లకు సేవలందిస్తాయి. కొన్ని రోబోలు కస్టమర్ల నుంచి ఆర్డర్ తీసుకొని ఫుడ్ డెలివరీ చేస్తాయి. మరికొన్ని ఒంటరిగా వచ్చే కస్టమర్లకు తోడుగా కూర్చొని కంపెనీ ఇస్తాయి. మరికొన్ని డాన్స్, తైక్వాండో, జిమ్నాస్టిక్స్ విద్యలు ప్రదర్శిస్తాయి. ఇంకొన్ని ఆటలు ఆడుతూ డ్రమ్స్ వాయిస్తూ అలరిస్తాయి.

అంతేకాదు రోబోటిక్ సైన్స్‌లో ఆసక్తి ఉన్నవారికి ప్రాథమిక అంశాలను ఈ రోబోలే బోధిస్తాయి. దీంతో చాలామంది పిల్లలు, వారి తల్లిదండ్రులు ఈ హోటల్‌కి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారట. స్థానికులతో పాటు పర్యాటకులు సైతం ఈ హోటల్ గురించి ఆరా తీస్తున్నారు. భలేఉంది కదూ రోబో కెఫె!

-నర్మద వాసిరెడ్డి

జ్ఞానోదయం

-ప్రసాద్ కె.వి.

సాయంత్రం ఆరు దాటింది సూర్యుడు అస్తమిస్తున్నాడు. సంధ్యవెలుగులు ఇంకా వెలుతురు ఇస్తున్నాయి. అప్పుడే చల్లని పిల్లగాలి వీచడం ప్రారంభమయింది.

కాలింగ్‌బెల్ నొక్కింది మీనా. చుట్టూతా చూసింది. ఊరి చివర ఇల్లు అది. విసిరేసినట్టుగా ఇళ్ళు అక్కడక్కడ ఉన్నాయి. తను నిల్చున్నది ఈమధ్య కొత్తగా కట్టిన ఇల్లు.

"ఎవరు కావాలి!" అంటూ ఒక మధ్యవయసు మహిళ తలుపు తీసింది. ఆమె మొహంలో కొట్టొచ్చినట్టు విసుగు, కోపం కనిపిస్తున్నాయి.

"సారీ! డిస్టర్బ్ చేశానా! ఇల్లు ఖాళీగా ఉందేమోనని? మీనా తడబడింది.

"అంటే ఇల్లు ఖాళీగా ఉంటే దోచుకుపోదామనే?!" తలుపు తీసిన మహిళ ఆశ్చర్యంగా చూసింది.

"అయ్యో! నేను అడిగేది అద్దెకు ఇల్లుందాని!" మీనా తనను తాను కంట్రోల్ చేసుకుని అడిగింది.

"నాకేం తెలుస్తుంది. చుట్టుపక్కల విచారించాలి. లేదా ఎవరైనా బ్రోకరును అడిగి కనుక్కోవాలి!" విసురుగా తలుపు వేయబోయింది.

మీనా గబుక్కున ఒక కాలు లోపలికి పెట్టి తలుపు పట్టుకుని లోపలికి ప్రవేశించింది ఆమెను లక్ష్యపెట్టకుండా!

"ఎవరు నువ్వు? లోపలికి జొరబడుతున్నావు?" కఠినంగా అడిగింది.

"ఇల్లు చాలా బాగా కట్టారు. అంతా మీ టేస్టే అనుకుంటాను. అబ్బో! ఫ్లోరింగ్ కూడా గ్రెనైట్ వేశారు" మెచ్చుకోలుగా అంది.

"అవన్నీ బయట నిలబడి మాట్లాడు. ఇలా ఎవరుపడితే వాళ్ళు లోపలికి రావడానికి ఇదేమీ సత్రం కాదు" దురుసుగా చెప్పింది.

"అక్కా దుర్గమ్మా! కాదులే గానీ కాస్త నీళ్ళు ఇవ్వు!" మీనా అడిగింది కుర్చీలో కూర్చుంటూ.

"నా పేరు నీకెలా తెలుసు?" విస్తుపోతూ అడిగింది.

"దాహార్తులకు దాహం తీర్చడం మన సంప్రదాయం. సంప్రదాయాలను బుద్ధిమంతులు గౌరవిస్తారు!" మీనా చెప్పింది.

దుర్గమ్మ ఫ్రిజ్‌లోంచి వాటర్ బాటిలు, గ్లాసు తెచ్చి, నీళ్ళు పోసి అందించింది మీనా చేతికి.

మీనా గటగట నీళ్ళు తాగింది. కాస్త నీళ్ళు మొహం మీద చల్లుకుంది. కాస్త జాకెట్లోకి వంపుకుంది.

"అబ్బ అబ్బ! ఏం ఎండలండి! ఛస్తున్నాం!" నిట్టూరుస్తూ చెప్పింది.

"ఇంతకీ మీరెవరు? నాతో ఏం పని!" దుర్గమ్మ అడిగింది.

"నా పేరు మీనా! ఈ ఊరికి కొత్తగా వచ్చాను. కొత్తగా ఉద్యోగం వచ్చింది ఓ కంపెనీలో. ఉండటానికి ఇల్లు కావాలి!"

"పెళ్ళయిందా?" అడిగింది దుర్గమ్మ.

"ఏం నేను అలా కనిపిస్తున్నానా?" మీనా ప్రశ్న.

"కాని వాళ్ళకు అస్సలు ఎవరూ ఇవ్వరు?" దుర్గమ్మ జవాబు.

"ఏం ఎందుకని?"

"బ్రహ్మచారి శతకోటి మర్కటః అన్నారుగా అందుకని".

"కాని అలా అన్నది పురుషులను ఉద్దేశించి, స్త్రీల గురించి కాదు" మీనా తిప్పికొట్టింది.

"ఈ కాలంలో పురుషులయితేనేం, స్త్రీలయితేనేం! సమాన హక్కులు. అల్లరి చెయ్యడంలో అందరూ ఒక్కటే! కాని ఇల్లు అద్దెకు తీసుకుని ఒక్కదానివే ఉంటావా? భయం వెయ్యదూ?" దుర్గమ్మ.

"భయం దేనికి? అడవిలో లేంగా?"

"జనారణ్యంలో ఆడది ఒంటరిగా బ్రతకడం చాలా కష్టం! అయినా మీ అమ్మ, నాన్న ఉంటే నీకు తోడుగా తెచ్చుకో!"

"అబ్బే! వాళ్ళెవరూ రారు! రాలేరు! నా తర్వాత ఇంకా పిల్లలున్నారు. మా నాన్న సర్వీసులో ఉన్నారు. అమ్మ కూడ టీచరు. బొత్తిగా కుదరదు" మీనా చెప్పింది.

"అప్పుడు తెలివిగల వాళ్ళు హాస్టల్లో ఉంటారు!"

"ఆ! అదీ అయింది! దాదాపు పది హాస్టళ్ళు చూసి ఉంటాను. పరమ చండాలంగా ఉన్నాయి. అందుకే ఇండిపెండెంటుగా ఉందామనుకున్నాను. ఎక్కడన్నా ఖాళీలుంటే చెప్పి పుణ్యం కట్టుకోండి. నడిచి నడిచి అలసిపోయాను" సోఫాలో చేరగిలబడి పోయింది మీనా.

"ఇల్లు అయితే లేదు గాని, చిన్న సింగిల్ రూం దొరుకుతుంది. కాని ఒకటేచిక్కు! ఇంటాయనకు ఆడ పొడ గిట్టదు. మగాళ్ళకయితే నిరభ్యంతరంగా ఇచ్చేస్తాడు" దుర్గమ్మ చెప్పింది.

"ఏం పాపం దేవదాసా! లవ్ ఫెయిల్యూరా?" జాలిగా అడిగింది.

"అబ్బే! అదేం కాదు - ఎందుకో ఆయనకు ఆడవాసన గిట్టదు".

"ఇంతకీ ఎక్కడ ఆ ఇల్లు?"

"ఇక్కడే! మా ఇల్లే - ఆ పక్కగదే! కాని మా ఆయన ఒప్పుకోవాలి! ఇల్లు పెద్దదయింది. ఊడవలేక ఛస్తున్నా! గెస్టులకని ఒక రూము ఎగస్ట్రా కట్టుకున్నాం. కాని అది ఇప్పుడు మాకు బరువు అయిపోయింది. అద్దెకిస్తే నాలుగు డబ్బులొస్తాయని ఈ వారమే అనుకున్నాం. ఇంకా బోర్డు కూడా తగిలించలేదు" చెప్పింది.

"ఏది చూపించండి!" అడిగింది.

ఆమె పక్కకు దారి తీసి చూపించింది. వరండాకు పక్కనే బెడ్‌రూము. లోపలే అటాచ్‌డ్ బాత్‌రూం కూడా ఉంది. ఆ బెడ్‌రూమ్ లోపల నుండి ఇంట్లోకి ఒక ద్వారం ఉంది. వరండాలోకి ఇంకో ద్వారం ఉంది. అంటే ఇంటి వాళ్ళకు ఇబ్బంది లేకుండా అద్దెవాళ్ళు ఉండచ్చు.

"చాలా బాగుంది! అద్దె ఎంత?" అడిగింది.

"అద్దె దేముంది! రెండు వేలడిగినా కళ్ళు మూసుకుని ఇస్తారు. సమస్యల్లా మా ఆయనతోనే! ఆడవాళ్ళ కంటే ఆయన ఒప్పుకోవాలిగా" మళ్ళీ పాట పాడింది దుర్గమ్మ.

"ఆయన లేరా!" కుతూహలంగా అడిగింది.

"ఊహూ! రాత్రి ఎనిమిదికి గాని రారు. ఇవాళ అడుగుతాను. రేపు ఏ సంగతి చెబుతాను" దుర్గమ్మ పొమ్మన్నట్టు సైగ చేసింది నొసటితో.

"రేపు ఆదివారమేగా! నేను రేపుదయం వస్తాను. అప్పుడు మాట్లాడదాం!" అంటూ లేచింది. "ఇది గోండి అడ్వాన్సు రెండు వేల రూపాయలు" అంటూ ఇవ్వబోయింది.

"ఆయన ఒప్పుకోకుండా నేనేం చెయ్యలేను. ఆయన ఓకే అనాలి!" తిరస్కరించింది దుర్గమ్మ.

మట్టసంగా లోపల పెట్టుకుని చిరునవ్వు నవ్వింది మీనా.

"ఒప్పించే బాధ్యత మీదే అక్కా! నేను మీకు ప్రామిస్ చేస్తున్నాను. మీ పనుల్లో కూడా సహాయపడతాను. మీ పిల్లలు ఇంకా ట్యూషన్ నుండి

వచ్చినట్టు లేరు. వాళ్ళకు కూడా సాయం చెయ్యగలను".

మరునాడు పన్నెండు గంటలకు ఆటోలో దిగింది మీనా. ఆమె వెంబడి సూట్‌కేసు, కొన్ని సామాన్లు ఉన్నాయి. తలుపు తట్టింది.

ఈసారి ఒక నడివయస్కుడు బాగా బలిష్టంగా ఉన్న అతను తలుపుతీశాడు. "ఎవరు కావాలి!" కరకుగా అడిగాడు.

"నేను మీనాను, అద్దెకు దిగుతున్నాను" అంటూ లోపలికి వచ్చింది.

"ఏయ్! దుర్గా! నువ్వు అద్దెకిచ్చావా రూము?" అరిచాడు కోపంగా లోపలికి చూస్తూ.

దుర్గమ్మ అట్లకాడతో బయట కొచ్చింది.

"లేదండి. మిమ్మల్ని అడిగి చెబుతానన్నాను. ఇస్తానని చెప్పలేదు!"

"మరి ఈమె ఏంటి సామాన్లతో దిగిపోయింది మనింటికి?!"

"ఫర్లేదు. రెండుసార్లు ఆటో ఎందుకు వాడుకోవాలని ఒకేసారి హాస్టల్ ఖాళీచేసి వచ్చాను. మీరు ఎంత అడిగితే అంత అద్దె ఇవ్వడానికి సిద్ధపడి వచ్చాను. కాని నాకు రూం చాలా అవసరం ప్లీజ్!" సోఫాలో కూర్చుంటూ చెప్పింది మీనా దీనంగా చూస్తూ.

"కాని మేము ఆడవాళ్ళకు ఇవ్వదల్చుకోలేదు" ఖండితంగా చెప్పాడు రామారావు, మొహం నిండా అసహ్యం పులుముకుని.

"రామారావు గారు! కారణం తెలుసుకోవచ్చా!" మీనా ప్రశ్న.

"ఇంతకీ నా పేరు మీకు ఎలా తెల్సింది!" విస్మయంగా అడిగాడు.

"అదేంటి ఇంటి బయట తాటికాయలంత అక్షరాలతో రాయించుకున్నారుగా, నాకు చదువు వచ్చు. మీకున్న అభ్యంతరం చెబితే... "

"ఏమో తెలీదు. నాకిష్టం లేదు" మొహం చిట్లించాడు.

"చూడండి. నేను చాలా డీసెంట్ విమెన్‌ని! సర్దుకు పోవడం నాకు తెల్సినట్టు ఇంకెవరికీ తెలియదు. మా వాళ్ళ పెంపకం ఎంత గొప్పగా ఉంటుందంటే ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కల్గించను. నేనుండేది ఇంట్లో కొన్ని గంటలే! పొద్దున పదికి ఆఫీసుకు వెళితే, రాత్రి ఎనిమిదీ తొమ్మిది అవుతుంది రావడానికి. అస్సలు నేను ఇంట్లో ఉన్నట్లుగా కూడ మీకనిపించదు. అంతేగాదు, మీరు ఎప్పుడు ఖాళీ చెయ్యమంటే అప్పుడు ఖాళీ చేస్తాను. అడ్వాన్సుగా పదివేలు ఉంచండి. మీరు ఇల్లు కట్టి అవసరాల్లో ఉన్నట్లున్నారు. నేను మీకు మూడు వేలు అద్దె ఇస్తాను" అంటూ నోట్లు తీసి టేబుల్ మీద ఉంచింది.

అంత డబ్బు చూసేసరికి, ఏదో అనబోతున్న రామారావును దుర్గమ్మ బెడ్‌రూమ్‌లోకి లాక్కుపోయింది. ఏం చెప్పిందో ఏమోకాని ఓ పది నిమిషాల తర్వాత బయటకు వచ్చారు.

"నా కిష్టం లేదు. కాని ఓ ఆరు నెలలు అద్దెకివ్వడానికి మా ఆవిడ ఇష్టపడుతున్నది. ఈలోగా మీరింకో ఇల్లు వెతుక్కోండి" అంటూ మొహం మాడ్చుకుని చెప్పాడు రామారావు.

అలా మీనా ఆ ఇంట్లో స్థావరం ఏర్పరచుకుంది.

ఒక నెల రోజులు గడిచిపోయాయి.

పిల్లలు మురళి, రవళి బాగా దగ్గరయ్యారు. రాత్రి పది దాకా ఆమె దగ్గరే కూర్చుని హోమ్‌వర్కు చేసుకుని, తమ గదికి పోయి నిద్ర పోతారు.

భయంతో కెవ్వున అరిచి అతన్ని అతుక్కుపోయిందామె. మెత్తటి బాకులు గుచ్చుకుంటున్నాయతన్ని. రంభలాంటి అమ్మాయి లతలా అల్లుకుపోతుంటే నరాలు జివ్వుమన్నాయి. ఇక ఆ తర్వాత అక్కడి పాత మంచం కుయ్యో మొర్రో అంటూ శబ్దాలు చేయడం మొదలెట్టింది.

కాని ఆ రోజు పదకొండయినా వాళ్ళు రాలేదు.

దుర్గమ్మ మాత్రలు వేసుకోవడం వలన ముందే నిద్రపోయింది. పిల్లలను పిల్చుకు పోదామని రామారావు లోపలికి వచ్చాడు.

మీనా మంచం మీద మగత నిద్రలో ఉంది. ఒక పక్కన మురళి, ఇంకో పక్కన రవళి పడుకుని ఉన్నారు. రామారావు మెల్లగా తలుపు తెరిచి లోపలికి వచ్చాడు.

మీనా నైటీలో ఉంది. తెల్లటి పల్చటి నైటీ! ఆమెను అతను ఎప్పుడూ అలా చూడలేదు. నైటీ కూడా స్థానభ్రంశం చెంది ఉంది. ఆమె ఎదసంపదలు ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు ఎగిరెగిరి పడుతున్నాయి. నైటీలోంచి తొడలు తెల్లగా మెరుస్తూ కనిపిస్తున్నాయి.

ఆ దృశ్యం చూసి మతిపోగొట్టుకున్నాడు రామారావు. సైలెంటుగా తలుపేసి వెళ్ళిపోదామని వెనుతిరిగాడు బుద్ధిగా.

మీనాకు నిద్రాభంగమైంది. కళ్ళు తెరిచి చూసింది. ఆ స్త్రీ ద్వేషి రామారావుని ఎలాగైనా తన వైపు తిప్పుకోవాలనుకుంది.

"హలో రామారావు గారు! పిల్లలకోసమా! ఇక్కడ పడుకున్నారు. ఇవ్వాళ్టికి ఇక్కడే పడుకో

నివ్వండి!" పైకి లేస్తూ అంది. బటన్లు ఊడిపోయిన ఆమె నైటీ తెరచుకుంది. కాని ఆమెకి ఆ స్పృహ ఉన్నట్లు లేదు.

రామారావు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. మీనా అందగత్తె అని తెలుసుకాని, ఇంత అందగత్తె అని అతను ఊహించలేదు. నెల రోజులైనా ఆమెని సరిగా చూసిన పాపాన పోలేదు.

రామారావు అందగాడు అని ఆమెకు తెలుసు. ఆరోగ్యంగా, కండలు తిరిగిన శరీరంతో ఆకర్షణీయంగా ఉంటాడని తెలుసు. కాని ఈరోజు అతన్ని చూస్తే ఆమెకి మతి తప్పుతున్నది.

"ఇట్సాల్‌రైట్! పిల్లల్ని తీసుకుపోవల్సిందేనా! వాళ్ళు లేవరు".

రామారావు దృష్టి ఎక్కడుందో ఆమె గమనించింది. వెంటనే తన నైటీని పైకి లాక్కుంది. అది తొడల మీంచి ఇంకొంచెం పైకొచ్చింది. అతని దృష్టి కిందకు పోయింది. ఆ స్త్రీ ద్వేషిని రంగంలోకి దింపడానికి ఇదే కరెక్ట్ సమయమనుకుంది.

"బాబును తీసుకోండి!" అంటూ మురళిని ఎత్తుకుని అందించింది.

ఆమె చేతి వేళ్ళు అతన్ని తాకి చక్కిలిగింతలు పెట్టాయి.

బాబును తీసుకుపోయి పడుకోబెట్టి వచ్చాడు.

"పాపను అందుకోండి!" అంటూ రవళిని అందించింది. ఈసారి ఆమె చేతివేళ్ళు అతని ఛాతిని గిలిగింతలు పెట్టాయి.

రవళిని పడుకోబెట్టి వచ్చాడు. "థాంక్స్! మీకు ఇబ్బంది కలిగించినట్టున్నాను" చెప్పాడు గుటకలు మింగుతూ.

"అక్కయ్యగారు నిద్రపోతున్నారా?" రెండు చేతులూ పైకెత్తి, ఆవులిస్తూ అడిగింది. స్థాన భ్రంశం! మతి స్థానభ్రంశం అవుతున్నది.

"ఆ! మీ అక్క నిద్రపోతూనే ఉంది. రవళి పుట్టినప్పటి నుంచి అలా నిద్రపోతూనే ఉంది" లొట్టలు వేస్తూ చెప్పాడు.

అతన్ని అంత దగ్గరగా చూస్తుండేసరికి ఆమెకు ఏదోగా ఉంది ఒళ్ళు! ఒంట్లోంచి వేడి ఆవిరి పైకి వస్తున్నది.

"ఫ్రిజ్జులో నీళ్ళ బాటిలు తీసుకోవచ్చా?" అడిగింది.

"ఆ! మీకేం కావాలంటే అది తీసుకోవచ్చు. ఈ ఇల్లు మీ సొంతమనుకోండి" రామారావు చెప్పాడు.

ఇంతలో కెవ్వున అరిచింది మీనా. ఎలుక ఒకటి అట్నించి ఇటు పరిగెత్తింది ఆమె కాలు మీంచి.

ఎలుకలంటే ఆమెకు చచ్చేంత భయం.

అంతే! ఆ షాకుతో ముందుకు తూలి అతన్ని వాటేసుకుంది. అసలే లూజుమడితో ఉన్న లుంగీ ఆ దెబ్బకు జారి కిందపడింది.

అప్రయత్నంగా అతని చేతులు ఆమె చుట్టూ బిగుసుకున్నాయి.

అతని ఎదకు ఏవో మెత్తటి బాకులు గుచ్చుకుంటున్నాయి.

ఆమె రాసుకున్న పరిమళం అతనిలో మత్తు రేపుతున్నది.

రంభలాంటి మీనా ఒక్కసారి అతన్ని లతలా అల్లుకు పోవడంతో రామారావు సంయమనం కోల్పోయాడు. స్త్రీ ద్వేషి అన్న విషయం కూడా అప్పుడు అతనికి గుర్తు రాలేదు. దుర్గమ్మను ముట్టుకుని సంవత్సరాలై పోయింది.

నరాలు జివ్వుమంటున్నాయి.

ఒంట్లోంచి వేడి ఎగజిమ్ముతున్నది.

ఇంక మీనా పరిస్థితి వేరు. మొదటిసారి పురుష స్పర్శ!

పాము బుసలు వినిపిస్తున్నాయి.

ఇద్దరూ మంచం మీద వాలిపోయారు.

పాపం! ఇద్దరి బరువు భరించలేక ఆ మంచం కుర్రోమొర్రో అంటూ శబ్దాలు చేస్తూనే ఉంది ఓ గంట దాకా.

శరీరాలు చల్లబడ్డ తర్వాత పైకి లేచాడు రామారావు.

"మీనా! బై! మీ అక్క ఎప్పుడూ ఇంత సుఖం అందించలేదు".

"రావు! ఐ లవ్ యూ! ఇఫ్‌యూ డోంట్ మైండ్, ఈ సుఖం నాకు రోజూ కావాలి!" తమకంగా చెప్పింది.

"అమ్మో! మీ అక్కకు తెలిస్తే కొంపలంటుకుంటాయి".

"తెలియకుండా ఏదైనా చెయ్యి, ప్లీజ్!" బ్రతిమాలింది.

"అయినా మీనా మనం తప్పు చేస్తున్నాం!" బాధగా అన్నాడు.

"ఎందుకనుకుంటారు? ఈ శరీరం నాది! ఇది నా ఇష్ట ప్రకారం నడుచుకుంటుంది."

ఇంకేం! మీనానే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేటప్పటికి మళ్ళీ విజృంభించాడు. మళ్ళీ కాలం మరిచిపోయాడు.

కోడికూతతో విడివడ్డారు.

మరునాడు ఒళ్ళంతా తుళ్ళింతతో ఆఫీసుకు వెళ్ళింది. రాత్రి ఎప్పుడవుతుందా, రామారావును ఎప్పుడు కలుసుకోవాలా అని ఎదురు చూస్తున్నది.

సిక్స్‌ప్యాక్ హీరోయిన్

సిక్స్‌ప్యాక్‌లు ట్రైచేసేది హీరోలేనా...మేం ట్రైచేయలేమా అనుకుందేమో దీపికా పదుకొనె సిక్స్‌ప్యాక్ కోసం తెగ కష్టపడుతోంది. అయితే దీపిక కష్టమంతా భారతీయ సినిమా కోసం మాత్రం కాదు. హాలీవుడ్ సినిమా కోసమట! దీపిక హాలీవుడ్‌కి వెళ్ళి అక్కడ సినిమాలు చేయడం ప్రారంభించాక అక్కడివారిలాగా ఆలోచించడం మొదలు పెట్టింది అంటున్నారు బాలీవుడ్ జనాలు. హాలీవుడ్ హీరోయిన్లు కూడా హీరోలతో సమానంగా సిక్స్‌ప్యాక్‌లు పెంచేసి ఫైటింగ్‌లు గట్రా చేసేస్తుంటారు. ఇప్పుడు దీపిక కూడా వారిని చూసి తనూ అలా తయారవ్వాలని జిమ్‌లో కష్టపడుతోందని చెబుతున్నారు. సన్నగా నాజూకుగా ఉండే దీపికను ఇప్పుడు సిక్స్‌ప్యాక్‌లో చూడగలమా? అన్న అనుమానాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారట కూడా!

ఉక్కుపిడికిలి లాంటి అతని కౌగిలి ఆమె ఎముకలను, కండరాలను నలిపివేస్తున్నది. తీయటి బాధ ఒంట్లో మొదలైంది.

ఆమెకేదో అయిపోతున్నది.

కళ్ళు మత్తుగా వాలిపోతున్నాయి.

రామారావుకే కొంచెం తెలివివచ్చి తలుపు బిగించాడు. లైటు ఆర్పివేశాడు. ఆమెను నడిపించుకుంటూ తీసుకెళ్ళి మంచం మీద కూర్చోబెట్టాడు.

"ఐ లవ్ యూ మీనా!" అంటూ ఆమె పెదవులను తన పెదవులతో అందుకున్నాడు.

అతని చేతులు ఆమె ఎదలోతులు తడుముతున్నాయి.

మీనా చేతులు అతని శరీరం మీద వేగంగా కదులుతున్నాయి.

ఆ రోజు పదకొండు అయినా దుర్గమ్మ పడుకోలేదు.

"ఏం అక్కా, నిద్రరాలేదా? ఇంకా పడుకోలేదు" అడిగింది ఆత్రుతగా.

"కొంచెం నలతగా ఉంది. మాత్ర దొరకలా!" చెప్పింది.

"నేను వెతుకుతాను. పేరు చెప్పు" అంటూ ఆమె వాడే మందుల పెట్టెను తెచ్చి వెతకసాగింది. స్లీపింగ్ ట్యాబ్లెట్లను తీసి ఆమెకిచ్చింది. నిద్ర బాగా పడుతుంది వేసుకోమని చెప్పి.

కాసేపటికి ఆమె నిద్రపోయింది. కాని అప్పటికే రామారావు గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు.

ధైర్యం చేసి చక్కిలిగింతలు పెట్టి లేపింది.

నిద్రమత్తుతో ఆమె గదిలోకి వచ్చాడు. తన

ఆలింగనంతో అతని మత్తు వదలగొట్టింది. రెచ్చిపోయి కామదేవతలా అతన్ని ఆక్రమించింది.

"రావు, నాకు కడుపు వస్తే ఏం చెయ్యాలి!" ఓ రోజు అడిగింది మీనా.

"రాదుగా! నేను ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నాను" అతను చెప్పాడు ఆమె పొట్ట నిమురుతూ.

దాంతో ఆమె ఇంకా ధైర్యంగా అతన్ని కలుసుకోసాగింది.

ఆరునెలలు గడిచిపోయాయి.

"ఇంక ఇల్లు ఖాళీ చెయ్యి!" దుర్గమ్మ చెప్పింది.

"అదేంటి అక్కా! నేను ఏం పాపం చేశాను?" అడిగింది మీనా ఏడుస్తూ.

"నువ్వు ఏం చెయ్యలేదు. కాని మా ఇంటికి అత్తమామలు వస్తున్నారు. వాళ్ళకి ఓ గది కావాలి!" చెప్పింది దుర్గమ్మ డీలా పడిపోతూ.

కాని ఆమె ఒప్పుకోలేదు. నిస్సహాయంగా రామారావు వంక చూసింది.

"సారీ మీనా! మా వాళ్ళు ఆరు నెలలు నా దగ్గర, ఆరునెలలు మా తమ్ముడు దగ్గర ఉంటారు. నేనేం చెయ్యలేను. కావాలంటే ఇంకో ఇల్లు వెతికి పెడతాను. అప్పుడప్పుడు వచ్చి కలుస్తుంటాను" అని కన్నుగీటాడు.

మీనాకు ఆ గది ఖాళీచేసి ఇంకో ఇంటికి మారక తప్పలేదు.

దగ్గరలోనే ఇంకో ఇల్లు దొరికింది. పెద్ద పోర్షన్‌లో ముసలి దంపతులుంటారు. చిన్న పోర్షన్‌లో మీనా ఉంటున్నది.

రామారావు అప్పుడప్పుడు వస్తున్నాడు కాని ఆ ముసలి దంపతుల కళ్ళు కప్పడం కష్టంగా ఉంది. అందుకని రాకపోకలు మునుపటిలా స్వేచ్ఛగా లేవు!

●●●

ప్రకాష్, మీనా ఆఫీసులో పనిచేస్తున్నాడు. ఈమె కంటే అతను రెండేళ్ళ సీనియర్. ఇంకా పెళ్ళికాలేదు.

"మీనా! నిన్ను పెళ్ళి చేసుకుంటాను" ఆఫరిచ్చాడు.

అతన్ని పరిశీలించింది. రామారావు కంటే బక్కగా, బలహీనంగా ఉన్నాడు. తనకు సరియైన జోడీ కాదు.

కాని ఇంట్లో సంబంధాలు వెతుకుతున్నారు. అదీ సమస్య. రామారావు దృష్టికి తెచ్చింది సమస్యని.

"గుడ్ ఐడియా! నువ్వు ఒక ఇంటి ఇల్లాలివైతే అంతకంటే కావల్సింది ఏముంది. తప్పకుండా ప్రకాష్‌ను చేసుకో! మీ కులస్థుడు కూడా" చెప్పాడు.

అయిష్టంగానే మీనా ప్రకాష్‌ను పెళ్ళిచేసుకుంది.

పెళ్ళయింది. ఆ రోజు శోభనం.

ప్రకాష్ మధురోహలలో తేలి పోతున్నాడు.

మీనా పాలగ్లాసుతో గదిలోకి వచ్చింది.

అతను గ్లాసుతో పాటు ఆమెను అందుకున్నాడు. లైటార్పేసి ఆమె మీద పడ్డాడు.

"ఏంటా తొందర! బంగారంలాంటి చీర పాడైపోతుంది" కోప్పడింది.

"నీ అందం ముందు బంగారం కూడా దిగదుడుపే!" అంటూ ఆమెని ఆక్రమించుకున్నాడు.

రామారావుని గుర్తుకు తెచ్చుకుని ఒక్కక్షణం మీనా విజృంభించబోయింది.

కాని అది తొలిరేయి అని గుర్తుకొచ్చింది. వివాహ జీవితాన్ని మలుపు తిప్పేరోజు గదా! అందుకని అమ్మమ్మ కబుర్లు గుర్తుకు తెచ్చుకుంది.

"అబ్బా ప్రకాష్, నొప్పిగా ఉంది! దండం పెడతాను, దూరంగా ఉండండి" అంటూ బాత్‌రూంకు పరుగెత్తింది.

కాసేపటికి ఆయాసపడుతూ వచ్చింది.

"ఏంటి అంత మొరటు సరసం. నెత్తురుతో కళ్ళు తిరిగాయి" అంది సిగ్గుతో. ప్రకాష్ మీసం మెలేసి చిన్నగా నవ్వుకుని దగ్గరికి తీసుకున్నాడు.

"అబ్బా! శోభనం అంటే ఇంత భయంకరంగా ఉంటుందా బాబు!" విస్మయంగా అడిగింది మీనా.

"ఆ! సంప్రదాయంలో పుట్టిపెరిగిన కన్నెపిల్లవు. తొలిరాత్రి అనుభవం కొంచెం బాధాకరంగానే ఉంటుంది. కాని పోను పోను ఆ సుఖం అమరసుఖం!" తన్మయత్వంతో చెప్పాడు ప్రకాష్.

"అబ్బా! మీకెలా తెలుసు?" స్వానుభవమా!" మీనా ప్రశ్న.

'ఛఛ! నేను ప్రవరాఖ్యుడిని! అనుభవజ్ఞులు చెప్పారు. ఏంటి ఈ రాత్రి కబుర్లతో కాలం గడుపుతావా?"

"అయ్యగారు ఉండలేకపోతున్నారు?"

"మరీ! ఇంతకాలం ఈ తపస్సు చేసింది ఈరోజు కోసం కదా! నీ కన్నెరికం చెర తొలగించి మగమహారాజులా బయటపడాలి!"

"అబ్బ! జీవితంలో వచ్చేది ఈ ఒక్కరాత్రే అన్నట్లు ఏం తొందర, ఇంక అన్ని రాత్రులు మనవే గదా!"

"ఉండచ్చు! ఈ మధుర రాత్రి ప్రత్యేకత వేరు. దయచేసి నీ ఒంటిమీద బట్టలు అడ్డుచెప్పకపోతే -" అంటూ బట్టల మీద చేతులు వేశాడు.

"నాకు సిగ్గు! బట్టలుంటే మీకేం అడ్డం!" అడ్డు చెప్పింది.

"పుట్టినప్పుడు బట్టలేదు పోయేటప్పుడు బట్టలేదు. నట్ట నడిమి - అని పాట వినలేదా డార్లింగ్" అంటూ ఎంతో మురిపెంగా ఆమె బట్టలు ఒలిచేశాడు. "నందామయా గురుడ నందామయా" అని పాడాడు.

మీనా కూడా బ్రతిమాలించుకుని అవి ఊడిపోయినందుకు బాధపడినట్లు నటించి అతని కౌగిలిలో చేరింది.

రామారావుతో పోలిస్తే అతను అంత సంతృప్తిని ఇవ్వడం లేదు. అనుభవం లేదు కదా అని సరిపెట్టుకుంది.

మూడు రాత్రులు చక్కగా జరిగిపోయాయి. ఆ తరువాత కూడా ఆమెను దేవతలా ఆదరించాడు.

మీనాకు జ్ఞానోదయం అయింది. ప్రకాష్ తన పట్ల చూపించే ప్రేమ, అనురాగం ఎంత స్వచ్ఛమైనవో తెలుసుకుంది. తనను అపురూపంగా బంగారు బొమ్మలా చూసుకుంటున్నాడు.

ఇంక రామారావును జీవితంలో నుండే కాదు, మనసులో నుండే తరిమేయాలని నిశ్చయించుకుంది.

సంప్రదాయపు ఇల్లాలిగా ప్రకాష్‌కు అంకితమై పోయింది.

కాలంలో కొద్దిగా వెనక్కిపోతే-

మీనా ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిం తర్వాత పిచ్చివాడైపోయాడు రామారావు. అలవాటు పడ్డ ప్రాణం ఇబ్బంది పెట్టసాగింది.

అదే దుర్గమ్మ పాలిట వరమైంది.

నిద్రలో కమ్మనికల కంటున్నానని భావించి మేల్కొన్న దుర్గమ్మకు రామారావు, స్త్రీ ద్వేషి, అందునా తనను అసహ్యించుకునే భర్త తమకంతో తనను ఆక్రమించు కోవడం సంతోషం కలిగించి పులకరించి పోయింది.

అంతే! అప్పటినుండి దుర్గమ్మకు అన్నీ తేనె రాత్రులే! ఎటొచ్చీ భర్తలో ఎందుకు మార్పు వచ్చిందో ఆమెకు అర్థం కాలేదు.

రామారావుకు పశ్చాత్తాపం కలిగింది దశాబ్దం పాటు జీవితాన్ని పాడు చేసుకున్నందుకు. రామారావు బోధి వృక్షం మీనా అని దుర్గమ్మకు తెలియదు.

సెల్: 99639 26610

ఖరీదైన పెంపుడు జంతువులు

జంతువులంటే చాలామందికి ఇష్టం! అందుకే కొన్ని జంతువుల్ని ముద్దుగా పెంచుకుంటారు. ఒంటరిగా ఉండే వారికి ఈ పెంపుడు జంతువులే మంచి నేస్తాలు! వాటితో కాసేపు గడిపితే చాలు బాధలన్నీ మరిచిపోతాం. మానసికోల్లాసం కలుగుతుంది. చాలా పరిశోధనలు ఈ విషయాన్ని నిర్ధారించాయి కూడా! అందుకే చాలా మంది పెంపుడు జంతువుల కోసం ఎంత డబ్బయినా ఖర్చు చేస్తారు.

పెంపుడు జంతువు అనగానే మామూలుగా అందరికీ తెల్సేది ఆవు, కుక్క, పిల్లి, కుందేలు... ఇలాంటివే. అయితే చిత్రమైన అభిరుచులున్న కొందరు మాత్రం వీటితో పాటు కొన్ని రకాల పక్షులు, కోతులు, పాములు సహా క్రూరమృగాలను సైతం పెంచుకుంటారు. ఇప్పుడు మీరు చదవబోయే పెంపుడు జంతువులు మాత్రం ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనవి. వాటికున్న కొన్ని ప్రత్యేక లక్షణాల వల్ల వాటి ధర పెరుగుతూ ఉంటుంది. లండన్‌లో ఒకావిడ 20 లక్షలు పెట్టి పిల్లిని కొంటే, బెల్జియంలో ఒకాయన పావురాల్ని 15 కోట్లకు విక్రయించాడు. మరోచోట ఒకరు కొండచిలువను 22 లక్షలు పెట్టి కొనుక్కున్నారు. మరి అలాంటి ఖరీదైన పెంపుడు జంతువులేంటో చదివేసేయండి!

చైనీస్ క్రెస్టెడ్ డాగ్

మనిషికి అత్యంత విశ్వాస పాత్రమైనది కుక్క. అందమైనవాటికే కాదు అందవిహీనమైన కుక్కలకు కూడా బాగానే డిమాండ్ ఉంది. చైనీస్ క్రెస్టెడ్ డాగ్‌గా పిలువబడే ఓ కుక్క పదిపౌండ్ల బరువు మాత్రమే ఉంటుంది. పైగా ఈ జాతి కుక్కలకు ఎక్కువ జుట్టు కూడా ఉండదు. సుతిమెత్తని శరీరం కలిగి ఉంటాయి. అలాంటి జాతికే చెందిన శ్యాం అనే ఓ కుక్క 2005 సంవత్సరంలో జరిగిన 'వికార కుక్కల పోటీ'లో మొదటి బహుమతి గెలుచుకుంది. ఓ జంతు ప్రేమికుడు ఐదు లక్షల రూపాయి ఇచ్చి ఈ కుక్కని కొనుక్కున్నారు.

పులిపిల్ల లాంటి సవన్నా కాట్స్

కుక్కల తర్వాత చాలామంది పెంచుకునే మరో జంతువు పిల్లి. కానీ నల్ల పిల్లిని పెంచుకోవడానికి ఎక్కువమంది ఆసక్తి చూపించరు. నల్ల పిల్లి దురదృష్టానికి సంకేతమనీ, రంగుల పిల్లులు అదృష్టానికి సంకేతమని నమ్ముతారు. అలా రంగుల్లో మెరిసిపోతూ చూడడానికి పులి పిల్లలా ఉండే సవన్నా కాట్స్ అంటే చాలా మందికి ఇష్టం. ఈ పిల్లులు అత్యంత నిజాయితీగా ప్రవర్తిస్తాయట. పైగా విశ్వాసం చూపించడంలో కుక్కలను మించిపోయి ప్రవర్తిస్తాయంటున్నారు వీటి గురించి బాగా తెలిసినవారు. ఈ జాతికి చెందిన ఓ పిల్లిని లండన్లో ఒకామె 20 లక్షల 71,750 రూపాయలకు కొనుగోలు చేసింది.

ఆకర్షణీయమైన ఆఫ్రికా కోతి

కోతులను పెంచుకునేవాళ్ళు చాలా అరుదు. కోతుల్లో ఎన్నో రకాల జాతులున్నాయి. అయితే మధ్య ఆఫ్రికా అడవులలో ఉండే ఓ కోతి తన రూపంతో ఎంతో మందిని ఆకర్షిస్తోంది. మార్కెట్‌లో ఈ కోతి ఖరీదు ఆరులక్షల రూపాయల పై చిలుకే. పోనీ ఆరు లక్షలే కదా కొనుక్కుని పెంచుకుందాం అనుకుంటే ఏమాత్రం కుదరదు. ఒకవేళ ఎవరన్న దీన్ని కొనుకున్నా అక్కడున్న ఏ ప్రభుత్వమూ దీన్ని పెంచుకోవడానికి అనుమతించదట. అది అడవిలోనే ఉండాలి.

లావెండర్ అల్బినో బాల్ పైథాన్

పాములు ఆడించేవాళ్ల గురించి మనకు తెలుసు. వాళ్లదగ్గర రకరకాల పాములుంటాయి. వాటితో వారు పొట్టపోషించుకుంటారు. కానీ సరదాకి

ఏనుగు పేడతో ఖరీదైన కాఫీ

ప్రకృతి అందాలతో పర్యాటకులను విశేషంగా ఆకర్షించే ప్రాంతం థాయిలాండ్. ఇక్కడ భిన్న రుచులున్న ఘుమఘుమలాడే వంటకాలతో హోటళ్ళు, రెస్టారెంట్లు నిరంతరం పోటీ పడుతూనే ఉంటాయి. ఇలాంటి పోటీ నుంచి పుట్టుకొచ్చిందే అత్యంత ఖరీదైన 'బ్లాక్ ఐవరీ కాఫీ'. ఇప్పుడు థాయిలాండ్ లోని రెస్టారెంట్లన్నీ ఈ కాఫీ సేవనం కోసం కస్టమర్లతో కిటకిటలాడిపోతున్నాయి. వగరు రుచితో గమ్మత్తుగా ఉండే 'బ్లాక్ ఐవరీ కాఫీ' ఎలా తయారవుతుందో తెలుసా! ఏనుగు పేడతో. ఈ కాఫీ తయారీకి అవసరమైన పేడను ఏనుగు నుండి సంపాదించడానికి వారొక ప్రత్యేకమైన విధానాన్ని అనుసరిస్తారు. ముందుగా ఏనుగుల చేత కాఫీ గింజలు తినిపిస్తారు. తర్వాత ఆ ఏనుగు నుండి వచ్చే పేడలో ఈ

గింజల్ని ఏరి వేరు చేస్తారు. వాటిని శుభ్రంగా కడిగి ఎండబెడతారు. ఇలా ఎండిన కాఫీ గింజలను 19వ శతాబ్దానికి చెందిన ఫ్రెంచ్ కాఫీ మిషన్‌లో వేసి కోరిన పర్యాటకులకు వారి సమక్షంలోనే అప్పటికప్పుడే ఈ కాఫీ తయారు చేసి ఇస్తారు. వివిధ దేశాలకు ఎగుమతి చేసే ఈ కాఫీపొడి ఖరీదు ఎంతో తెలుసా? ఒక కిలో పొడెం లక్ష రూపాయలు! అదే కప్పు కాఫీ ధర భారతీయ కరెన్సీ ప్రకారం 850 రూపాయలు.

కూడా పాములను పెంచుకునే వారున్నాయి. ఓ కొండ చిలువ ఖరీదు 22 లక్షల రూపాయలు. ఈ కొండచిలువ లావెండర్ రంగుతో పసుపు చుక్కలతో ఉండడమే దీని ప్రత్యేత. ఆఫ్రికాలో మాత్రమే దొరికే ఈ కొండచిలువను ఒకప్పుడు పెంపుడు జంతువుగా ఉంచుకునేవారట. ఇప్పుడు ఉంచుకోవాలన్నా దాన్ని చూసి కాదు దాని ఖరీదు చూసి పాముల ప్రేమికులు భయపడుతున్నారట. .

పసిఫిక్ బ్లూఫిన్ తునా

సముద్ర జంతుజాలంలో అనేకం నేడు కనుమరుగైపోతున్నాయి. అలాంటి వాటిలో తునా షార్క్ కూడా ఒకటి. ఈ జాతి షార్క్‌ని పెంచుకోవడానికి కోటిరూపాయల దాకా వెచ్చిస్తున్నారు చేప ప్రియులు. ఈ షార్క్ చేప బరువు 550 టన్నులు ఉంటుంది. అంతకన్నా ఎక్కువ కూడా ఉండవచ్చు. ఎంతో రుచికరంగా ఉండే ఈ షార్క్ మాంసం ఖరీదు మార్కెట్లో కిలో 45 వేల రూపాయలు పలుకుతుంది. ఈ షార్క్‌ను జపాన్‌లో కోటీ 98 లక్షల రూపాయలకు కొనుక్కున్నారు.

పానోకా మోర్సన్ ఫార్మ్ కౌవ్స్

ప్రపంచంలోని ఖరీదైన ఆవులు ఎక్కడ ఉన్నాయంటే అది కెనడా దేశంలోనే అని చెప్పవచ్చు. అక్కడ ఉండే ఆవులు ఖరీదైనవే కాదు ఖరీదైన జీవితాన్ని కూడా గడుపుతాయి. వాటికి పెట్టే తిండికూడా సాధారణమైనదేమీ కాదండోయ్. మనం ఏం తింటామో వాటికి కూడా అలాంటిదే పెడతారు. సోయాబీన్స్ అన్నం, మినరల్స్, బార్లీ గింజలు, కార్న్‌ఫ్లేక్స్ ఇలా వాటికి అత్యంత ఖరీదైన ఆహారం పెడతారు. అలాగే ఆ ఆవులు నివసించే ప్రదేశాలు కూడా మామూలు దొడ్డి, చావిడి లాంటివికావు. వాతావరణ నియంత్రిత భవనాలు, హైసెక్యూర్డ్ మైదానాలలో ఇవి పెరుగుతాయి. ఈ జాతి ఆవుల లోనే మిస్సీ అనే ఆవును ఇటీవలే ఒకరు 60 లక్షల రూపాయలకు కొనుక్కున్నారు.

ఆ పావురాల ఖరీదు 15 కోట్లు!

గత ఏడాది బెల్జియం దేశానికి చెందిన ఓ పావురాల వ్యాపారస్తుడు తన దగ్గర ఉన్న అత్యంత వేగంగా ఎగిరే 66 పావురాలను పదిహేను కోట్లకు విక్రయించాడు. ఇంత ఖరీదుకు ఈ పావురాల్ని విక్రయించడానికి కారణం ఏంటో తెలుసా? బర్డ్ ఫ్లూ వ్యాధి వల్ల వచ్చిన భయం. ఇందులో అత్యంత వేగంగా ఎగిరే పావురం బోల్ట్ కూడా ఉంది. ఒలింపిక్స్‌లో అత్యంత వేగంగా పరిగెత్తే చాంపియన్ ఉస్యాన్ బోల్ట్ పేరు ఆ పావురానికి పెట్టాడు. పేరుకు తగినట్లుగానే బోల్ట్ పావురం చాలా ఫాస్ట్‌గా ప్రయాణం చేయగలదట.

కెంటకీ డెర్బీ బ్రెడ్ హార్స్

గుర్రాలను పెంచుకోవడం అంటే కేవలం పందాల కోసం మాత్రమే. చాలామంది అందుకే పెంచుకుంటుంటారు. ఈ పందాలలో గెలిచేందుకు అత్యంత ఖరీదైన మేలు జాతి గుర్రం కోసం ఎంత డబ్బు అయినా వెచ్చించడానికి పూనుకుంటారు. అలాంటి జాతికి చెందిన ది గ్రీన్ మంకీ అనే పేరు గలిగిన రెండు సంవత్సరాల వయసున్న ఓ గుర్రాన్ని ఎనిమిది కోట్ల రూపాయలు ఇచ్చి కొనుగోలు చేశారొకరు. 2006వ సంవత్సరంలో ఫ్లోరిడాలో ఈ విక్రయం జరిగింది. కానీ విచిత్రం ఏమిటంటే, ఏ ఒక్క రేసులోనూ ఈ గుర్రం గెలవలేదు. దాంతో ఇంత ఖరీదైన గుర్రాన్ని కొనుక్కున్న యజమాని 2008 తర్వాత ఇక దాన్ని రేసులకు తీసుకెళ్ళలేదు.

స్టాగ్ బీటెల్

ఎవరైనా పక్షుల్ని పెంచుకుంటారు లేదా జంతువుల్ని పెంచుకుంటారు. కానీ పురుగులను పెంచుకోవడం గురించి ఎప్పుడైనా విన్నారా! స్టాగ్ బీటెల్ అనేది ఒక అరుదైన పురుగు. ఈ పురుగును పెంచుకోవడానికి ఓ చైనా పౌరుడు 44 లక్షల 55 వేల రూపాయలు పెట్టి మరీ దాన్ని కొనుగోలు చేశాడట.

- నివేదిత

తోక బారెడు పక్షి జానెడు

పెద్ద పెద్ద రెక్కలున్న పక్షులు మన ప్రకృతిలో బోలెడుంటాయి. మరి పెద్ద తోక ఉన్న పక్షి గురించి ఎప్పుడైనా విన్నారా? ఆ పక్షి పేరే లాంగ్ టేల్డ్ విడో. పేరుకు తగ్గట్టే దానికి చాలా పెద్ద తోక ఉంటుంది. అయితే ఈ పక్షిజాతిలో కేవలం మగ పక్షులకు మాత్రమే అంత పెద్ద తోక ఉంటుందట. పీటర్ బోడ్డార్ట్ అనే శాస్త్రవేత్త 1783 సంవత్సరంలో మొదటిసారిగా గుర్తించాడు. ఇవి ఎక్కువగా కెన్యా, అంగోలా, జాంబియా, దక్షిణాఫ్రికా ప్రాంతాల్లో ఉంటాయి. ఈ పక్షి శరీరమంతా నలుపురంగులో ఉంటుంది కానీ రెక్కలపై మాత్రం ఎరుపు, తెలుపు రంగులు మిళితమై ఆకట్టుకునేలా ఉంటాయి. పక్షి ముఖ పరిమాణం చిన్నదే అయినా తోక మాత్రం ఏకంగా 20 అంగుళాల పొడవు ఉండి దాని ఈకలు నెమలి ఈకల్లా ఉంటాయి. వీటికున్న ఈ వింత ఆకారం తోనే ఆడపక్షులను ఆకట్టుకుంటాయట. వీటినే యుప్లెక్టస్ ప్రోగ్న్, సక బుల అనే పేర్లతో కూడా పిలుస్తారు. చాలా పెద్ద తోక ఉండడం వల్ల ఇవి నెమ్మదిగా ఎగురుతుంటాయి. ఈపక్షుల సమూహంలో పదుల సంఖ్యలో ఆడపక్షులు ఉంటే మగపక్షులు మాత్రం ఒకటో రెండో ఉంటాయి.

నోబెల్ కథలు

మౌనం

-ఆల్బర్ట్ కామూ

ఆల్బర్ట్ కామూ 7 నవంబర్ 1913న ఒకప్పటి ఫ్రెంచి వలస రాజ్యమైన అల్జీరియాలో జన్మించారు. 1957లో సాహిత్యంలో నోబెల్ బహుమతి అందుకున్నారు. 46 ఏళ్ళ వయసులో 4 జనవరి 1960న ఫ్రాన్స్‌లో మరణించారు.

అది నిండు శీతాకాలం. అయినా ప్రకాశవంతమైన సూర్యుడి వెలుగు అప్పుడే నిద్రలేస్తున్న నగరం నిండా పరుచుకుంటోంది. దూరంగా దిగంతాల దగ్గర ఆకాశం సముద్రం ఒక దానితో ఒకటి కలిసిపోయి కనిపిస్తున్నాయి. అయితే ఎవార్స్ ఇవన్నీ గమనించే స్థితిలో లేడు. అతను హార్బర్ పక్కనున్న రోడ్డుమీద నిదానంగా సైకిల్ తొక్కుకుంటూ వెళుతున్నాడు. అతనికి ఒక కాలు కుంటి. దానితో అతడు రెండో కాలితోనే సైకిలు తొక్కుతుంటాడు. రాత్రి కురిసిన మంచుతో తడిసిన రోడ్ల మీద ఒక్క కాలితో సైకిల్ తొక్కడం అతనికి కొంచెం కష్టంగానే ఉంది. అతను తల ఎత్తకుండానే పాడుబడిన రైల్వేట్రాక్‌ని దాటాడు. పక్క నుంచి దూసుకు పోతున్న కార్లని తప్పించుకుంటూ, అప్పు డప్పుడూ తల వెనక్కి తిప్పి ఫెర్నాండే పెట్టిన లంచ్ బాక్సుని చూసుకుంటూ సైకిలు తొక్కుతున్నాడతను. అలాంటి సందర్భాల్లో అతను బాక్సులో పెట్టిన పదార్థాల గురించి అవి ఏమై ఉండొచ్చో ఊహిస్తుంటాడు. గట్టిపడిపోయిన రెండు బ్రెడ్ ముక్కల మధ్య అతనికి ఇష్టమైన స్పానిష్ ఆమ్లెట్ కాని, నూనెలో వేయించిన మాంసం ముక్కలో లేకపోతే, ఒట్టిగా వెన్న రాసినవో బాక్సులో ఉండి ఉంటాయని అతను అనుకున్నాడు.

పని చేసే షాపుకి సైకిల్ తొక్కుకుంటూ వెళ్ళడం అతనికి ఎప్పుడూ ఇంత కష్టం అనిపించ లేదు. అతనికి వయసు మీద పడుతోంది. నిజమే. అయితే నలభై ఏళ్ళ వయసులో అతను ఇప్పటికీ కూడా సన్నగా కడ్డీలాగానే ఉన్నాడు. మగవాళ్ళ కండరాలకు వృద్ధాప్యం అంత తేలికగా ఆవహించదు.

క్రీడలకు సంబంధించిన వార్తలు చూస్తున్నప్పుడు ముప్ఫై యేళ్ళ ఆటగాడిని 'వెటరన్' అన్నప్పుడల్లా అతడు భుజాలెగుర వేసేవాడు. 'అతన్ని వెటరన్ అనే పక్షంలో నేను అయితే చక్రాల కుర్చీలో కూర్చోవాల్సి వస్తుందనుకుంటా అని అతడు ఫెర్నాండేతో అంటుండేవాడు. అయితే ఆ రిపోర్టరు అబద్ధం చెప్పడం లేదని అతనికి తెలుసు. నలభై ఏళ్ళకి చక్రాల కుర్చీ అవసరం రాక పోయినప్పటికీ మనిషి వృద్ధాప్యం దిశగానే అడుగులు వేస్తుంటాడు. ఆ కారణంగానే అతను సైకిల్ తొక్కుతున్నప్పుడు సముద్రం కేసి చూడకుండా తల తిప్పుకుంటుంటాడు. ఇరవై ఏళ్ళ వయసున్నప్పుడు అతనికి సముద్రాన్ని ఎంత సేపు చూసినా తనివి తీరేది కాదు. సముద్రాన్ని చూసినప్పుడల్లా అతనికి ఏకాంతంలో బీచ్‌లో సరదాగా గడపడమే గుర్తొచ్చేది.

కాలు కుంటిదయినా, అతడు ఈత కొట్టడానికే ఎక్కువగా ఇష్టపడేవాడు. తర్వాత కొన్ని సంవత్సరాలు గడిచి పోయాయి. ఫెర్నాండే పుట్టుకొచ్చాడు. ఫెర్నాండే రాకతో అతనికి సంసారం సజావుగా సాగడం కష్టమయింది. తను పని చేసే షాపులోనే శనివారాలు ఓవర్‌టైమ్ చేయడం, ఆదివారాల్లో వేరే చిన్నచిన్న పనులు చేయడం మొదలెట్టాడు. దాంతో కొంచెం కొంచెంగా అతను ఒకప్పుడు తనకు ఎంతో ఇష్టమైన ఆనందం కలిగించే పనులన్నిటికీ దూరం అవుతూ వచ్చాడు. సముద్రం లోతుల్లోని స్వచ్ఛమైన నీళ్ళు, గోరువెచ్చని సూర్యుడు, అమ్మాయిలు, శారీరక సౌఖ్యం, అన్నీ ఒకటొకటీ దూరం అవుతూ వచ్చాయి. ఆ ఆనందాలన్నిటికీ యవ్వనంతోపాటే స్వస్తి పలకాల్సి వచ్చింది.

ఎవార్స్‌కి ఇప్పటికీ సముద్రం అంటే ఇష్టమే. అయితే అదీ సాయంత్రం పూట, సముద్రం మీద చీకటి తన నల్లటి ఛాయని పరిచినప్పుడు మాత్రమే. తన ఇంటి టెర్రస్ పైన సాయంకాలాలు గడపడం ఒక్కటే ఇప్పుడు అతనికి కొంత ఆనందం కలిగించే విషయం. సాయంత్రం పని ముగిసిన తర్వాత ఫెర్నాండే ఇస్త్రీ చేసిన షర్టు వేసుకుని సోంపుగింజలతో తయారుచేసిన చల్లటి పానీయాన్ని తాగుతూ రంగులు మార్చుకుంటున్న ఆకాశాన్ని చూస్తూ కూర్చుంటాడు. చుట్టుపక్కల ఇళ్ళన్నీ నిదానంగా నిశ్శబ్దంలోకి మునిగిపోతుంటాయి. అలాంటి సమయాల్లో ఎవార్స్‌కి తను నిజంగా ఆనందంగా ఉన్నాడా లేక ఏడవాలనుకుంటున్నాడా అనే విషయం అర్థమయ్యేది కాదు. అయితే అలాంటి పరిస్థితుల్లో కూడా అతను సంయమనంతోనే ఉంటూ వచ్చాడు. నిదానంగా వేచి ఉండడం (అది ఎందుకో ఏమిటో తెలియకపోయినా) తప్ప అతను చేయగలిగింది కూడా ఏమీ లేదు.

ఉదయాన అతను సైకిల్ తొక్కుకుంటూ తిరిగి పనిలోకి వెళుతున్నప్పుడు అతనికి సముద్రం కేసి చూడాలని అనిపించలేదు. అతన్ని పలకరించడానికి సముద్రం ఎప్పుడూ సిద్ధంగా ఉన్నా అతను సాయంత్రం వరకూ ఆ పిలుపును పట్టించుకోడు. ఇవాళ ఉదయం అతను తలవంచుకుని సైకిల్ తొక్కుకుంటూ వస్తున్నప్పుడు రోజూ కంటే అది ఇంకా ఎక్కువ భారంగా అనిపించింది. హృదయం కూడా బరువుగా ఉంది. అంతకు ముందు రోజు రాత్రి జరిగిన మీటింగ్‌లో సమ్మె మానివేసి తిరిగి పనిలోకి వెళ్ళాలని నిర్ణయం తీసుకున్నట్టు ఇంటికి వచ్చి చెప్పగానే "అయితే మీ యజమాని జీతం పెంచడానికి ఒప్పు కున్నాడా" అని ఫెర్నాండే ఆనందంగా అడిగాడు. అయితే యజమాని జీతం పెంచడానికి ఒప్పుకోలేదు. సమ్మె విఫలం అయింది. వాళ్లు ఆ వ్యవహారాన్నంతా సరిగ్గా చేయలేకపోయారు. దాన్ని అంగీకరించక తప్పదు.

కార్మికులు ఉన్నట్టుండి సమ్మె ప్రకటించడాన్ని యూనియన్ అర్ధాంగీకారంగా సమర్థించక తప్ప లేదు. ఉన్నది పదిహేను మంది కార్మికులు. యజమానికి చెందిన మిగిలిన షాపుల్లోని కార్మికులు సమ్మెలో చేరలేదు. ఇందులో యూనియన్‌ని కూడా తప్పు పట్టడానికి లేదు. ఇదివరకటి లాగా ట్యాంకర్లని, ట్యాంక్ ట్రక్కులని తయారుచేసే పని ఆగిపోయింది. ఇప్పటికే ఉన్నవాటిని మరమ్మతు చేసే పని ప్రధానంగా నడుస్తోంది.

వ్యాపారం అంత బాగా నడవడం లేదని యజమానులు గ్రహించారు. అయినప్పటికీ లాభాలు మరీ తగ్గకుండా ఉండడానికి వాళ్ళు ప్రయత్నాలు

ప్రారంభించారు. దానిలో భాగంగానే వేతనాలు పెంచకూడదని వాళ్ళు నిర్ణయించారు. ఓవైపు రోజువారీ ఖర్చులు పెరిగిపోతున్నాయి. ఎవరికైనా చేస్తున్న పనిని మార్చుకుంటూ పోవడం కష్టం. పైగా అది యంత్రాలకు సంబంధించిన పని అయినప్పుడు సంవత్సరాల తరబడి అదే పనిగా యంత్రాలు బిగించడం, కొలిమిలో ఇనుమును సాగదీయడం లాంటి నైపుణ్యానికి సంబంధించిన పని అయినప్పుడు, ఆ పనిని మానడం మరింత కష్టం. ఎవార్స్ తన పనితనం గురించి ఎప్పుడూ గర్వపడుతుంటాడు. చేసే వృత్తులను మార్చుకుంటూ పోవడం తేలికే. అయితే అంతవరకూ నీకు తెలిసిన దాన్నంతా, నైపుణ్యాన్నంతా వదిలిపెట్టడం తేలిక కాదు. నైపుణ్యానికి తగిన జీతం లభించనప్పుడు మామూలుగా అయితే ఉద్యోగానికి రాజీనామా చేయాలి. అయితే రాజీనామా చేయడం కూడా తేలికకాదు. దాని మూలంగా తిండీ తిప్పలూ కరువవుతాయి. అలసటతో సహకరించని శరీరాన్ని ఈడ్చుకుంటూ వెళ్ళి గంటలకు గంటలు పని చేయడం, వారాంతంలో అవసరాలకు సరిపడినంత కాకుండా యజమానులు దయతలచి ఇచ్చే మొత్తానికి సిద్ధపడి పనిచేయడం కూడా అంత తేలికకాదు.

అందుకే వాళ్ళు కోపంగా ఉన్నారు. యజమానితో చర్చలు జరిపినప్పటినుంచీ వాళ్ళు కోపంగానే ఉన్నారు. యజమాని వాళ్ళకి కచ్చితంగా చెప్పేశాడు. తను అంతకు మించి జీతాలు పెంచలేనని, ఇష్టమైతే పని చేయమని లేకపోతే మానేయమని తెగేసి చెప్పాడు. ఒక మనిషిగా అతడు అలా మాట్లాడి ఉండకూడదు.

“అతను మనల్ని ఏం అనుకుంటున్నాడు? అట్లాగే వేలాడుతూ ఉండి బైటకు సాగనంపే వరకూ ఎదురు చూడమంటాడా?” ఎస్పొజిటో అన్నాడు.

నిజానికి యజమాని అంత చెడ్డవాడేమీ కాదు. అతనికి తండ్రినుంచీ ఆ షాపు వారసత్వంగా వచ్చింది. అతని బాల్యం అంతా అక్కడే గడిచింది. అతనికి షాపులోని కార్మికులందరూ చిన్నప్పటి నుంచీ తెలుసు. అప్పుడప్పుడూ అతను అందర్నీ పిలిచి చిన్నపాటి విందులు ఇచ్చేవాడు కూడా. కొత్త సంవత్సరం రాగానే అతడు ప్రతి కార్మికుడికీ ఐదు వైన్ బాటిళ్ళు ఇచ్చేవాడు. ఎవరికన్నా అనారోగ్యంగా ఉన్నా, ఇళ్ళల్లో పెళ్ళిళ్ళు లాంటివి జరిగినా కొంత డబ్బు ఇస్తుండేవాడు. అతనికి కూతురు పుట్టినప్పుడు అందరికీ బాదంపప్పుల బాక్సులు వచ్చాయి. రెండుమూడు సార్లు అతను ఎవార్స్‌ని తనతోపాటు వేటకు ఆహ్వానించాడు కూడా. అతను తన ఉద్యోగులను ఇష్టపడేవాడు. అందులో సందేహం లేదు. తన తండ్రి చిన్నపాటి కార్మికుడిగా జీవితం ప్రారంభించడాన్ని కూడా అతడు పదేపదే గుర్తు చేసుకుంటుండే వాడు. అయితే అతను వాళ్ళ ఇళ్ళకి ఎప్పుడూ వెళ్ళలేదు. ఆ విషయం అతను కూడా గ్రహించలేదు. అతడు ఎప్పుడూ తన గురించే ఆలోచించేవాడు. ఎందుకంటే అతనికి తను తప్ప ఇంక దేని గురించీ తెలియదు. ఇంక ఇప్పుడు మీరు అంగీకరించినా సరే, వెళ్ళిపోయినా సరే

అనేంతవరకూ వచ్చాడు. ఒక్కమాటలో చెప్పాలంటే అతను మొండికెత్తిపోయాడు. అయితే అతని పరిస్థితిలో ఉన్న వాళ్ళెవరైనా అలాగే ఉండాలనుకుంటారేమో.

అతను యూనియన్ చేతులు బలవంతంగా కట్టిపడేశాడు. షాపు మూతపడింది. "సమ్మె చేసే పని పెట్టుకోకండి. షాపు కనుక పనిచేయకపోతే నాకే మంచిది. డబ్బు మిగులుతుంది" యజమాని అన్నాడు. అది నిజం కాదు. యజమాని ఏదో దయాధర్మం కొద్దీ వాళ్ళకు పని ఇచ్చినట్లు వాళ్ళ మొహం మీదే చెబుతున్నాడు. ఎస్‌పొజిటో కోపంగా యజమానిని పట్టుకుని అతడు అసలు మనిషే కాదని అనేశాడు. యజమానికి కోపం వచ్చింది. షాపు మూతపడింది. దాని ప్రభావం వాళ్ళపై పడింది. ఇరవైరోజుల పాటు సమ్మె సాగింది. ఇళ్ళల్లో భార్యలు దిగాలు పడ్డారు. ఉద్యోగుల్లో ఇద్దరు ముగ్గురు వెనక్కు తగ్గారు. చివరికి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోమని యూనియన్ మధ్యవర్తిత్వం చేసింది. జరిగిన నష్టాన్ని ఓవర్‌టైమ్ ద్వారా భర్తీ చేయాలని నిర్ణయం జరిగింది. తిరిగి పనిలోకి వెళ్ళాలని ఉద్యోగులు నిర్ణయించుకున్నారు.

అది కేవలం తాత్కాలిక రాజీ మాత్రమేనని సమస్యకు పరిష్కారం కుదరడం కాదని, దాని గురించి మళ్ళీ ఆలోచించాలని వాళ్ళంతా పైకి బడాయిలు పోయారు. అయితే ఈ ఉదయం ఓటమినుంచి వచ్చిన అలసట, మాంసం స్థానంలో ఉన్న వెన్న ఆ భ్రమల్ని పటాపంచలు చేసింది. సూర్యుడు ఎంతగా ప్రకాశించినప్పటికీ సముద్రం నుంచీ ఎలాంటి వాగ్దానాలు దొరకడం లేదు. ఒంటికాలితో సైకిల్ తొక్కుతూ, ఒక్కోసారి కాలు పెడల్‌ని తిప్పినప్పుడల్లా మరింత వయసు తన మీదకు వచ్చిపడుతున్నట్టు ఎవార్స్‌కి అనిపించింది. షాపు గురించీ, తోటి ఉద్యోగుల గురించీ, యజమాని గురించీ ఆలోచించినప్పుడల్లా అతని గుండె బరువెక్కుతోంది. "మీరంతా అతనికి ఏం చెప్పారు" ఫెర్నాండే తండ్రిని ఆందోళనగా అడిగాడు. "ఏంలేదు" ఎవార్స్ పెడల్‌ని మరింత బలంగా తొక్కాడు. అతడు పళ్ళు గిట్టకరిచాడు. చిన్నగా నల్లగా ఉండే అతని మొహం కఠినంగా మారింది. "తిరిగి పనిలోకి వెళుతున్నాం అంతే" అతనిలోని కోపం, బాధ చివరికి ఆకాశాన్ని కూడా నల్లగా కప్పివేసినట్లనిపించింది.

అతను సముద్రాన్ని రకరకాల షెడ్లని, పాత సామానుల కొట్లని, గ్యారేజీలని దాటుకుంటూ షాపుకి వచ్చి చేరాడు. ఎవార్స్‌కి దూరం నుంచీ షాపు తలుపులు మూసి ఉండటం కనిపించింది. వాటిముందు కొంతమంది ఉద్యోగులు మౌనంగా నిలబడి ఉన్నారు. అతను వచ్చేసరికి షాపు తలుపులు మూసి ఉండడం అదే మొదటిసారి. తన చేయి పైన ఉండాలనేది యజమాని అభిమతం. దూరాన్నుంచీ అతడు ఎస్‌పొజిటోని, మార్కోని, సయీద్‌ని గుర్తుపట్టాడు. అతను చూస్తుండగానే ఫోర్‌మేన్‌గా పనిచేసే బాలెస్టర్ వచ్చి తలుపులు తెరిచాడు. బాలెస్టర్ అందరిలోకీ పాత ఉద్యోగి. వాళ్ళంతా ఒకరి తరువాత ఒకరు లోపలికి వెళ్ళడం మొదలుపెట్టారు. వాళ్ళందరూ మౌనంగా ఉన్నారు. ఓటమి తాలూకూ అవమానం వాళ్ళ మొహాలను కప్పివేసింది. వాళ్ళ మౌనం మీద వాళ్ళకే కోపంగా ఉంది.

కాయకష్టం చేయడానికి సముద్రం ఒడ్డునున్న దార్లో రోజూ ప్రయాణించి వెళుతూ ఉంటాడతను. సముద్రం అతన్ని పలకరించడానికి ఎప్పుడూ సిద్ధమే. కానీ అతడికారోజు సముద్రం కేసి చూడాలనిపించలేదు. అతడి మౌనంలో ఎన్నో భావాలు. నిరసన, అశక్తత, ఆగ్రహం, మానవతాభావం.....! ఎన్నెన్నో భావాలు. ఇంతకీ అతడి మౌనంలో ఉన్న అసలు అంతరార్థం ఏమిటి? ఏమాలోచిస్తున్నాడతను?

సమ్మె కారణంగా వర్క్‌షాపులో పనులన్నిటినీ అర్థంతరంగా ఆపేశారు. వర్క్‌షాపు నలుమూలలా చూస్తూ వాళ్ళు అలాగే నిలబడిపోయారు. బాలెస్టర్ అందర్నీ ఒకసారి చూసి "పని మొదలు పెడదామా" అన్నాడు. బాలెస్టర్ అందరి దగ్గరికీ వెళ్ళి సమ్మెకు ముందు ఆగిన పనిని ఎక్కడినుంచీ మొదలుపెట్టాలో వివరించాడు. అందరూ ఏం మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయారు. మొదటి సుత్తి దెబ్బ గదిలో ప్రతిధ్వనించగానే రంపాలు కోతపని మొదలు పెట్టాయి. అందరూ నిశ్శబ్దంగా పని చేసుకుపోతున్నారు. అయితే షాపులో మాత్రం తిరిగి జీవకళ కనిపించింది.

అదే సమయంలో షాపుకి ఒకవైపు ఉన్న తలుపు తెరుచుకుంది. షాపు యజమాని ఎమ్. లాసల్లే లోపలికి వచ్చాడు. అతని వయసు ముప్ఫయ్‌కి మించిఉండదు. లోపలికి రావడానికి అతను కొంచెం ఇబ్బంది పడినట్టు తెలుస్తూనే ఉంది. అతను అందర్నీ ఉద్దేశించి చేసిన అభివాదం కూడా ఎప్పట్లాలేదు. అతన్ని చూసి కూడా ఎవరూ మాట్లాడలేదు. ప్రత్యభివాదం చేయలేదు. సుత్తుల ధ్వని ఒక్క క్షణం తటపటాయిస్తున్నట్లు అనిపించింది. మరుక్షణం అవి అంతకుముందుకన్నా ఎక్కువ శబ్దం చేశాయి.

లాసల్లే తటపటాయిస్తున్నట్టు ఒకటి రెండు అడుగులు వేసి అందర్లోకి చిన్నవాడైన వాలెరీ దగ్గరకు వెళ్ళి 'ఎలా ఉన్నావు?' అని అడిగాడు. వాలెరీ ఏం మాట్లాడకుండా పని చేసుకోసాగాడు. లాసల్లే ఏం మాట్లాడాలో తెలియనట్టు ఒక్క నిమిషం అలాగే నిలబడి చిన్నగా భుజాలెగురవేసి, మార్కో వైపు తిరిగి "హలో! మార్కో" అన్నాడు. మార్కో సమాధానం చెప్పకుండా తను చెక్కుతున్న కొయ్య పలకవైపే దీక్షగా చూస్తూ ఉండిపోయాడు. లాసల్లే గది మధ్యలో నుంచుని అందరివంకా చూస్తూ "మీ అందరికీ ఏమయింది?" అని గట్టిగా అడిగాడు. ఎవ్వరూ సమాధానం చెప్పలేదు.

"మనమధ్య అంగీకారం కుదరలేదు. నిజమే. కానీ మనమందరం కలిసి ఇదివరకటిలా పని చేసుకోవడానికి ఏం అడ్డం వచ్చింది? ఈ మౌనం

అక్కడ పడగొట్టింది!

టాలీవుడ్‌లో చెప్పుకోదగిన హిట్టంటూ లేకపోయినా రాశీఖన్నాకు మాత్రం అవకాశాలు బాగా రావడానికి కారణం ఇటీవలే వెల్లడయింది. రకుల్, తమన్నాలు కోటి రూపాయలు డిమాండ్ చేస్తుంటే రాశీ మాత్రం 30 లక్షలకే సినిమా చేస్తానని అందట! దాంతో హీరో రామ్ పక్కన మరోసారి జత కట్టే ఛాన్స్ కొట్టేసింది. 'నేను శైలజ' తరువాత రామ్ తన సినిమాకు సంబంధించి ప్రతి చిన్న విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఆచీ తూచీ అడుగేస్తున్నాడు. రామ్ పక్కన రకుల్‌ని సంప్రదించగా కోటి పైమాటే చెప్పిందట! ఆ తరువాత తమన్నాను తీసుకోవాలనుకున్నా తమన్నా కూడా దాదాపు అంతే చెప్పడంతో చిత్ర యూనిట్ తీవ్ర నిరాశకి గురైందట! ఆ సమయంలో రాశీ తను 30లక్షలకే చేస్తానని సమాచారం పంపడంతో యూనిట్ ఎగిరి గంతేసి ఆమెను ఫిక్స్ చేశారంటున్నారు. గతంలో వీరిద్దరూ కలిసి చేసిన 'శివం' ఫ్లాపయినా దాన్ని పరిగణనలోకి తీసుకోలేదట!

మూలంగా ఉపయోగం ఏమిటి?" లాసల్లే అన్నాడు. మార్కో తను చేసిన పని వంక తృప్తిగా చూసు కుంటూ ఉండిపోయాడు తప్ప తల కూడా తిప్ప లేదు. షాపులో సుత్తులు, రంపాలు చేస్తున్న చప్పుడు తప్ప ఇంకేమీ వినబడలేదు.

"సరే కానీండి. మీ పని అయిపోయిన తర్వాత బాలెస్టర్‌తో నాకు కబురు చేయండి" అంటూ లాసల్లే గదిలోంచి బైటకు వెళ్ళిపోయాడు.

తర్వాత కాసేపటికి కాలింగ్ బెల్ రెండు సార్లు మోగింది. బాలెస్టర్ లోపలికి వెళ్ళి వచ్చి 'మార్కో, ఎవార్స్! యజమాని మీ ఇద్దరినీ రమ్మంటు న్నారు" అని చెప్పాడు. ఎవార్స్ మొదట చేతులు కడుక్కుని లోపలికి వెళదామని అనుకున్నాడు గానీ మార్కో అతన్ని చేయిపట్టుకుని లోపలికి లాక్కుపోయాడు. ఎవార్స్ కుంటుకుంటూ అతన్ని అనుసరించాడు. వాళ్ళు మెట్లెక్కి పైకి వెళ్ళారు. అక్కడ కొన్ని పూలతీగలు పాకి ఉన్నాయి. వాళ్ళు వరండాలోకి అడుగుపెట్టగానే చిన్నపిల్ల ఏడుపు వినిపించింది. 'అన్నం పెట్టి పడుకోబెట్టండి. అప్ప టికీ తగ్గకపోతే డాక్టర్ కోసం కబురు పెడదాం" అంటున్న లాసల్లే గొంతుకూడా వినిపించింది. అంతలోకే లాసల్లే వరండాలోకి వచ్చి వాళ్ళిద్దరినీ ఆఫీసు గదిలోకి తీసుకెళ్ళాడు.

"కూర్చోండి" అంటూ లాసల్లే తన కుర్చీలో కూర్చున్నాడు. వాళ్ళిద్దరూ నిలబడే ఉండిపోయారు.

గుడ్లగూబ తన తలను 360 డిగ్రీల కోణంలో గుండ్రంగా తిప్పగలదు!

"నేను మీ ఇద్దరినీ ఎందుకు పిలిచానో తెలుసా, మార్కో! నువ్వు ఉద్యోగుల ప్రతినిధివి. ఎవార్స్ నాకు చిన్నప్పటి నుంచీ తెలిసినవాడు. ఒకసారి ముగిసిపోయిన చర్చల గురించి మళ్ళీ మాట్లాడడం నాకు ఇష్టం లేదు. మీరు అడిగింది ఇవ్వడం నాకు సాధ్యం కాదు. ఆ విషయం అయి పోయింది. ఇకపోతే పని తిరిగి మొదలు పెట్టా లనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. మీరందరూ నామీద కోపంగా ఉన్నారు. అది నన్ను బాధి స్తోంది. మీ కోపం నాకు తెలుస్తోంది. నేను ఇంకొ కటి కూడా మీకు చెప్పాలని అనుకుంటున్నాను. మీరు అడిగింది నేను ఇవ్వాళ ఇవ్వలేక పోవచ్చు. కానీ ఒకవేళ వ్యాపారం కనుక మెరుగు పడితే తర్వాత మీరు అడిగింది నేను చేయగలను. నేను చేయగలిగిన పనైతే మీరు అడగకుండానే చేసే స్తాను. ఈలోగా మనందరం కలిసి ఎప్పట్లా పని చేసుకుపోదాం" అతను ఒక్క నిమిషం మాట్లా డడం ఆపి వాళ్ళ ప్రతిస్పందన కోసం చూశాడు. తర్వాత 'సరేనా' అన్నాడు. మార్కో ఏం సమా ధానం చెప్పకుండా కిటికీలోంచి బైటకుచూస్తూ ఉండిపోయాడు. ఎవార్స్ మాట్లాడదామని అను కున్నా మాట్లాడలేకపోయాడు.

"మీ అందరి మనసులూ మూసుకుపోయాయి. మీరు తర్వాత మామూలుగా స్థిమితంగా ఉన్న ప్పుడు నేను చెప్పిన దాని గురించి ఆలోచించండి" అంటూ లాసల్లే కుర్చీలోంచి లేచి మార్కో చేతిని పట్టుకున్నాడు. మార్కో ఒక్కసారిగా తెల్లబోయి నట్టు చూశాడు. అయితే అదీ ఒక్క నిమిషమే. అంతలోకే తేరుకుని లాసల్లే వంక కోపంగా చూస్తూ బైటకు వెళ్ళిపోయాడు. లాసల్లే కూడా పాలిపోయినట్టు అయిపోయాడు. ఎవార్స్ వంక చూస్తూ కనీసం చేయి కూడా చాచకుండానే "మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి. పొండి" అంటూ లాసల్లే గట్టిగా అరిచాడు.

వాళ్ళు తిరిగి షాపులోకి వచ్చేటప్పటికి అందరూ మధ్యాహ్న భోజనాలు చేస్తున్నారు. బాలెస్టర్ బైటకు

మనమీదేనర్రోయ్!

సరసి



వెళ్ళిపోయాడు. మార్కో అందర్నీ ఉద్దేశించి "ఏం లేదు. వట్టి గాలి కబుర్లు" అనేసి తన బల్ల దగ్గరికి వెళ్ళిపోయాడు. ఎస్‌పొజిటో రొట్టె తింటున్నవాడల్లా "మీరేం అన్నారు" అని అడిగాడు. తాము దేనికీ సమాధానం ఇవ్వలేదని ఎవార్స్ చెప్పాడు. "సయీద్? నీ భోజనం ముగిసిందా" అని ఎవార్స్ అడిగాడు. సయీద్ ఇంకా పూర్తవలేదని చెప్పాడు. లాసల్లేని కలిసిన తాలూకూ అప్రసన్నత క్రమంగా తగ్గుతున్నట్టు ఎవార్స్‌కి అనిపించింది. వచ్చే వారానికల్లా అన్నీ సర్దైపోతాయని ఎవార్స్ వ్యాఖ్యానించాడు.

"అప్పుడు నువ్వు నాకు మంచి విందు ఇవ్వాలి" అని ఎవార్స్ అన్న మాటకి సయీద్ చిరునవ్వు నవ్వాడు. ఎస్‌పొజిటో తను తెచ్చుకున్న కాఫీని వేడిచేసి అందరికీ ఇచ్చాడు. మిగిలిన కాఫీని తాగి అతను పెదాలు చప్పరిస్తుండగానే పని ప్రారంభించాలన్న సూచనగా బాలెస్టర్ గంట మోగించాడు.

వాళ్ళందరూ లేచి పనిముట్లు చేతిలోకి తీసుకుంటుండగా బాలెస్టర్ వచ్చి మధ్యగా నిలబడి జరిగింది అందరికీ బాధగానే ఉందని, తను కూడా దానికి బాధపడుతున్నానని, అయితే చిన్న పిల్లల్లా పంతం పట్టినట్టు ప్రవర్తించడం సరి కాదని అన్నాడు. కోపం తెచ్చుకోవడం వల్ల ఉపయోగం లేదని అన్నాడు. ఎస్‌పొజిటో ఏదో అందామన్నట్లు నోరు తెరిచాడు. అతను అనబోయేది ఏమిటో ఎవార్స్‌తో పాటు అందరూ గ్రహించారు. అది వట్టి కోపం కాదు. వారి నిస్సహాయతలోంచి వచ్చిన నిరాసక్తత, అసహనం, ఎడవడం కూడా చేతకాని నిస్సహాయత. వాళ్ళంతా కేవలం మనుషులు. ఇలాంటి సందర్భంలో నవ్వడం, నవ్వుతున్నట్టు నటించడం తెలియని మామూలు మనుషులు. అయితే ఎస్‌పొజిటో ఇదంతా పైకి అనలేదు. చివరికి అతను బాలెస్టర్ భుజాన్ని నెమ్మదిగా తట్టి పనిలోకి దిగాడు. తిరిగి సుత్తులు మోగడం మొదలు పెట్టాయి.

ఎవార్స్‌కి చిన్నగా వెన్నునొప్పి మొదలయింది. ఇదివరకు సాయంకాలం పనిపూర్తి అయిన తర్వాత వచ్చేది. ఇప్పుడు సగం పనికే అలసట అనిపించింది. వయసు కూడా మీద పడుతోందని అతను అనుకున్నాడు. కండరాలకు సంబంధించిన పని ఎప్పుడూ కష్టమే. శారీరక శ్రమ మొదట ఒళ్ళు నొప్పులకి, తర్వాత నిద్రలేమికి, చివరికి చనిపోవడానికి దారి తీస్తుందని ఎవార్స్ అనుకున్నాడు. ఫెర్నాండే స్కూలు టీచర్ అవ్వాలని అనుకోవడం మంచిపనే అని అతను తల పోశాడు.

తిరిగి అనుకోకుండా లోపల్నుంచీ కాలింగ్ బెల్ వినిపించింది. బాలెస్టర్ ఆశ్చర్యంగా చూసి లేచి లోపలికి వెళ్ళాడు. అందరూ తలతిప్పి చూశారు. బాలెస్టర్ లోపల్నుంచి పరిగెత్తుకు వచ్చి చెప్పులు వేసుకుని కోటు తొడుక్కుంటూ హడావిడిగా ఎవార్స్ దగ్గరికి వచ్చాడు. 'పాపకి గుండెపోటు వచ్చిందట. నేను డాక్టర్ జెర్మెయిన్‌ని తీసుకు రావడానికి వెళుతున్నాను' అని చెప్పి బైటకు పరిగెత్తాడు. ఎవార్స్ ఆ విషయం అందరికీ చెప్పాడు. అందరూ అతని చుట్టూ మూగి ఏం మాట్లాడకుండా విన్నారు. 'బహుశా ప్రమాదం ఏమీ ఉండదులే' వారిలో ఒకతను అన్నాడు. వాళ్ళు తిరిగి తమ పని మొదలు పెట్టారు. అయితే వాళ్ళంతా దేనికోసమో నిరీక్షిస్తున్నట్టు నిదానంగా పనిచేస్తున్నారు.

ఒక పావుగంట తర్వాత బాలెస్టర్ తిరిగి వచ్చాడు. తర్వాత కొంచెం సేపటికి అంబులెన్స్ వస్తున్నట్టుగా సైరన్ శబ్దం వినిపించింది. బాలెస్టర్ రాగానే అందరూ అతని చుట్టూ చేరారు. బట్టలు మారుస్తున్నప్పుడు పాప ఉన్నట్టుండి ఒక్కసారిగా కుప్పకూలిపోయిందని బాలెస్టర్ వారికి చెప్పాడు. ఇలాంటిది ఎప్పుడూ వినలేదని మార్కో అన్నాడు. తర్వాత కాసేపటికి మళ్ళీ అంబులెన్స్ వెడుతున్న శబ్దం వినిపించింది.

తర్వాత పని పెద్దగా నడవలేదు. ఎవార్స్‌కి వెన్నునొప్పి ఇంకా అలాగే ఉంది. గుండె ఇంకా బరువుగానే ఉంది. అతనికి ఎవరితోనన్నా మాట్లాడాలని అనిపించింది. అయితే ఏం మాట్లాడాలో తెలియలేదు. మిగిలిన వాళ్ళ పరిస్థితీ అలాగే ఉంది. వాళ్ళ మొహాల్లో విచారంతో పాటు ఒకలాంటి మొండితనం కూడా కనిపించింది. ఏదైనా విపత్తు వచ్చినప్పుడు వాతావరణం ఒక్కసారిగా మారిపోతుంటుంది. ఎవార్స్‌కి ఒక్కసారిగా ఇంటికి వెళ్ళిపోయి ఫెర్నాండేతో టెర్రస్‌పైన గడపాలని అనిపించింది. యంత్రాలు పనిచేయడం ఆగిపోయింది. అందరూ చేతులు కడుక్కోవడం మొదలు పెట్టారు. ఎస్‌పొజిటో షవర్ కింద స్నానం చేస్తున్నాడు. మామూలుగా అయితే పెద్దగా ఎలుగుబంటిలా ఉండే అతని ఆకారాన్నిచూసి అందరూ నవ్వుతూ ఏదో ఒకటి అనేవారు. అయితే ఇప్పుడు ఎవరూ ఏమీ మాట్లాడలేదు.

లాసల్లే తలుపుతీసుకుని ఒక్కసారిగా లోపలికి వచ్చాడు. అతని జుట్టు రేగిపోయి ఉంది. అతను గుమ్మంలో నిల్చుని అందరివంకా చూస్తూ ఒకటి రెండు అడుగులు నడిచాడు. తర్వాత ఏం తోచనట్టు అలాగే నిలబడి చిన్న గొంతుతో 'గుడ్ నైట్' అని చెప్పి లోపలికి వెళ్ళిపోయాడు. లాసల్లేతో మార్కో ఏమైనా మాట్లాడితే బాగుండని ఎవార్స్ అనుకున్నాడు. అయితే మార్కో స్నానాల గదిలో ఉండిపోయాడు.

ఎవార్స్ అందరితో వెళ్ళి వస్తానని చెప్పి సైకిల్ ఎక్కాడు. అతనికి మళ్ళీ వెన్నులో నొప్పి అనిపించింది. ఇంటికి వెళ్ళాలన్న తొందరలో అతను సైకిల్ గబగబా తొక్కసాగాడు. ఇల్లూ సముద్రమూ అతని ఆలోచనలను వెంటాడాయి. అయితే ఆ చిన్నపాప కూడా అతడిని వెంటాడుతూనే ఉంది. ఆమె గురించి ఆలోచించకుండా ఉండలేకపోయాడు.

ఫెర్నాండే బడి నుంచి వచ్చి చదువుకుంటున్నాడు. ఎవార్స్‌ని చూడగానే "అంతా బాగానే ఉందా" అని అడిగాడు. ఎవార్స్ మాట్లాడకుండా స్నానానికి వెళ్ళిపోయాడు. తర్వాత వరండాలో కూర్చుని ఆకాశాన్నీ, సముద్రాన్నీ చూస్తూ ఉండిపోయాడు. ఫెర్నాండే మంచినీళ్ళు, గ్లాసులు, సోంపుతో చేసిన పానీయం పట్టుకువచ్చాడు. ఎవార్స్ భార్యవచ్చి అతని పక్కనే కూర్చుంది. పెళ్ళయిన తొలి రోజుల్లో ఆమె చేయి పట్టుకున్నంత ఉద్విగ్నంగా ఎవార్స్ ఆమె చేయి పట్టుకుని మొత్తం జరిగిందంతా చెప్పాడు. అతను చెప్పడం ముగించేటప్పటికి చిరుచీకట్లు అలుముకుంటున్నాయి. అతను కాసేపు సముద్రం వంక చూస్తూ ఉండిపోయాడు.

"ఇదంతా అతని స్వయంకృతాపరాధం" ఎవార్స్ తనలో తను అనుకుంటున్నట్టు అన్నాడు. తను మళ్ళీ ఒకసారి యువకుడిగా మారగలిగితే, అప్పుడు ఫెర్నాండే కూడా పక్కన ఉంటే సముద్రంలోకి వెళ్ళి ఈత కొట్టేవాణ్ణి అని ఎవార్స్‌కి అనిపించింది.

అనువాదం: జి.లక్ష్మి e-mail: guttalakshmi62@gmail.com

ఆరోగ్యమే మహాభాగ్యం

మాతృత్వాన్ని దూరం చేసే ఆందోళన

స్త్రీలలో సంతానోత్పత్తి తగ్గడానికి రకరకాల కారణాలతో పాటు ఆందోళన కూడా ప్రధాన పాత్ర పోషిస్తుంది అంటున్నారు అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీ పరిశోధకులు. మహిళలలో ఆందోళన రుతుక్రమం మీద తీవ్ర ప్రభావం చూపుతుందనీ, రుతుక్రమంలో హెచ్చుతగ్గులు కలగడానికి కారణమవుతుందనీ వారు చెబుతున్నారు ముఖ్యంగా వివాహితుల్లో రుతుక్రమంలో అసమానతలు గర్భధారణ అవకాశాలను తగ్గిస్తాయని అంటున్నారు. ఆందోళన తగ్గించుకునేందుకు ఉపయోగించే కొన్ని మందులు కూడా సంతానోత్పత్తిని అడ్డుకుంటాయని స్పష్టం చేస్తున్నారు. సుమారు రెండు వేల మంది మీద ఈ సర్వే నిర్వహించారు. వీరందరూ 21నుంచి 45 సంవత్సరాల లోపు వివాహితులే! వీరిలో కొందరు ఆందోళన నివారణకు మందులు వాడుతున్నారు. మిగతా మహిళలతో పోల్చుకుంటే వీరు గర్భం ధరించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్న విషయాన్ని వీరు గుర్తించారు. ఆందోళన కారణంగానే వీరిలో హార్మోన్ల అసమానతలు ఏర్పడి గర్భధారణ అవకాశాలు తగ్గిపోయాయని వీరు స్పష్టం చేస్తున్నారు. గర్భం ధరించాలనుకునే మహిళలు ముందుగా ఆందోళన, ఒత్తిడిని తగ్గించుకోవాలనీ, ఇందుకు సహజసిద్ధమైన పద్ధతులు పాటించాలే తప్ప మందులు ఉపయోగించకుండా ఉంటేనే మంచిదని వీరు సూచిస్తున్నారు.

గుండెను కాపాడే జీడిపప్పు

జీడిపప్పు అనగానే కొవ్వు పదార్థం అంటూ పక్కకు వెళ్ళిపోతారు గానీ అవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి అంటున్నారు నిపుణులు. జీడిపప్పులో లభించే పీచు, ప్రోటీన్లు, కాపర్, మాంగనీస్, మెగ్నీషియం, ఐరన్ వంటివి పుష్కలంగా లభిస్తాయనీ, ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయనీ చెబుతున్నారు. అంతే కాకుండా జీడిపప్పులో లభించే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయని వీరు చెబుతున్నారు. వీటిని తరచు తీసుకోవడం వలన ఊబకాయం సమస్య కొంత వరకు తగ్గడమే కాకుండా చర్మం అందంగా, ఆరోగ్యంగా ఉంటుందని వీరు అంటున్నారు. రోజుకి 40 గ్రాముల నట్స్ తీసుకోవడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చన్న సంగతి తెలిసిందే! ఈ నట్స్‌లో జీడిపప్పు చేర్చుకుంటే మరింత మంచి ఫలితాలను పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

ప్లాస్టిక్‌తో ఊబకాయం?

రోజు వారీ ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులూ, సబ్బుల కారణంగా ఊబకాయం సమస్య తలెత్తే ప్రమాదం ఉందని అంటున్నారు యూనివర్సిటీ ఆఫ్ జార్జియా పరిశోధకులు. వీటిల్లో ఉపయోగించే రసాయనాల కారణంగా శరీరంలో కొవ్వు నిల్వలు పేరుకు పోయి ఊబకాయం సమస్య తలెత్తే ప్రమాదం ఉందని వీరు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వస్తువులు, సబ్బుల తయారీలో ఉపయోగించే థాలెట్ల కారణంగానే అధికబరువు సమస్య వస్తుందన్న విషయం వీరి పరిశోధనలో వెల్లడైంది. ఈ థాలెట్ల కారణంగా శరీరంలో ఈ కొవ్వు కణాల సంఖ్య అపరిమితంగా పెరిగిపోయే ప్రమాదం ఉందని వీరు చెబుతున్నారు. ఇవి వ్యక్తులలో ప్రత్యుత్పత్తి మీద కూడా ప్రభావాన్ని చూపుతాయని అంటున్నారు. థాలెట్లు శరీరంలో ఏ విధంగా ప్రవేశించి ఊబకాయానికి దారి తీస్తాయన్న విషయాన్ని మాత్రం వీరు స్పష్టం చేయలేదు.

షిఫ్టుల మార్పుతో పక్షవాతం?

పనివేళల్లో తరచు మార్పులు అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయన్న సంగతి తెలిసిందే! ఈ మార్పు పక్షవాతం రావడానికి కూడా కారణమవుతుందని అంటున్నారు టెక్సాస్ యూనివర్సిటీ పరిశోధకులు. ఆలస్యంగా నిద్రపోవడం, సమయానికి తినకపోవడం వంటివి మెదడు పనితీరులో తీవ్రమైన ప్రభావాన్ని చూపడమే కాకుండా పక్షవాతం రావడానికి కారణమవుతాయన్న విషయం వీరి పరిశోధనలో వెల్లడైంది. షిఫ్టుల మార్పులకు వ్యక్తులు అలవాటు పడినంత వేగంగా శరీరం అలవాటు పడదని వీరు చెబుతున్నారు. దీని కారణంగా బాడీక్లాక్(శరీర గడియారం)లో అనేక మార్పులు చోటుచేసుకుంటాయనీ, ఈ కారణంగా షిఫ్టులలో పనిచేసే స్త్రీలకన్నా కూడా పురుషులే పక్షవాతం బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వీరు అంటున్నారు. స్త్రీలలో విడుదలయ్యే ఈస్ట్రోజన్ హార్మోను పక్షవాతం బారి నుంచి స్త్రీలను రక్షిస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఆహారంలో మార్పులు, నిద్రలో అసమానతలు ఒత్తిడి, ఆందోళనలను పెంచుతాయనీ, తద్వారా రక్తపోటులో అసమానతలు ఎక్కువై గుండె జబ్బులు, పక్షవాతం వంటివి వచ్చే అవకాశాలు ఎక్కువ అని వీరు స్పష్టం చేస్తున్నారు. షిఫ్టులలో పనిచేసేవారు కనీసం పది రోజుల పాటు అదే షిఫ్టులో కొనసాగే విధంగా చూసుకుంటే పక్షవాతం బారి నుంచి కొంత వరకూ తప్పించుకోవచ్చని వారు సూచిస్తున్నారు.

-అవినాష్

నిండు నూరేళ్ళు 10

-సింహప్రసాద్
సెల్: 98490 61668

ఎవరో భుజం తట్టగా ఇహానికొచ్చి పడ్డాను.
ఎదురుగా ఎయిర్ హోస్టెస్!
"ఆర్యూ ఆల్‌రైట్ మేడమ్?"
"యస్...యస్...." గబగబా కళ్ళు తుడుచుకున్నాను.
గతాన్ని నెమరువేసుకుంటూ నాకు తెలియకుండానే ఏడ్చానన్న మాట!
మంచినీళ్ళు తెచ్చిచ్చింది. ఒక్క గుక్కలో తాగేశాను.

"ఇంకా ఎంత టైం పడుతుంది?"

"పది నిమిషాల్లో హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండవుతాం మేడమ్" థాంక్స్ చెప్పి సర్దుక్కూర్చున్నాను.

హైదరాబాద్‌లో అడుగుపెట్టగానే విహాన్ పరిస్థితి గురించి ఎవరైనా సమాచారం అందిస్తే బావుణ్ణు! ఎవరు చెబుతారు?

ప్రాంజలి? పోలీస్? విహాన్ ఫ్రెండ్స్? డాడీ?

ఎవ్వరూ చెప్పలేరు. ఎంచేతంటే నా ఫోన్ డెడ్. ముందు అర్జంటుగా చార్జర్ కొనాలి. అప్పుడే లోకంతో సంబంధం పునరుద్ధరింపబడుతుంది.

ఫ్లయిట్ ల్యాండయింది.

హ్యాండ్ లగేజీ తప్ప మరేం లేదు. విమానం దిగి తిన్నగా బయటికి నడిచాను.

టాక్సీ ఎక్కాను. 'భగవాన్! విహాన్‌కి ఏమీకాకుండా చూడు!' కళ్ళు మూసుకుని ప్రార్థించాను.

దారిలో చార్జర్ కొని టాక్సీలో చార్జింగ్ పెట్టాను. మెల్లగా సెల్ ప్రాణం పోసుకోసాగింది.

ప్రాంజలికి ఫోన్ చేశాను.

'నీ సెల్‌కేం రోగం వచ్చిందే.."

> ### జరిగిన కథ
>
> పెళ్ళి తర్వాత కూడా ప్రియుడు విహాన్ జ్ఞాపకాలను మరిచిపోలేకపోతుంది విజ్జీ. ఇంతలోనే ఆత్మహత్య చేసుకోబోతున్నట్టు ఆమెకు మెసేజ్ ఇస్తాడతను. అతన్ని రక్షించేందుకు భర్తను కూడా లక్ష్యపెట్టకుండా అర్ధరాత్రి పూనే నుండి హైదరాబాద్ బయలుదేరుతుంది విజ్జీ. ఆమె ఆలోచనలు గతంలోకి జారుకుంటాయి. విహాన్ నటుడు, ఒక పబ్‌లో బౌన్సర్ కూడా. అతన్ని ప్రేమిస్తుంది. పెళ్ళికి మొదట అభ్యంతరం చెప్పినా తర్వాత ఓకే అంటాడామె తండ్రి. ఈ లోపు విహాన్ అనేక ఆరోపణలతో జైలు పాలవుతాడు. చివరకు తండ్రి చెప్పిన సంబంధమే చేసుకుంటుంది విజ్జీ.
>
> -ఆ తర్వాత....

"విహాన్?"

'కలవలేదే. ఇది వరకటి రూంలో ఉండటం లేదట".

"ఇప్పుడెలా? అతడికోసం ఎక్కడ వెదకను?"

"నువ్వు సిటీ కొచ్చేశావా?"

"ఫ్లయిట్ దిగి కేపీహెచ్‌బీ వెళ్తూ నీకు ఫోన్ చేశాను.."

"నువ్వు తొందరపడుతున్నావు విజితా. నువ్విప్పుడు ఫ్రీగాళ్‌వి కాదు ఒకరికి భార్యవి. ఇల్లాలివి. నీకో కుటుంబం ఉంది. ఆపైన మమ్మీడాడీ, వాళ్ళ పరువూ ప్రతిష్ఠా ఉన్నాయి".

"పెళ్లికీ, స్నేహానికీ ముడిపెడతావేంటే? నేనేం తప్పు పని చెయ్యట్లేదు".

"మీ ఆయన అలా ఆలోచించకపోవచ్చు. నువ్వు స్నేహం ముసుగేసుకున్నావని ఈ సమాజం నిన్ను నిందిస్తుంది. నువ్వెంత రిస్క్ తీసుకుంటున్నావో నీకు తెలీటం లేదు. ఎప్పుడో పారిపోయిన వాడికోసం.... నా మాటవిని తిరిగెళ్ళిపో..."

"ప్లీజ్ ప్రాంజలీ. అతడి స్థానంలో నువ్వున్నా, నేనున్నా అలాగే చేద్దుం. ట్రై టు అండర్‌స్టాండ్ హిజ్ మెంటల్ ఎగోనీ. టార్చర్...!"

"అతడు ఆల్రెడీ సూసైడ్ చేసేసుకున్నాడనుకో, నువ్వెళ్ళి చేసేదేం ఉండదుగానీ, ఆ కేసులో నువ్వు ఇరుక్కు పోతావేమో ఆలోచించు. మీ స్నేహాలూ, తిరుగుళ్ళూ, ఒత్తిళ్ళూ ఆఖరి ఫోన్‌కాల్‌లో తవ్వి తీసి పోలీసులు స్టోరీ అల్లేస్తారు. టీవీవాళ్ళు బ్రేకింగ్ న్యూస్‌లు చేసేస్తారు. అప్పుడు నీ కాపురం నిలుస్తుందా? మీ ఆయన, డాడీ, మావగారూ నిన్ను గౌరవిస్తారా?"

"నన్ను సైడ్‌ట్రాక్‌కి లాగకు. అతడు ఆత్మహత్య చేసుకోబోయే ముందు నేను గుర్తొచ్చానే. అంటే అతడి మనసులో నేనింకా ఉన్నాను. అతడు ఏం మెసేజ్ చేశాడో తెలుసా? ఐ స్టిల్ లవ్యూ! అదే ఆ ఒక్కవాక్యమే నన్ను అతడి కోసం ఆరాటపడేలా చేసింది. ఆందోళనతో ఊగిపోయేలా చేసింది. అంతదూరం నుంచి వచ్చేలా చేసింది...!"

"పిచ్చిసెంటిమెంట్లొద్దు. ఒకవేళ ఏ మిరాకిలో జరిగి చావకుండా బతికున్నాడనుకో, నువ్వే నా ప్రాణం అన్నాడనుకో, అతడితో లేచిపోగలవా? నీ సంసారాన్ని ఎడం కాలితో తన్నెయ్యగలవా?"

"డోంటాక్ రబ్బిష్. నీకు మళ్ళీమళ్ళీ చెబుతున్నాను. అతడు మొదట మన స్నేహితుడు. తర్వాతే నా ప్రియుడు. స్నేహితులుగా అతన్ని ఆపదనుండి రక్షించడం మన బాధ్యత".

"ఆర్గ్యూ చెయ్యడానికి బావుంటుంది గాని ఆచరించడానికి బావోదు. నమ్మడానికీ బాగోదు".

"ఆడవారికి మగస్నేహితులూ, మగవారికి ఆడ స్నేహితులూ ఉండకూడదా? ఒకరి అభివృద్ధిని ఒకరు, ఒకరి క్షేమాన్ని ఒకరు కాంక్షించ కూడదా?"

"ఆ బంధం స్నేహం వరకే పరిమితమైనప్పుడు చేయొచ్చు. కానది ప్రేమ బంధంగా మారినప్పుడు, కొన్నాళ్ళ తడితో అంటకాగినప్పుడు ఎవరూ ఆ దృష్టితో చూడరు.



నీది కేవలం స్నేహమే అని భావించరు. ఆ స్నేహం కోసమే పూనే నుంచి రాత్రికిరాత్రే ఇంతదూరం వచ్చావంటే బొత్తిగా నమ్మరు. ఇంకోటేదో ఉందనుకుంటారు. ఆఖరికి విహాన్ కూడా!"

"షటప్"

"నేనూ స్నేహధర్మం గానే చెప్పాల్సింది చెప్పాను. ఒక స్నేహితురాలిగా నా ధర్మం నేను నిర్వర్తించాను. ఏం నిర్ణయం తీసుకున్నా ఏ దారి తొక్కినా నీ ఇష్టం. ఒక్కడుగు ముందుకు వేసేముందు మీ ఆయన్ని గుర్తుతెచ్చుకో చాలు. బై..."

ప్రాంజలి నా బుర్ర పాడుజేసింది. నిస్త్రాణగా సీటు వెనక్కి వాలాను.

విహాన్ సూసైడ్ మెసేజ్ చూడగానే ఒక ఫ్రెండ్‌గా స్పందించాను. అతడి క్షేమాన్ని కాంక్షించాను. ఎలావోలా ఆ ఉపద్రవం నుండి రక్షింపబడాలని ఆశిస్తూ వచ్చాను.

అది తప్పా? నేరమా? పాపమా?

"అదే జేఎన్‌టీయూ. ఎటు వెళ్ళాలి"

డ్రైవర్‌కి డైరెక్షన్స్ చెప్పాను.

విహాన్ ఒకప్పటి రూంముందు నిలబడ్డాను. అతడి రూమ్మేట్స్ నన్ను చూసి విస్తుబోయారు.

అందరి ముఖాలూ విషాదాన్ని పులుముకున్నాయి. ఒకడుగు ముందుకొచ్చి 'ఆ మెసేజ్ నిజమేనా?' అడిగాడు.

"నువ్వే చూడు..." సెల్‌లోని మెసేజ్ చూపించాను. అంతా తొంగి చూశారు.

"రాత్రి పోలీసులొచ్చి అడిగారు. ఓ గంటక్రితం మీ ఫ్రెండ్ వచ్చింది. జైలు నుంచి విడుదలయ్యాక ఇక్కడికి రానేలేదు. అ తర్వాత మాకు కనిపించనూ లేదు. వాడి సామానూ ఇక్కడే ఉండిపోయింది..."

నిస్త్రాణమై దిక్కులు చూస్తోంటే ఒకరు కుర్చీ ముందుకు జరిపారు. కూలబడ్డాను.

"ఎక్కడుండొచ్చు"

"అదే తెలీడం లేదు. లేకపోతే ఈ పాటికి జల్లెడ పట్టేసే వాళ్ళం".

"ఏం జేసేవాడో కూడా తెలిసే అవకాశం లేదు కదా?"

"ఊహు?"

"వాళ్ళ ఊరికి తిరిగెళ్ళి పోయుండొచ్చు..." ఒకరన్నారు.

"పాయింటే. అక్కడికే వెళ్ళుండొచ్చు. విహాన్‌కి వాళ్ళమ్మంటే ప్రాణం. తమకోసం అష్టకష్టాలు పడుతోందని వాపోతూండేవాడు. వాళ్ళ ఊరూ, వివరాలూ మీకేమైనా తెలుసా?" ఎన్నోరోజులు ఎన్నో వందల గంటలు ఎన్నో రకాల కబుర్లు చెప్పుకున్నాం గాని అతడి ఊరిపేరు కూడా తెలుసు కోలేదు. ఇందుకేనేమో ప్రేమ గుడ్డిదంటారు!

"మీకు తెలీదా?" నా వంక చిత్రంగా చూసి, బుర్ర గోక్కుంటూ "నందిగామ పక్కనున్న విలేజ్..." అన్నాడు.

"అది చిన్న పల్లెటూరు. అక్కడికెళ్తే అతడి ఇల్లు అదీ ఈజీగానే తెలుస్తుంది.." మరొకరన్నారు.

"మీరెవరైనా తోడు రాగలరా?"

ముఖముఖాలు చూసుకున్నారు. ఇబ్బందిగా మొహాలు పెట్టారు. "వాళ్ళ ఊరే కదా వాళ్ళ వాళ్ళంతా సపోర్టుగా ఉంటారు. మిగతా కార్యక్రమం కానిచ్చేస్తారు. ఇక మేమొచ్చి చేసేదేముంటుంది. పైగా సెలవు పెట్టాలి..."

విహాన్ చనిపోయినట్లే మాట్లాడుతున్నారు!

బాధగా చూసి లేచాను.

"అక్కడికెళ్ళగానే ఫోన్ చెయ్యండి. మరచిపోవద్దు సుమా" ఒక స్లిప్ మీద రెండు నెంబర్లు రాసిచ్చారు.

టాక్సీ పిలిపించాను.

ఇప్పుడేవిటి చెయ్యడం? తిన్నగా విహాన్ ఊరుకి వెళ్ళడమా? ఇంటికెళ్ళి అమ్మానాన్నలకి చెప్పి, కాసేపు రిలాక్సై, ఎవర్నైనా వెంటతీసుకుని వెళ్ళడమా?

ఇంటికెళ్తే చాలా టైమ్ వేస్టవుతుంది. గనుక తిన్నగా వెళ్ళిపోవడమే బెటర్.

చావుబతుకుల మధ్య కొట్టాడుతోంటే సపోర్ట్ ఇవ్వవచ్చు. మెరుగైన మెడికల్ కేర్ అందించొచ్చు.

దురదృష్టవశాత్తూ అటూఇటూ అయితే కడ చూపైనా దక్కుతుంది.

కళ్ళు కన్నీటి మేఘాలయ్యాయి.

సన్నిహితులు దూరమైతేనే ఎంతో బాధగా ఉంటుంది. శాశ్వతంగా దూరమైతే ఆ బాధ వర్ణనాతీతం. వార్ధక్యం వచ్చాక సహజ మరణం సిద్ధిస్తే కొంతలో కొంత ఊరట. అలాగాక యుక్త వయసులో బాధ్యతల నడుమ, నిష్పూచీగా ఆత్మహత్య చేసుకుంటే అయిన వాళ్ళ గుండెలు వేయి వక్కలవడం ఖాయం.

ఎందుకలాంటి మూర్ఖపు సాహసానికి తల పడి ఉంటాడు?

ఉపాధి దొరకలేదనా? చక్కని కెరీర్‌కి గండి పడిందనా? ప్రేమ విఫలమైందనా? నేను వేరే పెళ్లి చేసుకున్నాననా?

ఆత్మహత్యకు కారణాలు సమాజం నుంచే ఉత్పన్నమవుతాయంటారు. వ్యక్తికీ సమాజానికీ మధ్య ఏర్పడ్డ ఘర్షణ వల్ల ఆత్మహత్య జనిస్తుందంటారు.

ఆత్మహత్యని ఆత్మ విచ్ఛిన్నతిగా పరిగణించాడు ఫ్రాయిడ్. ఇతరులపై ఎక్కుపెట్టబడ్డ క్రోధం తన మీదకి మళ్ళించినపుడు మృత్యు వాంఛ పుడుతుందన్నాడు.

ఆ దృష్టితో ఆలోచిస్తే విహాన్ కోపం ఎవరి మీద?

జెమినీనాయుడి మీదా? సమాజం మీదా? లేక నా మీదా?

ఆల్‌ఫ్రెడ్ అడ్లర్ అన్నట్లు ఆత్మహత్య ద్వారా ఇతరులకు వేదన కలిగించడమే లక్ష్యమైతే ఆ లక్ష్యం జెమినీ నాయుడు కాబోదు. అతడికేం, హాయిగా ఉంటాడు. ఇలా జరిగిందని తెలిస్తే సంతోషపడినా పడతాడు. ఆ సంగతి విహాన్‌కి తెలీకపోదు.

ఇక మిగిలినవి సమాజమూ నేనూ.

సమాజం ఒక స్రవంతి. మొదట అయ్యో అంటుంది. ఆ తర్వాత రాళ్ళేస్తుంది. సో, దానికి వేదన కలుగుతుందనుకోను.

నాకు మాత్రం బాధా, ఆవేదనా తప్పవు జీవితాంతం. నన్ను వేదనకి గురిచేయడం విహాన్ ఉద్దేశం అవ్వదు. అతడు నన్ను ప్రేమించాడు తప్ప ద్వేషించలేదు.

ప్రేమరాహిత్యం వల్లే ఆత్మహత్య చేసుకుంటారంటారు మానసిక శాస్త్రవేత్తలు.

ప్రతి మనిషికీ తనని ప్రేమించే మరో వ్యక్తి కావాలి. తనూ ఇతరులను ప్రేమిస్తాడు. తనెవరూ ప్రేమించి అభిమానించి, తనకోసం ఒక కన్నీటి బొట్టు రాల్చే వాళ్ళు లేరని గ్రహించినప్పుడు, తన ఉనికికి అర్థం లేదనిపించి ఆత్మ వినాశనానికి పూనుకుంటారు.

ఆర్థిక సమస్యల్ని పరిష్కరించుకోలేక ఆత్మహత్యని పరిష్కార మార్గంగా ఎన్నుకుంటారు. దానితో బాటు బాంధవ్యాల నైరాశ్యం, మానసిక శూన్యత, బతుకు అర్థహీనంగా కన్పించడం, స్తబ్ధత - వారిని అందుకు పురిగొల్పుతాయి.

చనిపోతే చాలు విముక్తులవుతామన్న భ్రమలో కూరుకుపోతారు.

దేని నుంచి, ఎవరి నుంచి విముక్తి? కేవలం తన బతుకు నుంచి, బాధ్యతల నుంచి మాత్రమే. తన దారి తను చూసుకుంటే తనమీద ఆధారపడ్డవాళ్ళు, నమ్మినవాళ్ళు ఏమవుతారన్న ఆలోచన చెయ్యరు.

ఇదంతా ఆత్మహత్య చేసుకోబోయిన విహాన్‌కి ఎవరైనా చెప్పిఉంటే ఎంత బావుణ్ను! కనీసం చావుని ఒక్క గంట వాయిదా వేసి జీవితం విలువ గురించి బోధించి ఉంటే ఎంతెంత బావుణ్ను!

అలాచెప్పే ఓ హితుడు, ఓ ఆదరణ, ఓ మాట సాయం, మేమున్నామన్న భరోసా - విహాన్‌కి లభించాయో లేదో!

సమాజ బాధ్యతా తక్కువ కాదు.

మానసిక ఒత్తిళ్ళు, వేదనలు, ఆర్థిక తొక్కిళ్ళు కలిసిరాని పరిస్థితులు, అనురాగ రాహిత్యాలు, సమాజంలో లేకపోతే ఆత్మహత్యలే ఉండవు. అలాంటి సమాజావిష్కరణ త్వరగా సాధ్యమైతే బావుణ్ను!

గాఢంగా నిట్టూర్చాను.

డ్రైవరు వెనుదిరిగి చూసి మళ్ళీ రోడ్డు మీద దృష్టి నిలిపాడు.

వెలుగు చీకట్లతో కలనేత నేస్తోంటే విహాన్ వాళ్ళ గ్రామంలో ప్రవేశించాం.



ఆత్మహత్య ద్వారా ఇతరులకు వేదన కలిగించడమే లక్ష్యమైతే విహాన్ ఎవరిమీద తన గురి సంధించాడు! తనదారి తనుచూసుకుంటే అతన్ని నమ్ముకున్నవాళ్ళ సంగతేంటి? ఈ విషయం అతడికెవరైనా చెబితే బాగుణ్ను. అలా చెప్పే ఒక హితుడు, ఓ చిన్న భరోసా అతనికి లభించాయో లేదో? పరిపరి విధాలుగా ఆలోచిస్తోంది విజ్జీ. ఇంతకూ విహాన్ ఆత్మహత్య చేసుకున్నాడా? అతను ఎక్కడున్నాడు?

సినిమాల్లో తప్ప పల్లెల్నీ, పల్లెజీవనాన్నీ చూడలేదు. వాళ్ళ కష్టసుఖాలూ నాకు తెలీవు. అప్పుడెప్పుడో ఓసారి నన్నిక్కడికి తీసుకెళ్తాననీ, అమ్మకి పరిచయం చేస్తాననీ ఎంతో ఆశగా అడిగాడు విహాన్.

నేనే ఏదో కారణం చెప్పి వాయిదా వేశాను.

అతడితో కలిసి జంటగా రావాల్సిన ఊళ్ళోకి ఒంటరిగా అతడేమయ్యాడోనన్న పుట్టెడు ఆందోళనతో, ఆవేదనతో అడుగుపెడుతున్నాను.

కారు ఆపి విహాన్ ఇల్లెక్కడో కనుక్కున్నాను.

అతడు చూపించిన ఇంటివైపెళ్తోంటే ఎలాంటి దృశ్యం కంటబడుతుందోనని ఆందోళనగా ఉంది.

నా గుండెల్లో ఉద్వేగపు సవ్వడి అంతకంతకూ అధికమవ్వసాగింది!

•••

విహాన్ ఇంటి ముందు జనం లేరు. ఎలాంటి హడావిడీ లేదు. మరెలాంటి రోదనలూ విన్పించట్లేదు.

వెల్లువలా ఆనందం తరలి వచ్చింది. నన్ను ఊపేసింది.

థాంక్‌గాడ్! విహాన్‌కేమీ కాలేదు! బతికే ఉన్నాడు!

కొండంత రిలీఫ్ ఫీలయ్యాను.

కారు దిగి ఇంటిని పరిశీలనగా చూశాను.

ఎత్తరుగుల పెంకుటిల్లు, మట్టి అరుగుల మీద ముగ్గులు పెట్టి ఉన్నాయి. ఇంటి కప్పు ఒక పక్కకి ఒరిగి ఉంది. పెంకులూ పలచగా పరచుకున్నాయి.

అరుగెక్కి వెళ్ళి లోపలికి చూశాను. అలికిడేమీ లేదు.

"హలో... లోపల ఎవరూ?"

జవాబు రాలేదు. పక్కింటావిడ కారునీ, కారులో దిగిన నన్ను చూసి పెరటివైపు వెళ్ళి బిగ్గరగా అంది. "శాంతమ్మొదినా, మీ ఇంటికెవరో వచ్చారు".

"ఈ వేళప్పుడు ఎవరొచ్చారబ్బా..." పమిట చెంగుతో చేతులు తుడుచుకుంటూ లోపల్నుంచి వచ్చింది శాంతమ్మ.

ఆవిడకి యాభైఏళ్ళో అంతకన్నా తక్కువేనో ఉంటాయి. కాని అరవై ఏళ్ళ దానిలా కనిపిస్తోంది. బక్కగా ఉంది. మొహం పీక్కుపోయి ఉంది. నుదుట బొట్టులేదు. నూలు చీర కట్టుకుంది.

పమిట భుజం మీదకి లాక్కుని "ఎవరూ" అనడిగింది.

"మీరు విహాన్ అమ్మగారా?"

అవునంటూ తలాడించి ఆ వెంటనే అడిగింది "మా అబ్బాయెలా ఉన్నాడు?"

అంటే అతను ఇక్కడ లేడు. అతడు ఆత్మ

హత్య చేసుకోవటం గురించి ఈవిడకేమీ తెలీదు!

అయితే... అయితే... ఎక్కడ్నుంచి నిన్నరాత్రి మెసేజ్ ఇచ్చినట్టు? ఇప్పుడు బతికి ఉన్నట్లు లేక..!

అంతులేని నీరసం ఆవహించింది. తూలి పడ బోయాను. మరి నిలబడగల శక్తి లేనట్టు ఆ పక్కనే ఉన్న ఒక చేయిలేని కుర్చీని లాక్కుని కూర్చున్నాను.

"కళ్ళు తిరుగుతున్నాయా? ఎండనపడి వచ్చావా? కూర్చోమ్మా... నెమ్మదిస్తుందిలే.." తన పమిటతో నా ముఖం తుడిచింది.

"నా మతిమండ. ఇంటికొచ్చిన మనిషిని లోపలికి రమ్మన లేదు. కూర్చోమనలేదు చూడూ. ఏమను కోకమ్మా. ఆయన పోయినకాడ్నుంచీ మతి మతిలో ఉండట్లేదనుకో.."

"ఆయనంటే.."

"విహాన్ వాళ్ళ నాన్న. ఇంటాయనపోతే ఇల్లు కూలిపోయి నట్టేనమ్మా.." లోపలికెళ్ళి మంచినీళ్ళ గ్లాసుతో వచ్చింది.

"మా అబ్బాయి బావున్నాడు కదా?" నా వంక ఆరాగా చూస్తూ అడిగింది.

నీళ్ళు తాగుతున్న నాకు పొలమారింది.

"ఎవరో తలచుకుంటున్నారమ్మా. చిరంజీవ చిరంజీవ.." తల మీద తడుతూ అంది.

అప్పుడెప్పుడో ఒకరోజున విహాన్‌కి పొలమారితే నేను అచ్చం ఇలాగే అన్న సంగతి స్మృతి పథంలో మెదిలింది.

విహాన్ చిరంజీవిగా ఉండాలి!

"బాగానే ఉన్నాడు.." మాటలు తడబడు తోంటే అన్నాను.

"ఎంత చల్లనిమాట చెప్పావు తల్లీ. నా ఆయుష్షు కూడా పోసుకుని నిండు నూరేళ్ళు చల్లగా బతుకు. రాత్రి అబ్బాయి ఫోనుచేశాడు. వాడితో మాట్లాడాక కంటిమీదకి కునుకొస్తే ఒట్టు. మధ్యాహ్నం అన్నం తినాలనిపించలేదు. వండిన అన్నమంతా అలాగే ఉండిపోయింది.

"విహాన్ ఏమన్నాడు?" అదుర్తోన్న గుండెల్తో అడిగాను.

"ఏదేదో చెప్పుకొచ్చాడు పిచ్చి నాన్న. మాకేమీ చెయ్యలేక పోతున్నానన్నాడు. మళ్ళీ కష్టాల కొలిమి లోకి తోసేస్తున్నానన్నాడు. క్షమించమని ఏడుస్తాడు. నన్ను చూడాలనిపిస్తోంది, ఆ మాటా అన్నాడు. వచ్చెయ్యరా అంటే రాలేనంటాడు. చాలాదూరం వెళ్ళాలంట బిడ్డ. ఎప్పుడొస్తానో ఏమో, ఏమీ చెప్పలేనన్నాడు. ఎక్కడున్నా సుఖంగా ఉంటే చాలురా అబ్బాయ్ అన్నాను. ఎప్పుడూ ఇలా మాట్లాడలేదు బిడ్డ. వాడికేవయిందో, ఏ పురుగు కుట్టిందో. నా బిడ్డ చల్లగా ఉన్నాడు కదమ్మా!"

విహాన్‌కి, ఆవిడా నేనూ రెండు కళ్ళలాంటి వాళ్ళం. అత్యంత ఇష్టమైన వాళ్ళం. అందుకే ఆవి డతో మాట్లాడాడు. నాకు ఎస్సెమ్మెస్ ఇచ్చాడు. రెండూ జరిగింది నిన్న రాత్రే!

సందేహం లేదు. రాత్రి విహాన్ ఆత్మహత్య చేసు కునే ఉంటాడు!

చిట్టచివరి ఆశాదీపమూ ఆరిపోయింది. మొదలు తెగిన మానునయ్యాను. హోరున భోరున ఏడ్చాను.

"ఏవయిందమ్మా. ఆ కన్నీళ్ళేంటీ? మా విహాన్ క్షేమంగా ఉన్నాడు గందా! చెప్పు తల్లీ నీకెంతైనా

నవ్యవీక్లి-నాటా సంయుక్త నిర్వహణలో బహుమతి పొందిన కవిత

చెట్టు వీలునామా

ఏ కాకి ఊసేసిన గింజనో
ఇలా అడవిలో ఏకాకిగా మిగిలిపోయాను!
ఎన్ని ఋతువులు కుదిపేశాయో?
ఎన్ని తుపానులు పలకరించాయో?
సరి సమానంగానే అన్నింటినీ
కౌగిలించుకున్నా!
చిట్టచివరికి
నేను ఎదురుచూడని
ఒక చివరి వేసవి
రానే వచ్చింది

ఆశలన్నీ
శిశిరపు ఆకుల్లా
రాలిపోయాయి..
ఎండుటాకులు
మట్టిలో కలిసిపోయినా
తెలియనంత నిశ్శబ్దం కమ్ముకుంది!
వసంతం కోసం
వేచి చూసే సమయం
మిగల్లేదు!

ఏ గొడ్డలో
నన్ను నిట్టనిలువునా
చీరెయ్యడానికి
అడవిలో వెదుక్కుంటూ
తిరుగుతోంది!

దూరదేశాల ఊసులు
చెప్పే పిట్టలు
తప్పించుకు తిరుగుతున్నాయి!
గాలి కూడా వాలడం లేదు
కార్చిచ్చుగా రగులుదామని
కావేసి కూర్చుంది!
స్తంభించిపోయిన శూన్యం
దిగులుగా చూస్తోంది
ముగింపు కన్నా భరించలేనిది
విషాదపు నిరీక్షణ
ఆత్మాహుతి చేసుకుందామంటే
చెట్టుకి చావడం తెలీదు!
ఏ చిట్టచివరి కట్టెగానో రగిలి-
వెలుగుని పంచాలి!
ఒక్క కడుపు అయినా నింపాలి!

-తోట ప్రసాద్
సెల్: 95817 36303

పుణ్యం ఉంటుంది. అసలే వాడు ఫోన్ చేసిన కాడ్నుంచీ కాలూ చెయ్యీ ఆడటం లేదు. మనసు మన సులో ఉండట్లేదు. నా బంగారు తండ్రి బంగా రంలా ఉన్నాడని చెప్పమ్మా..." నా చేతులు పట్టు కుని గుంజుతూ బావురుమంది శాంతమ్మ.

ఏమయిందేవయిందంటూ ఇరుగూ పొరుగూ పరుగు పరుగున వచ్చారు.

ఆ ఆకస్మిక పరిణామానికి విస్తుబోయాను. గబగబా కళ్ళు తుడిచేసుకున్నాను.

"మా విహాన్‌కి ఏవయింది?" గుచ్చి చూస్తూ అడిగారు.

'అబ్బే ఏం కాలేదు. వీరేవో సంగతులు చెబు తోంటే నాకింకేదో గుర్తొచ్చి ఏడ్చేశానంతే" సర్ది చెప్పడానికి ప్రయత్నించాను.

"నిజంగా మావాడు పచ్చగా ఉన్నాడు గదమ్మా? నా మీద ఒట్టేసి చెప్పు.." నాచెయ్యి తన తల మీద పెట్టుకుని కన్నీళ్ళతో అర్థిస్తున్న ఆ మాతృ మూర్తికి ఏమని జవాబివ్వను? అసలు నాకేం తెలుసని?!

ఆశ ఊడకపోతే ఆమె కుప్పకూలి పోవడం ఖాయం?

"నిక్షేపంలా ఉన్నాడు. మీరు కంగారుపడొద్దు. కన్నీరు పెట్టుకోవద్దు. అతడికి ఆయుఃక్షీణం!" నా కంటి నుంచి నీటి చుక్కలు జారుతోంటే అన్నాను.

ఆవిడ గబగబా పమిట చెంగుతో కళ్ళు తుడుచు కుంది.

"అయిదారు నెలల క్రితం విహాన్‌ని పోలీ సులు తీసుకెళ్ళడం టీవీలో చూసింది. అప్పట్నుంచీ మనిషి మనిషిగా ఉండట్లేదు. వాడికేదో జరగబో తున్నట్టూ, ఎవరో చేతబడి చేసినట్టూ ఒకటే ఇదై పోతోంది. అర్థరాత్రుళ్ళు లేచి ఏడుస్తూ కూర్చుం టుంది. ఇదివరకో పెద్ద దెబ్బ తిన్నది. ఇంకో దెబ్బ తగుల్తుందేమోనని మా పిన్ని భయం" ఒకతను అన్నాడు.

అయితే పదిరోజుల పాటు జైల్లో ఉన్న సంగతి తెలీదన్న మాట. తెలిస్తే?

అప్రయత్నంగా గుండెల మీద చేతులు పెట్టు కున్నాను.

"ఇంతకీ మీరెవరు?" ప్రశ్నించాడతను. ఎందు కొచ్చారన్న ప్రశ్న అతడి చూపుల్లో వేళ్ళాడుతోంది!

'నేను విహాన్ ఫ్రెండ్‌ని. హైదరాబాద్‌లో ఉంటాను. ఓ పనిమీద ఈ ఏరియా కొచ్చాను. విహాన్ ఎప్పుడూ వాళ్ళమ్మ గురించి గొప్పగా చెబు తుంటాడు. ఎలాగూ ఇటుకేసి వచ్చాను కదా చూసి వెళ్దామని వచ్చాను.."

"మా అమ్మే! మా తల్లే!" నా బుగ్గలు పుణికి మెటికలు విరిచి మురిసిపోయింది శాంతమ్మ.

"చల్లని మజ్జిగ తెస్తానుండు.." ఆమె లోపలి కెళ్ళింది.

ఇరుగూపొరుగూ నా వంకా నా మెడలోని నల్లపూసల వంకా చూసి ఏదేదో చెప్పుకుంటూ వెళ్ళిపోయారు.

ఇంటికి చుట్టాలొచ్చారని ఎవరో చెప్పారు కాబోలు పరుగున వచ్చారు ఒకమ్మాయి, ఇద్దర బ్బాయిలూ.

అమ్మాయి పెళ్లీడుకొచ్చింది. పెద్దబ్బాయికి 15-16 సంవత్సరాలుంటాయేమో, చిన్నవాడికి ఇంకో

రెండేళ్ళు తక్కువ ఉండొచ్చు.

విహాన్ తనువు చాలిస్తే వీళ్ళభారం ఈ పెద్ద బ్బాయి లేత రెక్కలమీద పడుతుంది. మోయగలడా? ఆ బరువుకి నలిగి కుంగి పోతాడా? ఎంత దారుణం భగవంతుడా!

మజ్జిగ తెచ్చిచ్చి పిల్లల్ని పరిచయం చేసింది శాంతమ్మ. అదేం చిత్రమో గాని ఇంటిల్లపాదీ బక్క చిక్కి ఉన్నారు. జన్మజన్మల బెంగ మోస్తున్న ట్లుగా ఉన్నారు!

"ఆయన మమ్మల్ని నట్టేట ముంచిపోయినా, చిన్నోడైనా అబ్బాయి నడుం బిగించి నిలబడ్డాడు. లేకపోతే మేమెవరం ఇలా బతికి ఉండేవాళ్ళం కాదు.."

'మా అన్నయ్య సినిమాల్లో నటిస్తున్నాడా?" మెరుస్తోన్న కళ్ళతో అడిగింది చెల్లెలు.

"తనకి సరిపోయే పాత్ర ఇంకా దొరకలేదు. దాని కోసమే చూస్తున్నాడు. అన్నట్టు అసలు సంగతి మరిచిపోయాను. విహాన్ హైదరాబాద్‌లో లేడు. ఇక్కడా లేడు. మరింక ఎక్కడున్నాడో ఏమిటో మీకే మైనా తెలుసా?"

"ఊహూ" తల అడ్డంగా ఊపింది శాంతమ్మ.

"రాత్రి ఎక్కణ్ణుంచి ఫోన్ చేశాడు?"

"తెలీదమ్మాయ్. ఆ ఊసులేం చెప్పడు. అయి

దారు నెలల్నుంచి మాకు డబ్బూ పంపడం లేదు. ఏం కష్టాల్లో ఉన్నాడో ఏమో పాపం. మునుపు ఠంచ నుగా పంపేవాడనుకో. అయినా ఆ ఊసెత్తలేదు, బిడ్డ బాధపడతాడని. మా తిప్పలేవో మేమే పడుతున్నాం..."

విహాన్ ఆచూకీ ఎలా తెలుసుకోవడం? ఎక్క డని వెదకటం?

నా సెల్ మోగింది. గబుక్కున హ్యాండ్ బ్యాగ్ లోంచి తీసి చూశాను.

రాజేశ్వర్!

నిట్టూర్చాను. "హలో.."

"ఎక్కడున్నావ్? ఎలాఉన్నావ్ విజితా?" ఆత్రంగా అడిగాడు.

"ఫైన్..."

"మీ ఇంటికెళ్ళలేదుట? అంకుల్ చెప్పారు.."

"నేనొచ్చినట్టు వాళ్ళకి చెప్పలేదు.."

"విహాన్..?!"

"ఇంకా కలవలేదు. ఏమీ తెలీలేదు. ఆ పని మీదే ఉన్నాను. తర్వాత చేస్తాను. నా గురించేం వర్రీ కావద్దు. అయామ్ ఆల్‌రైట్. మమ్మీ డాడీ అడి గితే చెప్పు.."

"నైట్‌కి మీ ఇంటికెళ్ళిపో.. ఐ మిస్ యూ, బై...'

సెల్ బ్యాగ్‌లో పెడుతోంటే,,, "మీ ఆయనా!" అనడిగిందావిడ.

తలాడించాను.

"తోడు ఉండటమంటే ఇదేనమ్మా. ఒకరికొకరు బాసటగా నిలుస్తారు. ఎలా ఉన్నారోనని ఆరా తీస్తారు. అతీగతీ పట్టించుకుంటారు. సంతోషం వస్తే పంచుకోడానికీ, ఏడుపొస్తే భుజం మీద తలపెట్టుకుని ఏడవడానికీ ఒకతోడు ఉండాల్రా అబ్బాయ్ అని చెవినిల్లు కట్టుకుని పోరాను. సంబం ధాలూ చూశాను. పెళ్లికి ససేమిరా అన్నాడు. చెల్లి పెళ్లి చెయ్యాలీ, తమ్ముడు పది పాసవ్వాలీ అంటూ కూర్చున్నాడు! వయసొచ్చాక ఒంటరిగా ఉండ కూడదమ్మా. పిచ్చిపిచ్చి ఆలోచన్లొస్తాయి. మనిషికి, మనిషి తోడే బలం, బలగం, భాగ్యం, బతుకు!" కళ్ళొత్తుకుంది.

విహాన్ మరెప్పటికీ తిరిగి రాని తీరాలకు వెళ్ళాడనీ ఇంకెప్పటికీ కన్పించకపోవచ్చనీ తెలిస్తే వీళ్ళేమవుతారు?

నాలో బాధ సుళ్ళు తిరిగింది. కన్నీరు బిగబట్టాను.

"అక్కడెవర్నైనా ప్రేమించి పెళ్లాడాడేమో?" అడక్కూడదను కుంటూనే అడిగాను.

"వాడలాంటివాడు కాదు. నిప్పు అనుకో. ఆ మద్దెన టీవీలోని ఆడోళ్ళని మా వాడు ఏడిపిస్తున్నాడని అంతా చెప్పుకున్నారంట. నాకే పాపం తెలీదమ్మా అని మొత్తుకున్నాడు బిడ్డ. మంచి అయినా, చెడు అయినా నాకు చెప్పకుండా ఉండడు.

నిటారుగా అయ్యాను.

మరి విహాన్ నా గురించీ, నాతో పెళ్లి ఖాయ మైన సంగతీ ఇంట్లో ఎందుకు చెప్పలేదు? ఎందుకు వెనుకాడాడు? ఎలాంటి భయాలు అతడి నోరు నొక్కి ఉంటాయి? లేదా అలా జరుగు తుందని ముందే ఊహించాడా?

"అమ్మా, పొయ్యి రాజెయ్యనా!" అమ్మాయి అడిగింది.

"ఊ.. ఊc.. వంట పని చూడు. కోడిగుడ్లు ఉడక బెట్టు. అమ్మాయి భోజనానికి ఉంటుంది".

"వద్దు వద్దు. మీకెందుకు శ్రమ. నేను వెళ్ళి పోతాను.."

'భలేదానివమ్మా. ఇంటికొచ్చి చెయ్యి కడుక్కో కుండా వెళ్తావా! సంగతి తెలిస్తే నా కొడుకు నన్ను తిట్టిపొయ్యడూ! అయినా చీకటిపడ్డాక ఆడపిల్ల మగతోడు లేకుండా ప్రయాణాలు చెయ్య కూడదు. ఈ రాత్రికి ఇక్కడే పడుకుని తెల్లారాక వెళ్దువుగాని".

కాదన్లేక పోయాను. మరో దారీ లేదు.

తెల్లారేసరికి విహాన్ బతుకు తెల్లారినట్లు కబురొస్తే?

ఛాఛా.. అలా జరగదు. జరక్కూడదు. ఏమైనా, ఏం జరిగినా మొదట ఇంటికే తెలియబరుస్తారు. అంచేత ఈ రాత్రికిక్కడే బస చేయడం ఉత్తమం.

కారు కూడా అట్టే పెట్టుకున్నాను గనుక ఏ రాత్రివేళ ఎక్కడ్నుంచి ఏ వార్త వచ్చినా గభాల్న వెళ్ళిపోవచ్చు.

అతడూ, అతడి వాళ్ళూ, అతడి పూర్వీకులూ చేసిన పూజలూ పుణ్యాలూ ఫలించి, ఏ దేవుడో కరుణించి, అతన్ని క్షేమంగా ఇంటికి చేరిస్తే బావుణ్ణు!

దేవుడా! ఈ ఒక్క కోరికా తీర్చు. మళ్ళీ జన్మలో ఇంకేమీ కోరుకోను! మూగగా ప్రార్థించాను.

"పాలు పితకాలి.." అంటూ శుభ్రంగా కడిగిన తెపాల తీసుకుని శాంతమ్మ వెళ్ళింది. ఆమె వెంట రెండో వాడు వెళ్ళాడు.

చిన్నవాడు బస్కీ వేసుక్కూర్చుని హోంవర్కు చేసుకో సాగాడు.

వాళ్ళక్క గొట్టం ద్వారా గాలి ఊదుతూ పిడకల పొయ్యి రాజేయడానికి నానా తంటాలు పడు తోంది.

అడుగడుగునా దైన్యం పరచుకున్న ఇంటినీ, ఇంట్లో వాళ్ళనీ గమనించేసరికి కనురెప్పల కింద నీటి చెమ్మ అయ్యింది.

వీళ్ళందరికీ ఒక దారి చూపించాలని అహ రహం తపించిన విహాన్ రూపం కళ్ళముందు ఆవి ష్కృతమయింది మళ్ళీ మళ్ళీ మళ్ళీ.

నువ్వింత ప్రేమించే వీళ్ళని నిరాధారుల్ని చేసి ఎందుకూ, ఎలా వెళ్ళి పోవాలనుకున్నావ్ విహాన్? నువ్వూ, నీ అండా లేకపోతే వీళ్ళేమవుతారో నీకు తెలీదూ! తెలిసీ అంత దుస్సాహసానికి ఎందుకు తలపడ్డావ్?

నా ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారు?

•••

రాత్రంతా శాంతమ్మా నేనూ కబుర్లు చెప్పు కుంటూనే ఉన్నాం. పిల్లలు కాసేపు విని తర్వాత ఎక్కడి వాళ్ళక్కడ నిద్రపోయారు.

ఆవిడ చెప్పిన చేదు నిజాలు వినేసరికి నా గుండెలు పట్టేశాయి!

విహాన్ తండ్రి చంద్రయ్య సన్నకారు రైతు. అయిదెకరాల పొలం, గొడ్డుగోదా ఉన్నాయి.

ఆయనకి కష్టపడటమే తెలుసు. ఎండా లేదు వానా లేదు. తెల్లారగట్లనే లేచి పొలం వెళ్ళిపోయే వాడు. పొలానికి నీరు పెట్టడం, మొక్కలకు చీడ పట్టకుండా చూడటం, కలుపుమొక్కలు తీయడం, ఎరువు వేయడం, కోత కోయడం, కుప్ప నూర్చడం. ధాన్యం తీసుకెళ్ళి రైసుమిల్లు వారికి అమ్మడం...!ఎప్పుడూ కష్టానికి తగ్గ ఫలం దక్కేది కాదు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల ధరలు ఎప్పుడూ మండుతుండేవి. వరి ధాన్యా నికి మాత్రం గిట్టుబాటు ధర లభించేది కాదు.

అయినా భూమినే నమ్ముకుంటూ బండి లాగించేవాడు.

(ఇంకా వుంది)

వంటలు

మొలకలతో పసందుగా...

రోజూ పొద్దున్నే వాకింగ్ చేయాలి. ధ్యానం చేయాలి. వీటితోపాటు మొలకలు తింటే ఆరోగ్యం మీ సొంతం అంటున్నారు. అయితే రుచీపచీ లేని మొలకలు తినాలంటే ప్రాణం మీదకొస్తుంది ఎవరికైనా. అలాంటప్పుడు కాస్త వెరైటీగా మొలకలతో చేసే ఈ వంటలను ప్రయత్నించండి.

స్ప్రౌట్స్ కిచిడీ

కావలసిన పదార్థాలు: మిక్స్‌డ్ స్ప్రౌట్స్ (పెసలు, శనగలు, సోయా)- ఒక కప్పు, నానబెట్టిన బియ్యం - ఒక కప్పు, వెన్న లేదా నెయ్యి - అర టీ స్పూన్, జీలకర్ర - పావు టీ స్పూన్, ఇంగువ - చిటికెడు, తరిగిన ఉల్లి తరుగు - రెండు టీ స్పూన్లు, వెల్లుల్లి ముద్ద - ఒక టీ స్పూన్, ఉప్పు - తగినంత, నీళ్ళు - తగినన్ని

తయారీ విధానం: కుక్కర్ స్టవ్ మీదపెట్టి, దాంట్లో నెయ్యి వేసి వేడిచేయాలి. జీలకర్ర వేసి చిటపటలాడగానే ఇంగువ, వెల్లుల్లి ముద్ద వేసి కలపాలి. సన్నని మంటమీద కొద్దిసేపు వేగనివ్వాలి. తరువాత ఉల్లి తరుగు వేసి రెండు నుంచి మూడు నిమిషాలసేపు వేయించాలి. దానికి బియ్యం, మొలకెత్తిన గింజలు కలిపి ఓ అరగంట సేపు ఉడికించాలి. తగినన్ని నీళ్ళు, ఉప్పు వేసి బాగా కలిపి కుక్కర్ మూత పెట్టాలి. మూడు విజిల్స్ వచ్చాక స్టవ్ ఆఫ్ చేసి మెత్తగా అయ్యేలా గరిటెతో కలపాలి. వేడిగా ఉన్నప్పుడే పెరుగుతో సర్వ్ చేస్తే కిచిడీ అదుర్స్.

మొలకల దోశ

కావలసిన పదార్థాలు: పెసలు - అరకప్పు, శనగలు - అరకప్పు, రాజ్మా - అరకప్పు, పచ్చిబఠాణీలు - అరకప్పు, ఎండు బఠాణీలు - అరకప్పు, బియ్యంపిండి - రెండు కప్పులు, పచ్చిమిర్చి - 4-6, ఉల్లిపాయ తరుగు, జీలకర్ర - పావు టీ స్పూన్, అల్లం - చిన్న ముక్క, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - తగినంత

తయారుచేసే విధానం: ముందుగా పెసలు, శనగలు, రాజ్మా, బఠాణీలను శుభ్రంగా కడిగి నానబెట్టాలి. తరువాత వాటన్నింటినీ మందపాటి వస్త్రంలో తీసుకుని మూటకట్టాలి. మర్నాటికి మొలకలు వస్తాయి. వాటిలో పచ్చిమిర్చి, అల్లం, జీలకర్ర, ఉల్లితరుగు కలిపి మిక్సీలో వేసి రుబ్బుకోవాలి. ముందే రుబ్బి పెట్టుకున్న దోశపిండి(బియ్యంపిండి)లో మొలకల మిశ్రమాన్ని కలపాలి. తర్వాత స్టవ్ మీద పెనం పెట్టి పిండితో దోశ వేసుకోవాలి. బంగారు వర్ణంలోకి వచ్చాక మధ్యలో ఉల్లిపాయ ముక్కలు వేసి దించేస్తే మొలకల దోశ రెడీ.

పెసర, క్యాప్సికమ్ కూర

కావలసిన పదార్థాలు: మొలకెత్తిన పెసలు - 150 గ్రా, క్యాప్సికమ్ అన్ని రంగులలో - 6, ఉల్లిపాయ - ఒకటి, అల్లం వెల్లుల్లి ముద్ద - ఒక టీ స్పూన్, నూనె - ఒక టీ స్పూన్, పంచదార - చిటికెడు, ఉప్పు - తగినంత

తయారుచేసే విధానం: మూడు రంగుల క్యాప్సికమ్‌ని, ఉల్లిపాయని సన్నగా ముక్కలు చేసుకోవాలి. కోసేటప్పుడు వాటి మధ్యలో ఉన్న గింజల్ని తీసేయాలి. ఓ బాణలిలో నూనె వేడిచేసి అల్లం, వెల్లుల్లి ముద్ద వేసి రెండు నిమిషాలు వేయించాలి. తరువాత మొలకెత్తిన పెసలు, పచ్చిమిర్చి, ఉల్లిముక్కలు వేసి మరో రెండు నిమిషాలు వేయించాలి. క్యాప్సికమ్ ముక్కలను కూడా చేర్చి, అవి మెత్తబడేవరకూ మగ్గనివ్వాలి. చివరగా ఉప్పు, పంచదార కూడా వేసి గరిటెతో బాగా కలిపి దింపాలి. ఇది వేడిగా ఉన్నప్పుడు తింటేనే బాగుంటుంది.

మొలకల ఫ్రైడ్‌రైస్

కావలసిన పదార్థాలు: అన్నం - నాలుగు కప్పులు, మొలకెత్తిన పెసలు - అర కప్పు, శనగలు - అర కప్పు, రాజ్మా - అర కప్పు, పచ్చిమిర్చి - ఆరు, ఉల్లిపాయ - రెండు, అల్లం వెల్లుల్లి ముద్ద - రెండు టేబుల్ స్పూన్లు, నూనె - నాలుగు టేబుల్ స్పూన్లు, కరివేపాకు - నాలుగు రెమ్మలు, కొత్తిమీర - ఒక కట్ట, నిమ్మరసం - ఒక టేబుల్ స్పూన్, నెయ్యి - ఒక టేబుల్ స్పూన్

తయారుచేసే విధానం: ముందుగా పాన్‌లో నూనె వేడిచేసి వేడయ్యాక అందులో మొలకెత్తిన పెసలు, శనగలు, రాజ్మాలను వేసి కాసేపు వేగనివ్వాలి. తర్వాత తరిగి పెట్టుకున్న ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, కరివేపాకు, అల్లంవెల్లుల్లి ముద్ద, తగినంత ఉప్పు వేసి సన్నని మంటపై వేగనివ్వాలి. కొద్దిగా దోరగా వేగాక అందులో అన్నం వేసి బాగా కలిపి ఐదునిమిషాల పాటు అలాగే ఉంచాలి. చివరగా నిమ్మరసం, నెయ్యి, కొత్తిమీర వేసి దించాలి. అంతే మొలకల ఫ్రైడ్‌రైస్ రెడీ.



పెంకుటిల్లు

వాణిశ్రీ

"నాన్నా! రేపు జన్మభూమికి బసవరాజు అంకుల్, యశోద ఆంటీ గుంటూరు వస్తున్నారు. స్టేషన్‌కెళ్ళి రిసీవ్ చేసుకో. ట్రైన్ వచ్చేసరికి మార్నింగ్ పదకొండు దాటుతుందేమో?" బెంగళూరు నుంచి చైతన్య ఫోన్ చేసి చెప్పాడు.

"సరే! వాళ్ళని రిసీవ్ చేసుకుని ఇంటికి తీసుకెళ్తాను." అన్నాడు సుబ్బారావు.

"సరాసరి ఇంటికి తీసుకెళ్ళకు. విజయలక్ష్మి హోటల్లో ఏ.సి. రూమ్ బుక్ చేసి అక్కడకు తీసుకెళ్ళు. రెస్ట్ తీసుకొని తర్వాత ఇంటికి వస్తారు. మన ఇంట్లో వాళ్ళకి అంత కంఫర్ట్‌గా ఉండదు."

కొడుకు చెప్పిందంతా విని 'సరే' అన్నాడు.

సుబ్బారావు ఫోన్లో మాట్లాడుతూ ఉండటం చూసి రుక్మిణి అతని దగ్గరికి వచ్చింది.

"ఏమండీ! అబ్బాయేనా ఫోన్ చేసింది?" అని అడిగింది.

"ఆc.. వాడే.."

"ఏమంటాడు? ఎప్పుడు వస్తున్నాట్ట?"

"వాడు రావడం లేదు. బసవరాజు, యశోద హైదరాబాద్ నుంచి రేపు వస్తున్నారట ఇక్కడికి. హోటల్లో ఏ.సి. రూమ్ బుక్ చెయ్యమన్నాడు. అక్కడ రెస్ట్ తీసుకుని తర్వాత ఎప్పుడో మనింటికి వస్తారు."

"అదేంటండీ? వాళ్ళు మనింటికి రావడం ఏంటి? మనమే హైదరాబాద్ వెళ్దామనీ, అక్కడ పిల్లని చూసి అన్ని విషయాలు మాట్లాడుకుందామనీ అన్నాడుగా చైతూ!"

"అప్పుడు ఏదో అన్నాడు. ఇప్పుడు ఆ అమ్మాయి హైదరాబాద్ రావడానికి వీలుకాదట. అర్జెంట్ ప్రాజెక్ట్ ఏదో చేస్తున్నదట. అందుకే ఆమె తల్లి దండ్రులు మనింటికి వస్తున్నారు."

"ఏడ్చినట్టుందండీ! వాళ్ళకి మనవాడు తెలుసు. మనమే పిల్లని చూళ్ళేదు. ఇప్పుడు వాళ్ళొచ్చి ఎవర్ని చూస్తార్ట? మిమ్మల్నీ, నన్నూనా?"

"చూడటాలు అవీ ఏమీ లేవు. ఇక పెళ్ళి చెయ్యడం గురించి ఏదో మాట్లాడిపోతారు. రానివ్వు. ఏం పోయింది?" అన్నాడు సుబ్బారావు.

"అంతా విడ్డూరంగా ఉందండీ? మనం పిల్ల నిచ్చే వాళ్ళింటికి వెళ్ళి మాట్లాడాలి కాని, ఇదేంటి అంతా రివర్స్‌లా ఉంది. వాళ్ళు మనింటికి రావడం ఏంటి? అసలు మనం పిల్లని చూడనేలేదు. ఎట్లా ఉంటుందో ఏమో?"

"ఫోటోలు చూపించాడుగా నీకొడుకు. చాల్లే. అయినా పిల్లని మనం చూసేదేంటి? వాడికి ఇష్టమైంది. చేసుకుంటున్నాడు."

ఇదేం విడ్డూరమండీ, పిల్లని చూసుకోవడానికి మగపెళ్ళివారి హోదాలో ఆడపిల్ల ఇంటికి మనం వెళ్ళాలిగానీ మనల్ని చూడ్డానికి వాళ్ళు రావడం ఏమిటండీ? అని విస్తుపోతూ భర్తను అడిగింది రుక్మిణి. కాలం మారింది సర్దుకుపోదాంలే అన్నాడు భర్త. అనుకున్నట్టుగానే పిల్ల తల్లిదండ్రులు వచ్చారు. కానీ వాళ్ళు అడిగిన ప్రశ్నలకు షాకయ్యారు ఆ భార్యాభర్తలు. ఇంతకూ వాళ్ళేం అడిగారు?

"ఆc. చేసుకోమనండి. వాడికి అంత ఇష్టమైనప్పుడు మనం చేసేదేముంది? అక్కడే రిజిస్టర్ మ్యారేజ్ చేసుకోమనండి. అదంతా వీడియో తీయించి సీడీ పంపించమనండి. సరిపోతుంది." రుసరుసలాడుతూ అన్నది రుక్మిణి.

సుబ్బారావుకి భార్య అవస్థ చూసి నవ్వొచ్చింది. ఆమెకు పెళ్ళిచూపులకు వెళ్ళాలనీ, కాబోయే కోడల్ని రకరకాల ప్రశ్నలు అడగాలనీ, కట్న కానుకలు మాట్లాడుకోవాలనీ, అటువంటివి ఏవో కోరికలు ఉన్నాయి. మగపిల్లవాడి తల్లిగా వియ్యపురాలి హోదా ఎంతో ప్రత్యేకమైంది. అదంతా గతం అనిపిస్తోంది ఇప్పుడు. చైతన్య బెంగళూరులో జాబ్ చేస్తున్నాడు. అక్కడే పని చేస్తున్న శ్వేతను ప్రేమించాడు. శ్వేత తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉంటారు. బసవరాజు అక్కడ ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ కమీషనర్‌గా పని చేస్తున్నాడు.

మర్నాడు సుబ్బారావు గుంటూరు రైల్వేస్టేషన్‌కి వెళ్ళి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ కోసం పడిగాపులు కాశాడు. మార్చి నెలలోనే ఎండ దంచుతోంది. సుబ్బారావు సర్వీసు నుంచి రిటైరై మూడేళ్ళు దాటింది. అరవై ఏళ్ళు పైబడ్డాయి. ఎండకి తట్టుకోలేకపోతున్నాడు. వీలైనంత వరకు పగలు ఇల్లు వదిలి బైటకు రావడం లేదు. రుక్మిణి ఏ.సీ. పెట్టించుకుందాం అంటోంది. కాని కరెంటు బిల్లు వేలల్లో వస్తుందని భయంతో ఊరుకున్నాడు. చిన్న ఎయిర్ కూలర్ కొన్నాడు. దాంట్లో నీళ్ళు పొయ్యడం, ఇల్లంతా రొచ్చు అనీ, అది చేసే సౌండ్‌కి నిద్రపట్టి చావదని రుక్మిణి సణుగుతూ ఉంటుంది. ఏదో సొంత ఇంట్లో ఉంటున్నాం. వచ్చే పెన్షన్‌తో గుట్టుగా కాలం గడుపుదాం అని సుబ్బారావు ఆలోచన. రిటైరైన తర్వాత వచ్చిన గ్రాట్యుటీ, పి.ఎఫ్ వగైరాలన్నీ ఇద్దరు కూతుళ్ళ పెళ్ళిళ్ళకు చేసిన అప్పులు తీర్చడంతో సరిపోయాయి. కొడుకు ఉద్యోగం చేస్తున్నా డబ్బు పంపమని సుబ్బారావు అడగడు. వాడే బెంగళూరు నుంచి వచ్చినప్పుడు తల్లికి, అక్కలకి మైసూరు సిల్క్ చీరలు తెస్తుంటాడు.

గంట లేటుగా వచ్చింది జన్మభూమి ఎక్స్‌ప్రెస్. సుబ్బారావు బసవరాజుని, యశోదని తన దగ్గరున్న ఫోటో ఆధారంగా గుర్తుపట్టి పలకరించాడు. 'ఆటోలో తీసుకెళ్ళొద్దు వాళ్ళని. ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్లో చాలా పెద్ద ఆఫీసర్ ఆయన. కారు మాట్లాడి ఉంచండి. వాళ్ళు ఎక్కడికైనా వెళ్ళాలని అడిగితే కారులో తీసుకెళ్ళండి' అని కొడుకు ముందే హెచ్చరించడం వల్ల, ఒక ఏ.సి. కారు రెడీగా మాట్లాడి పెట్టాడు.

బసవరాజు సుబ్బారావుతో కరచాలనం చేశాడు. "గ్లాట్ టు మీట్ యు బావగారు" అన్నాడు నవ్వుతూ.

"నమస్కారం అన్నయ్యగారూ! మీ గురించి చైతూ చెప్తుంటాడు. ఇన్నాళ్ళూ మిమ్మల్ని చూడ్డం కుదర్లేదు. మీరేమో మా హైదరాబాద్ రారు...! అన్నది రెండు చేతులూ జోడించి.

బసవరాజు ఎత్తుగా, లావుగా బియ్యం బస్తాలా జబర్దస్తీగా ఉన్నాడు. చారల షర్టుతో టక్ చేసి, టై కట్టుకుని తన ఆఫీసర్ హోదా ప్రదర్శించాడు. యశోద స్కైబ్లూ పట్టుచీరలో భర్తకు తగ్గట్టే కనిపించింది.

ఏ.సీ కారులో ఎక్కించుకుని హోటల్‌కి తీసుకెళ్ళాడు వాళ్ళని. లంచ్ టైమైంది అప్పటికే.

"ఇంటికెళ్దాం లంచ్‌కి." అని సుబ్బారావు మాట వరుసకు అన్నాడు.

వాళ్ళు ఇంట్లో లంచ్ చేస్తారో లేదో తెలీదు. అందుకే ముందుగా వంట చెయ్యలేదు రుక్మిణి. వాళ్ళు వస్తానంటే ఫోన్ చెయ్యండి. మీరొచ్చేసరికి వంట చేసిపెడతాను అన్నది.

"ఇక్కడే చేసేస్తాం లెండి. అదీగాక కతికితే అతకదని అంటారుగా!" అని అదేదో జోక్ అయినట్టు పకపక నవ్వాడు బసవరాజు.

సుబ్బారావు ఇంటికి వెళ్ళిపోయాడు. సాయంకాలం ఐదుగంటలు దాటిన తర్వాత బసవరాజు ఫోన్ చేశాడు ఇంటికి వస్తున్నామని. కారు డ్రైవర్‌కి ముందే ఇల్లు చూపించడం వల్ల వాళ్ళని తీసుకొచ్చేశాడు.

టిఫిన్లు, కాఫీలు తాగిన తర్వాత ఏదో పొడి మాటలు తప్ప అసలు విషయాలు చర్చకు రాలేదు. కట్నాలు గురించి ఎత్తొద్దని కొడుకు ముందే చెప్పాడు. బసవరాజు కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకున్నాడట. పెద్దకూతురికి గూడా కట్నం ఇవ్వలేదట. ఆదర్శ పురుషుడని చైతన్య వర్ణించి చెప్పాడు కాబోయే మామగారి గురించి.

"మీరు పెళ్ళి ఎక్కడ చేస్తారు??" అని సుబ్బారావుని ప్రశ్నించాడు బసవరాజు.

సుబ్బారావు బిత్తరపోయాడు. అతను చిన్నతనం నుంచి వందల సంఖ్యలో పెళ్ళిళ్ళు చూసి ఉంటాడు. ఆడపిల్లని ఇచ్చిన వాళ్ళే పెళ్ళిచేసి పిల్లని అత్తగారింటికి పంపిస్తారు. మరి ఈయనేంటి, పెళ్ళి ఎక్కడ చేస్తారు? అని తనని అడుగుతున్నాడు?

"పెళ్ళి మేం చెయ్యడం ఏంటండీ? మీరు గదా పిల్ల తండ్రి? మీరు చెయ్యాలి పెళ్ళి. ఎక్కడ చేస్తారో మీ ఇష్టం." అన్నాడు సుబ్బారావు.

"మా జిల్లాలో పెళ్ళికొడుకు తరపువాళ్ళే పెళ్ళి చేస్తారు. అది మా ఆచారం. మా పెళ్ళిళ్ళన్నీ అట్లాగే చేసుకున్నాం." అన్నాడు బసవరాజు.

"అదేంటండీ మా గుంటూర్లో పిల్లనిచ్చిన వాళ్ళే పెళ్ళి చేస్తారు. పెళ్ళికొడుకుకు వాళ్ళు చేసుకుంటారనీ, పిల్లని కొనుక్కుంటారనీ, అదంతా ఏవో చిన్న కులాల వాళ్ళ ఆచారాలనీ విన్నాం. మా జిల్లాలో మా కులంలో లేదండి." అన్నది రుక్మిణి.

"కాదండీ వదినగారూ! మా జిల్లాలో ఆచారం వేరు. మా ఊళ్ళల్లో ఎన్ని పెళ్ళిళ్ళు చూళ్ళేదు?" అన్నది యశోద.

"ఏ ఊరండీ మీది?" అని సుబ్బారావు అడిగాడు.

బసవరాజు ప్రకాశం జిల్లాలో ఏవో ఊళ్ళ పేర్లు

అమీకి అది చాలా తేలిక

అమీజాక్సన్...ఈ పేరు ఇప్పుడు తరచూ టాలీవుడ్‌లో వినిపిస్తోంది. ప్రభాస్ పక్కన, బన్నీ పక్కన ఇలా మరో ఇద్దరు ముగ్గురు హీరోల పక్కన అమీజాక్సన్ నటించబోతోందన్న వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఇంత మంది హీరోల పక్కన అమీ నటించడానికి కారణం ఒక్కటే అంటున్నారు సినీ జనాలు. అమీజాక్సన్ ఎంత హాట్‌గా కనిపించమన్నా మారు మాట్లాడకుండా ఎలా కనిపించమంటే అలా కనిపిస్తుంది. అంతే కాదు బికినీ అంటే ఇక తనకి స్కూల్ యూనిఫాం వేసుకున్నంత తేలిక అంటున్నారు. అమీ విషయంలో ఇన్ని ఆప్షన్లు ఉండబట్టే టాలీవుడ్ దర్శక నిర్మాతలకు తను హాట్ ఆప్షన్ అయిందంటున్నారు.

చెప్పాడు. అక్కడ అంతేనట. మగపెళ్ళి వారిదేనట పెళ్ళి ఖర్చు. కావాలంటే ఆ ఊళ్ళకి వెళ్ళి ఎంక్వ యిరీ చేసుకోమన్నాడు.

సుబ్బారావు మతిపోయినవాడిలా అయి పోయాడు. రుక్మిణికి ఏం జరుగుతోందో అర్థం కాలేదు.

అంతా రివర్స్‌లో జరుగుతున్నట్టుగా అనిపి స్తోంది. ఇదేం ఖర్మ? మగపిల్లవాడి తల్లిదండ్రు లుగా, తాము వాళ్ళింటికి వెళ్ళి అన్నీ డిమాండ్ చేయాల్సిన పరిస్థితి పోయి, పిల్లనిచ్చే వాళ్ళే వచ్చి నెత్తినెక్కుతున్నారేంటి? వాళ్ళు ఇక్కడికి రావడం, ఏ.సి. కారు, ఏ.సి. రూములు ఇప్పించి మర్యా దలు చెయ్యడం... ఏంటో ఇదంతా? అని రుక్మిణి మదన పడసాగింది.

"ఎంక్వయిరీలు అవీ ఎందుకులెండి. మీ ఆచారం అన్నారు. సరే! మేం ఇక్కడే చేస్తాం పెళ్ళి" అన్నాడు సుబ్బారావు రాజీపడిపోయి.

"గుంటూర్లోనా?" అని తేలిగ్గా నవ్వాడు బసవ రాజు.

గుంటూరు అంటే ఇదొక పల్లెటూరు అన్న ట్టుంది అతని ధోరణి.

"ఔనండీ! మా సొంతవూరు గుంటూరు. మీరన్నట్టు మేమే పెళ్ళిచేయాలంటే ఇక్కడే చేస్తాం. మా చుట్టాలంతా గుంటూరు, బెజవాడ, తెనాలి ఏరియాల్లోనే గదా ఉన్నారు?" అన్నాడు సుబ్బా రావు.

"అలాకాదు లెండి. మా అమ్మాయి పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. అక్కడే చదువు కుంది. అదీగాక మా అన్నదమ్ములంతా, మా బంధువర్గమంతా హైదరాబాద్‌లోనే సెటిలై పోయారు. వందల కొద్దీ ఫ్యామిలీలున్నాయి మా వాళ్ళవి. నేను జాబ్ చేస్తున్నదీ అక్కడే. మా డిపార్ట్‌మెంట్ వాళ్ళని తప్పకుండా పిలవాలి. మా ఇంట్లో ఇదే ఆఖరి పెళ్ళి...!" బసవరాజు నాన్ స్టాప్‌గా చెప్పుకుపోతున్నాడు.

సుబ్బారావుకి ఏం మాట్లాడాలో అర్థంకాలేదు.

"హైదరాబాద్‌లో అయితే పెళ్ళి మీరే చేసుకో వాలండీ. మా వల్లకాదు. అక్కడ మాకేం ఉంది? ఇల్లా వాకిలా? అక్కడ ఏం తెలుసు మాకు?" అన్నది రుక్మిణి విసుగ్గా.

"అదేంటండీ అలా అంటారు? హైదరాబాద్‌లో మీ చుట్టాలు లేరా? కోస్తా జిల్లాల్లో ప్రతి ఇంటి నుంచీ ఒకరు హైదరాబాద్‌లో, ఒకరు అమెరికాలో ఉన్నారని చెప్పుకుంటారు?" అన్నది యశోద.

"చుట్టాలు ఉంటే ఉంటారండీ. అలా అని వాళ్ళ ఇళ్ళల్లో తిష్టవేసి పెళ్ళిళ్ళు చెయ్యలేం" అన్నది రుక్మిణి.

ఆడవాళ్ళ మధ్య మాటలు ముదిరితే ప్రమాద మని బసవరాజు జోక్యం చేసుకున్నాడు.

"సర్లెండి బావగారూ! మేం చైతూతో మాట్లాడ తాంలే" అన్నాడు.

యశోద భర్తకి సైగచేసింది ఇక బయల్దేర దామని.

"ఇక వస్తాం బావగారూ!" అని లేచాడు బసవ రాజు.

"ఎప్పుడు బయల్దేరుతున్నారు హైదరాబాద్?" అడిగాడు సుబ్బారావు.

"రేపు అమరావతి, మంగళగిరి చూడాలను కుంటున్నామండీ. ఎల్లుండి పొద్దున ఒంగోలు వెళ్తాం. ఆ రాత్రికి అక్కడ పెళ్ళి ఉంది. దగ్గరి బంధువులది. అటునుంచి ట్రైన్లో హైదరాబాద్ వెళ్తాం." చెప్పాడు బసవరాజు.

'వీళ్ళ పుణ్యక్షేత్రాల తిరుగుడు ఖర్చూ మా నెత్తినేనన్నమాట.' అని గొణుక్కుంది రుక్మిణి.

సుబ్బారావు డ్రైవర్ని పిలిచి మంగళగిరి, అమరావతి వీళ్ళకి చూపించాలని చెప్పాడు.

"సార్! ముందు ఇట్నుంచి మంగళగిరి వెళ్ళి, అట్నుంచి ఉండవల్లి గుహలు చూసి అటే అమ రావతి వెళ్ళొచ్చు. అమరావతి నుంచి గుంటూరు వస్తే సరిపోతుంది." అని వివరించాడు డ్రైవర్.

బసవరాజు, యశోద సెలవు తీసుకుని వెళ్ళి పోయారు.

•••

రుక్మిణి కొడుక్కి ఫోన్ చేసి తన అక్కసు వెళ్ళబోసుకుంది.

"ఇదెక్కడి విడ్డూరంరా! మగపిల్లవాళ్ళే పెళ్ళి చేయాలంటారేంటి? నీ కాబోయే అత్తామామలు? పోనీ గుంటూర్లో చేస్తామంటే, అదీకాదట. వాళ్ళు హైదరాబాద్‌లో ఉంటున్నారు కాబట్టి అక్కడే చేయాలట. ఎక్కడ దొరికార్రా ఈ పేచీకోరు మనుషులు?"

"వాళ్ళ ఆచారాలు వాళ్ళవి. మనమేం చేస్తా మమ్మా?"

"వాళ్ళ ఆచారాలు వేరు, మన ఆచారాలు వేరు అయినప్పుడు ఎట్లా కుదురుతుందిరా? పెళ్ళి కాకముందే ఇన్ని పేచీలు పెట్టేవాళ్ళు తర్వాత మనల్ని ముప్పుతిప్పలు పెట్టరూ?"

పెళ్ళయిన తర్వాత ఏవుంటుందమ్మా వాళ్ళతో సంబంధం? మేం బెంగళూరు వెళ్ళిపోతాం. వాళ్ళు హైదరాబాద్‌లోనే ఉంటారు. మీరు గుంటూర్లో ఉంటారు. ముప్పుతిప్పలు పెట్టడానికి ఏం ఉంటుంది?"

"ఎందుకుండవూ? పెళ్ళయిన తర్వాత చాలా ఉంటాయి. నీకు ఇప్పుడు అర్థం కాదులే."

"సర్లేమ్మా! ఇప్పుడు ఏమంటావు?"

"అదేరా పెళ్ళి మనం చేసుకోవడం ఏంటి? అదీ హైదరాబాద్‌లో."

"ఎక్కడైతే ఏంటమ్మా? నువ్వు మరీను?"

"హైదరాబాద్‌లో ఖర్చు ఎక్కువ కాదూ?"

"గుంటూరైనా, హైదరాబాద్ అయినా ఖర్చు ఒకటేనమ్మా! ఇప్పుడు ఇళ్ళల్లో ఎవరూ చేయడం లేదుగా పెళ్ళిళ్ళు! కల్యాణ మండపాల్లోనే గదా! అంతా వాళ్ళే చూసుకుంటారు. ఈవెంట్ మేనేజర్ అన్నీ ఏర్పాటు చేస్తాడు. మనకేం శ్రమ ఉండదు."

చైతన్య తన ధోరణిలో మాట్లాడుతున్నాడు. రుక్మిణికి విసుగుపుట్టి లైన్ కట్ చేసింది.

తర్వాత ఒకరోజు కొరియర్లో సెకండ్ ఏ.సీ. ట్రైన్ టికెట్లు పంపించాడు చైతన్య. సుబ్బారావు, రుక్మిణి హైదరాబాద్ వెళ్ళారు. చైతన్య సికింద్రా బాద్ స్టేషన్‌కి వచ్చి తల్లిదండ్రుల్ని రిసీవ్ చేసు కున్నాడు. కారులో జూబ్లీహిల్స్‌లో ఉన్న బసవ రాజు ఇంటికి తీసుకెళ్ళాడు. అప్పుడే కాబోయే కోడలు శ్వేతని చూశారు. ఆమె సుబ్బారావు, రుక్మిణి దంపతులకు పాదాభివందనం చేసింది. శ్వేత మంచి రంగులో అందంగా ఉంది. తృప్తిపడ్డారు కాబోయే కోడల్ని చూసి. ఆమె ఎంతో ఆప్యాయ తతో మర్యాదలు చేసింది.

'జూబ్లీహిల్స్‌లో రెండంతస్తుల మేడ కట్టాడంటే బాగా సంపాదించాడన్నమాటే! అనుకున్నాడు సుబ్బారావు.

"ఏదో ఆ రోజుల్లో చౌకగా స్థలం కొన్నాను. బ్యాంక్‌లోన్ తీసుకుని ఇల్లుకట్టాను బావగారూ! ఈ ఏరియాలో ఇప్పుడు ఇల్లు కట్టాలంటే కోట్లు కావాలి. మనవల్లకాదు. " సుబ్బారావు మనసులో అనుకున్న దానికి సమాధానంలా చెప్పాడు బసవ రాజు.

"మావగారి తదనంతరం ఈ ఇల్లు ఇద్దరు ఆడ పిల్లలకే నాన్నా!" తండ్రి చెవిలో చెప్పాడు చైతన్య.

తలవూపాడు సుబ్బారావు.

అందుకేనన్నమాట వీడు కట్నం మాట ఎత్తొద్ద న్నాడు.' తదనంతరం అంటే ఎప్పుడో? బసవ రాజు ఇంకా సర్వీసులోనే ఉన్నాడు. చైతన్యకు

పిల్లలు పుట్టి వాళ్ళ పెళ్ళిళ్ళప్పటికి ఏవైనా ఉపయోగపడుతుందేమో ఈ ఆస్తి?' అనుకున్నాడు.

సాయంకాలం ఈవెంట్ మేనేజర్‌ని పిలిపించాడు బసవరాజు. అతని పేరు అక్బర్. పెద్ద పెద్ద ఆల్బమ్స్ తెచ్చి టేబుల్ మీద పెట్టాడు. నగరంలో ఉన్న కల్యాణ మండపాలు, వాటి రేట్లు, వివరంగా చెప్తున్నాడు ఆల్బమ్ తెరిచి చూపిస్తూ.

"అమ్మాయి పెళ్ళికి వి.ఐ.పీలు వస్తారు. కారు పార్కింగ్ బాగా ఉండాలి." అన్నాడు బసవరాజు.

"జీ సాబ్" అని ఇంకొక ఆల్బమ్ తెరిచాడు.

"గ్రీన్ గార్డెన్ సాబ్. హండ్రెడ్ కార్లు పార్కింగ్ చెయ్యొచ్చు సాబ్" అన్నాడు.

తర్వాత డెకరేషన్ ఫోటోలు చూపించాడు. పెళ్ళి మండపం పూలతో డెకరేట్ చేయడానికి ఏభైవేల నుంచి రేట్లు మొదలయ్యాయి వివిధ డిజైన్స్‌లో. లక్షన్నరకి ఒక డిజైన్ సెటిల్ చేశారు బసవరాజు దంపతులు. ఐదొందల మందికి డిన్నర్ ఏర్పాట్లు. ఆంధ్రా ఐటెమ్స్ వైట్‌రైస్, పప్పు, సాంబారు, ఉలవచారు, చట్నీలు, అప్పడాలు, వడియాలు, పెరుగు వగైరాలే కాకుండా బిర్యానీ కంపల్సరీ అన్నారు. చాట్ ఐటెమ్స్ పిల్లలు ఇష్టంగా తింటారు కాబట్టి ఉండాలి. తందూరి రొట్టెలు, నూడుల్స్, చైనా ఐటెమ్స్ కొన్ని ఉండాలి. బెంగాలీ రసగుల్లాలు, జిలేబి, బాసుంది వంటి స్వీట్స్ పది రకాలు. ఫ్రూట్ సలాడ్, ఐస్‌క్రీమ్, చివర్లో కిళ్ళీ ఉంటుంది.

అక్బర్ అన్నీ లెక్కేశాడు.

"సాబ్! ప్లేట్ వన్ తౌజండ్ రుపీస్." అన్నాడు.

సుబ్బారావు గుండె అదిరింది.

"ఒకరు భోజనం చెయ్యడానికి వెయ్యి రూపాయలా?" పైకే అన్నాడు వణుకుతున్న కంఠంతో.

"ఇక్కడ అంతే బావగారూ! మనం మిడిల్ క్లాస్ కాబట్టి వెయ్యితో సరిపెట్టాం. మినిస్టర్లు, ఇండస్ట్రియలిస్ట్‌ల పిల్లల పెళ్ళిళ్లకు వెళ్తే కళ్ళు తిరుగుతాయి. ప్లేటుకి ఐదువేలు ఖర్చుపెడతారు." నవ్వుతూ చెప్పాడు బసవరాజు.

'మిడిల్ క్లాస్ వాడు ప్లేటు భోజనానికి వెయ్యి రూపాయలు ఖర్చుపెడుతున్నాడా? ఏ మిడిల్ క్లాసు?'

సుబ్బారావు అయోమయంలో పడిపోయాడు. అక్బర్ పెళ్ళి ఖర్చు పది లక్షలు అవుతుందని అంచనా వేసి కాగితం చేతిలో పెట్టి పోయాడు. ఇక బట్టలకనీ, నగలకనీ ఎన్ని లక్షలు కావాలి?

మతిపోయిన దానిలా చూస్తోంది రుక్మిణి. సుబ్బారావు అక్కడ నిమిత్తమాత్రుడు. బసవరాజు, యశోద దంపతులే అన్నీ డిసైడ్ చేస్తున్నారు.

తర్వాత కొడుకుని అడిగాడు సుబ్బారావు.

"డబ్బు ఎంతుందిరా నీ దగ్గర?"

"నా దగ్గరేవుంది? ఖర్చులకే సరిపోతుంది శాలరీ" అన్నాడు చైతన్య.

"ఏం లేదా? మూడేళ్ళ నుంచి జాబ్ చేస్తున్నావు?"

"చెప్పాగా నాన్నా! ఏమంత మిగలదని. బ్యాంక్‌లో మహా అయితే రెండు లక్షలుంటుంది."

బాలీవుడ్ బాగానే కలిసొచ్చిందంట!

మధురిమ...ఈ పేరు టాలీవుడ్ ప్రేక్షకులు దాదాపు మరిచిపోయారు. ఈ అమ్మడు పేరు నైరా బెనర్జీగా పేరు మార్చుకుని బాలీవుడ్ ప్రేక్షకులకు దగ్గరయ్యింది. నైరా బెనర్జీ చేసిన 'వన్ నైట్ స్టాండ్' పెద్దగా విజయం సాధించక పోయినా, అమ్మడి యాక్టింగ్‌కి బాలీవుడ్ ఫిదా అయిపోయిందట! దాంతో అవకాశాలు ఒక దాని వెంట మరొకటి తన్నుకు వస్తున్నాయట! టాలీవుడ్ పొమ్మన్నా బాలీవుడ్ అక్కున చేర్చుకున్నందుకు నైరా బెనర్జీ తెగ సంబరపడిపోతోంది. కానీ నైరా ఒక విషయం మరిచిపోయింది అంటున్నారు టాలీవుడ్ జనాలు. నైరా మొదట బాలీవుడ్ సినిమాల ద్వారానే పరిచయం అయింది అక్కడ అవకాశాలు రాకపోవడంతో టాలీవుడ్‌కి వలస వచ్చింది. ఇవన్నీ మరిచిపోయి ఇప్పుడు బాలీవుడ్‌ను పొగడడం కొందరికి అంతగా నచ్చడం లేదట!

"మరి పెళ్ళి ఖర్చు మనమే పెట్టాలంటున్నారు?"

"నాన్నా! గుంటూర్లో ఇల్లు అమ్మేద్దాం. నా పెళ్ళయ్యాక మీరు నా దగ్గరికి వచ్చేస్తారుగా! ఇంకెందుకు ఆ పాత ఇల్లు?" అన్నాడు చైతన్య.

సుబ్బారావుకి నోటమాట రాలేదు. తండ్రీ కొడుకులు మాట్లాడుకుంటూ ఉండగానే శ్వేత వచ్చి "చైతూ!" అని పిలిచింది. చైతన్య ఆమె వెనుక వెళ్ళిపోయాడు.

సుబ్బారావుకి ఆ రాత్రి సరిగా నిద్రపట్టలేదు. గుంటూర్లో ఇప్పుడున్న పెంకుటిల్లు చెల్లెలు పెళ్ళి ఖర్చులకు అమ్మేశాడు ఆరోజుల్లో. తను పుట్టిపెరిగిన ఇల్లు ఖాళీ చేస్తుంటే ఏడుపు ముంచుకొచ్చింది. ఆ ఇంటితో రుణం తీరిపోయిందని తల్లీ, తండ్రీ కూడా కన్నీళ్ళు పెట్టుకుంటే, తను ఏడుపు ఆపుకోలేకపోయాడు. తను ఉద్యోగంలో చేరిన తర్వాత, కొంతకాలానికి పెళ్ళయింది. వచ్చిన కట్నం బ్యాంక్‌లో వేశాడు. తాము అమ్మిన ఇల్లే అమ్మకానికి వచ్చింది. బ్యాంక్‌లో దాచింది, మరికొంత బ్యాంక్‌లోన్ తీసుకుని ఇల్లు కొనేశాడు. ఆ ఇల్లు కొన్నప్పుడు ఎంత ఆనందం కలిగిందో మాటల్లో చెప్పడం సాధ్యంకాదు. అంత ఆనందం జీవితంలో అనుభవించలేదు.

ఆ ఇల్లు కొంటున్నప్పుడు భార్య అన్నది.

"ఏమండీ! పాత పెంకుటిల్లు ఎందుకు కొంటున్నారు? కాంక్రీట్ డాబా వస్తుందిగా ఈరేటుకి?"

"ఈ పెంకుటింటితో నా అనుబంధం నీకు అర్థం కాదు. ఇందులోనే నేను, మా చెల్లెలు పుట్టి పెరిగాం. మధ్యలో కొంతకాలం దూరమైంది. ఇప్పుడు నా అదృష్టం కొద్దీ ఈ పెంకుటింట్లో ఆశ్రయం దొరికింది" అన్నాడు.

సుబ్బారావు జీవితంలో సాధించింది ఏదైనా ఉందంటే, అది తండ్రి అమ్మేసిన పెంకుటిల్లు తిరిగి కొనడం. అప్పట్లో బంధువులంతా ఆ విషయం గొప్పగా చెప్పుకున్నారు. సుబ్బారావు కూడా తన చివరి రోజులు ఆ ఇంట్లోనే గడపాలని కలలు కన్నాడు.

కాని సుబ్బారావు ఆశతీరలేదు. కొడుకు పెళ్ళి కోసం ఆ పెంకుటిల్లు అమ్మేయాల్సి వచ్చింది. భవిష్యత్తులో తన కొడుకు డబ్బు సంపాదించినా, తిరిగి ఆ పెంకుటిల్లు కొనలేడు. ఎందుకంటే అది కొనుక్కునే వాళ్ళకి ఆ ఇంటితో అనుబంధం ఏమీ ఉండదు. వాళ్ళు చూసేది స్థలం విలువ. పెంకుటిల్లు పడగొట్టి కాంక్రీట్ బిల్డింగ్ కట్టుకుంటారు.

"ఆడపిల్ల పెళ్ళికి ఇల్లు అమ్మడం చూశాను, విన్నాను. కాని మగపిల్లాడి పెళ్ళికి ఇల్లు అమ్ముకోవడం నా జన్మలో వినలేదు. మాయదారి రోజులొచ్చాయి." అన్నది రుక్మిణి ఆవేదనతో.

సుబ్బారావు ఇల్లు అమ్మేశాడు. రిజిస్ట్రేషన్ అయిపోయింది. కొడుకు పెళ్ళయ్యేవరకు ఉంటామంటే "సరే" అన్నారు కొన్నవాళ్ళు. చైతూ పెళ్ళి హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది.

సుబ్బారావు గుంటూరు తిరిగి వచ్చాడు. ఇల్లు ఖాళీ చేస్తూ ఉండగా గుండెపోటు వచ్చింది. హాస్పిటల్‌కి తీసుకెళ్ళే లోపే ప్రాణం పోయింది.

"జ్వరంన చీది ఎరగడమ్మా! ఎప్పుడూ జ్వరం వచ్చి పడుకున్నదీ లేదు. ఒక్కసారిగా నా కొంప ముంచేశాడమ్మా! ఇప్పుడు నా గతి ఏంటి? నేనెట్టా బతికేది?" అని ఏడుస్తోంది రుక్మిణి.

కాలమహిమ పాపం!

సెల్:93900 85292

ఫాలో దిస్ ఐడియా!

పుట్టినరోజునాడు ఓ మొక్కనాటు, నీటి బొట్టు వృథా చేయకు, కరెంటు ఆదా చెయ్...లేకపోతే ఇక్కట్లే..... టీవీల్లో, పేపర్లలో ఎక్కడచూసినా ఇవే సంగతులు! రోజురోజుకీ ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరిగిపోతోంది. పర్యావరణ సమస్యలు కూడా అంతకు సమానంగా పెరుగుతున్నాయి. సహజవనరుల పొదుపు మాట దేవుడెరుగు! అసలు అదంటే ఏంటో, ఎలాగో తెలియక తికమక పడుతుంటారు చాలామంది. నీరు, గ్యాస్, విద్యుత్ కొంతైనా వాడకం తగ్గిస్తే దేశానికి కొంచెమైనా మేలు చేసినట్టే! పర్యావరణానికి మనవంతు సాయం చేస్తున్నట్లే! అయితే మన అవసరాల వల్ల వీటి వినియోగం తగ్గించలేకపోవచ్చు. టెక్నాలజీని విపరీతంగా వాడుతున్నాగానీ జాగ్రత్తలు పాటిస్తే పర్యావరణానికి కొంతైనా మేలు చేయవచ్చునంటున్నారు నిపుణులు. అదెలాగో చూద్దామా!

నీరు, గ్యాస్, విద్యుత్ ఈ మూడింటి పొదుపు వల్ల పర్యావరణానికే కాదండీ ఇంటి బడ్జెట్‌కూ లాభమే. కిచెన్, బాత్రూం దగ్గర్నుంచీ ఎలక్ట్రానిక్ గృహోపకరణాల ద్వారా ఈ పొదుపు చేయొచ్చు. వాటిని వాడేవిధంగా వాడితే విద్యుత్ బిల్లు ఆదా చేయగలుగుతాం! అంతేకాదండోయ్...ఎలక్ట్రిక్ పరికరాలు ఉపయోగించాక, స్విచ్ ఆఫ్ చేసి పనైపోయిందనుకుంటాం. కానీ స్విచ్ ఆఫ్ చేస్తే సరిపోదు. సాకెట్ లోంచి ప్లగ్ తీసి పక్కన పెట్టాలి! లేకపోతే ఎంతో కొంత విద్యుత్తు వాడకం జరుగుతూనే ఉంటుంది. మరి మరిచిపోకండేం!

ఫ్రిజ్‌తో జాగ్రత్త

వంటింట్లో ఎక్కువ కరెంటు వృథా అయ్యేది ఫ్రిజ్ వల్లే. ఫ్రిజ్ డోరు మాటిమాటికీ తెరవడం, ఎక్కువసేపు తెరిచి ఉంచడం వల్లే ఈ వృథా అంతా. అలాగే డోర్ చుట్టూ ఉన్న రబ్బరు సీల్ సరిగ్గా అతుక్కోకపోయినా కూడా ఫ్రిజ్‌లో చల్లదనం బయటకు లీకవుతూ ఉంటుంది. కాబట్టి ఈ రెండు జాగ్రత్తలూ తీసుకుంటే ఎంతో విద్యుత్తు ఆదా చేసిన వాళ్ళమవుతాం.

నీటి వృథాకు కళ్ళెం

ఈ కాలంలో నీటి కష్టాల గురించి తెలియంది ఎవరికి. ముఖ్యంగా నగరవాసులకు అస్సలు చెప్పనక్కరలేదు. చిన్న చిన్న కొత్త అలవాట్లు చేసుకుంటే మన పరిధిలో మనం నీటి పొదుపు చేయవచ్చు. కిచెన్, బాత్రూంలలో మనకి తెలియకుండానే చాలా ఎక్కువ నీరు వృథా చేస్తాం. ట్యాప్ తిప్పి వదిలేసి గిన్నెలు తోముతూ కూర్చుంటాం. ఎంత నీరు వేస్టుగా పోతున్నా పట్టించుకోం. ఇక షవర్ కింద స్నానం సంగతి చెప్పనక్కరలేదు. కనీసం 3 నుంచి 4 బకెట్ల నీళ్ళు పడతాయి. ఒక్క బకెట్ నీరుతో పోయేదానికి, అన్ని బకెట్ల నీళ్ళు వృథా చేయడం అవసరమా? ఆలోచించండి.

గృహోపకరణాలతో

ఎలక్ట్రానిక్ వస్తువులు లేని ఇల్లూ, ఆఫీసూ లేదు. అవి లేనిదే నిత్య జీవితంలో ఏ పనీ పూర్తికాదు. ఇలాంటి సందర్భాలలో వాటి వినియోగం తగ్గించడమంటే చాలా కష్టమైన పనే. అయితే విద్యుత్ వినియోగ గృహోపకరణాలు కొనేటప్పుడే కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పర్యావరణాన్ని కొంతవరకు కాపాడుకున్నవాళ్ళమవుతాం. సాధారణంగా ఫైవ్ స్టార్ రేటింగ్ ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు కొనడానికి ఆసక్తి చూపిస్తూ ఉంటాం. ఎందుకంటే అవి తక్కువ విద్యుత్‌ని గ్రహిస్తాయి. వీటితో పాటు ఇటీవలి కాలంలో మార్కెట్‌లోకి ఎకో బటన్ ఉన్న వస్తువులు వస్తున్నాయి. వాటిని కొనుగోలు చేస్తే విద్యుత్ వినియోగం మరింత తగ్గుతుంది. పర్యావరణానికి కూడా ఎలాంటి హాని జరగదు. వీటి ధర కాస్త ఎక్కువే. కానీ మనకు దీర్ఘకాలిక ప్రయోజనాలు సమకూరుతాయి.

సోలార్ పరికరాలు

మొబైల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, ల్యాప్‌టాప్‌ల వినియోగం యువతరంలో చాలా ఎక్కువ. వీటి చార్జింగ్‌కి

ఆరోగ్యలాభాలూ ఉన్నాయ్

పర్యావరణాన్ని కాపాడటమంటే కేవలం సహజవనరులను పొదుపుగా వాడటమే కాదు. కృత్రిమ పురుగుమందులను, కృత్రిమ పదార్థాలను వాడకుండా ఉండటం కూడా ఇందులో భాగమే. వీటివల్ల ప్రకృతితో పాటు మనకూ లాభమే. ఎందుకంటే వాటిని వాడకపోవడం వల్ల మన ఆరోగ్యం పాడవకుండా ఉంటుంది. అందుకే వీలైనంత వరకు నాన్ టాక్సిక్ క్లీనర్లతో మన ఇంటిని శుభ్రపరుచుకోవాలి. వంటింట్లో వాడే వెనిగర్, వంటసోడా, ఉప్పు మొదలైన వాటిని నీళ్లలో వేసి ఆ నీటితో ఇంటిని శుభ్రం చేసుకోవాలి. అలాగే వివిధ ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు సంబంధించి ఇటీవల 'రేడియేషన్ ఫ్రీ' ఉత్పత్తులు మార్కెట్లోకొస్తున్నాయి.

రేడియేషన్ తక్కువగా ఉండే అలాంటి ఉత్పత్తులను వాడడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో మన వంతు పాత్ర పోషించిన వారమవుతాం. ఫలితంగా మన ఆరోగ్యాన్నీ కాపాడుకోగలుగుతాం.

తప్పనిసరిగా విద్యుత్ ఉపయోగించాల్సిందే. అయితే దీనికి బదులు సోలార్ పవర్‌బ్యాంక్ లేదా సోలార్ చార్జర్లు ఉపయోగించడం మంచిది. సోలార్ చార్జర్లు విద్యుత్ వినియోగాన్ని తగ్గిస్తాయి. ప్రకృతి వనరులను సమృద్ధిగా ఉపయోగించుకోవడానికి ఇలాంటివన్నీ దగ్గర మార్గాలు. మనం ప్రయాణాల్లో ఉన్నప్పుడు కూడా ఇలాంటి పరికరాల్ని కావాల్సినప్పుడల్లా ఉపయోగించుకోవచ్చు.

ఈ- డాక్యుమెంట్లతో

టెక్నాలజీ అందుబాటులో లేనప్పుడు కాగితాన్ని ఎంత ఉపయోగించేవాళ్ళమో ఇప్పుడు టెక్నాలజీ వచ్చిన తర్వాత కూడా అంతకంటే ఎక్కువ ఉపయోగిస్తున్నాం. ఒకప్పుడు ఉత్తరాలు, ఆఫీసు ఫైళ్ళు మొదలైన వాటన్నింటికీ కాగితమే దిక్కు. ఇప్పుడు కంప్యూటర్, ఇంటర్నెట్, ఫోన్లు అందుబాటులోకి రావడంతో ఉత్తరాలు దాదాపుగా కనుమరుగైపోయాయి. అవసరం ఉన్నా లేకపోయినా ప్రతి డాక్యుమెంట్‌ని ప్రింట్ తీస్తున్నాం. కొందరైతే ప్రింట్ తీసిన తరువాత పేపర్ సెట్టింగ్స్ సరిగా లేవని మళ్ళీ మళ్ళీ ప్రింట్లు తీస్తూనే ఉంటారు. కొన్ని కార్యాలయాల్లో పేపర్ వర్క్ తగ్గించినప్పటికీ కొందరు మాత్రం ఇప్పటికీ దానిపైనే ఆసక్తి చూపిస్తుంటారు. ఇంతకీ కాగితానికి, పర్యావరణానికి సంబంధం ఏంటనుకుంటున్నారా? కాగితాలు తయారుచేయడానికి చెట్లను నరకాలి కదా. ఇది పర్యావరణానికి హాని కలిగించినట్టే. అందుకే వీలైనంత వరకు డాక్యుమెంట్లను ఈ-మెయిల్ ద్వారా పంపించడం మేలు. ముఖ్యమైన డాక్యుమెంట్లను కంప్యూటర్ మెమరీలో దాచుకోవడం మంచిది. వాటన్నింటికీ బ్యాకప్ పెట్టుకోవడం మాత్రం మరచిపోవద్దు. అలాగే క్లౌడ్ మెమరీలోనూ డాక్యుమెంట్లు దాచుకోవచ్చు. దీనికోసం గూగుల్ డాక్స్, డ్రాప్ బాక్స్, విండోస్ లైవ్, స్కై డ్రైవ్ వంటివి మన డేటా దాచుకోవడానికి వీలుగా మెమరీని అందిస్తున్నాయి.

ఇంటర్నెట్ వినియోగం

ఇంటర్నెట్ వాడినా పర్యావరణానికి మేలు చేసినవాళ్ళమవుతామంటున్నారు నిపుణులు. అదెలాగని ఆలోచిస్తున్నారా? బ్యాంకు లావాదేవీలు, తపాలా కార్యకలాపాలు, విద్యుత్ బిల్లులు, పన్నులు, టెలిఫోన్ బిల్లుల చెల్లింపులకు సంబంధిత కార్యాలయాలకు వెళ్ళే వారే ఎక్కువమంది ఉంటారు. అక్కడి వరకు వెళ్ళడానికి సొంత వాహనాలు లేదా ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తారు. దీని వల్ల వాయుకాలుష్యం పెరుగుతుంది. మనకు ఇచ్చే రశీదులు కూడా ప్రింట్ తీసి ఇస్తూ ఉంటారు. దీని వల్ల కూడా కాస్తో కూస్తో పర్యావరణానికి చేటే. అందుకే ఇటీవలి కాలంలో అన్ని సంస్థలూ ఆన్‌లైన్‌లో బిల్లుల చెల్లింపులకే ఎక్కువ మొగ్గుచూపిస్తున్నాయి. ఈ సదుపాయాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. గ్రామాల్లోనూ ఇంటర్నెట్ వినియోగం పెరుగుతోంది. అందుకే వెబ్‌సైట్ల ద్వారా పనులు పూర్తి చేసుకోవటమే మంచిది. అలాగే బ్యాంకులు, మొబైల్ సంస్థలు యాప్‌లు రూపొందిస్తున్నాయి. వీటి ద్వారా మొబైల్ ఫోన్లోనే లావాదేవీలు పూర్తిచేసే వీలుంటుంది. ఆన్‌లైన్ బ్యాంకింగ్‌కే బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నాయి. కాబట్టి మరింత సులువుగా మన పనులు పూర్తయిపోతాయి. కేవలం బిల్లులు, బ్యాంకు లావాదేవీలు మాత్రమే కాకుండా సినిమా, విమాన, రైలు, బస్సు వంటి వాటికి టికెట్లు ఆయా వెబ్‌సైట్లతో పాటు సంబంధిత మొబైల్ యాప్‌ల ద్వారా కూడా బుక్ చేసుకోవచ్చు.

యాప్‌లతో

రోజూ ఎన్నో రకాల యాప్‌లు ఆన్‌లైన్‌లో విడుదలవుతున్నాయి. వీటిలో కొన్ని యాప్స్ పాత వస్తువులను తిరిగి ఎలా ఉపయోగించుకోవాలో చెప్పడం దగ్గర

నుంచి పర్యావరణాన్ని ఎన్ని రకాలుగా కాపాడుకోవచ్చో సూచనలు అందిస్తున్నాయి. వాటిని ఇన్‌స్టాల్ చేసుకుని ఉపయోగించడం ద్వారా పర్యావరణ రక్షణకు ఉడతాభక్తిగా మనం కూడా ఎంతో కొంత చేసిన వాళ్ళమవుతాం. ఉదాహరణకి 'డూ ఇట్ యువర్ సెల్ఫ్' అనే యాప్ పాత బాటిల్స్, అట్టపెట్టెలు, ఇతర వస్తువులతో ఎలాంటి హ్యాండీ క్రాఫ్ట్ తయారుచేసుకోవచ్చో నేర్పిస్తుంది. ఇంకా 'గ్రీన్ టిప్స్', ఎకోవియేట్, గుడ్‌గైడ్, ఐరీ సైకిల్, పేపర్‌కర్మ, గ్రీన్‌మీ, గ్రీన్ జీని, ఎకో డ్రైన్ లాంటి ఎన్నో యాప్స్ పర్యావరణ పరిరక్షణలో మనకు తోడ్పడతాయి.

సరే! టెక్నాలజీని ఉపయోగించుకుంటూనే పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలుసుకున్నారు కదా! మీరు కూడా ఈ సూత్రాలను పాటించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయండి. ఒక్క ఐడియా జీవితాన్నే మార్చేస్తుంది. పర్యావరణాన్ని కాపాడాలనే ఐడియా మీ బడ్జెట్‌నీ కాపాడుతుంది. ఆలస్యం అమృతం విషం అన్నట్లుగా ఫాలో దిస్ గ్రేట్ ఐడియా!

-యశస్విని

బత్తీబంద్!

విద్యుత్‌ని ఆదా చేయడానికి ఒక సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు ముంబైవాసులు. బత్తీబంద్ పేరుతో ఒక గంటపాటు కరెంటు లేకుండా గడిపారు. కేవలం ఒక గంటపాటు కరెంటు లేకుండా గడపడం వల్ల 178.5 మెగావాట్ల విద్యుత్ ఆదా చేయగలిగారు ముంబైవాసులు. అదే దేశమంతా ఒక గంట కరెంటు ఆపేస్తే! విద్యుత్ ఒక్కటే కాదు వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం తగ్గించడానికి కూడా ఓ మార్గముందంటూ సోషల్ మీడియాలో తెగ పోస్టింగ్స్! అదేంటంటే ఒకరోజు సొంత వాహనాలను బయటకు తీయకుండా సైకిళ్ళను, ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించండి. అప్పుడు ట్రాఫిక్ జామ్‌లుండవు. వాయుకాలుష్యం, శబ్ద కాలుష్యం రెండూ తగ్గిపోతాయంటున్నారు.

ప్రైవేట్ క్యాబిన్‌లో ప్రేమగోల!

పెద్ద మొత్తంలో బ్యాంకు సొమ్ము చోరీ చేశారెవరో. మూడో కంటికి తెలియకుండా కేసు దర్యాప్తు చేయాలి, ఎంత దొరికితే అంత సొమ్ము తిరిగి వెనక్కి తేవాలి. ఈ సహాయం మీరే చెయ్యాలి అంటూ డిటెక్టివ్ శరత్‌ని బతిమాలాడు బ్యాంకు అధికారి. ఇన్‌స్పెక్టర్ విజయ్ కూడా సపోర్ట్ చేయడంతో సరే అన్నాడు శరత్. ఆ డబ్బంతా ఎవరు కొట్టేశారు? ఎక్కడ దాచారు? దొంగ ఎవరో డిటెక్టివ్ ఎలా కనిపెట్టాడు?

'దోపిడీకి గురైన బ్యాంకు సొత్తులో ఎంత వీలయితే అంత తిరిగి వెనక్కి తేవాలి. ఇదెవ్వరికీ తెలియకూడదు. మీ సాయం కావాలి' డిటెక్టివ్ శరత్‌ని అభ్యర్థించాడు బ్యాంకు అధికారి బలవంత రావు. ఇన్‌స్పెక్టర్ విజయ్ అతని పక్కనే ఉన్నాడు.

'నేరస్థుడెవరో తెలుసుకోగలిగాం. కానీ అతడు అదృశ్యమయ్యాడు. గాలిస్తున్నాం. జాడ దొరకటం లేదు. ఇదిగో ఇన్వెస్టిగేషన్ రిపోర్టు. ప్లీజ్...ప్రొసీడ్...' ఊతమిచ్చాడు విజయ్.

'ప్రపంచ వ్యాప్తంగా బ్రాంచీలున్న బ్యాంక్ అది. ఇప్పుడు నెట్ ట్రాన్స్‌ఫర్‌లు సర్వసాధారణం. కానీ ఆ బ్యాంకులో ఇంకా ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ లెటర్ల పాతకాలం పద్ధతి కూడా అమలు చేస్తున్నారు. నెట్ వాడకం తెలియని వాళ్ళు ఈ పద్ధతిలోనే డబ్బు బదిలీ చేస్తున్నారు. అయితే ఓ రోజు క్లర్కుకి అనుమానం వచ్చింది. ఎందుకంటే, అంతకుముందు ఇలాంటి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్‌కి బ్యాంకు నుంచి కనఫర్మేషన్ అందలేదు. దాంతో ఆ బ్యాంకుకి ఫోన్ చేశాడు. వాళ్ళు అలాంటి రిక్వెస్టు పంపలేదన్నారు. దాంతో అతడు పాత రిక్వెస్టు లెటర్లు, ఈ-మెయిల్స్ పరిశీలించడంతో పెద్దఫ్రాడు బయట పడింది. క్లయింట్ మెయిల్ నుంచి, బ్యాంకు మెయిల్ నుంచి, బ్యాంకు లెటర్ హెడ్‌ల పైన ట్రాన్స్‌ఫర్ రిక్వెస్టులు వచ్చాయి. కానీ అవి క్లయింట్లు పంపలేదు. బ్యాంకులు పంపలేదు. ఎవరో బ్యాంకు మెయిల్ ఎకౌంట్‌ను, క్లయింట్ మెయిల్ ఎకౌంట్‌ను తెలుసుకుని, బ్యాంకు లెటర్‌హెడ్‌లు దొంగిలించి ఈ పని చేస్తున్నారు. లెక్క చూస్తే కోట్లలో డబ్బు మాయమైంది. ఇది బ్యాంకులో పని చేసే వారి పనే అని పోలీసులు అనుమానించారు. దాంతో ట్రాన్స్‌ఫర్ సెక్షన్‌లో ఉన్న ప్రస్తుత, మాజీ ఉద్యోగులందరి పైనా నిఘా వేశారు. ప్రశ్నించారు. ఆర్నెల్ల క్రితం పనిచేసి మానేసిన భరద్వాజ్‌పై వారి దృష్టి పడింది. చక్కటిపేరు సంపాదించుకున్న భరద్వాజ్, సినీనటుడవ్వాలనే కోరిక నెరవేర్చుకోవాలంటూ హఠాత్తుగా రాజీనామా చేశాడు. ఇక ఆ తర్వాత ఎవ్వరికీ కనిపించలేదు. సినిమా తీస్తున్నానంటూ ఇల్లు ఖాళీ చేసేశాడు. అతడి స్నేహితుల్ని, స్టూడియోలు, సినీ సర్కిల్స్, ప్రొడక్షన్ కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు...ఎవర్ని ప్రశ్నించినా జాడ తెలియలేదు. సినిమా శిక్షణ కేంద్రాల్ని కూడా పోలీసులు గాలించారు. అతనికి బంధువులు లేరు. భరద్వాజ్ పరారయ్యాడు! అతనికి ఉన్న ఒక్క అకౌంట్‌లో డబ్బంతా తీశాడుగానీ, ఎకౌంట్ క్లోజ్ చేయలేదు. దానిపైనే నిఘా పెట్టారు పోలీసులు. అతడు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసిన ఎకౌంట్లన్నీ దొంగ ఎకౌంట్లు. రిపోర్టు చదివి విజయ్‌వైపు చూశాడు శరత్. 'మీరు చాలా చక్కగా పరిశోధించారు. నేను ఇంతకన్నా ఎక్కువగా ఏమీ చేయలేను' అన్నాడు.

'అలా అనకండి.. మీరు కేసు టేకప్‌చేసి మీ ధోరణిలో పరిశోధించండి. ఏమో చెప్పలేం. పోలీసులకు తట్టనిది మీకేమైనా తట్టవచ్చునేమో' అన్నాడు బలవంతరావు ప్రాధేయపడుతూ.

విజయ్ కూడా అతడికి మద్దతుగా తలూపాడు. శరత్ చాలాసేపు ఆలోచించి 'సరే' అన్నాడు.

•••

'బాస్... భరద్వాజ్ ఉన్న అపార్ట్‌మెంట్‌లో అందర్నీ ప్రశ్నించా. అతడున్నప్పుడు అద్దెకుండి ఆ తర్వాత ఇల్లు మారిన వాళ్ల అడ్రస్సులు పట్టుకుని మరీ ప్రశ్నించాను. భరద్వాజ్ ఎవరితోనూ ఎక్కువ కలవడు. మాట్లాడడు. ఒకవేళ మాట్లాడితే గొప్పలు చెప్పుకుంటాడు. తన ఉద్యోగం తన స్థాయికి తక్కువంటాడు. సినిమాల్లోకి వెళ్తానని అందరితో చెప్పాడు. అంతకంటే ఏం తెలియటం లేదు.' చెప్పాడు రాము.

'ఆఫీసు కొలీగ్స్‌ని ప్రశ్నించావా?' అడిగాడు శరత్.

'ప్రశ్నించాను. అందరితో అంటీముట్టనట్టు ఉండేవాడట. అతనెవరో తెలియనట్టే ప్రవర్తించారు కొలీగ్స్. ఎవరెవరు అతనితో మాట్లాడేవారో నేను ముందే తెలుసుకున్నాను' చెప్పాడు రాము.

శరత్ లేచి 'పద' అన్నాడు.

•••

రాము ప్రశ్నించిన భరద్వాజ్ సన్నిహితులందర్నీ శరత్ కలిశాడు. ఎక్కువ మాట్లాడటానికి వాళ్ళంతా ఇష్టపడటం లేదని శరత్ గ్రహించాడు. అయితే వారి మాటల్లో అబద్ధం లేదని కూడా గ్రహించాడు.

రాము ప్రశ్నించినప్పుడు సెలవులో ఉన్న సుశీలను కూడా ప్రశ్నించాడు.

ఆమె కూడా అందరిలాగే చెప్పింది.

'భరద్వాజ్ లాంటి యువకుడు తన ఆఫీసులోనే పనిచేసే మీలాంటి అందమైన యువతి పట్ల ఏ మాత్రం ఆసక్తి చూపించక పోవటం, అతడికి ఒక్క పెళ్లి సంబంధం కూడా రాకపోవటం ఆశ్చర్యంగా ఉంది' అన్నాడు సుశీల చెప్పిందంతా విన్నాక శరత్.

'అతడు మంచివాడే. ఓసారి మా నాన్న దృష్టిలో కూడా పడ్డాడు. నా కూతుర్ని పెళ్లిచేసుకో అని అడిగారు. అతడేం చెప్పాడోగానీ అతడి వైపు కూడా చూడవద్దని నాన్న నన్ను శాసించారు'.

'నేనొకసారి మీ నాన్నగారిని కలుస్తాను' అన్నాడు శరత్.

•••

అమ్మ పోయినప్పటి నుంచీ నాన్నకు మతిస్థిమితం సరిగ్గా లేదనీ, ఉండీ ఉండీ ఏదేదో మాట్లాడుతూ ఉంటారనీ సుశీల ముందుగానే శరత్‌కి చెప్పింది.

మనుషులను గుర్తుపట్టలేక పోతున్నాడు ఆయన. ఏదేదో మాట్లాడుతున్నాడు. శరత్‌ను ఎవరో అనుకుని, ఏదో డబ్బు వ్యవహారం మాట్లాడటం ఆరంభించాడు. శరత్ మాటలు వినిపించుకోలేదు. అతడితో మాట్లాడి లాభం లేదని అర్థమైంది శరత్‌కి. అయినా ఓపిక పట్టాడు. ఎందుకంటే, అప్పుడప్పుడు స్పష్టంగా ఆలోచిస్తున్నాడు. రాముకు విసుగొచ్చి, 'లాభం లేదు బాస్' అన్నాడు.

'నిశ్శబ్దం'గా ఉండమని సౌంజ్ఞ చేశాడు శరత్.

కానీ రాము మాటలకి ముసలాయన అతడి వైపు కోపంగా చూశాడు.

'నీకు నేను బ్యాంకులోనే చెప్పాను కదా' నా కూతుర్ని కన్నెత్తి చూస్తే చంపేస్తానని. సినిమా క్లబ్బు డాన్సర్ వెంట తిరిగే నీలాంటి వాళ్ళని కన్నెత్తి కూడా చూడదు నా కూతురు. మంచి వాడివి అనుకున్నాను. ముందు బైటికి నడు' అరిచాడాయన కోపంగా.

రాము బిత్తరపోయాడు.

శరత్ ముఖంలోకి చిరునవ్వు వచ్చింది.

'భరద్వాజ్ చాలా యోగ్యుడు. నాకు తెలుసు' అన్నాడు శరత్ చొరవగా.

ముసలాయన శరత్ వైపు కోపంగా చూశాడు.

'నీకేం తెలుసు? సినిమాల్లో క్లబ్బు డాన్సులు చేసే అమ్మాయిని ప్రేమిస్తున్నాననీ, పెళ్ళిచేసుకుంటాననీ భరద్వాజ్ నాతో చెప్పాడు. ఫోటో కూడా చూపించాడు.

'నిజమా?' అన్నాడు శరత్.

'అవును. ఆమె పేరు... పేరు.....' ఆలోచనల్లో పడి మౌనంగా ఉండిపోయాడు ముసలాయన.

•••

'బాస్.. ఎంతమంది క్లబ్‌డాన్సర్స్‌ని వెతుకుతాం? ఆమె మెయిన్ డాన్సరో? గ్రూప్‌లో ఉండే డాన్సరో?' సందేహించాడు రాము.

'ఆమె అంత ఫేమస్ అయి ఉండదు' అంటూ ఆలోచనలో పడ్డాడు శరత్. తరువాత డైరీ తీసి చూసి ఓ నెంబరుకి ఫోను చేశాడు. కాసేపు మాట్లాడి 'వస్తున్నా' అని ఫోను పెట్టేశాడు. టేబిల్ మీద ఉన్న భరద్వాజ్ ఫోటో తీసుకుని బయటకు నడిచాడు. రాము అతడిని అనుసరించాడు.

•••

భరద్వాజ్ ఫోటోను పరిశీలనగా చూశాడు ఏజెంట్ ఎమాన్యువల్.

'నా దగ్గర బోలెడంత మంది డాన్సర్లుంటారు. అవసరాన్ని బట్టే వాళ్ళకి అవకాశాలు. కానీ వాళ్ల పర్సనల్ విషయాలు పట్టించుకోను. వాళ్ళకోసం అబ్బాయిలు వస్తుంటారు. అందరినీ గుర్తు పెట్టుకోలేం' అన్నాడు.

'ఒకసారి ఈ ఫోటో మీ డాన్సర్స్ అందరికీ చూపించండి' అన్నాడు శరత్.

ప్యూన్‌కి తగిన సూచనలిచ్చి, ఫోటో ఇచ్చి పంపాడు ఎమాన్యుయేల్.

అతన్ని అనుసరించాడు శరత్. ఫోటో చూసి అందరూ తల అడ్డంగా ఊపుతున్నారు. కానీ ఒక అమ్మాయి కళ్ళల్లో గుర్తింపు కనిపించింది. ఆమె దగ్గరకు వెళ్లాడు శరత్.

'ఇతను షబ్నమ్ కోసం వచ్చేవాడు. కానీ అతని పేరు తెలియదు. బోలెడన్ని గిఫ్టులు తెచ్చేవాడు. ఎంత నిరాదరించినా అంతగా వెంటబడేవాడు'.

'షబ్నమ్ రాలేదా ఇవ్వాళ?' అడిగాడు శరత్.

'ఇక్కడ అవకాశాలు రావటం లేదని ముంబాయి వెళ్లింది. అక్కడ మళ్లీ డాన్స్ బార్లు తెరుస్తున్నారట'.

'ఆమె అడ్రసు ఇస్తారా?' అడిగాడు శరత్.

•••

అగ్గిపెట్టెల కన్నా కనాకష్టంగా ఉన్న ఆ ఇళ్ళల్లో అడ్రసు వెతుక్కుంటూ తిరిగాడు శరత్. చివరికి దొరికింది. పెద్ద పెద్ద భవంతుల మధ్య దిష్టి బొమ్మలా ఉందా కాంప్లెక్స్. తలుపుతట్టాడు.

'ఎవరు కావాలి?' తలుపు తీసిన యువతి అడిగింది.

'షబ్నమ్'

'ఎందుకు?'

'కలవాలి. హైదరాబాద్‌లో సినిమా అవకాశం ఉంది'.

'నేను పనికి రానా?'

'షబ్నమ్ కావాలి?'

'అందరూ షబ్నమ్ వెంట పడతారు. చూడండి. అది ఎంత ఛీత్కరించుకున్నా వాడెవడో ఆమెని వెతుక్కుంటూ హైదరాబాద్ నుంచి వచ్చాడు. వాడిని వాడుకుంటోందని అందరికీ తెలుస్తోంది. కానీ వాడే గ్రహించలేకపోతున్నాడు'

'ఇప్పుడెక్కడుంది షబ్నమ్?'

'స్టూడియోలో ఉంటుంది. షూటింగ్ పూర్తయ్యాక వాడితో డిన్నర్ చేసి వస్తుంది'.

'ఏ స్టూడియో?' అడిగాడు శరత్.

•••

'ఇప్పుడే వెళ్లిపోయారు షబ్నమ్' శరత్ ప్రశ్నకు సమాధానం వచ్చింది.

'ఎక్కడికి వెళ్లింది? ఒంటరిగానా? ఎవరైనా ఉన్నారా?' అడిగాడు శరత్.

'ఆమెని ఒంటరిగా వదలడు మురుమ్కర్. అతడితోటే వెళ్లింది'.

'ఎటు వెళ్తారు?'

'ఏదైనా బీచ్‌కో.... డిన్నర్ చేయడానికో....' చెప్పాడతడు.

ఆలోచించాడు శరత్.

'ఇలాంటి వాళ్లకి ఏదైనా ఫేవరేట్ హోటల్ ఉందా?' అనడిగాడు.

'ఆ... అతడు ఆమెని ఎప్పుడూ తాజ్‌కి తీసుకు వెళ్తాడు'.

•••

తాజ్ రెస్టారెంట్‌లో అందర్నీ గమనించసాగాడు శరత్. షబ్నమ్, భరద్వాజ పోలికల్లో ఎవరూ కనబడలేదు.

ఓ వెయిటర్‌కి షబ్నమ్ ఫోటో చూపించాడు.

'ఈమె వచ్చిందా?' అడిగాడు.

'వచ్చిందిసార్. ప్రైవేట్ క్యాబిన్‌లో ఉన్నారు' చెప్పాడు వెయిటర్ అటువైపు చూపించి. మెల్లిగా క్యాబిన్ దగ్గర కెళ్ళి తలుపు తోసి లోపల అడుగు పెట్టాడు శరత్.

మోకాళ్లపై కూర్చుని షబ్నమ్‌ను బ్రతిమిలాడుతున్నాడు భరద్వాజ్.

'నువ్వు లేందే నేను బ్రతకలేను. నేను సంపాదించిందంతా నీకే. నన్ను పెళ్లాడు' ఆమె ఏం సమాధానమిచ్చేదో కానీ శరత్‌ని చూసి ఆశ్చర్యపోయింది.

'భరద్వాజ్... నువ్వు అక్రమంగా సంపాదించింది నీది కాదు. బ్యాంకుది' అన్నాడు శరత్.

'సారీ.. నేను భరద్వాజ్ కాదు మారుమ్కర్. మాధవ్ మారుమ్కర్' అన్నాడు అతడు తేరుకుని.

అడుగు ముందుకేసి చెంపమీద ఒకటిచ్చాడు శరత్.

'అమ్మా' అని చెంప పట్టుకున్నాడు భరద్వాజ్.

'ఇతడు ఏం చేశాడు?' అడిగింది షబ్నమ్ భయంతో.

'బ్యాంకు డబ్బు దొంగతనం చేశాడు' చెప్పాడు రాము.

'నేను ఏం చేసినా నీ కోసమే షబ్నమ్! నేను దొంగను కాను' అరుస్తున్న భరద్వాజ్‌ను బయటకు లాక్కొచ్చాడు శరత్.

-కస్తూరి మురళీకృష్ణ

సెల్: 98496 17392



హరిశ్చంద్రుడనగానే అందరికీ గుర్తొచ్చేది సత్యహరిశ్చంద్రుడు. ఎన్ని కష్టాలు ఎదురైనా నిజమే చెప్పాలని నిర్ణయించుకుని, ఆ నిర్ణయం మీదనే నిలబడ్డవాడు. మరి అసత్య హరిశ్చంద్రులు ఉండరా? ఏం ఎందుకుండరు? పురాణాలలో అటువంటి కథా ఉంది. నేటికీ అటువంటి కథలు జరుగుతూనే ఉన్నాయి.

(నర)బలిపశువు

-పాలంకి సత్య

హరిశ్చంద్రుడనే రాజుకు పిల్లలు లేరు. వరుణ దేవుడిని కొడుకు కోసం ప్రార్థించి, కొడుకు పుడితే వరుణుడికే అర్పిస్తానన్నాడు. కొడుకు పుట్టాడు. వరుణదేవుడు వచ్చాడు. పురుటి సమయం, జన్మాశేచం, ఇప్పుడివ్వకూడదు కదా! అన్నాడు. నామకరణం చేసి, రోహితాశ్వుడని పేరు పెట్టాడు. వరుణుడు వచ్చాడు, పళ్ళు వచ్చేదాకా ఇవ్వకూడదు కదా! అన్నాడు. పళ్ళు వచ్చాక, ఉపనయనం కానివాడు బలికి అనర్హుడన్నాడు. ఉపనయనం చేసి చదువు పూర్తయి తిరిగివచ్చిన వెంటనే అర్పిస్తానన్నాడు. కొడుకుని చదువుకునేందుకు గురుకులానికి పంపాడు.

•••

కొడుకులు కావాలన్న కోరిక ఆసియా ఖండ వాసులలో ఎక్కువ అని సామాజిక శాస్త్రవేత్తలు అంటారు. నాటి హరిశ్చంద్రుడికేమిటి, నేటి భానుమూర్తికేమిటి.. ఇద్దరికీ అదే కోరిక. కుటుంబ నియంత్రణ వచ్చి ఇద్దరితో ఆపాలన్న ప్రచారం ఎంత జరిగినా అబ్బాయి కోసం ఆరాట పడేవారి సంఖ్య తగ్గలేదు. ముగ్గురమ్మాయిల తర్వాత కొడుకు పుట్టాడు. మురిసిపోతూ భానుమూర్తి గారు మహేష్ అని పేరు పెట్టుకున్నారు. అమ్మాయిలకి ప్రభుత్వ

వంద ఆవులు ఇచ్చినందుకుగాను తన కొడుకును యజ్ఞ పశువుగా ఒక మహారాజుకు అమ్మేస్తాడు ఒక తండ్రి. యజ్ఞం జరుగుతున్న సమయంలో మరణభయంతో ఆ పిల్లాడి ఏడుపు చూసి అంతా జాలిపడతారు. అతన్ని యూప స్తంభానికి కట్టి బంధించేందుకు కన్న తండ్రి తప్ప ఎవరూ ముందుకురారు. ఈ కథలో ఉన్నదికూడా ఒకరకంగా అలాంటి తండ్రే. కానీ ఈ తండ్రి చేసిందేమిటి?

పాఠశాల, అబ్బాయికి 'కాన్వెంటు' చదువు. కొడుకుని ఇంజనీరో, డాక్టరో, కలెక్టరో చేసెయ్యాలని తాపత్రయం. కానీ పాపం, ముగ్గురమ్మాయిలకీ పెళ్ళి చేసేసరికి అబ్బాయిని ప్రొఫెషనల్ కోర్సుకి పంపేందుకు కావలసిన డబ్బు ఆయనవద్ద లేదు. స్కాలర్‌షిప్పులు తెచ్చుకునే మెరిట్ మహేష్‌కీ లేదు. ఊళ్ళో ఉన్న కాలేజీలోనే డిగ్రీ చదివి, ఆపైన బి.ఈడి కోర్సులో చేరాడు.

•••

వరుణదేవుడు అప్పుడప్పుడు వచ్చి వెడుతూండడం, తండ్రి దుఃఖిస్తూ ఉండడం రోహితాశ్వుడు గమనించాడు. రాజభవనంలో వీళ్ళనీ, వాళ్ళనీ అడిగి విషయం తెలుసుకున్నాడు. చదువు పూర్తయి రాగానే తనను వరుణుడికి బలి ఇచ్చేస్తారని అతనికి అర్థమైంది.

పిన్న వయస్సులో ఏ కోరికలూ తీరకుండా, జీవితంలో ఏమీ అనుభవించకుండా చచ్చిపోవడానికి అతను ఇష్టపడలేదు. గురుకులం నుంచి అరణ్యాలలోకి పారిపోయాడు.

వరుణుడు వచ్చినప్పుడు హరిశ్చంద్రుడు తన కుమారుడు పారిపోయాడనీ, ఆ కారణంగా పుత్రుణ్ణి బలి ఇచ్చే విషయంలో తాను నిస్సహాయుణ్ణి అనీ చెప్పాడు. ఆగ్రహించిన వరుణుడు రోగంతో బాధపడమని శపించి వెళ్ళిపోయాడు. హరిశ్చంద్రుడు రోగంతో బాధపడుతూ వశిష్ఠుడిని సలహా అడిగాడు. నీ కొడుక్కి బదులుగా ఇంకొకరిని బలి ఇచ్చినా వరుణుడు శాంతిస్తాడని వశిష్ఠుడు చెప్పాడు.

కొడుకుని బలి ఇవ్వడానికి ఎవరు అంగీకరిస్తారు? ఎక్కడ వెతకాలి? ఎలా ఒక పిల్లవాణ్ణి సంపాదించి బలి ఇవ్వాలి?

రాజభటుల్ని దేశమంతా తిరిగి చూడమని హరిశ్చంద్రుడు పంపాడు.

•••

మహేష్‌కి బి.ఈడిలో పద్మజ అనే అమ్మాయి పరిచయమైంది. ఇద్దరూ ఒకే క్లాసులో ఉండడం వల్ల పరిచయం స్నేహంగా, స్నేహం ప్రేమగా మారింది. ఏనాడూ హద్దులు మీరని వారి ప్రేమలో భవిష్యత్తు గుర్చించి ఆశలు, ఆశయాలతో కూడిన ఆలోచనలు చేసేవారు విద్యారంగాన్ని ఆసాంతం మార్చివెయ్యాలని కలలు కంటూ ఉండేవారు. కొన్నాళ్ళు ఉద్యోగం చేసి అనుభవం సంపాదించి, డబ్బు దాచుకుని ఆదర్శ విద్యాలయం స్థాపించాలనుకునేవారు. చదువు పూర్తయింది. డిగ్రీ చేతికి వచ్చింది. మహేష్‌కి ఉన్న ఊళ్ళోనే ఉద్యోగం వచ్చింది. పద్మజ వేరే ఊరు వెళ్ళింది.

మహేష్ తన ప్రేమ గురించి చెప్పాడు. భానుమూర్తిగారు ముందు విరుచుకు పడ్డారు. ఆపైన ఏడుపు మొదలెట్టారు.

•••

కొడుకుని బలి ఇవ్వడానికి అంగీకరించే తల్లితండ్రులకై వెతుకుతున్న హరిశ్చంద్రుని భటులకు అజీగర్తుడనేవాడు కనిపించాడు. పేదవాడైన అజీగర్తుడు వంద ఆవులను తనకు ఇస్తే తన కొడుకుని బలిపశువుగా ఇవ్వగలనన్నాడు. పెద్ద కొడుకు తనకు అపరకర్మలు చెయ్యాలి కనుక పెద్దవాణ్ణి ఇవ్వలేననీ, చిన్నవాడు ముద్దుల కొడుకు కనుక ఇవ్వలేననీ, మధ్యవాడైన శునశ్శేపుణ్ణి ఇచ్చెయ్యగలననీ చెప్పాడు. రాజభటులకి మనిషి దొరికినందుకు హమ్మయ్య అన్పించింది. అజీగర్తుణ్ణీ, శునశ్శేపుణ్ణీ రాజు వద్దకు తీసుకెళ్ళారు.

యజ్ఞానికీ, బలికీ ఏర్పాట్లు మొదలయ్యాయి.

•••

భానుమూర్తిగారు ఏడుస్తూ తన కష్టాలు ఏకరువు పెట్టారు. కొడుకుకోసం తపించి పోయానన్నారు. ముగ్గురు అమ్మాయిలనీ ఒక ఎత్తుగా, అబ్బాయిని ఒక్కణ్ణీ ఒక ఎత్తుగా పెంచానన్నారు. కూతుళ్ళ పెళ్ళిచేసి చితికి పోయానన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయానన్నారు. ఇప్పుడు కొడుకు పెళ్ళికి కట్నం రాకపోతే ఆత్మహత్యే శరణ్యమన్నారు.

మహేష్ అవాక్కయిపోయాడు. ఏం చెయ్యాలి? ఆశలూ, ఆశయాలూ కలబోసుకున్న పద్మజతో జీవితం పంచుకోకుండా ఎలా?

అలాగని తండ్రి చావుకి కారణమవడమెలా?

మధ్యేమార్గం ఒకటి తోచిందతనికి.

"నాన్నా, ఇద్దరం ఉద్యోగం చేస్తాం కదా, ఒకళ్ళ జీతంతో వాయిదాల పద్ధతిలో అప్పుతీర్చేస్తాం."

తండ్రి అలా సాధ్యం కాదన్నాడు. అప్పెంత ఉందో తెలిసిన తర్వాత మహేష్‌కి కూడా అది సాధ్యం కాదనే అనిపించింది.

విషయం తెలిసిన పద్మజ చాలా నిబ్బరంగా ప్రవర్తించింది. హుందాగా అతనికి "ఆల్ ది బెస్ట్" చెప్పి వెళ్ళిపోయింది.

భానుమూర్తిగారు సంబంధాలు వెతకడం మొదలెట్టారు.

•••

హరిశ్చంద్రుడు యజ్ఞానికి దీక్ష వహించాడు. వశిష్ఠుడు, వామదేవుడు, విశ్వామిత్రుడు మొదలైన మహర్షులు మంత్రాలు చదువుతున్నారు.

యాగపశువైన శునశ్శేపుణ్ణి యూపస్తంభానికి కట్టివెయ్యాలి. ఆ కుర్రవాడు చావుకి భయపడి గట్టిగా ఏడవడం మొదలుపెట్టాడు. సభాసదులూ, మహర్షులూ జాలితో చూడసాగారు. ఏ తండ్రి అయినా, ఎంత పేదవాడయినా వంద ఆవులకోసం కొడుకుని బలిపశువుని చేస్తాడా? సభలో చాలా మంది అజీగర్తుణ్ణి తిట్టసాగారు.

శునశ్శేపుడు ఏడుపు ఆపలేదు.

హరిశ్చంద్రుడికి ఏం చెయ్యాలో తెలియలేదు. ఆ పిల్లవాణ్ణి యూపస్తంభానికి కట్టడానికి ఎవరూ ఇష్టపడలేదు. ఎవరూ సాహసించలేదు.

ఇంకొక వంద ఆవులు ఇస్తే తన కొడుకుని యూపస్తంభానికి కట్టేస్తానని అజీగర్తుడు ముందుకొచ్చాడు.

తనరోగం తగ్గితే చాలనుకుంటున్న హరిశ్చంద్రుడు ఆవులను ఇవ్వడానికి అంగీకరించాడు.

•••

వచ్చిన సంబంధాలను భానుమూర్తిగారు జాగ్రత్తగా పరిశీలించి, శల్యపరీక్ష చేసి రెండు సంబంధాల వారికి మాత్రమే పెళ్ళిచూపులకి వస్తామని చెప్పారు. మహేష్ తండ్రితో, తల్లితో, ముగ్గురక్కలతో పెళ్ళి చూపులకి వెళ్ళాడు. అత

దానికి రెడీ అనేసింది!

రెజీనాకు కాలం కలిసిరావడంలేదు. ఈ అమ్మాయిలో అందం ఉంది. నటన కూడా వచ్చు కానీ అవకాశాలు మాత్రం అంతంతమాత్రంగానే వస్తున్నాయి. కారణం రెజీనా హీరోలను డామినేట్ చేస్తుందనే అపవాదును మీద వేసుకుంది. దాంతో పెద్ద హీరోలు ఆమెకు ఛాన్స్‌లు ఇవ్వడం లేదని అంటున్నారు. ఇవన్నీ తెలిసిన విషయాలే. రెజీనా కృష్ణవంశీతో ఓ సినిమా చేయబోతోంది. ఈ సినిమాకు ఆమె తీసుకుంటున్న పారితోషికం వింటే నోరు వెళ్ళబెడతారు. అక్షరాలా అయిదు లక్షలు మాత్రమే తీసుకుంటోంది. ఇప్పుడు అదే రెమ్యునరేషన్‌కి బికినీ వేయడానికి కూడా రెడీ అయిపోతోంది. ఇదంతా కృష్ణవంశీ మీద ఉన్న నమ్మకంతోనే చేస్తున్నానంటోంది. మిగతావారికి ఇంత తక్కువకి ఇన్ని అందాలు చూపించడం కుదరదు అని తన సన్నిహితులతో రెజీనా చెబుతోందట! బికినీకి కూడా రెడీ అయిపోయింది కాబట్టి అవకాశాలు ఎక్కువగా రావచ్చు అంటున్నారు ఆమె సన్నిహితులు.

నికి అలా అందరూ కట్టకట్టుకుని వెళ్ళడం ఇష్టం లేదు. కానీ ప్రతీసారి గొడవ పెట్టుకునే ఓపిక లేదు.

ఉమాసుందరి అనే అమ్మాయి అతనికి నచ్చింది. ఆ విషయం అక్కడే చెప్పేద్దామని అతను అనుకుంటూండగా తండ్రి వెళ్ళి ఉత్తరం రాస్తామని లేచి నిలబడ్డారు.

అలా చెయ్యడం పద్ధతి కాబోలు అనుకుని మహేష్ కూడా లేచాడు.

రెండవ సంబంధంలో చూసిన సంధ్య అనే అమ్మాయి అతని మనస్సుని ఆకట్టుకోలేకపోయింది. అసలు ఒక సంబంధం బాగుందనుకున్నాక ఇంకో చోటుకి వెళ్ళడమే అతనికి ఇష్టంలేదు. “ఏమో ఆ పిల్ల ఇంకా బాగుంటుందేమో వెళ్ళి చూస్తే నష్టమేమిటి?” అంది తల్లి.

తనకు ఉమాసుందరి నచ్చిందని మహేష్ తండ్రితో చెప్పాడు. ఆయన అప్పటికేం మాట్లాడలేదు. నాలుగు రోజుల తరువాత సంధ్య సంబంధం ఖాయం చేస్తున్నానన్నారు.

మహేష్ “అదేమిటి నేను నచ్చిందన్నది ఈ అమ్మాయి కాదుకదా” అన్నాడు.



“జాతకాలు కలవలేదన్నారు భానుమూర్తిగారు.

“సంబంధం వచ్చినప్పుడు ముందు జాతకాలు చూసుకుని తర్వాతే పెళ్ళి చూపులకి వెళ్ళచ్చుకదా. ఇప్పుడీ జాతకాల గొడవెందుకు? నాకు జాతకాల మీద నమ్మకం లేదు?”

“అది కాదురా అబ్బాయ్, వాళ్ళకన్నా వీళ్ళు పాతికవేలు ఎక్కువిస్తామన్నారు. కొంచెం మనింటి సంగతి ఆలోచించు. అప్పు తీర్చాలా? అమ్మాయి దేముంది నాలుగురోజులయితే తనతోనే నీకు జీవితం బాగుందనిపిస్తుంది.”

“అవును. అనిపిస్తుంది. అనిపించక చస్తుందా? ముందు ప్రేమించిన అమ్మాయిని వద్దన్నారు. ఇప్పుడు నచ్చిందన్న పిల్లను కాదంటున్నారు. బజారులో వేలం వేసి అందరికన్నా ఎక్కువ కట్నమిస్తే కోతిని కోడలిగా తెచ్చేటట్లున్నారు. రేపు సంధ్య సంబంధాన్ని మించి ఇచ్చేవారొస్తే ఏం చేస్తారు?”

మహేష్ అరుపులకి తల్లి ఏడుపు మొదలు పెట్టింది? అతను జుట్టు పీక్కున్నాడు.

•••

శునశ్శేపుణ్ణి తండ్రి యూప స్తంభానికి కట్టేశాడు.

మహర్షులు మంత్రాలు చదువుతున్నారు. హరిశ్చంద్రుడు యజ్ఞం చేస్తున్నాడు. బలి ఇచ్చే సమయమైంది.

కుర్రవాడు విపరీతంగా దుఃఖిస్తూ గట్టిగా ఏడవసాగాడు.

పిల్లవాణ్ణి కత్తితో నరికి ఎవరు బలి చెయ్యగలరు?

సుఖదుఃఖాలను సమంగా స్వీకరించగల వశిష్ఠ, వామదేవాదులే కదలలేదు, సభాసదులెవరూ లేవలేదు.

ఇంకొక వంద ఆవులిస్తే.. అంటే మొత్తం మూడు వందల అవులిస్తే.. తనే కత్తితో నరుకు తానని అజీగర్తుడు ముందుకు వచ్చాడు.

కన్న తండ్రే కసాయివాడిగా మారి కత్తికి తనను ఎరవేస్తున్నాడని గట్టిగా ఏడవసాగాడు శునశ్శేపుడు.

•••

మహేష్ కోపంతో అరిచినదే నిజమైంది. సంధ్యను కోడలిగా చేసుకుంటానని చెప్పి తాంబూలాలు తీసుకున్నాక ఉమాసుందరి తండ్రి భానుమూర్తి గారి దగ్గరకు వచ్చాడు. అడిగినంత కట్నం ఇవ్వడమే కాకుండా ఇంకో పాతికవేలు కూడా ఇస్తానన్నాడు. కట్నాలూ, లాంఛనాలూ కల్యాణ మంటపంలో చెయ్యాల్సిన ఏర్పాట్లూ అన్నీ మాట్లాడుకున్నాక సంబంధం ఖరారయింది. ముహూర్తాలు పెట్టుకున్నారు.

సంధ్య తల్లిదండ్రులకు తాంబూలాలనాటి బట్టలు తిప్పి పంపేస్తూండగా మహేష్‌కి విషయం తెలిసింది. చాలా అన్యాయం, అధర్మం అని అన్నాడు.

“నువ్వేగా ఉమాసుందరి నచ్చిందన్నావు!”

“మీరేగా జాతకాలు కుదరలేదన్నారు.”

“జాతకాలదేముందిలే. ఏదో ఒక శాంతి చేసుకోవచ్చు.”

మహేష్ నిట్టూర్చాడు. ఇప్పుడు గట్టిగా వద్దంటే ఏమవుతుంది? పద్మజ మనస్సుని నొప్పించాడు. సంధ్య మనస్సుకి గాయమైంది. ఈ అమ్మాయిని కూడా ఏడిపించడం దేనికి? అనుకున్నాడు.

ముహూర్తం రోజు వచ్చింది. పెళ్ళి వారందరూ తరలివచ్చారు. అతిథులందరూ వచ్చి కూచున్నారు. అమ్మాయిని గంపలో తెచ్చి కూచోబెట్టారు. జీలకర్ర, బెల్లం పెట్టడమైంది. పురోహితుడు మంత్రాలు చదువుతున్నాడు. మాంగల్యధారణ జరగాల్సి ఉంది.

పెళ్ళి పందిట్లో గట్టిగా అరుపులు వినిపించాయి.

“ఆడపడుచు లాంఛనాలు పదివేలన్నారు కదా బావగారూ!”

“అవును, అన్నాను. మాకు ముగ్గురమ్మాయిలని మీకు తెలుసు. ఒక్కో ఆడపడుచుకి పదివేలని మళ్ళీ విడమర్చి చెప్పాలా?”

మహేష్ ఉమాసుందరివైపు చూశాడు. ఆమె బిత్తరపోయి చూస్తోంది.

•••

కసాయి వాడిలా మారిన కన్నతండ్రిని చూస్తూ ఏడుస్తున్న శునశ్శేపుణ్ణి చూసి విశ్వామిత్రుడి హృదయం కరిగిపోయింది.

ఆ పిల్లవాడి దగ్గరకు వెళ్ళి వరుణమంత్రం ఉపదేశించి జపించమన్నాడు. శునశ్శేపుడు మంత్రాన్ని ఆగకుండా జపించసాగాడు. వరుణుడు ప్రత్యక్షమై శునశ్శేపుణ్ణి బంధవిముక్తుణ్ణి చేశాడు. ప్రార్థించిన హరిశ్చంద్రుణ్ణి రోగవిముక్తుణ్ణి చేశాడు.

తన దగ్గరకు రాబోయిన తండ్రిని శునశ్శేపుడు దూరంగా ఉంచాడు. మంత్రోపదేశం చేసి ప్రాణాలను కాపాడిన విశ్వామిత్రుడే తన తండ్రి అన్నాడు. విశ్వామిత్రుడు శునశ్శేపుణ్ణి కుమారుడిగా స్వీకరించాడు. అందరూ నరబలి ఆగినందుకు ఆనందించారు.

•••

మహేష్ గట్టిగా “నాన్నా ఇక్కడకు రండి” అన్నాడు.

భానుమూర్తిగారు కొడుకువైపు చూసి “అది కాదురా” అంటూ ఏదో చెప్పబోయారు.

“ఏది కాదు. వరకట్నం తీసుకోవడం నేరం. ఏదో మీరు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు, అక్కల పెళ్ళికోసం చేసిన అప్పులు తీర్చాలంటే సరేనని మనస్సు చంపుకుని ఒప్పుకున్నాను. కానీ మీకు అవసరమయ్యే కట్నం తీసుకుంటున్నారా అని అనుమానమొస్తోంది. అవసరం మేరకే తీసుకుంటున్నారా? వేలం పాటలా పెంచుకుపోతున్నారా? కన్నకొడుకు కావాలని తపించేదెందుకు? కట్నం దండిగా రాబట్టుకోవడానికా? వరకట్నం వల్ల అమ్మాయిల జీవితం నాశనమవుతోందంటున్నారు. మనస్సుని చంపుకు బతికే మా మాటేమిటి? నువ్వు కన్నతండ్రివా? కసాయివాడివా?”

భానుమూర్తిగారు మాట్లాడేలోగానే మహేష్ “శాస్త్రులుగారూ, మాంగల్య ధారణ మంత్రం చదవండి” అంటూ ఉమాసుందరి మెడలో తాళి కట్టేశాడు.

పెళ్ళికి వచ్చిన వారందరూ సంతోషంతో అక్షతలు వేసి ఆశీర్వదించారు.

సెల్: 98480 88775

WOW

అదే జీవిత సత్యం!

నాకే ఎందుకీ కష్టాలు? నేనెందుకు బతకాలి? ఎవరికోసం బతకాలి?... ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకోబోయే ముందు వేసుకునే ప్రశ్నలు ఇవే కాబోలు! ఒత్తిడి, ఆందోళన, వైఫల్యాలు వంటివి మనిషిని ఆత్మహత్యకు పురిగొల్పుతాయి. అయితే కష్టాలు కలకాలం ఉండవు అనే జీవిత సత్యాన్ని తెలుసుకోగలిగితే బతుకుపై ఆశ పుడుతుం దంటోంది సుచిత్ర. తన కథనే ప్రత్యక్ష ఉదా హరణగా చెబుతోంది.

బీహార్ మారుమూల పట్టణంలో ఓ చిరుద్యోగి సుచిత్ర. తల్లికి చేదోడువాదోడుగా ఉంటోంది. తండ్రి లేడు. అయితే ప్రేమ వైఫల్యం, ఉద్యోగంలో ఒడిదుడుకులు ఆమెను ఆత్మహత్యకు ప్రేరేపించాయి. సమయానికి తల్లి చూడబట్టి సరిపోయింది. నాలుగు రోజులు హాస్పిటల్‌లో ఉండి ఇంటికి చేరుకున్నారు.

నన్నెందుకు కాపాడావంటూ తల్లిని నిలదీసింది. తల్లి మౌనంగా ఆమెను వంటగదిలోకి తీసుకెళ్ళింది. ఏమీ మాట్లాడలేదు. పొయ్యి మీద మూడు బర్నర్ల మీద మూడు గిన్నెలు పెట్టింది. వాటిల్లో నీళ్ళు పోసింది. స్టవ్ వెలిగించి ఒకదాంట్లో ఆలుగడ్డలు, ఇంకోదాంట్లో కోడిగుడ్లు, మరో దాంట్లో కాఫీ గింజలు వేసింది. నీళ్ళు మరుగుతున్నాయి. అంతటా నిశ్శబ్దం. ఆశ్చర్యంగా చూస్తున్న కూతురి వంక కన్నార్పకుండా చూస్తోంది తల్లి. కొద్దిసేపటి తరువాత స్టవ్ ఆఫ్ చేసిందామె. ఇప్పుడు చెప్పు మూడు ఫలితాలు ఏమిటి? అనడిగింది. 'ఏముంది, ఆలుగడ్డ ఉడికి, మెత్తగా అయింది. కోడిగుడ్డు గట్టిపడింది. కాఫీ గింజలతో నీళ్ళ రంగు మారింది' అని చెప్పింది సుచిత్ర.

'ఆ మూడింటికీ ఒకే రకమైన చాలెంజ్ ఎదురైంది జీవితంలో! అవునా కాదా? గ్యాస్ వేడినీ, వేడినీటి ధాటినీ రుచి చూశాయి. కాని ఒక్కోటి ఒక్కో రీతిలో స్పందించాయి. సాధారణంగా గట్టిగా ఉండే ఆలుగడ్డ మెత్తబడిపోయింది. కొద్దిగా కొడితేనే చితికిపోయే గుడ్డు గట్టిగా మారింది. గట్టి కాఫీ గింజల నుంచి రసం ఊరడంతో నీటికున్న రుచి, వాసన, రంగూ మారిపోయాయి. నువ్విప్పుడు ఆలుగడ్డలా ఉడికి, మెత్తబడే స్థితిలో ఉన్నావు. అలా ఉంటావా? లేక కోడిగుడ్డులా గట్టిగా మారతావా? లేక పరిస్థితులను మారుస్తావా? నీ ఇష్టం. చాయిస్ ఈజ్ యువర్స్!" అని చెప్పిందా తల్లి. అంతే జీవితంలో మళ్ళీ సుచిత్ర ఆత్మహత్య ప్రయత్నం చేయలేదు. జీవిత సత్యాన్ని చక్కగా, ప్రయోగాత్మకంగా వివరించిన ఆ తల్లికి నిజంగా హ్యాట్సాఫ్!

బాచి కార్టూన్లు



ధర: 150 రూపాయలు
పేజీలు: 160
ప్రతులకు: అన్నం శ్రీధర్ బాచి, శ్రీవెంకటేశ్వర రెసిడెన్సీ, వికాస్‌నగర్, దిల్‌షుఖ్‌నగర్, హైదరాబాద్-60
ఫోన్ 040-24042847
మరియు అన్ని ప్రముఖ పుస్తక విక్రయ కేంద్రాలు

నాలుగు దశాబ్దాలుగా తెలుగు పాఠకులను తనదైన శైలీ కార్టూన్లతో నవ్విస్తున్న కార్టూన్ల కాణాచి బాచి. అన్ని తెలుగు దిన, వార, మాస పత్రికలు, హిందీ, ఇంగ్లీషు సహా దక్షిణ భారతీయ పత్రికలు, వెబ్ మ్యాగజైన్లన్నింటిలో, అంతటా బాచీ కార్టూన్లే. కార్టూనిస్టుగా గుర్తింపు పొందింది ఆంధ్రజ్యోతి వల్లనే అని గర్వంగా చెబుతారాయన. కార్టూనిస్టే కాదు, పేరున్న హైకోర్టు న్యాయవాది, నాటకాల్లో స్త్రీ వేషాలు వేసి మెప్పించే దిట్ట. అవార్డుల గ్రహీత. సెన్సాఫ్ హ్యూమర్, స్నేహ హస్తం ఆయన సొంతం. సకల జీవన రంగాల దినచర్యల్లో హాస్యాన్ని దర్శించి కార్టూన్ లాస్యం పండిస్తారు బాచి. ఎన్నో నైపుణ్యాలను తనలో ఇముడ్చుకున్న బాచీ గీసిన 200లకు పైగా కార్టూన్ల సమాహారమిది. బాధలో, సంతోషంలో, ప్రయాణంలో నిత్యం మన వెంట ఉండి మన హృదయాల్ని ఉల్లాసపరిచే టానిక్ ఈ పుస్తకం.

రామకృష్ణ కార్టూన్లు

ధర: 150 రూపాయలు, **పేజీలు:** 160
ప్రతులకు: ప్రణవ్, ప్రణీత్ పబ్లికేషన్స్, అలకాపురి, హైదరాబాద్, ఫోన్ 040-24145290
అన్ని ప్రముఖ పుస్తక విక్రయ కేంద్రాలు



ఐదు దశాబ్దాలుగా సాహితీ లోకానికి చిరపరిచితుడు కార్టూనిస్టు రామకృష్ణ. అరవయ్యో దశకంలో గీసిన తొలి కార్టూనుకే బహుమతి అందుకున్న కార్టూనిస్టు. అన్ని రకాల తెలుగు పత్రికలన్నింటిలో ఆయన కార్టూన్లే. అంతేకాదు, తమిళ, కన్నడ, హిందీ పత్రికలు, ఇంగ్లీష్‌లో శంకర్ వీక్లీ, కారవాన్, విమన్స్ ఎరా, ఫైజ్ క్రాక్ వంటి పత్రికల్లో ఆయన కార్టూన్‌లకు దేశ వ్యాప్తంగా పేరు లభించింది. కారవాన్, విమన్స్ ఎరా పత్రికలకు దశాబ్దకాలం పైగా ఆయన వేసిన హబ్బీ, రజిత కలర్ కార్టూన్ ఫీచర్లు ఎంతో పేరు తెచ్చాయి. ప్రముఖ కవి మునగపాటి విశ్వనాథశాస్త్రిగారి కుమారుడీయన. బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ మేనేజర్. చిరకాలంగా వేలాది కార్టూన్లతో పాఠకులను మెప్పించిన ఫ్రీలాన్స్ కార్టూనిస్ట్. కుదురైన బొమ్మ, చురుకైన ఆర్టూ ఆయన స్పెషాలిటీ. దాదాపు 200కు పైగా ఉన్న ఈ కార్టూన్ల పుస్తకం ఈ ఒత్తిడి ప్రపంచంలో ప్రతి కుటుంబంలోనూ నవ్వుల పువ్వులు పూయిస్తుంది.

స్వీకారాలు

నవ్యాంధ్ర మంత్రులు సభాపతులు

దాసరి ఆళ్వారస్వామి

ధర: 150 రూపాయలు, **పేజీలు:** 160
ప్రతులకు: రచయిత, కుందేరు వయా ఆకునూరు, కంకిపాడు మండలం. కృష్ణాజిల్లా
సెల్ 9393818199

అమరావతి

నేడు-నాడు-రేపు

దాసరి ఆళ్వార స్వామి

ధర: 150 రూపాయలు, **పేజీలు:** 184
ప్రతులకు: రచయిత, కుందేరు వయా ఆకునూరు, కంకిపాడు మండలం. కృష్ణాజిల్లా
సెల్ 9393818199

చంద్రశాల

అంబటిపూడి వెంకటరత్నం

ధర: 100 రూపాయలు, **పేజీలు:** 198
ప్రతులకు: ఎ.వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, సిఎంఆర్ రెసిడెన్సీ, చందానగర్ పోస్ట్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా-50 సెల్ 9949849583

రామసుబ్బరాయకవి లఘు కావ్యాలు

డా.గొట్టుముక్కల నరసింహశర్మ

ధర: 200 రూపాయలు
పేజీలు: 234
ప్రతులకు: శ్రీమతి నాగరాజకుమారి, టీచర్స్ కాలనీ, మర్లు, మహబూబ్‌నగర్-01
సెల్ 9848584953

మహిమల మర్మాలు

డాక్టర్ బోస్

ధర: 50 రూపాయలు
పేజీలు: 96
ప్రతులకు: పల్లవి పబ్లికేషన్స్, 59-1-23/2, అశోక్ నగర్, విజయవాడ -10 సెల్ 9866115655

-లలితాత్రిపురసుందరి

రామాయణం

91

సుగ్రీవుని సాహసం:అంగద రాయబారం

లంకను ముట్టడిస్తున్నట్టుగా వానరుల గర్జనలూ, సింహనాదాలూ, శంఖ, భేరీధ్వనులూ విన వచ్చాయి. ఆ ధ్వనులకు భూమి కంపించింది. కంపించిన భూమిని చూసి సీత ఆనందిస్తే, రాక్షసులు భయపడ్డారు. మంత్రులు సహా రావణుడు కూడా అందుకు భయపడ్డాడు. భయపడినా గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ యుద్ధానికి సైన్యాన్ని సిద్ధం చేశాడు. అది మాల్యవంతునికి నచ్చలేదు. ఆయన రావణుని పెదతాత. చేసిన పాపాలకు రావణుని తపశ్శక్తి తగ్గిందన్నది అతనికి తెలియజేసి, తప్పుని ఒప్పుకుని సీతను రామునికి అప్పగించమన్నాడాయన. ససేమిరా ఒప్పుకోను అన్నాడు రావణుడు. లంకలోని రాక్షసుల క్షేమం కోరి మాట్లాడుతున్నాను అర్థం చేసుకో! అని కాళ్ళా వేళ్ళాపడ్డాడు మాల్యవంతుడు. వినలేదు రావణుడు. పైగా కసురుకున్నాడు. దండ పట్టుకుని సభామందిరం నుంచి ఆయన్ని వెళ్ళగొట్టాడు.

రాక్షసుల్లో పెద్దవాడు పెదతాత మాల్యవంతుని మాటల్నే పట్టించుకోలేదు. ఇక మన మాటలు ఏం వింటాడనుకున్నారు మంత్రి సామంతులు. నోట మాట కరువై రావణుణ్ణి చూస్తూ కూర్చున్నారు. వారితో రక్షణ ఏర్పాట్లు గురించి సుదీర్ఘంగా చర్చించాడు రావణుడు. చర్చించి, తూర్పు, పడమర, దక్షిణ ద్వారాల్ని వరుసగా ప్రహస్త, ఇంద్రజిత్తు, మహోదర, మహాపార్శ్వులు రక్షించాలని ఆజ్ఞాపించాడు. శత్రువులు ఎక్కువగా దాడి చేసే ఉత్తరద్వారాన్ని స్వయంగా తానే రక్షిస్తానన్నాడు రావణుడు. నగర మధ్యంలో ఉన్న సైన్యానికి విరూపాక్షుడు రక్షకుడిగా ఉంటాడని ప్రకటించాడు. రావణుని రక్షణ ఏర్పాట్లు ఇలా ఉండగా అక్కడ సువేలాద్రి సమీపంలోని తన దండుతో యుద్ధానికి సంబంధించిన చర్చల్లో తల మునకలైనాడు రాముడు. లక్ష్మణ, సుగ్రీవ, విభీషణాదులు చెప్పింది వింటూ ఎక్కడ ఏది అవసరమో అక్కడ అది సమకూర్చే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యాడు. తన మంత్రులు అనల, శరభ, ప్రమస, సంపాతులు నలుగురూ పక్షిరూపాలలో లంకను చుట్టి వచ్చారంటూ, అక్కడి విశేషాలని రామునికి తెలియజేశాడు విభీషణుడు.

“రామా! లంకలో నేడు పదివేలమంది రథికులూ, వేయి ఏనుగుల పటాలం, పదివేల అశ్వికులూ, కోటిమంది పదాతిసైనికులూ, వారి అవసరాలు తీర్చే నలభైలక్షలమంది పరిచారికులూ ఉన్నారు. లోగడ కుబేరుణ్ణి కేవలం అరవైవేలమంది సైన్యంతోనే రావణుడు ముట్టడించాడు. ఆ సైన్యమే ఇవాళ ఇంతలా పెరిగింది. సైన్యం ఎంత ఉంటే ఏమిటి? ధర్మం మన పక్షాన ఉంది కాబట్టి గెలుపు మనదే! అయినా మన జాగ్రత్తలో మనం ఉండాలి. తగిన ఏర్పాట్లు చేసుకోవడం మంచిది. చెప్పు ప్రభూ! ఏం చేద్దామంటావు?” అడిగాడు విభీషణుడు.

ఆలోచిస్తూ కళ్ళు మూసుకున్నాడు రాముడు. కాసేపటికి కళ్ళు తెరిచాడు. చెప్పాడిలా.

“లంక తూర్పు, దక్షిణ, పడమర ద్వారాల్ని ముట్టడించేందుకు వరుసగా నీల అంగద హనుమంతుల్ని నియమించండి. వరగర్వంతో విర్రవీగుతున్న రావణుణ్ణి సంహరించేందుకు లక్ష్మణునిసహా నేనే ఉత్తర ద్వారాన్ని ముట్టడిస్తాను. మూల సైన్యానికి జాంబవంత విభీషణులు రక్షకులుగా ఉంటారు.”

సరేనన్నారంతా.

“నేను, నా తమ్ముడు లక్ష్మణుడు, విభీషణుడు, అతని నలుగురి మంత్రులు మాత్రమే మానవ రూపాల్తో పోరాడుతాం. మిగిలిన వారంతా వారి వారి సహజరూపాల్లోనే ఉండి పోరాడాలి. రూపాలు మార్చకూడదు.” అన్నాడు రాముడు. ఒప్పుకున్నారంతా.

ఆసరికి సూర్యాస్తమయం అయింది. సువేలాద్రిపై నిద్రించేందుకు బయల్దేరాడు రాముడు. అతన్ని వానరవీరులు అనుసరించారు. కొందరు కాగడాలు పట్టుకుని దారి చూపిస్తోంటే, ధనుర్ధారి లక్ష్మణుడు, రాముని పక్కగా నడవసాగాడు. ఇంకొంచెం పక్కగా సుగ్రీవ విభీషణులు నడుస్తూ రాముణ్ణి అనుసరించసాగారు. ఆలోచిస్తూ అడిగాడిలా రాముడు.

“రావణుడు చేసింది తప్పే! వంశగౌరవాన్నీ, ధర్మాన్నీ కాదని మహాపాపం చేశాడు. ఆ పాపానికి రాక్షసజాతిని పణం పెడుతున్నాడు. ఒకడు చేసిన పాపానికి ఇంకొకరు బలి కావాల్సిందేనా?”

రాముని ప్రశ్నకు సమాధానం ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో ఎవరికీ అంతు చిక్కలేదు. మౌనం వహించారంతా. తర్వాత మళ్ళీ అదే విషయాన్ని రాముడు రెట్టిస్తే ఎవరికి తోచిన సమాధానం వారు చెప్పారు. ఏ సమాధానమూ రామునికి తృప్తిని కలిగించలేదు. సమాధానాన్ని ఆలోచిస్తూ నిద్రపోయాడు రాముడు. అతన్ని లక్ష్మణుడుసహా అనేకమంది కాపలా కాయసాగారు.

ఆ రాత్రి గడిచింది.

సూర్యోదయం అయింది.

పర్వతం దిగువున ఉన్న వానరులు లంక ముట్టడించేందుకు బయల్దేరారు. పెద్దపెద్దగా అడుగులు వేస్తూ సింహనాదాలు చేశారు. ఆ అరుపులకి భయపడి, ఆ ప్రాంతంలోని మృగాలన్నీ పరుగు దీశాయి. ఆ పరుగులకీ, ఈ అరుపులకీ మళ్ళీ లంక కంపించింది.

త్రికూటపర్వతంపై కొన్ని యోజనాల దూరం విస్తరించి ఉన్న లంకానగరాన్ని సువేలాద్రిపై నిల్చుని చూశారు రామలక్ష్మణ సుగ్రీవాదులు. చుట్టూ ప్రాకారం, బురుజులు, తీర్చిదిద్దినట్టున్న బాటలు, భవనసమూహాలు... అమరావతిని తలపిస్తోంది లంక అనుకున్నారు. ఆకాశాన్ని అంటిన మహాసౌధాన్ని చూశారు. ఆ సౌధంలో రత్నకిరీటం ధరించి కొలువు దీరిన రావణుణ్ణి చూశారు. రావణుణ్ణి చూస్తూనే ఆగ్రహావేశాలతో నిలువునా ఊగిపోయాడు సుగ్రీవుడు. ఒక్కసారిగా ఆకాశంలోకి ఎగిరి, రావణసౌధంపై పిడుగుపాటుగా దూకాడు. రావణుణ్ణి సమీపించాడు.

“రావణా” అని కేకేశాడు. ఆ పిలుపునకు తలెత్తి, ఎవరు నువ్వు? అన్నట్టుగా సుగ్రీవుణ్ణి చూశాడు రావణుడు.

“నా పేరు సుగ్రీవుడు. నేను రాముడి మిత్రుణ్ణి. నీ బలగర్వాల్ని అణచడానికి వచ్చాను. కాచుకో” అన్నాడు. రావణుని మీదికి ఉరికాడు. అతని తలపై ఉన్న కిరీటాన్ని నేలపాలు చేశాడు. గదతో యుద్ధానికి సిద్ధమయ్యాడు. ఊహించని పరిణామం అది. అయినా తట్టుకున్నాడు రావణుడు. తానూ గద అందుకుని సుగ్రీవునితో పోరాటానికి సిద్ధమయ్యాడు.

కాసేపు ఇద్దరూ గదలతో యుద్ధం చేశారు. మరి కాసేపు మల్లయుద్ధం చేశారు. చెమటలూ, నెత్తురూ కలగలసి కారుతున్నా పట్టించుకోలేదు. పెనుగులాడారిద్దరూ. సుగ్రీవుణ్ణి గెలవడం కష్టమనిపించింది రావణునికి. మాయను ఆశ్రయించేం

రాముడు తన దండుతో యుద్ధ వ్యూహం రచించాడు. నలుదిక్కులా ఉన్న లంకా నగర ద్వారాల్ని ముట్టడించేందుకు ఎవరి బాధ్యతలు వారికి అప్పగించాడు. రాజనీతి విశారదుడైన రాముడు యుద్ధానికి ముందు అంతిమంగా రావణుడి వద్దకు అంగదుణ్ణి రాయబారమంపాడు. తన సందేశాన్ని కూడా వినిపించమన్నాడు. ఆ సందేశం ఏమిటి?



దుకు సిద్ధమయ్యాడు. గుర్తించాడది సుగ్రీవుడు. క్షణంలో సగంలో ఆకాశానికి ఎగిసి, రాముణ్ణి చేరుకున్నాడు. తప్పించుకున్న సుగ్రీవుణ్ణి చూసి, కోపో ద్రిక్తుడయ్యాడు రావణుడు. కిందపడ్డ గదను అందుకుని, పెద్దగా కేకలేస్తూ మందిర స్తంభాన్ని మోదాడు. అది రెండు ముక్కలైంది.

పక్కన నిల్చున్న సుగ్రీవుణ్ణి ఆందో ళనగా ప్రేమగా చూశాడు రాముడు. చెమటతో కలసి కాలువలు కడుతున్న రక్తాన్ని చూసి కళవళించాడు. కళ్ళు చెమర్చుకున్నాడు. గట్టిగా సుగ్రీవుణ్ణి కౌగిలించుకున్నాడు.

“ఎందుకింత సాహసానికి ఒడిగట్టావు మిత్రమా? రాజు అయిన వాడు ఏనాడూ అనాలోచితంగానూ, వ్యక్తిగతంగానూ సాహసానికి పూనుకో కూడదు. నీకేదయినా జరగరానిది జరిగితే నేనేం కావాలి చెప్పు?” అడి గాడు రాముడు.

“రామా” సుగ్రీవుడు చలించిపోయాడు.

“నీకు జరగరానిది జరిగితే ఏం చెయ్యాలో క్షణాల్లో నిర్ణయం తీసు కున్నాను. పరివారంసహా రావణుణ్ణి ముందు హతమార్చి, తర్వాత లంకకు విభీష ణుణ్ణీ, ఆ తర్వాత అయోధ్యకు భరతుణ్ణీ రాజుని చేసి, నేను దేహ త్యాగం చేయాలనుకున్నాను. వద్దు మిత్రమా! ఇకనైనా ఎన్నడూ ఇలాంటి సాహసాలు చెయ్యకు.” అన్నాడు రాముడు. సుగ్రీవుణ్ణి ఆప్యాయంగా నిమిరాడు. రాముడి అభిమానానికీ, అతని స్నేహానికీ జేజేలర్పిస్తూ అన్నాడిలా సుగ్రీ వుడు.

“మిత్రమా! నీ సహధర్మచారిణిని హరించిన నీచుడు ఆ రావణుడు. వాణ్ణి చూడగానే నన్ను నేను మరచిపోయాను. వాణ్ణి హతమార్చిగాని రాకూడ దనుకున్నాను. కాని, వాడు మాయను ఆశ్రయిస్తున్నా డని తెలిసి తప్పుకున్నాను. లేకపోతే...” పిడికిలి బిగించాడు.

“అన్ని వేళలా ఆవేశాలు పనికిరావు మిత్రమా! అణచుకో.” అన్నాడు రాముడు. స్వచ్ఛమైన అతని స్నేహాన్ని మెచ్చుకున్నాడు. లక్ష్మణుణ్ణి చూశాడు. అతనితో అన్నాడిలా.

“మన సైన్యాన్ని తీసుకుని వెళ్ళి ఫలమూలాలూ, చల్లని జలాలూ లభ్యమయ్యే ప్రదేశాల్లో నిలుపు.”

అలాగేనన్నాడు లక్ష్మణుడు. ముందుకు నడిచాడు.

శత్రువుకి నష్టం కలిగించే అనేక శకునాలు గమనించాడప్పుడు రాముడు. అదే సరైన సమయం అనుకున్నాడు. లంకపై దాడికి సిద్ధమయ్యాడు. పరివారంతో సువేలాద్రి దిగాడు. చాలా దూరం నడిచాడు. ఉద్యానవనాలతో ఉన్న లంక ప్రాకా రానికి చేరుకున్నాడు.

రాముడు నిర్ణయించినట్టుగానే నీలుడు, కుముద, ప్రఘస, పనసులు సహాయులుగా కొంత సైన్యంతో తూర్పుద్వారాన్నీ, శతవలి సహాయ కుడుగా అంగదుడు దక్షిణద్వారాన్నీ, సుషేణుడు సహాయకుడుగా హనుమంతుడు పడమటి ద్వారాన్నీ ముట్టడించారు. కొండలా ఎత్తుగా ఉండి, మహావీరులైన రాక్షసులతో స్వయంగా రావణుడు రక్షిస్తున్న ఉత్తర ద్వారాన్ని లక్ష్మణుడు సహాయ కుడుగా, విస్తారసైన్యంతో రాముడు ముట్ట డించాడు. కొండముచ్చులకు ప్రభువులైన గవాక్ష, ధూమ్రాక్షులు సైన్యం సహా రాముడికి రెండు వైపులా నిలబడితే, గదను ఆయుధంగా చేసుకుని, మంత్రులు సహా విభీషణుడు రాముడికి దగ్గరగా నిలబడ్డాడు.

ఉత్తర, పడమర ద్వారాల మధ్యభాగంలో జాంబ వంతుని సహాయసహకారాలతో సుగ్రీవుడు సైన్యాన్ని రక్షిస్తూ కాపలా కాశాడు. సుగ్రీవాజ్ఞ మేరకు కొండలా ఉన్న సుశేషుడు, నలుడు, వీరబాహు, సుబాహులు నాలుగు ద్వారాలనూ కలయ తిరు గుతూ వాటిని చుట్టుముట్టారు. చెట్లూ, రాతిగుళ్ళూ పట్టుకుని లక్షలాది వానరులు లంకలోనికి గాలి కూడా చొరబడకుండా ఉండేలా జాగ్రత్తలు తీసు కున్నారు. యుద్ధానికి సిద్ధమయ్యారంతా.

రాముడు రాజనీతి విశారదుడు. సుగ్రీవ విభీ షణులతో చర్చించాడు. యుద్ధాన్ని ప్రారంభించ డానికి ముందు రాయబారం పంపడం భావ్య మన్నాడు. అంగదుణ్ణి పిలిచి, అతనితో చెప్పాడిలా.

“అంగదా! నువ్వు లంకకు వెళ్ళి, రావణునితో నిర్భయంగా సంభాషించు! నా మాటలుగా ఇవి వినిపించు.

రావణా! అవివేకీ! బ్రహ్మావరగర్వంతో నువ్వు దేవ యక్ష నాగ గంధర్వులకూ, అప్సరసలు, ఋషులు, రాజసంఘాలకూ తీరని ద్రోహాలు చేశావు. ఆ ద్రోహాలకు ప్రతీకార సమయం వచ్చిందిప్పుడు. నా భార్యను హరించి మహా తప్పు చేశావు. ఆ తప్పుకి శిక్షగా నీతో యుద్ధం చేసేందుకు నీ వాకిట ముందు నేను నిలుచున్నాను. ఏ బలాన్ని నమ్మి, ఏ మోసంతో నా భార్యను హరించావో, ఆ బలం ఇంకా నీకు ఉంటే రా! చావో రేవో తేల్చుకుందాం. నిజంగా నువ్వు వీరుడివైతే నా బాణాలను తట్టు కుని నిలబడు. లేదా మరణించి దేవతలూ, రాజ ర్షుల లోకం చేరుకో! కాదంటే... ప్రాణాలు నిలుపు కోవాలంటే... గర్వాన్ని విడిచిపెట్టి, సగౌరవంగా నా సీతను నాకు అప్పగించి, నన్ను శరణు వేడుకో!

మూర్ఖుడా! ధర్మదూరుడవు. చపలచిత్తుడవు. నీకిక నిముషం కూడా రాజ్యాన్ని పాలించే అర్హత లేదు. నీతో యుద్ధానికి నేను సిద్ధంగా ఉన్నాను. అట్టే సమయం లేదు. నీకు ఇష్టమైన వాటికి వీడ్కోలు చెప్పుకో! రా! యుద్ధానికి రా.”

రాముడి మాటలు వల్లె వేసుకుంటూ ఆకాశా నికి ఎగిరాడు అంగదుడు. వాయువేగంతో రావ ణుణ్ణి సమీపించాడు.

“నా పేరు అంగదుడు. నేను వాలి కుమారుణ్ణి. మా ప్రభువు రాముని సందేశం తీసుకొచ్చాను. విను.” అన్నాడు. రాముడు చెప్పిన ప్రతి మాటనీ అక్షరం మరచిపోకుండా వినిపించాడు.

రాముని మాటలను తట్టుకోలేకపోయాడు రావణుడు. ఒక్క ఉదుటన సింహాసనం మీద నుంచి పైకి లేచాడు. అంగదుణ్ణి కొరకొరా చూశాడు. ఆ చూపు లకే అంగదుడు మండిపోతాడనుకున్నారందరూ.

-అరణి

సౌభాగ్య చక్రం

జూన్ 15 నుంచి
జూన్ 21 వరకు

శ్రీ బిజుమళ్ళ బిందుమాధవశర్మ

మేషం (మార్చి 21 - ఏప్రిల్ 20 మధ్య పుట్టినవారు)

ఆర్థికపరమైన చర్చలు, వేడుకలు, విద్యా విషయాలు, ప్రయాణాలు, బదిలీలు, మార్పులపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం ప్రియతములతో సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. 16,17 తేదీల్లో ఆర్థికపరమైన చర్చలు ఫలించకపోవచ్చు. సోదరీసోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. 18,19,20 తేదీల్లో సమావేశాలు, ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. 21న వృత్తి, వ్యాపారాల్లో మార్పులకు అనుకూలం.



వృషభం (ఏప్రిల్ 21 - మే 21 మధ్య పుట్టినవారు)

స్పెక్యులేషన్లు, పెట్టుబడులు, షాపింగ్, విద్యా విషయాలు, ప్రయాణాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరం. 16,17 తేదీల్లో షాపింగ్‌లో నాణ్యత గమనించాలి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. 18,19,20 తేదీల్లో పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆస్పత్రి ఖర్చులు అధికం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. 21న విద్యార్థులకు శుభప్రదం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ముఖ్య సమాచారం అందుకుంటారు.

మిథునం (మే 22 - జూన్ 21 మధ్య పుట్టినవారు)

విద్య, వృత్తి, వ్యాపారాలు, కొత్త ప్రాజెక్టులు, వేడుకలు, ఆర్థిక వ్యవహారాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు విజయం సాధిస్తారు. 16,17 తేదీల్లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. వృత్తి, వ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలు చేసి విజయం సాధిస్తారు. 18,19,20 తేదీల్లో వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లలో జాగ్రత్త. 21న ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. పెన్షన్, బీమా, షేర్ల వ్యవహారాలకు అనుకూలం.

కర్కాటకం (జూన్ 22 - జులై 22 మధ్య పుట్టినవారు)

కుటుంబ వ్యవహారాలు, చిన్నారుల విషయాలు, వృత్తి, వ్యాపారాలు, జనసంబంధాలకు ఈ వారం ప్రాధాన్యం ఇస్తారు. బుధవారం రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి అనుకూలం. బదిలీలు, మార్పులకు సంబంధించిన సమాచారం అందుతుంది. 16,17 తేదీల్లో చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభదాయకం. 18,19,20 తేదీల్లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సన్నిహితుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు. వృత్తి వ్యాపారాల్లో గతానుభవం ఉపకరిస్తుంది. 21న శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహం (జులై 23 - ఆగస్టు 23 మధ్య పుట్టినవారు)

రియల్ ఎస్టేట్, బదిలీలు, విద్య, వృత్తి, వ్యాపారాలు, వేడుకలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధవారం విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. 16,17 తేదీల్లో ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి కలవరపెడుతుంది. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా ఉంటుంది. 18,19,20 తేదీల్లో విద్యార్థులకు శుభప్రదం. అడ్మిషన్లు లభిస్తాయి. ప్రియతముల కోసం ఖర్చులు అధికం. ప్రేమానుబంధాలు బలపడతాయి. 21న వృత్తి, వ్యాపారాలకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.



కన్య (ఆగస్టు 24 - సెప్టెంబర్ 22 మధ్య పుట్టినవారు)

ఇంటర్వ్యూలు, పెద్దలతో సమావేశాలు, కుటుంబ వ్యవహారాలు, ప్రేమానుబంధాలు, వేడుకలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం వృత్తి, వ్యాపారాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. 16,17 తేదీల్లో పెద్దలతో సమావేశాలు, చర్చల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు శుభప్రదం. 18,19,20 తేదీల్లో బదిలీలు, మార్పులు చేర్పుల కారణంగా కొంత అసౌకర్యానికి లోనవుతారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. 21న పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



తుల (సెప్టెంబర్ 23 - అక్టోబర్ 23 మధ్య పుట్టినవారు)

ఆర్థికపరమైన సమావేశాలు, ప్రయాణాలు, విద్య, బదిలీలు, వేడుకలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధవారం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. 16,17 తేదీల్లో ఆర్థిక విషయాల్లో మీ అంచనాలు ఫలించకపోవచ్చు. చర్చలు, సమావేశాలు లాభిస్తాయి. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. 18,19,20 తేదీల్లో కాంట్రాక్టులు, అగ్రిమెంట్ల విషయంలో ప్రతికూలత తప్పకపోవచ్చు. విద్యార్థులకు శుభప్రదం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. 21న బదిలీ ప్రయత్నాలు ఫలిస్తాయి. కీలక పదవులు అందుకుంటారు.

వృశ్చికం (అక్టోబర్ 24 - నవంబర్ 22 మధ్య పుట్టినవారు)

ఆరోగ్యం, పెట్టుబడులు, షాపింగ్, విద్యా విషయాలకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధవారం ఆత్మావలోకనం చేసుకుంటారు. ప్రయాణాలు, ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. 16,17 తేదీల్లో ఆరోగ్యం మందగిస్తుంది. పెట్టుబడులపై ఒక నిర్ణయానికి వస్తారు. గత అనుభవాలను నెమరు వేసుకుంటారు. 18,19,20 తేదీల్లో పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో నాణ్యత గమనించాలి. వైద్యం కోసం ఖర్చులు అధికం. 21న వాహనాల కొనుగోలుకు, ప్రయాణాలకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



ధనుస్సు (నవంబర్ 23 - డిసెంబర్ 21 మధ్య పుట్టినవారు)

దీర్ఘకాలిక పెట్టుబడులు, భాగస్వామ్యాలు, వేడుకలు, షాపింగ్‌లకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధవారం సమావేశాలు, వేడుకల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. 16,17 తేదీల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. 18,19,20 తేదీల్లో పెట్టుబడులు లాభిస్తాయి. బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. 21న ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మకరం (డిసెంబర్ 22 - జనవరి 20 మధ్య పుట్టినవారు)

విందులు, వేడుకలు, శ్రీవారు, శ్రీమతి విషయాలు, ఆర్థికపరమైన వ్యూహాలు, సమావేశాలకు ఈ వారం అనుకూలం. బుధవారం వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. 16,17 తేదీల్లో ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు మొహమాట పెట్టే అవకాశం ఉంది. విందులు, వేడుకల్లో ఉల్లాసంగా పాల్గొంటారు. 18,19,20 తేదీల్లో సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం. వృత్తిపరమైన ప్రయాణాలు, చర్చలకు అనుకూలం. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. 21న సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి,

కుంభం (జనవరి 21 - ఫిబ్రవరి 18 మధ్య పుట్టినవారు)

వృత్తి, వ్యాపారాలు, ప్రేమానుబంధాలు, ఆరోగ్యం, సమావేశాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం విద్యార్థులకు శుభప్రదం. 16,17 తేదీల్లో చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. 18,19,20 తేదీల్లో ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. 21న శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది.

మీనం (ఫిబ్రవరి 19 - మార్చి 20 మధ్య పుట్టినవారు)

కుటుంబ వ్యవహారాలు, వేడుకలు, బదిలీలు, పొదుపు పథకాలు, ప్రేమానుబంధాలకు ఈ వారం అనుకూలం. బుధవారం ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. 16,17 తేదీల్లో మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. సంకల్పం ఫలిస్తుంది. 18,19,20 తేదీల్లో బదిలీలకు అనుకూలం. ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఏదో తెలియని చికాకు వెంటాడుతూ ఉంటుంది. 21న వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పొదుపు పథకాలపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

నవ్య సినిమా

ఈ ఆంటీ ఫాలోయింగ్ అదుర్స్

మామిళ్ళ శైలజాప్రియ...ఈ పేరూ, ఫోటో సోషల్ మీడియాలో తెగ పాపులర్ అయిపోయింది. సోషల్ మీడియాలో ఈమెను లైక్ చేస్తున్న వారి సంఖ్య 38 లక్షల దాకా ఉంటుంది. ఇంత ఫాలోయింగ్ ఉన్న ప్రియ గురించి చాలా మందికి తెలియదు. కెరీర్ ప్రారంభంలో ఒకటి రెండు సినిమాల్లో హీరోయిన్‌గా చేసి ఆ తరువాత సైడ్ క్యారెక్టర్లు చాలానే చేసింది. 'అన్నయ్య' సినిమాలో సౌందర్య స్నేహితురాలిగా చాలాసేపు కనిపిస్తుంది కూడా! ఆ తరువాత పెళ్ళి చేసుకుని వెండి తెరకూ, బుల్లి తెరకూ కూడా దూరమైంది. ఇప్పుడు రెండు తెరల మీద సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టింది. 'మిర్చి'లో రిచా తల్లిగా చేసి చాలా మందిని ఆకట్టుకుంది. ఈ సినిమా తరువాతే ప్రియా గురించి చాలా మందికి తెలిసిందనే చెప్పవచ్చు. సినిమాల కన్నా సోషల్ మీడియా ద్వారానే అభిమానులకు దగ్గర కావచ్చు అనుకున్న ప్రియ ప్రతిరోజూ తనవి రకరకాల ఫోటోలు అప్‌లోడ్ చేస్తుండడంతో ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ వచ్చేసింది. ఆంటీ వయస్సులో ఉన్నా ఆమెకున్న ఫాలోయింగ్ చూసి కొందరు కుర్ర హీరోయిన్లు తెగ అసూయ పడుతున్నారు కూడా!

రాజమౌళితో ప్రియాంక పోటీ?

అసలు వీరిద్దరికీ పోలికే లేదు కదా? ఇద్దరూ ఎలా పోటీపడతారు? అన్న అనుమానం రావడం సహజమే! ఒకరేమో టాలీవుడ్ జక్కన్న, మరొకరేమో బాలీవుడ్ సెక్సీబాంబ్. అయితే వీరిద్దరూ పోటీపడుతున్నది ఓ అవార్డు కోసమట! ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు కోసం నామినీలను అనౌన్స్ చేశారు. దీనికి మన టాలీవుడ్ నుంచి రాజమౌళి నామినేట్ కాగా బాలీవుడ్ నుంచి ప్రియాంకా చోప్రా, రణవీర్ సింగ్, సంజయ్‌లీలా భన్సాలీ వంటి ప్రముఖులు నామినేట్ అయ్యారు. బాలీవుడ్ నుంచి నామినీలు ఎక్కువ మందే ఉన్నా పోటీ మాత్రం రాజమౌళి, ప్రియాంక మధ్యనే ఉందని అంటున్నారు. ఇద్దరూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన వారే కావడంతో అవార్డు ఎవరిని వరిస్తుందన్నది ఆసక్తికరంగా మారబోతోంది.

'రోబో-2'లో రమ్యకృష్ణ?

'బాహుబలి'లో శివగామి పాత్ర చేసిన రమ్యకృష్ణ పేరు ప్రపంచవ్యాప్తంగా తెలిసిపోయింది. గతంలో హీరోయిన్‌గా రమ్యకృష్ణ చాలా మందికి తెలిసినా సెకండ్ ఇన్నింగ్స్‌లో శివగామికి వచ్చిన గుర్తింపే గొప్పది. ఈ గుర్తింపు కారణంగానే మరో సువర్ణావకాశం రమ్యకృష్ణను వరించింది. 'రోబో 2'లో రజనీకాంత్‌కి జోడీగా రమ్యకృష్ణ ఎంపికయింది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో రమ్యకృష్ణను తీసుకుంటేనే మంచిదని చిత్ర యూనిట్ భావిస్తోందట! అయితే ఈ విషయం గురించి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు.

కొత్త డైరెక్టర్లంటే అంత చులకనా?

నేచురల్ స్టార్ నాని కొత్త డైరెక్టర్లను పక్కన పెట్టేస్తున్నాడట! కొత్త డైరెక్టర్లు వెరైటీ కథలు వినిపిస్తున్నా వారి కథలను వినకుండా రెండు మూడు సినిమాలు చేసిన తరువాత కనిపించమంటున్నాడట! తను కెరీర్ ప్రారంభంలో కొత్త డైరెక్టర్లతోనే చేసి హిట్ కొట్టాడు. వాళ్ళే తనకు లైఫ్ ఇచ్చిన సంగతి మరిచిపోయి ఇప్పుడు బడా డైరెక్టర్ల వెంటపడుతున్నాడని కొందరు డైరెక్టర్లు నాని మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నానీ కెరీర్ చాలా చాలా బాగుందనీ, వరుస హిట్లతో దూసుకుపోతున్నాడనీ, ఈ సమయంలో కొత్త డైరెక్టర్లతో రిస్క్ చేయడం ఇష్టం లేకే వారిని పక్కన పెడుతున్నాడని అతని సన్నిహితులు చెబుతున్నారు.

సెకండ్ ఇన్నింగ్స్‌కి సంఘవి రెడీ

పదిపదిహేను సంవత్సరాల క్రితం సంఘవి హీరోయిన్‌గా దాదాపు వంద వరకూ తెలుగు, తమిళ సినిమాలు చేసింది. పెళ్ళి తరువాత సినిమాలకు గుడ్‌బై చెప్పింది. ఆమె సినిమాలు వద్దనుకున్నా తమిళ తంబిలు ఆమెను వద్దనుకోలేదు. అక్కడి దర్శకనిర్మాతల బలవంతం మీద ప్రస్తుతం ఓ రెండు సినిమాలు చేస్తోందట! తెలుగులో కూడా మంచి అవకాశాలు వస్తే చేయడానికి సంఘవి రెడీగా ఉందని సమాచారం!

ఆ క్షణం ఏడుపొచ్చేసింది

-ప్రభాకర్

'తంతే బూరెల బుట్టలో పడ్డట్టయింది' ఆ పల్లెటూరి అబ్బాయి పరిస్థితి. మారుమూల పల్లెటూర్లో పుట్టి పెరిగి జీవనోపాధి కోసం రాజధానికొచ్చిన ఆ అబ్బాయిని కలలో కూడా ఊహించని అదృష్టం వరించింది. ఆ అదృష్టం పేరు రాజమౌళి. సినిమాల్లో నటిస్తానని కానీ, జక్కన్న చేతిలో పడి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటానని కానీ ఎప్పుడూ అనుకోలేదని అంటున్న ఆ ఆబ్బాయి మరెవరో కాదు 'కాలకేయ' ప్రభాకర్. ఓ ఐడియా జీవితాన్ని మార్చేస్తుందో లేదో తెలియదు కానీ 'బాహుబలి' నా జీవితాన్ని మార్చేసిందంటున్న ప్రభాకర్‌తో....

ఎన్నో కష్టాలూ... మరెన్నో ఆటుపోట్లు

మాది మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్. పదవ తరగతి వరకూ హుస్నాబాద్‌లో చదువుకున్నాను. ఆ తరువాత ఇంటర్మీడియట్ చదువుకోసం వికారాబాద్ వెళ్ళాను. మాది మధ్యతరగతి కుటుంబం. అమ్మానాన్నలకు మేం ముగ్గురం. ఒక తమ్ముడు, ఒక సోదరి. చిన్నతనం నుంచి నేను చాలా పొడవుగా ఉండేవాడిని. పొడవు కారణంగా వయస్సు తక్కువైనా పెద్దవాడిలా కనిపించేవాడిని. క్రికెట్ అంటే బాగా పిచ్చి. ఎప్పుడూ ఆడుతూ ఉండేవాడిని. ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో మా ఫాదర్ చనిపోయారు. ఆయన పోవడంతో కుటుంబ భారం అమ్మ మీద పడింది. ఆవిణ్ణి ఇంకా కష్టపెట్టడం ఇష్టం లేక ఏదైనా ఉద్యోగం చూసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఆ సమయంలో మా బంధువు ఒకాయన నా హైట్ చూసి రైల్వే పోలీస్ ఉద్యోగానికి బాగా సరిపోతావంటూ హైదారాబాద్‌కి తీసుకొచ్చారు. ప్రతిరోజూ రైల్ నిలయానికి వెళ్ళి అక్కడ వెయిట్ చేస్తుండేవాడిని. రోజులు గడిచాయి తప్ప మా బంధువు చెప్పిన ఉద్యోగం మాత్రం రాలేదు. చిన్న చిన్న ఖర్చులకు కూడా అమ్మ మీద ఆధారపడాల్సి వచ్చేది. నాకు ఉద్యోగం రాకపోయేసరికి మా తమ్ముడు మా ఊరిలోనే చిన్న ఉద్యోగం చేస్తూ డబ్బు సంపాదించేవాడు. ఒక్కోసారి తను కూడా నాకు డబ్బు పంపేవాడు. నాకు నెలకు వెయ్యిరూపాయలు అయ్యేది. అది కూడా ఇంటి నుంచి రావాల్సిందే! ఇంటి నుంచి డబ్బు రావడం ఆలస్యం అయితే నా ఇబ్బందులు వర్ణనాతీతం. ఆ సమయంలో నా స్నేహితుల సహాయంతో ఎయిర్‌టెల్‌లో చిన్న ఉద్యోగం సంపాదించాను. జీవితం గాడిన పడింది

మగధీర చిత్ర నిర్మాణ సమయంలో రాజమౌళిగారిని కలిశాను. ఆయన నన్ను ఒక్క నిమిషం చూశారంతే. ఏమీ చెప్పకుండానే వెళ్ళిపోయారు. ఆయనకి నేను నచ్చలేదేమో అనుకుని వచ్చేశాను. కానీ ఆ తర్వాత మర్యాద రామన్న సినిమా సమయంలో నన్ను పిలిపించారు. నన్ను యాక్టింగ్ స్కూలుకి పంపించారు.

అనుకుంటున్న సమయంలో నా ఉద్యోగం ఊడింది. అది కూడా నా పై ఉద్యోగి ఇచ్చిన పార్టీలో మందు తాగను అన్న పాపానికి ఆ ఉద్యోగి నా ఉద్యోగం ఊడగొట్టించాడు. మళ్ళీ రోడ్డు మీదకు వచ్చాను. ఆ సమయంలో మహేష్‌బాబు నటిస్తున్న సినిమాకి జూనియర్ ఆర్టిస్టులు కావాలంటే మా స్నేహితుడు నన్ను తీసుకెళ్ళాడు. అక్కడ పెద్దగా నటించింది ఏదీ లేదు కానీ వెయ్యి రూపాయలు ఇచ్చారు. ఆ మొత్తం నా నెలకు సరిపోతుంది. ఇదేదో బాగానే ఉంది కదా అని జూనియర్ ఆర్టిస్టుగా సెటిల్ అవుదామనుకున్నాను.

నా గాడ్ ఫాదర్ ఆయన

'మగధీర' చేస్తున్న సమయంలో రాజమౌళిగారిని కలిశాను. ఆయన నన్ను ఒక్క నిమిషం చూశారంతే! ఏమీ చెప్పకుండానే వెళ్ళిపోయారు. ఆయనకి నేను నచ్చలేదేమో అనుకుని వచ్చేశాను. 'మర్యాదరామన్న' చేస్తున్న సమయంలో రాజమౌళిగారి అసిస్టెంట్ వచ్చి సార్ రమ్మంటున్నారని తీసుకెళ్ళాడు. ఆ సినిమాలో మంచి పాత్ర ఉంది చేస్తావా? అని రాజమౌళిగారు అడిగారు. నేను నిజం చెప్పేశాను. నాకు పెద్దగా నటన రాదని అన్నాను. ఆయన పెద్దగా నవ్వి నన్ను యాక్టింగ్ స్కూల్‌కి పంపారు. నాకు నెలకు పదివేలు ఇస్తానని చెప్పారు. అక్కడి నుంచి నా లైఫ్ టర్న్ అయింది.

మలుపు తిప్పిన సినిమా

ఆ సినిమా షూటింగ్‌లో మొదటి రోజంతా ఛేజింగ్ సీన్. ఈజీగా పరిగెత్తేశాను. రెండవరోజు డైలాగులు చెప్పమన్నారు. భలే టెన్షన్ పడ్డాను. సెట్లో వారందరూ నన్ను కామెంట్ చేయడం మొదలెట్టారు. రాజమౌళిగారు ఎంత ఎంకరేజ్ చేసినా చెప్పలేకపోయాను. ఆ రోజు బాగా ఏడుపొచ్చింది. ఏడ్చేశాను. కానీ నా స్నేహితుడు ధైర్యం చెప్పడంతో మరుసటి రోజు షూటింగ్‌కి వెళ్ళాను. కష్టంతోనే షూటింగ్ పూర్తి చేశాను. ఆ సినిమాలో నా పాత్రకి మంచి పేరొచ్చింది. సెట్లో నన్ను విమర్శించిన వారే బాగా చేశావంటూ మెచ్చుకున్నారు. ఆ తరువాత చాలా సినిమాల్లో అవకాశాలొచ్చాయి. ఇప్పటి వరకూ దాదాపు 40 సినిమాలు చేశాను అందులో 20 సినిమాలు నాకు మంచి పేరునూ, గుర్తింపునూ తీసుకొచ్చాయి.

కాలకేయుడిగా

ఈ రంగంలోకి వచ్చిన తరువాత నాకొక కోరిక కలిగింది. 'మర్యాదరామన్న'కు ముందు చాలా చిన్న చిన్న పాత్రలు చేశాను. నాకు కథ ఎవరూ చెప్పలేదు. సెట్‌లో మిగతా నటీనటులకి కథ చెబుతుంటే ఆసక్తిగా గమనించేవాడిని. నాకు కూడా ఎవరైనా అలా కథ చెబితే బాగుండును అన్న కోరిక ఉండేది. 'బాహుబలి'తో ఆ కోరిక తీరింది. రాజమౌళిగారు కాలకేయ పాత్ర గురించి వివరించిన సందర్భాన్ని నా జీవితంలో మరిచిపోలేను. కిలికిలి భాష నేర్చుకోవడం కష్టం. భాష నేర్చుకోవడమే కాదు. డైలాగులు గుర్తుపెట్టుకుని చెప్పాలి. నిజంగా చాలా కష్టం. కానీ ఆ కష్టాన్ని ఓ ఛాలెంజ్‌గా తీసుకున్నాను. డైలాగులు బట్టీ బట్టి నా పద్ధతిలో చెప్పేవాడిని. అంతకు ముందు విలన్‌గా చేసిన అనుభవం బాగా పనికి వచ్చింది. ఈ సినిమా తరువాత నా జీవితమే మారిపోయింది. కాలకేయ పాత్రని మన ప్రేక్షకులే కాదు ప్రపంచవ్యాప్తంగా చాలా మంది గుర్తించారు. 'బాహుబలి'కి ముందు ప్రభాకర్ అంటే ఓ విలన్ మాత్రమే. 'బాహుబలి' తరువాత ప్రభాకర్ అంటే కాలకేయుడు. ఈ జీవితం రాజమౌళిగారిదే! ఆయన వలనే ఇంతటి గుర్తింపూ, పేరు వచ్చాయి.

మరిచిపోలేని క్షణాలు...

ఉత్తర భారతంలో ఓ నగరంలో కృష్ణాష్టమి సంబరాలకు నన్ను ఆహ్వానించారు. అక్కడ నన్నెవరు గుర్తుపడతారు అనుకుంటూ వెళ్ళాను. కానీ అక్కడ నాకు లభించిన స్వాగతం, ఆదరణ మరిచిపోలేని అనుభూతిని మిగిల్చాయి. నన్ను చూసేందుకు చాలా మంది యువకులు వచ్చారు. నన్ను చూడగానే కాలకేయ డైలాగులు చెబుతూ, విజిల్స్ వేస్తూ డ్యాన్సులు చేశారు. వారి అభిమానం చూసి ఆ క్షణంలో కళ్ళ వెంట నీళ్ళొచ్చాయి. ఆ అనుభూతిని మాటల్లో చెప్పడం కష్టం. ఆ క్షణాలు నా జీవితంలో మరిచిపోలేనివి. ఇదంతా 'బాహుబలి' ద్వారా నాకు లభించిన అదృష్టం.

మా ఫ్యామిలీ గురించి....

నా భార్య రాజ్యలక్ష్మి. తను హౌజ్ వైఫ్. ఇద్దరు పిల్లలు. పెద్దబ్బాయి పేరు శ్రీరామ్ రాజమౌళి, రెండవ అబ్బాయి పేరు రిత్విక్ ప్రియతమ్. ఇంటి బాధ్యత అంతా నా భార్యే చూసుకుంటుంది. ఇంటి టెన్షన్ నాకు అస్సలు ఉండదు. అందుకే ఇంత కూల్‌గా సినిమాలు చేయగలుగుతున్నాను. 'బాహుబలి' తరువాత కొన్ని రోజులు ఖాళీగా ఉండవలసి వచ్చింది. అవకాశాలు రాక కాదు. అన్నీ విలన్ పాత్రలే వస్తున్నాయి. మంచి పాత్ర వచ్చినప్పుడే చేద్దామని ఆగాను. దానికి నా భార్య కూడా ఫుల్ సపోర్ట్ ఇచ్చింది. ఖాళీగా ఉన్న సమయంలో నాకు ఎలాంటి టెన్షన్ లేకుండా చూసుకునేది. నా ఎదురు చూపులకి ఫలితం దక్కింది. రైట్ రైట్‌లో మంచి పాత్ర లభించింది. గోపీచంద్ గారితో చేస్తున్న సినిమాలో కూడా మంచి పాత్రే! ఇవి కాక మరో రెండు తెలుగు సినిమాలు షూటింగ్ మొదలు కావలసి ఉంది. తమిళంలో రెండు, కన్నడంలో ఒక సినిమా చేస్తున్నాను. బాలీవుడ్ నుంచి ఓ అవకాశం వచ్చింది. కానీ వాళ్ళు అడిగినన్ని డేట్లు అడ్జస్ట్ చేయలేక వదులుకున్నాను.

'బాహుబలి 2'లో కనిపించడం అంటే...

దానికి నేను సమాధానం చెబితే బాగుండదు. నా గురువుగారు, నా గాడ్ ఫాదర్ రాజమౌళిగారే చెప్పాలి. ఆయన కనిపించమంటే తప్పకుండా కనిపిస్తాను.

-చిన్ని

ఇంటర్వ్యూ

షూటింగ్ చూడ్డానికెళ్తే యాక్టింగ్ చాన్సొచ్చింది

-తిలక్

ఎన్నో సినిమాల్లో కోర్టు సీన్లలో నిజమైన న్యాయమూర్తిగా, డాక్టర్‌గా ప్రేక్షకుల్ని మైమరపించిన రంగస్థల సినీ నటుడు తిలక్. హీరోలకు స్నేహితుడు, సామంతరాజు, నౌకరు, మార్వాడీ షావుకారు...ఇలా భిన్న పాత్రలతో యాభై యేళ్ళుగా వెండి తెరను అలరిస్తున్నారాయన. ఇంగ్లీషు, హిందీ చిత్రాలు సహా 750 సినిమాల్లో నటించారు. గతంలో ఆర్టిస్టులకు ఎంతో గౌరవం లభించేదంటున్న తిలక్ ఇంటర్వ్యూ......

పశ్చిమగోదావరి జిల్లా పోలవరంలో జన్మించాను. మా నాన్నగారు ఎం. వీరాస్వామి. అమ్మ సింహాచలమ్మ. మేం 11మంది సంతానం. ఏడుగురం అన్నదమ్ములం. నేను ఆరోవాణ్ణి. నలుగురు అక్కయ్యలు నాకు.

ఎస్సెస్సెల్సీ వరకు చదువు మా ఊళ్ళోనే. తర్వాత టైపు, షార్ట్‌హ్యాండ్ నేర్చుకుని 1963 లో హైదరాబాద్‌లో హైకోర్టులో క్లర్కు ఉద్యోగంలో చేరాను. నైట్ కాలేజీలో పియుసి, బి.ఏ పూర్తి చేసి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో క్లర్క్‌గా చేరి అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా రిటైరయ్యాను.

నాటకానుభవం

పాఠశాల స్థాయి నుండే నాటకానుభవం ఉంది. భమిడిపాటి రాధాకృష్ణగారి 'కీర్తిశేషులు' నాటకంలో గంపశేఖరయ్య పాత్ర, 'పల్లెటూరి పిల్ల' మరి కొన్ని నాటకాల్లో నటించేవాణ్ణి. జిఎస్‌ఐలో పనిచేస్తుండగా, కేంద్ర ప్రభుత్వ నాటక పోటీల్లో కొర్రపాటి గంగాధరరావుగారి 'పెండింగ్ ఫైల్' నాటకంలో ఆఫీసర్ పాత్రకు ఉత్తమ నటుడు బహుమతి పొందాను. సి.ఎస్. రావుగారి 'ప్రాణం ఖరీదు' నాటకంలో బెస్ట్ కమెడియన్‌గా, కాశీ విశ్వనాథ్‌గారి 'మీరైతే ఏం చేస్తారు' నాటకంలో ఉత్తమ నటుడుగా బహుమతులు పొందాను. 'ఆ ఉదయం ఎప్పుడో?', 'కోహినూర్' నాటకాల్లో బెస్ట్ కమెడియన్‌గా మన్ననలు పొందాను. రంగస్థల సినీ నటుడుగా నా జీవితం సాఫీగా సాగిపోవ డానికి జిఎస్ఐ వారు ఎంతో సహకారం అందించారు.

గొప్ప అదృష్టం

సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు వేసే కె.ఎస్.రామారావుగారితో కలిసి ఒకసారి సారథీ స్టూడియోలో 'బంగారు గాజులు' సినిమా షూటింగ్ చూడ్డానికెళ్ళాను. షూటింగ్ చూస్తుంటే కో-డైరెక్టర్ రమణమూర్తి గారు వచ్చి సి.ఎస్.రావుగారు రమ్మంటున్నారు, 'డాక్టర్ పాత్ర కావాలి' నటిస్తావా అని అడగమన్నారన్నాడు. నా సంతోషానికి అవధుల్లేవు. రావుగారిని కలిశాను. నా పర్సనాలిటీ చూసి ఓకే చేశారు. ఆ మధ్యాహ్నమే షాట్ తీశారు. నిజంగా అది నా జీవితంలో గొప్ప అదృష్టమే.

మధ్యాహ్నం షాట్ తీసేటప్పుడు సిఎస్ రావుగారు స్టార్ట్ అన్నారు. వెంటనే నేను డైలాగ్ చెప్పడం ప్రారంభించాను. రావుగారు నవ్వుకుని కట్..కట్... స్టార్ట్ అన్నది మిమ్మల్ని కాదు తిలక్‌గారు, కెమేరాని.. యాక్షన్ అని చెప్పినప్పుడు డైలాగ్ చెప్పండి అన్నారు ఎంతో సౌమ్యంగా. ఆ వేషానికి నాకు బాగా గుర్తింపు వచ్చింది. నంది అవార్డు పొందిన శతదినోత్సవ చిత్రమిది.

ఇద్దరు అమ్మాయిలు

